ఈనాడు
చిత్తూరు

శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు

"నేను అరుణ నదిని.. చిత్తూరు జిల్లా తోబుట్టువుని... నాలుగు మండలాలను సస్యశ్యామలం చేస్తూ.. 15 వేల ఎకరాలకు సాగు జలధారగా సాగిపోతున్నాను. పిచ్చాటూరు వద్ద అరిణియార్ ప్రాజెక్టుతో నా పయనం ముగిసినా.. జిల్లా ప్రజలంతా నన్ను సొంత మనిషిలా చూసుకోవడం నాకెంతో నచ్చింది. గత కొన్నేళ్లుగా నన్ను హింసిస్తూ... నా ఒంటికి గాయాలు చేయడం మొదలు పెట్టారు. నాలో ఉన్న ఇసుకను తోడేస్తూ... నన్ను బలహీనం చేస్తున్నారు. గట్లను గుల్ల చేసిన కొందరు అక్రమార్కులు.. ఇప్పుడు నన్నే నమ్ముకొని సిరులు కురిపిస్తున్న పొలాలను సైతం తవ్వేస్తున్నారు. ఇసుకను అమ్ముకుంటున్నామని వారు సంబర పడిపోతున్నా... నన్ను రోజురోజుకూ ఎందుకూ పనికిరాని దాన్ని చేస్తున్నారనే బాధే నాకు ఎక్కువగా ఉంది. నేను మీ నదీమతల్లిని. కాపాడుకోండి. మీకు నేను పట్టెడన్నం ప్రేమతో పెడతాను"



- ఖాళీ అవుతున్న నది... పైకి తేలుతున్న రాళ్లు
- నాలుగు మండలాల్లో అక్రమ దందా
- రీచ్ ఉన్నా పనికిరాదు
- ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తులదే రాజ్యం
- పొలాలను వదలని అక్రమార్కులు
- అడిగితే దాడులు... ఎదురు కేసులు
- 'ఈనాడు' నిఘాలో తవ్వకం బట్ట బయలు

అరుణ్య రోదన

ఈనాడు, తిరుపతి:

అరుణ నది కనుమరుగవుతోంది. నదిలోని ఇసుకను అక్రమార్కులు ఇష్టానుసారం తోడేస్తున్నారు. పుత్తూరు సమీపంలోని గూలూరు సమీపంలో పుట్టే ఈ నది పుత్తూరు, నారాయణవనం, నింద్ర, పిచ్చాటూరు మండలాల్లో సుమారు 15వేల ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. 40 కిలోమీటర్ల మేర ప్రవహించి... పిచ్చాటూరు సమీపంలోని అరణియార్ ప్రాజెక్టులో కలుస్తోంది. వర్షాకాలంలో నది ఉద్ధృతి బాగా ఎక్కువ. నదీ పరివాహక ప్రాంతంలో పెద్ద వాగులు, చెరువులు, కాలువలు ఉండటంతో నీరు నదిలోకి చేరుతోంది. గతంలో 100 మీటర్ల వెడల్పు ఉన్న నది.. ప్రస్తుతం 20 మీటర్ల మేర కుంచించుకుపోయింది. చివరి భాగంలోనే సుమారు 50 మీటర్ల వెడల్పు కనిపిస్తోంది. అరుణ నదికి ప్రస్తుతం ప్రధానంగా ఇసుకాసురుల తాకిడి ఎక్కువైంది. నదిలోని అన్ని ప్రాంతాలను కొందరు ధ్వంసం చేస్తూ ఇసుకను తోడేస్తున్నారు. చెన్నై, పుత్తూరు, శ్రీకాళహస్తిలకు తరలిస్తున్నారు. ట్రాక్టరు ఇసుక రూ. 2,000 నుంచి రూ. 2,500కు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. నదిలో ఉన్న ఇసుకను దాదాపు తోడేయడంతో నది గర్భంలో ఇప్పుడు పెద్దపెద్ద రాళ్లే దర్శనమిస్తున్నాయి. దీనిపై పక్కా సమాచారం రావడంతో 'ఈనాడు' ప్రతినిధులు ఆయా గ్రామాల్లోని పరిస్థితిని పరిశీలించడానికి వెళ్లినప్పుడు కళ్లెదుట ఇసుకను తోడేస్తూ యువకులు కనిపించారు. 'ఈనాడు' కెమెరాకు ఇది చిక్కడంతో వారు దాడికి సైతం యత్నించారు.

ఇక పక్కనున్న పొలాల్లోకి

నదిలోని ఇసుకను ఇష్టానుసారం తోడేసిన అక్రమార్కులు ఇప్పుడు... నది పక్కనున్న పొలాలపై పడ్డారు. అక్కడ సైతం ఇసుక నేలలు ఉండటంతో పొలాలను సైతం ఇష్టానుసారం తవ్వేస్తున్నారు. 10 మీటర్ల లోతు గోతులు చేసి... ట్రాక్టర్లకు

... మిగతా 7లో

పెద్దపట్టెడకు చెందిన రైతు అప్పారావుకు నదిలో బావి తవ్వుకొని వర్లు ఏర్పాటు చేసుకున్నాడు. దీనికి మోటారు బిగించుకొన్నాడు. ఒకప్పుడు మూడో వర వరకూ నీరుండేదని, ఇసుక తవ్వడంతో నేడు ఇలా అడుగంటిందని చూపించాడు.



తూముల ద్వారా
నీటి తరలింపు!

- రూ.40 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- హంద్రీనీవా నీరు సద్వినియోగానికి ఇదో మార్గం
- ఆగస్టు నాటికి పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టులో చివరి ప్రాంతమైన చిత్తూరు జిల్లాకు పూర్తిస్థాయిలో నీరు చేర్చేందుకు జల వనరుల శాఖ అధికారులు ప్రాజెక్టులో కొన్ని మార్పులు తీసుకొస్తున్నారు. ప్రధాన కాలువకు తూములను ఏర్పాటు చేసి పక్కనే ఉన్న చెరువులు నింపేలా నమూనాలు రూపొందిస్తున్నారు. ఇందుకోసం అదనంగా మరో రూ.40 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు.



ఈనాడు-తిరుపతి

కృష్ణా నది నుంచి సుమారు 40 టీఎంసీల నీటిని వివిధ ప్రాంతాల్లో లిఫ్టులను ఏర్పాటు చేయడం ద్వారా రాయలసీమలోని 6.02 లక్షల ఎకరాలకు సాగునీటిని మళ్లించాలన్నది హంద్రీనీవా ప్రాజెక్టు లక్ష్యం. ప్రాజెక్టు రెండో దశ కింద ప్రస్తుతం అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో పనులు జరుగుతున్నాయి. మన జిల్లా పరిధిలో 69.84 కి.మీల మేర ప్రధాన కాలువ తవ్వుతున్నారు. పశ్చిమ ప్రాంతంలోని అడవిపల్లి, కలిచర్ల, శ్రీనివాసపురం రిజర్వాయర్లతోపాటు చిప్పిలి, గుంటివారిపల్లి,

... మిగతా 7లో

మూడేళ్లలో స్మార్ట్ రైల్వే స్టేషన్


ద.మ.రై జీఎం వీకే యాదవ్



11లో

ముఖ్యమంత్రి పర్యటన సాగనుందిలా!

కుప్పంలో రాత్రి బస



చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొనడానికి ఈనెల 9న జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి.. ఆ రోజు రాత్రి కుప్పంలోనే బస చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన తాత్కాలిక షెడ్యూల్‌ను అధికారులు

... మిగతా 7లో

కోటి ఇస్తామన్నా... కొండెక్కాడు!

☛ అధిక పరిహారం ఇస్తామన్నా ససేమిరా ☛ తీవ్రంగా పరిగణిస్తున్న అధికారులు ☛ న్యాయస్థానంలో కౌంటర్ దాఖలు

ఈనాడు-తిరుపతి : హంద్రీనీవా పనులు ఆఖరి దశకు చేరుకున్నాయి. కేవలం 5.25 కి.మీల కాలువ పూర్తయితే చాలు కుప్పం వరకూ నీటిని తరలించేందుకు ఆస్కారం ఉంది. ఈ తరుణంలో భూసేకరణను సవాలు చేస్తూ.. కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఒక్కో ఎకరానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామన్నా కొండెక్కి కూర్చున్నారు. అధికారుల బుజ్జగింపులు విఫలమై చివరకు కోర్టు పరిధిలోకి వెళ్లింది.

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు రెండో దశ కింద చిత్తూరు జిల్లా పరిధిలో 69.84 కి.మీల ప్రధాన కాలువ తవ్వాల్సి ఉంది. ఇప్పటి వరకూ 64.59 కి.మీలు పూర్తికాగా మిగిలిన 5.25 కి.మీల పనులు నిల్చిపోయాయి. భూసేకరణ పూర్తికాకపోవడమే దీనికి కారణం. మొత్తం మూడు కేసుల్లో భూసేకరణ నిల్చిపోయింది. ఇందులో రెండు ప్రాంతాల్లో సుమారు 2.25 ఎకరాలకు సంబంధించి 2009లోనే భూసేకరణ చేసి నిధులు విడుదల చేశారు. ఆ తర్వాత 2013లో వచ్చిన భూసేకరణ చట్టం ప్రకారం.. నిర్వాసితులకు మూడింతలు అధికంగా పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. దీంతో అప్పటికే భూసేకరణ కింద తీసుకున్న భూయజమానులు తమకు అన్యాయం జరిగిందంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తమకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించకుండానే పనులు చేస్తున్నారని న్యాయస్థానంలో దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. దీంతో పనులు నిలిపివేయాల్సిందా పేర్కొంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఇలాగే ఇంకోచోగ 3 ఎకరాలకు సంబంధించి వివాదం నెలకొంది. భూసేకరణ చట్టం ప్రకారం ఒక్కో ఎకరానికి సుమారు రూ.60 లక్షల వరకూ పరిహారం చెల్లించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అయినా భూ యజమానికి ఇందుకు ఒప్పుకోకపోవడంతో ఏకంగా ఒక్కో ఎకరానికి రూ.1 కోటి చెల్లించేందుకు అధికారులు ముందుకు వచ్చారు. ఇందుకూ అంగీకరించలేదని అధికారులు చెబుతున్నారు. కేవలం పరిహారం చెల్లించడమే కాకుండా పరిశ్రమ స్థాపించుకున్నా, ఇతరత్రా ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహాయ సహకారాలు కావాల్సి ఉన్నా ఇచ్చేందుకు సైతం అధికారులు ముందుకు వచ్చారు. ఈ మేరకు భూ యజమానితో చర్చించారు. అయినా తమను పరిహారం మరింత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

నిర్బంధ భూసేకరణకు సన్నద్ధం..

ఇప్పటి వరకూ భూసేకరణను సామరస్యంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో వేచి చూసిన అధికారులు ఇక తప్పనిసరి పరిస్థితుల్లో నిర్బంధ భూ సేకరణకు సిద్ధమయ్యారు. ఇప్పటికే న్యాయస్థానంలో ప్రభుత్వం తరపున తమ వాదనలను విన్పించారు. ఆ స్టేను ఎత్తివేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. న్యాయస్థానంలో భూసేకరణకు ప్రభుత్వం నుంచి ఇవ్వాలనుకుంటున్న నిధులను జమ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం తప్పనిసరి అవార్డు (కంపల్సరీ అవార్డు) చేయాలని యోచిస్తున్నారు. గతంలో పరిహారాన్ని న్యాయస్థానంలో ఇచ్చేవారు. అయితే ఇప్పుడు ఇందుకోసం ప్రత్యేక భూ సేకరణ అప్పిలేట్ అథారిటీని ఏర్పాటు చేశారు. దీనికి పదవీ విరమణ చేసిన న్యాయమూర్తిని నియమించారు. ఇప్పుడు ఇక్కడ ఆయన దగ్గర పరిహారాన్ని జమ చేయనున్నారు. తద్వారా రానున్న రోజుల్లో న్యాయస్థానం ఎంత పరిహారం చెల్లించాలని ఆదేశిస్తే ఆ మేరకు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉంటామని తెలియజేయనున్నారు. తద్వారా మిగిలి ఉన్న కాలువ పనులను పూర్తి చేసేందుకు సమాయత్తమవుతున్నారు.

రాయితీపై టార్పాలిన్ పట్టాలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : ఉద్యాన రైతులను ప్రోత్సహించేందుకు 50 శాతం రాయితీపై టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేస్తున్నామని ఉద్యాన శాఖ ఉప సంచాలకురాలు సరస్వతి తెలిపారు. ఉద్యాన శాఖకు చెందిన పలమనేరు, పీలేరు డివిజన్లకు రెండు వేల చొప్పున పట్టాలు కేటాయించామన్నారు. పట్టా పూర్తి ధర రూ.2,500లు కాగా 50 శాతం రాయితీ పోనూ మిగిలిన నగదు రూ.1,250 రైతు తన వాటాగా డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. కావాల్సిన రైతులు మండలాల ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

రైతుబజారు ఉద్యాన పంటల సలహాధికారిగా శశికళ




చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : చిత్తూరు రైతు బజారుకు నూతన ఉద్యాన పంటల సలహాధికారిణిగా శశికళ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు రైతుబజారుకు మోడల్ రైతుబజారుకు తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఒక ఎస్టేట్ అధికారి, ఉద్యాన పంటల సలహా అధికారి, ఇద్దరు సెక్యూరిటీ గార్డు పోస్టులను మంజూరు చేసింది. ఉద్యాన రైతులకు అవసరమైన మౌలిక వసతులైన శీతల గిడ్డంగులు, గ్రేడింగ్, నిల్వ గదులను నిర్మించనున్నారు. నూతన ఉద్యాన పంటల సలహాధికారి శశికళ మాట్లాడుతూ రైతులు, అధికారుల సహకారంతో రైతుబజారుకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రైతుబజారులో దుకాణాలు నిర్వహిస్తున్న రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నామని చెప్పారు. అలాగే చిత్తూరు, యాదమరి, తవణంపల్లె, బంగారుపాళ్యం, పూతలపట్టు, గుడిపాల మండలాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నాణ్యమైన అధిక పంట దిగుబడులకు అనుసరించాల్సిన పద్ధతులు, తెగుళ్ల నివారణ చర్యలపై తెలియచేస్తామని ఆమె తెలిపారు.

జన్మభూమిలో 'విద్యావికాసం'

☛ విద్యార్థులకు పోటీలను నిర్వహించాలి

☛ డీఈవో పాండురంగస్వామి వెల్లడి



చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో నాలుగో రోజు అయిన శుక్రవారం నిర్వహించే 'విద్యావికాసం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఈవో పాండురంగస్వామి సూచించారు. గురువారం సాయంత్రం ఆయన జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జన్మభూమిలో ఓ రోజు విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాల ప్రచారానికి ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చిందని చెప్పారు. విద్యాశాఖ పరిధిలోని ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పాఠశాలల పరిధిలో జరిగే కార్యక్రమాలను ఎంఈవో, ప్రధానోపాధ్యాయులు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజు ప్రధానోపాధ్యాయులు ఆ రోజు జన్మభూమిలో నిర్వహించే అంశాలపై విద్యార్థులకు పోటీలను నిర్వహించాలని సూచించారు. వ్యాసరచన, వృక్తృత్వ, పెయింటింగ్ తదితర అంశాలను ఈ పోటీల్లో పెట్టాలన్నారు. మార్చిలో జరిగే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించేందుకు జిల్లా విద్యాశాఖ రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను తెలియజేయాలని పేర్కొన్నారు. సర్వశిక్ష అభియాన్ కృత్యాలు, గుణాత్మక విద్యలో భాగంగా ఇషా విద్య, ఆనందలహరి, విద్యార్థుల అత్మరక్షణ, యోగా శిక్షణ తదితరాలను జన్మభూమి సభల్లో వివరించాలని చెప్పారు.

అడుగడుగునా నిఘా నేత్రాలు

☛ ఛాయ్ దుకాణాల్లోనూ తప్పనిసరి

☛ జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే : నేరాలను తగ్గించడమే కాకుండా.. నేరాల కోసం జరిగే ప్రయత్నాలను కూడా భగ్నం చేసేందుకు పోలీసులు సమాయత్తమవుతున్నారు. రాష్ట్ర డీజీపీ మాలకొండయ్య ఆదేశాల మేరకు నిఘా నేత్రాలపై మరింత పకడ్బందీగా ముందుకెళుతున్నారు. జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు ఇప్పటికే అన్ని పోలీసు స్టేషన్ అధికారులకు ఈ మేరకు మెమోలు జారీ చేశారు. వంద మంది చేరే ప్రతి ప్రాంతాల్లో సీసీ కెమెరా నిఘా ఉండాలని, చిన్న వ్యాపారులు మినహా మిగిలిన వారంతా సీసీ కెమెరాలను విధిగా అమర్చాల్సిందేనని స్పష్టం చేశారు. ఛాయ్ దుకాణాల నుంచి సూపర్ మార్కెట్‌లు, బంగారు నగల దుకాణాలు, కాంప్లెక్స్‌లు, అపార్ట్‌మెంట్‌లు, పాఠశాల భవనాల వద్ద సీసీ కెమెరాలను అమర్చాలని తెలిపారు. ఎక్కడ చోరీలు, దోపిడీలు, ఇతరత్ర నేరాలు జరిగినా.. నేరస్థులను పసిగట్టేలా కెమెరాలు ఉండాలని సూచించారు. సీసీ కెమెరా నిఘాతో నేరాలను సులభంగా ఛేదించొచ్చని, నేరాలు జరగకుండా చూడొచ్చని తెలిపారు.

గుర్తించి.. అమర్చండి

సీసీ కెమెరాలు అమర్చే ప్రాంతాలను గుర్తించాలని ఎస్పీ పోలీసులను ఆదేశించారు. చిత్తూరు, పలమనేరు, మదనపల్లె, పుత్తూరు సబ్‌డివిజన్‌లలో 5,755 ప్రాంతాలను గుర్తించగా.. అందులో 2,245 ప్రాంతాల్లో మాత్రమే సీసీ కెమెరాలు అమర్చారు. మిగిలిన 3,510 ప్రాంతాల్లో అమర్చాల్సి ఉంది. ఆయా ప్రాంతాల్లో విధిగా సీసీ కెమెరాలను బిగించాలని పేర్కొన్నారు. అంతే కాకుండా జిల్లాలో విగ్రహాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి.. వాటి వివరాలను సేకరించాలని ఆదేశించారు. ఆయా విగ్రహాల వద్ద భద్రత అంశంపై చర్చించి, స్థానికంగా భద్రత ఏర్పాటు చేయాలని, లేకుంటే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని తెలిపారు. ప్రస్తుతం గుర్తించిన ప్రాంతాలే కాకుండా వంద మంది గుమికూడే ఎన్ని ప్రాంతాలు ఉన్నా.. ఆయా ప్రాంతాల్లో విధిగా సీసీ కెమెరా ఉండాలన్నారు. దీని కోసం పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని ఆదేశించారు.

భక్తి శ్రద్ధలతో సుధాత్రీ వ్రతం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో సుధాత్రీ వ్రతం నిర్వహించారు. లలితా ఆర్యవైశ్య మహిళామండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ వ్రతంలో ఆలయ ప్రధానార్చకులు సురేష్ వ్రతపీఠాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు పసుపు, కుంకుమ, పూలు, అక్షింతలు, గంధం, తదితరు పూజా ద్రవ్యాలతో పాటు వడ్లు, దీపాలు, ఏకార్తి లాంటి 25రకాల సామాగ్రిని ఆలయానికి తీసుకుచ్చారు. అర్చకులు చెప్పిన విధంగా అమ్మవారి పూజ చేశారు. నైవేద్యాలు సమర్పణతో వ్రతం ముగిసింది.



ప్రత్యేక అలంకారంలో సుధాత్రీదేవి



ప్రాజెక్టులు తయారు చేస్తున్న విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం, శాస్త్రవేత్త సుబిత

నాసాకు విద్యార్థుల ప్రాజెక్టులు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, వారు చేసే ప్రయోగాలతో దేశానికి కీర్తి ప్రతిష్ఠలు దక్కుతాయని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త బి.సుబిత పేర్కొన్నారు. స్థానిక బైరాగిపట్టెడలోని రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు అమెరికాలోని నాసాకు ఆరు ప్రాజెక్టులను తయారు చేసి పంపుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె విద్యార్థులు తయారు చేస్తున్న ప్రాజెక్టులను పరిశీలించి వారికి సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాఠశాల జోనల్ డీన్ నిర్మలవాణి, ఏజీఎం మృత్యుంజయరెడ్డి మాట్లాడుతూ ఏటా తమ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేసి నాసాకు పంపుతామని, ప్రాజెక్టులు పరిశీలించిన సంస్థ ప్రతినిధులు అవార్డులతో సత్కరిస్తారని వివరించారు. తిరుపతిలోని రవీంద్రభారతి పాఠశాలల విద్యార్థులు మాత్రమే నాసా నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీఎం శివయ్య, ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, రవీంద్రఫణి కుమార్, అనూరాధ, సునీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	: 400.00
గరిష్ఠం	: 511.00
సగటు	: 465.33

టమోటా ధరలు

ఏ.గ్రేడ్	: 4.00-6.60
బి.గ్రేడ్	: 1.60-3.80


పురోగతిలో ఉన్న పంగూరు రిజర్వాయర్ పనులు


నిర్మాణంలో సోమశిల- స్వర్ణముఖి కాలువ

ఆటంకాలు తొలగితే 'స్వర్ణ'మే

- సోమశిల-సువర్ణముఖి లింకుకాలువ పనులు తీరు ఇది
- అల్లూరుపాడు వద్ద ఎత్తిపోతల పథకం
- తీరనున్న తాగు, సాగునీటి కష్టాలు

మెట్ట ప్రాంత పొలాలకు అవసరమైన సాగునీరు అందించడంతో పాటు.. సమీప గ్రామాల్లోని ప్రజలకు తాగునీరు అందించే సత్ సంకల్పంతో ఏర్పాటు చేసిన సోమశిల-సువర్ణముఖి లింకు కాలువ పనులు నానాటికి ఆలస్యం అవుతోంది. పనులు ప్రారంభించి తొమ్మిదేళ్లు అవుతున్నా.. ఇప్పటికి ఒకటి, రెండు ప్యాకేజీల్లో పిలిచిన పనులు పూర్తవ్వాలంటే అటవీశాఖ అడ్డంకులు అధిగమించాల్సి ఉంది. ఇలాగైతే ఈ పనులు పూర్తి చేయలేమన్న దిశగా.. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఆలోచనతో.. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పరిధిలోని అల్లూరుపాడు జలాశయాన్ని ఏర్పాటు చేసి అక్కడ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా ఎస్ఎస్‌కాలువలో నీటి ప్రవాహాన్ని తీసుకువచ్చి ఇక్కడి ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలన్న దిశగా పనులను వేగవంతం చేశారు. మూడో ప్యాకేజీలోనూ పలుచోట్ల కాలువ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. వాటిని పూర్తి చేయగల్గితే.. రైతుల ఆశలు పండినట్లే మరి.

శ్రీకాళహస్తి, ఏర్పేడు, న్యూస్‌టుడే

చిత్తూరు జిల్లాతో పాటు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు సాగునీటి నిల్వలు అందించడంతో పాటు తాగునీటి దాహార్తిని దూరం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం సోమశిల-సువర్ణముఖి లింకు కాలువ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. రూ.350 కోట్లు అంచనా వ్యయంతో తెలుగుగంగ అధికారుల పర్యవేక్షణలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. చేపట్టదల్చిన పనులను మూడు ప్యాకేజీలుగా విభజించి ఆయా గుత్తేదారులకు పనులు అప్పగించారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పరిధిలో ఒకటి, రెండు ప్యాకేజీ పనులకు అటవీశాఖ అడ్డంకులు ఎదురయ్యాయి. ఏళ్లుగా అనుమతులు కోసం ప్రయత్నిస్తున్నా.. నానాటికి ఆలస్యమవుతూనే వస్తోంది. ఈ క్రమంలో సోమశిల జలాశయం నుంచి నేరుగా శ్రీకాళహస్తికి సమీపంలోని సువర్ణముఖి నది వరకు కాలువ ఏర్పాటు పూర్తవ్వాలంటే ఏళ్లు పట్టే అవకాశం ఉండటంతో ప్రత్యామ్నాయంగా వీలైనంత త్వరగా నీళ్లు తీసుకురావాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టేందుకు సిద్ధమైంది.

● **చెరువులకు మహర్దశ..:** సోమశిల-సువర్ణముఖి లింకు కాలువకు అనుసంధానంగా ఇక్కడి జిల్లాలోని దాదాపు 71 చెరువులకు సాగునీరు మళ్లింపు చేసే విధంగా కాలువ పనులు చేపడుతున్నారు. ఆయా చెరువులకు సమీపంలో ఉన్న కొండలు, గుట్టలు, వాగులు, వంకలు అన్నీ వీటిల్లో కలిసే విధంగా పనులు చేపడుతున్నారు. వీలైనంత మేర నీటిని నిల్వ చేయాలన్న సంకల్పంతో జిల్లాలోని చింతలపాళెం, రాజులపాళెం, పంగూరు, మేర్లపాక, మన్నసముద్రం, తొండమనాడు, ఊరందూరు చెరువులకు గొలుసుకట్టు ద్వారా నీళ్లు వెళ్లే విధంగా కాలువ నిర్మాణాలు చేపడుతున్నారు. వీటి సామర్థ్యం పెంచి దాదాపు ఒక టీఎంసీ మేర నీళ్లు నిల్వ చేసే విధంగా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. అందుకు తగ్గట్టుగా పనుల్లోనూ పురోగతి జరుగుతోంది. నెల్లూరు జిల్లాలోని అల్లూరుపాడు నుంచి ఎత్తిపోతల ద్వారా వచ్చే నీటితో.. ఇక్కడి జిల్లాలోని 97 వేల ఎకరాల్లోని మెట్ట ప్రాంత పొలాలకు సాగునీరు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

● **తీరనున్న దాహార్తి..:** సోమశిల-సువర్ణముఖి లింకు కాలువ పనులతో 0.20 టీఎంసీల మేరకు నీటిని తాగునీరుగా మళ్లింపు చేయాలన్నది లక్ష్యం. దీంతో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు మండలాల్లోని పలు గ్రామాల్లోని దాదాపు 2.50 లక్షల మందికి తాగునీటి సమస్య దూరం చేయాలన్నది లక్ష్యం. ఈ పనులు పూర్తయితే కాలువ సమీప గ్రామాలు తాగునీటి దాహార్తి తీరినట్లే మరి.

● **ఆద్యంతం.. ఆటంకాలే..:** కాలువ నిర్మాణాన్ని సకాలంలో సులభతరంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో అలైన్‌మెంట్ ఏర్పాటు చేసినప్పటికీ ప్రణాళికల లోపంతో అడుగడున అటంకాలు ఎర్పడుతున్నాయి. ఇందులో భాగంగానే నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు సకాలంలో పరిహారం అందజేయకపోవడంతో పనులు ఎక్కడ పడితే అక్కడే అన్న చందాన తయారయ్యాయి. కొంత అటవీభూముల్లోనూ పనులు చేపట్టాల్సి ఉండటంతో కాలువ పనుల్లో ఆశించిన పురోగతి కన్పించడం లేదు. ఈ పనుల్లో వేగం పెరిగితే.. ఇక్కడి రైతుల కష్టాలు గట్టెక్కినట్లే మరి.

మారిన రూపురేఖలివే...

సోమశిల జలాశయం నుంచి కండలేరు నీటిని పంపి.. అక్కడ నుంచి తెలుగుగంగ కాలువ ద్వారా తమిళనాడు ప్రజల తాగునీటి దాహార్తిని తీర్చుతున్నారు. ప్రస్తుతం అలాగే కండలేరు జలాశయం నుంచి సోమశిల-సువర్ణముఖి లింకు కాలువకు నీళ్లు అందించేందుకు వీలుగా.. నెల్లూరు జిల్లా పరిధిలోని అల్లూరుపాడు వద్ద ఉన్న చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా అభివృద్ధి పరచనున్నారు. కండలేరు నుంచి వచ్చే నీటిని ఇక్కడకు తీసుకువచ్చి... ఇక్కడ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా సోమశిల-సువర్ణముఖి లింకు కాలువకు నీళ్లు అందించాలన్నది ప్రభుత్వ సంకల్పం. ఈ ప్రత్యామ్నాయ పనులతో వీలైనంత త్వరగా ఈ కాలువ గుండా నీళ్లు పంపిణీ చేసే దిశగా తెలుగుగంగ అధికారులు ప్రణాళికలు చేపట్టారు. రూ.300 కోట్లు వ్యయంతో అల్లూరు జలాశయంతో పాటు ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభం కానున్నాయి.

- ప్రాజెక్టు పేరు: సోమశిల-సువర్ణముఖి లింకు కాలువ
- ఎక్కడ నుంచి.. ఎక్కడికి: సోమశిల-కండలేరు-సువర్ణముఖి
- నిర్మాణం ప్రారంభం: 2009లో
- కాలువ పొడవు: వంద కిలో మీటర్లు
- ప్రాజెక్టు అంచనా వ్యయం: రూ.350 కోట్లు
- ప్రయోజనం: జిల్లాలో 97 వేల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ 2.5 లక్షల మందికి తాగునీరు

అటవీ అనుమతులతో ఆలస్యం

కాలువ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసేందుకు అధికారులు, గుత్తేదారులు నిత్యం శ్రమిస్తున్నాం. రైతులు నుంచి తీసుకున్న భూములకు పరిహారం అందేలా చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించడంతో చిత్తూరు జిల్లాలోని రెండు మండలాల్లో పనులు వేగంగా సాగుతున్నాయి. నెల్లూరు జిల్లాలో అధిక శాతం అటవీ భూముల్లో కాలువ నిర్మాణం జరగాల్సి ఉండటంతో ప్రస్తుతం ప్రత్యామ్నాయంగా నీళ్లు అందించాలన్న దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోంది. వీలైనంత త్వరలో పనులు చేపట్టి రైతులకు సాగు జలాలు అందించడం లక్ష్యంగా చేసుకున్నాం.

- పరంధామరెడ్డి, డీఈ, తెలుగు గంగ కాలువ



జన్మభూమి కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి అమరనాథరెడ్డి.. హాజరైన పట్టణ ప్రజలు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

నాలుగు నెలల్లో నిరుద్యోగ భృతి అందజేస్తాం!

జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో మంత్రి అమరనాథరెడ్డి

మదనపల్లె (పట్టణం),న్యూస్‌టుడే : రాష్ట్రంలోని నిరుద్యోగులకు నాలుగు నెలల వ్యవధిలో నిరుద్యోగ భృతి అందజేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, మంత్రిమండలి నిర్ణయం తీసుకున్న మరుక్షణమే రాష్ట్రంలో అమలు చేస్తామని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. మదనపల్లె పురపాలకసంఘం ఆధ్వర్యంలో స్థానిక బీటీ కళాశాల క్రీడా మైదానంలో గురువారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, తద్వారా నిరుద్యోగులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇళ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తోందని, మదనపల్లె పురపాలక సంఘంలో 11 వేల దరఖాస్తులు రాగా..ఇందులో 3960 మందికి జీ ప్లస్ టు కింద ఇళ్లు మంజూరు చేశామన్నారు. ప్రభుత్వం నదుల అనుసంధానం చేసి రాయసీమకు నీటిని తీసుకురావడానికి కృషి చేస్తోందని, ఇది కూడా మూడు లేదా నాలుగు నెలల్లో పూర్తయ్యే అవకాశం కనిపిస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకుని మహిళలు అభివృద్ధిపథంలో నడవాలన్నారు. రాష్ట్రాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళుతున్నామని, ప్రజలు పూర్తి సహకారం అందిస్తేనే ఇది సాధ్యమౌతుందన్నారు. మదనపల్లె మార్కెట్‌యార్డు పరిధిలో కోల్డ్ స్టోరేజీ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, స్థలం ఎంపిక చేసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. ఆటోనగర్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా అదనంగా 5 లక్షలు పింఛన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. అనంతరం మంత్రి స్వయం సహాయక సంఘాలకు రుణాలను, అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమానికి పురపాలక సంఘం ఛైర్మన్ కొడవలి శివప్రసాద్ అధ్యక్షత వహించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు బి.నరేష్‌కుమార్‌రెడ్డి, దొమ్మలపాటి రమేష్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆర్.గుర్రప్పనాయుడు, పట్టణ బ్యాంకు ఛైర్మన్ ఎన్.విద్యాసాగర్, మదనపల్లె ఉపపాలనాధికారిణి వెట్రిసెల్వి, తెదేపా నియోజకవర్గం సమన్వయకర్తలు రాటకొండ బాబురెడ్డి, గంగారపు రాందాస్‌చౌదరి, బోడేపాటి శ్రీనివాస్, బొమ్మనచెర్వు శ్రీరాములు, డి.ఆర్.తులసీప్రసాద్, భాజపా పట్టణ అధ్యక్షుడు జర్మనీరాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

తలనీలాల ద్వారా రూ.6.39 కోట్ల ఆదాయం

తిరుమల, న్యూస్‌టుడే: భక్తులు మొక్కుబడుల రూపంలో సమర్పించిన తలనీలాల ద్వారా శ్రీవేంకటేశ్వర స్వామివారికి రూ.6.39 కోట్ల ఆదాయం వచ్చింది. ప్రతి నెలా మొదటి గురువారం తలనీలాలను ఈ- వేలం ద్వారా తితిదే విక్రయిస్తుంది. ఇందులో భాగంగా మొదటి నుంచి ఐదో రకంతో పాటు తెల్లవెంట్రుకలను వేలానికి ఉంచారు. వేలం ద్వారా 1,97,200 కిలోల తలనీలాలు విక్రయమయ్యాయి. అమ్ముడుపోకుండా ఇంకా వేలాది కిలోలు తితిదే వద్ద మిగిలిపోయాయి. తిరిగి వచ్చే మాసం మొదటి గురువారం ఈ- వేలం నిర్వహించనుంది.

నేటి నుంచి సీఆర్‌సీల సమావేశాలు

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే : క్లస్టర్ రిసోర్స్ సెంటర్ల వారీగా శుక్రవారం నుంచి సమావేశాలను వారి పరిధిలో నిర్వహించాలని సర్వశిక్ష అభియాన్ పీవో పాండురంగస్వామి తెలిపారు. సీఆర్‌సీల ప్రధానోపాధ్యాయులు నిర్ణయించిన ప్రకారం సమావేశాలను నిర్వహించాలని, వాటిని ఎంఈవోలు పర్యవేక్షించాలని చెప్పారు. తొలిరోజు సమావేశంలో పాఠశాలల అభివృద్ధి ప్రణాళికపై చర్చించాలని సూచించారు. శనివారం సమావేశంలో తెలుగు, సైన్సు, 8వ హిందీ, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులపై చర్చించాలని సూచించారు.

తిరుపతి

నేడు ఫైన్ ఆర్ట్స్ అకాడమీ వార్షిక సర్వసభ్య సమావేశం

తిరుపతి (బాలాజీకాలనీ), న్యూస్‌టుడే: అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి పాండ్ర సురేంద్ర నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రకాశం రోడ్డులోని అర్బన్ ఎస్పీ కార్యాలయం ఆవరణలో ఉన్న అకాడమీ కార్యాలయంలో సాయంత్రం అయిదు గంటలకు సమావేశం ప్రారంభమౌతుందన్నారు.

అమ్మవారి సేవలో ఈనాడు

ఉదయం:3.30-4.00: సుప్రభాతం;4.00-4.30: ధనుర్మాసం గంట;4.30-5.00: సహస్రనామార్చన, నిత్యార్చన;5.00-7.00: అభిషేకం;7.00-9.00: అలంకరణ, మొదటి గంట, నైవేద్యం;9.00-10.00: లక్ష్మీపూజ;10.30-12.00: కల్యాణోత్సవం;3.00-4.30: స్నపన తిరుమంజనం;4.30-6.00: అలంకరణ;6.00-7.30: ఊంజల్ సేవ;7.30-8.30: వేదపారాయణం;7.00-8.45: సర్వదర్శనం;9.00:ఏకాంత సేవ.

-న్యూస్‌టుడే, తిరుచానూరు

స్వచ్ఛత నినాదం కాదు.. మన విధానం

◆ స్వచ్ఛ తిరుపతికి నగరవాసి చేయూత అవసరం ◆ వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి'

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: స్వచ్ఛత అనేది కేవలం నినాదం కాదని, అది మన విధానమని, ప్రజల నిత్య జీవితంలో స్వచ్ఛత కలిసి పోవాలని తిరుపతి ఎమ్మెల్యే ఎం. సుగుణమ్మ పిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలిక పరిధిలోని పార్వతిపురంలోని మాతమ్మ గుడి, న్యూ ఇందిరానగర్‌లోని కమ్యూనిటీ హాలు, బాలాజీ కాలనీలోని లక్ష్మీ నారాయణ కల్యాణ మండపం, స్కావెంజర్స్ కాలనీలోని నగరపాలిక ప్రాథమిక పాఠశాల, సప్తగిరి నగర్‌లోని శ్రీరామ ఇంగ్లిషు మీడియం పాఠశాల వద్ద జరిగిన 'జన్మభూమి- మా ఊరు' సభల్లో తుడా అధ్యక్షుడు నరసింహయాదవ్, తిరుపతి నగరపాలిక కమిషనర్ హరికిరణ్, సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్‌లతో కలిసి పాల్గొన్నారను. స్వచ్ఛాంధ్రప్రదేశ్‌పై అవగాహన కల్పించారు. దేశంలో తిరుపతి స్వచ్ఛ నగరంగా కీర్తి గడించిందని, మరోసారి స్వచ్ఛసర్వేక్షణ్ పోటీకి సిద్ధమవుతోందని వివరించారు. తిరుపతి నగరప్రజలు చేయూతనిస్తే తిరుపతిని స్వచ్ఛతలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆమె పిలుపునిచ్చారు. నగరంలో నిరుపేదలకు అవసరమైనన్ని ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నగరంలోని ఇళ్లు లేని ప్రతి కుటుంబానికి ఇళ్లు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి కుటుంబానికి రూ.10 వేలకు తగ్గకుండా ఆదాయం ప్రభుత్వ లక్ష్యమన్నారు. తిరుపతి నగరపాలిక కమిషనర్ హరికిరణ్ మాట్లాడుతూ స్వచ్ఛ తిరుపతిలో భాగంగా నగరంలోని ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండాలని ఆకాంక్షించారు. మరుగుదొడ్లు లేని కుటుంబాలు దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన వివరించారు. నగరంలో బహిరంగ ప్రదేశాల్లో మల మూత్ర విసర్జన చేయరాదని, ఇంటిలోని చెత్తను రోడ్లపైన వేయరాదని కోరారు. స్వచ్ఛత సాధన కోసం ప్రజల తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. గడిచిన మూడేళ్లలో అవసరాన్ని బట్టి ఒక్కో వార్డుకు రూ.1.5 కోట్ల నుంచి రూ. రెండు కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేసినట్లు వివరించారు. అంగన్‌వాడీ వెలుగులు పేరిట నగరంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దినట్లు ప్రకటించారు. నగరంలో ప్రజలు, యాత్రికుల సౌకర్యార్థం 91 మరుగుదొడ్లు నిర్మించినట్లు చెప్పారు. తిరుపతి సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్ మాట్లాడుతూ జన్మభూమి సభల్లో ప్రజలందరూ పాల్గొని ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందాలని, తద్వారా ఆర్థికంగా ఎదిగే అవకాశం కలుగుతుందన్నారు. దీపం గ్యాస్‌కనెక్షన్‌లు, వంద గజాలలోపు స్థలాన్ని క్రమబద్ధీకరించుకునే అవకాశం, రెవెన్యూ సరళీకృత సేవల గురించి నిషాంత్‌కుమార్ అవగాహన కల్పించారు. తుడా అధ్యక్షుడు నరసింహయాదవ్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తోందని, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపించే వేదిక జన్మభూమి అని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా చేపట్టిన జన్మభూమిని సద్వినియోగం చేసుకుంటే బహుళ ప్రయోజనాలు పొందవచ్చని ఆయన స్పష్టం చేశారు.



జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సుగుణమ్మ



చంద్రన్న కానుకల పంపిణీ

లబ్ధిదారులకు చంద్రన్న కానుకల పంపిణీ

తిరుపతి నగరంలో గురువారం జరిగిన జన్మభూమి సభలు దరఖాస్తుదారులతో కిక్కిరిసిపోయాయి. వార్డు ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. తిరుపతి నగరపాలిక పరిధిలో గత జన్మభూమిలో దరఖాస్తు చేసిన పలు సమస్యలకు అధికారులు పరిష్కారాలను చూపారు. మూడో రోజైన గురువారం అయిదు ప్రాంతాల్లో నిర్వహించిన జన్మభూమి సభల్లో వంద మందికి రేషన్‌కార్డులు, 80 మందికి పింఛన్లు, 151 మందికి ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. చంద్రన్న బీమా పత్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జన్మభూమి సభలు జరుగుతున్న ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. సంబంధిత ప్రాంత జన్మభూమి కమిటీ సభ్యులు స్థానికులను రప్పించి వినతిపత్రాలను అధికారులకు ఇప్పించారు. తెదేపా నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి జన్మభూమి సమావేశాల్లో పాలుపంచుకున్నారు. ఉచిత వైద్యశిబిరాలు, ఐసీడీఎస్ స్టాల్స్, మెప్మా ఉత్పత్తుల ప్రదర్శన, నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ నమోదు కేంద్రాలు, వినతుల సేకరణ కేంద్రాలను స్థానికులు వినియోగించుకున్నారు. స్కావెంజర్స్ కాలనీలో జన్మభూమి సభలను అడ్డుకునేందుకు కొందరు కాలనీయేతరులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు మోహరించారు. మొత్తం మీద జన్మభూమి సభలు ప్రశాంతంగా ముగిసాయి.

నేడు సభలు జరగనున్న ప్రాంతాలు

నాలుగో వార్డు పరిధిలోని ఉప్పంగి హరిజనవాడ నగరపాలిక ప్రాథమిక పాఠశాల, 14వ వార్డులోని ఎస్టీవీ నగర్ నగరపాలిక ఉన్నత పాఠశాల, 24వ వార్డులోని ఇందిరానగర్ రాములవారి గుడి, 34వ వార్డులోని రైల్వేకాలనీ మాతృశ్రీ ఇంగ్లిషు మీడియం పాఠశాల, 44వ వార్డులోని యశోద నగర్ లిటిల్ ఏంజిల్స్ పాఠశాల ఆవరణలలో శుక్రవారం జన్మభూమి సభలు నిర్వహించనున్నట్లు కమిషనర్ హరికిరణ్ తెలిపారు. ఆయా వార్డులలోని ప్రజలు జన్మభూమి- మా ఊరు సభలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.



ఎస్వీయూలో విద్యార్థుల ర్యాలీ



'పద్మావతి'లో ర్యాలీని ప్రారంభిస్తున్న ఆచార్య దుర్గాభవాని



పాఠశాల విద్యార్థుల ర్యాలీలో విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి

జన్మభూమి దేశానికే ఆదర్శం

తిరుపతి (ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమం దేశానికే ఆదర్శమని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య భాస్కర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అయిదో విడత 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో భాగంగా గురువారం బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనపై ప్రజలలో అవగాహన కలిగించేందుకు ఎస్వీయూలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రెక్టార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధన దిశగా ముందుకు కదలాలన్నారు. జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజల సమస్యలు తక్షణ పరిష్కారం పొందుతున్నాయని చెప్పారు. రిజిస్ట్రార్ అనూరాధ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పథకాలను నిర్ణీత కాలవ్యవధిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పద్మనాభం, ఆచార్య సవరయ్య, ఆచార్య కుమారస్వామి, ఆచార్య బాలాజీ, ఆచార్య రామకృష్ణయ్య పాల్గొన్నారు.

మహిళా విశ్వవిద్యాలయం (తిరుపతి): గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.దుర్గాభవాని పేర్కొన్నారు. 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో భాగంగా గురువారం విశ్వవిద్యాలయంలో ర్యాలీ నిర్వహించారు. ఉపకులపతి ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ సమష్టిగా కృషి చేసి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను సాధించాలన్నారు. ప్రజలందరికీ అవగాహన కల్పించాలని, గ్రామాలు ఆరోగ్యంగా, పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. తర్వాత రెక్టార్ ఆచార్య వి.ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య మమత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేయాలని, 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో భాగస్వాములవాలని పిలుపునిచ్చారు. అనంతరం వర్సిటీ నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎమ్మార్ పల్లి వరకు సాగింది. తర్వాత వర్సిటీ నోడల్ అధికారి ఆచార్య మురగయ్య, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఆచార్య సువర్ణలతాదేవి ఆధ్వర్యంలో చంద్రగిరి మండలంలోని ఎ.రంగంపేట, పాతశానంపట్ల, గంగుడుపల్లి, దోర్నకంబాల పంచాయితీల్లో వర్సిటీకి చెందిన 150 మంది విద్యార్థినులు, ప్రోగ్రాం అధికారులు పర్యటించారు. ఇంటింటికి వెళ్లి మరుగుదొడ్లను నిర్మించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. నిర్మించుకోకపోతే కలిగే నష్టాలను వివరించారు. మరుగుదొడ్లు లేని గృహాలను గుర్తించి అధికారులకు సమాచారం అందజేశారు. అనంతరం స్వచ్ఛాంధ్రప్రదేశ్‌పై గ్రామస్తులు, యువత, చిన్నారులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీలో ముగ్గురిని ఎంపిక చేసి ఈ నెల 11న బహుమతులు అందజేస్తామని ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఆచార్య సువర్ణలతాదేవి తెలిపారు. కార్యక్రమంలో పీవోలు శివపార్వతి, ఇందిరా ప్రియదర్శిని, నీరజ, శిరీష, రేణుక, యువశ్రీ, తవితా తులసి, విద్యార్థినులు పాల్గొన్నారు.

తిరుపతి (నగరపాలిక): తిరుపతి నగరపాలిక పరిధిలోని నెహ్రూ నగరపాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులు చేపట్టిన స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ ఓడీఎఫ్ ర్యాలీలో విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా ఓడీఎఫ్ (బహిరంగ మలమూత్ర విసర్జన రహితం)పై అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రధానోపాధ్యాయిని వరలక్ష్మీ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన ర్యాలీలో ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి పాల్గొని విద్యార్థులతో కలిసి నడిచారు. విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. నగరపాలిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో సమావేశమై వారికి అధిక మార్కులు సాధించేందుకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఓడీఎఫ్‌పై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

పుత్తూరు, న్యూస్‌టుడే: వాహనంతో సహా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పుత్తూరు అటవీక్షేత్రాధికారి సుబ్రమణ్యం తెలిపారు. రహస్య సమాచారం మేరకు పుత్తూరు అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద బుధవారం అర్ధరాత్రి నుంచి తమ సిబ్బంది తనిఖీ నిర్వహించారన్నారు. తిరుపతి వైపు నుంచి పుత్తూరుకు వస్తున్న కారు అతివేగంగా వస్తుండగా ఆపినట్లు తెలిపారు. అయితే వాహన డ్రైవర్ ఆపకుండా వెళ్లడంతో సమాచారం తమకు అందించారన్నారు. దీంతో తాను, సెక్షన్ అధికారి గంగాధరం బైపాస్‌రోడ్డులోని గోవిందపాళెం వద్ద కారును అడ్డుకున్నామన్నారు. దీంతో కారు డ్రైవర్ పరారైనట్లు తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 14 ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు రూ.2లక్షల వరకు ఉంటుందన్నారు. ఈ తనిఖీల్లో బీట్ అధికారి జగన్నాథం, సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరు అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు →



ఘనంగా ఆరాధన మహోత్సవం


చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలోని శ్రీకోదండరామస్వామి దేవాలయ ప్రాంగణంలో గురువారం రాత్రి తితిదే సౌజన్యంతో శ్రీసద్గురుత్యాగరాజస్వామివారి ఆరాధన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెదేపా మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు పూజలు చేసి ప్రారంభించారు. నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సుమారు 50 మంది సంగీతకళాకారులు వాద్య కచేరి నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు గౌస్‌బాషా, సీఎం కేశవులు, వైకాపా మండల అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

దుమ్మురేగింది... కాస్కో!

- నగరంలో దుర్భరం
- క్షణం నిలవలేని దుస్థితి



శ్వాసకోశ వ్యాధిన పడ్డానంటున్న వ్యాపారి విజయకుమార్



దుకాణానికి రక్షణగా రూ.3000తో ఏర్పాటు చేసుకున్న పాలిథీన్ కవర్



గోనె సంచులు కప్పిన కూరగాయలు



దుమ్ము రేగిన రహదారి



పాదచారికి మహాకష్టం



ఇలా ప్రయాణించాల్సిందే

చక్కగా ముస్తాబై ద్విచక్ర వాహనంపై పొరపాటున కూడా ఈ మార్గంలో వెళ్లకండి. ఎందుకంటే ఒక్క నిమిషం పాటు ప్రయాణిస్తే చాలు దుస్తులు.. జుత్తు..ముఖం..మొత్తం దుమ్ము కొట్టుకుపోవడం ఖాయం. మరి ఆ పరిసరాల్లో నివసించేవారి పరిస్థితి ఏమిటంటారా? ఈ చిత్రాలు చెప్పడం లేదూ.... ఒకరు వ్యాపారం మానేశారు. మరొకరు జబ్బు పడిపోయారు. ఇంకొకరు డబ్బులు ఖర్చు చేసి దుకాణానికి రక్షణగా పాలిథీన్ కవరు ఏర్పాటు చేసుకున్నారు. తిరుపతి నగరం ఎం.ఆర్.పల్లిలోని కృష్టానగర్ పాత పంచాయితీ కార్యాలయం నుంచి వైకుంఠపురానికి వెళ్లే రహదారిలోని పరిస్థితి ఇది. రహదారి గుంతలు పడటంతో ముగ్గు పిండి (కసరాబుగ్గి)ని తీసుకొచ్చి వాటిని కప్పారు. సుమారు ఆరు నెలల నుంచి స్థానికులు దుమ్ముతో నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రహదారిని బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- ఈనాడు, తిరుపతి

గోవిందరాజస్వామి ఆలయంలో జేఈవో తనిఖీలు



పునరుద్ధరణ పనులు పరిశీలిస్తున్న జేఈవో పోల భాస్కర్

తిరుపతి (గాంధీ రోడ్డు), న్యూస్‌టుడే: తితిదేకు అనుబంధంగా ఉన్న శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో తిరుపతి జేఈవో పోల భాస్కర్ గురువారం సాయంత్రం తనిఖీలు చేశారు. ఆలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న ధ్వజస్తంభం తీరును పరిశీలించి, త్వరలో నూతన ధ్వజస్తంభం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. జేఈవో వెంట తితిదే ముఖ్య ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ ఉప కార్యనిర్వహణాధికారి వరలక్ష్మీ, ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఏబీ శ్రీలత

పుట్టగొడుగుల తయారీతో ఆర్థికాభివృద్ధి

దుర్గసముద్రం (తిరుపతి -గ్రామీణ), న్యూస్‌టుడే: పుట్టగొడుగుల తయారీతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని నాబార్డు సహాయ మేనేజర్ ప్రశాంత్ బాబు పేర్కొన్నారు. తిరుపతి గ్రామీణ మండలం దుర్గసముద్రం గ్రామంలో శుక్రవారం మహిళా రైతులకు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధిలో భాగంగా నాబార్డు ఆర్థిక సాయంతో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పుట్టగొడుగుల తయారీపై పది రోజులు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. మహిళలు పుట్టగొడుగుల తయారీలో మెలుకువలు నేర్చుకుని కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. పుట్టగొడుగులతో చేసిన కూరలు తినడం ఆరోగ్యానికి మంచిదన్నారు. రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఏబీ శ్రీలత మాట్లాడుతూ మహిళా రైతులు వ్యవసాయంతో పాటు పుట్టగొడుగుల పెంపకంలో శిక్షణ తీసుకుంటే మీ కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి చిన్న, రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనల్లో ఈ- వనరుల పాత్ర కీలకం



సదస్సులో ఉపకులపతి డాక్టర్ వై.హరిబాబు, తదితరులు


తిరుపతి (పశువైద్య విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: పశువైద్య రంగంలో పరిశోధనలకు వనరులు కీలకపాత్ర పోషిస్తాయని, ఆ దిశగా విద్యార్థులు, అధ్యాపకులు ప్రయత్నాలు ప్రారంభించాలని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ వై.హరిబాబు కోరారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో గురువారం భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్), పశువైద్య విశ్వవిద్యాలయం సంయుక్తంగా 'ఈ-వనరులు' అన్న అంశం మీద విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించాయి. విశ్వవిద్యాలయ విద్యార్థి వ్యవహారాల అధికారి డాక్టర్ సర్జన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సును ఉపకులపతి డాక్టర్ వై.హరిబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశోధనలు, విస్తరణల కోసం ఈ-వనరులు ఎంతో ఉపకరిస్తాయని వివరించారు. పశువైద్య కళాశాలలోని అధునాతన గ్రంథాలయంలో 4 వేల ఆన్‌లైన్ జర్నల్స్ లభిస్తాయన్నారు. 12 వందల ఈ-బుక్స్ వీక్షించే సౌలభ్యం ఉందన్నారు. కృషి కోశ్ డిపాజిటరీ ద్వారా 65 వేల పీహెచ్‌డీ, పీజీ పరిశోధనల థీసిస్‌లను వీక్షించేలా ఇక్కడ ఈ-వనరులు ఉన్నాయన్నారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి నుంచి విచ్చేసిన డాక్టర్ అమరేంద్రకుమార్, బి.వి రవిశంకర్, పశువైద్య విశ్వవిద్యాలయ ప్రతినిధి డాక్టర్ కె.ఎస్.ఆర్.విఠల్ ఈ-రిసోర్స్ ఆవశ్యకత, వినియోగం, లభ్యత తదితర అంశాలపై విద్యార్థులకు, అధ్యాపకులకు అవగాహన కల్పించారు. శ్రీ వేంకటేశ్వర పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నళినికుమారి, గ్రంథాలయాధికారిణి డాక్టర్ ఉషారాణి ఈ-వనరులపై అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా రూపొందించిన ప్రత్యేక ప్రచురణను అతిథులు ఆవిష్కరించారు.

బలిజలు కార్యోన్ముఖులు కావాలి



జిల్లా బలిజ నాయకులతో ముద్రగడ పద్మనాభం

కృష్ణదేవరాయకూడలి (తిరుపతి), న్యూస్‌టుడే: బలిజలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు కార్యోన్ముఖులు కావాలని కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం పిలుపునిచ్చారు. తిరుపతి నగరంలోని ఓ ప్రయివేటు హోటల్లో జిల్లా బలిజ సంఘం నాయకులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఏపీలోని కాపులు, బలిజలు ప్రభుత్వపరంగా గుర్తింపు కోసం చేపట్టిన ఉద్యమం సత్ఫలితాలిచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాపులను, బలిజలను బీసీల్లో చేర్చేందుకు సుముఖత వ్యక్తం చేయడం, శాసనసభలో తీర్మానం చేయడం శుభపరిణామమన్నారు. అయితే అయిదు శాతం రిజర్వేషన్‌తో ఏమాత్రం ఫలితముండదన్నారు. 15 శాతం రిజర్వేషన్ కోసం మరోమారు ఉద్యమించాల్సి వస్తుందని సూచించారు. అంతకు ముందు సార్వత్రిక ఎన్నికల్లోపు రాజకీయంగా ముందుకు నడిచేందుకు సన్నాహాలు చేసుకోవాలని సూచించారు. ఉద్యమ సమయంలో ముందుండి నడిపించిన నాయకులు ఆ పట్టు కోల్పోకుండా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం రాష్ట్ర నాయకుడు పోకల అశోక్‌కుమార్, తిరుపతి బలిజ సంఘం ఉపాధ్యక్షుడు బాలిశెట్టి కిషోర్, వైకాపా యువజన విభాగం తిరుపతి అధ్యక్షుడు బండ్ల లక్ష్మీపతి, జిల్లా నాయకులు ముద్ర నారాయణ, ఏసుదాసు, రామకృష్ణ, ప్రకాష్, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



- **ప్రతాప్ -** ఒక్కక్షణం
- **జయశ్యామ్-** 2 కంట్రీస్
- **విఖ్యాత్ -** ఇన్సిడెన్స్ (తె)
- **బిగ్‌సినిమా-** ప్రాజెక్టు జెడ్
- **వేల్‌రామ్స్-** హలో
- **జగత్-** ఎమ్‌సీఏ
- **శ్రీనివాస -** గరుడ వేగ
- **కృష్ణతేజ-**మరణ శాసనం
- **సంధ్య -** ఎమ్‌సీఏ
- **సీవీఎస్-**సప్తగిరి ఎల్ఎల్‌బీ
- **మినీప్రతాప్-**ఇన్సిడెన్స్ (తె)
- **శ్రీనివాసతేజ-** అమేజాన్ అడ్వెంచర్
- **పీజీఆర్-** హలో
- **తేజ -** సారథి
- **ఐ.ఎస్.మహల్-** నెక్స్ట్ నువ్వే
- **పళణి-** వేళక్కారన్, సక్కా పోదు పోదు రాజా
- **సీఎస్ సినిమాస్(దేవేంద్ర)-** జ్యూమాంజి

ఎర్రచందనం స్వాధీనం

ఒక్కరి అరెస్టు.. ఐదుగురు పరార్

వడమాలపేట, న్యూస్‌టుడే: ఎర్రచదనం దుంగలు, కారును స్వాధీనం చేసుకొని ఒక్కరిని అరెస్టు చేసిన సంఘటన వడమాలపేట మండలం రామసముద్రం సమీపంలోని సదాశివ కోన వంక వద్ద గురువారం చోటు చేసుకుంది. డీఎస్పీ నంజుండప్ప, సీఐ సాదిక్‌ఆలీల కథనం మేరకు.. వడమాలపేట ఎస్సై నాగేంద్రబాబు సిబ్బందితో సదాశివకోన వద్దకు వెళ్లి గాలింపు చేపట్టినట్లు తెలిపారు. ఆప్రాంతంలో నిలిచి ఉన్న కారును గమనించి పరిశీలించారు. అందులో 23 దుంగలు, కర్ణాటక రాష్ట్రం హోస్‌పేట తాలుకా కటికనహళ్లి గ్రామానికి చెందిన సయిద్ నజీర్ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా ఆరుగురు వచ్చినట్లు తెలిపాడన్నారు. మిగిలిన ఐదుగురు కొంత దూరంలో ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే గాలింపు చర్యలు చేపట్టగా పోలీసులను గమనించి పారిపోయారన్నారు. కారులో 23 దుంగలు ఉన్నాయన్నారు. కారు, దుంగలను స్వాధీనం చేసుకొని సయిద్‌నజీర్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. మిగిలిన ఐదుగురి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



పోలీసుల అదుపులో సయిద్‌నజీర్, ఎర్రచందనం దుంగలు

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



REAL ESTATE

16 లక్షల 20 వేలకే డబుల్ బెడ్‌రూమ్ అపార్టుమెంట్స్. చంద్రగిరి పట్టణంలో తిరుపతి మెయిన్‌రోడ్డునందు అంజనాద్రి రెసిడెన్సి-IIలో అలార్టెడ్ కార్ పార్కింగ్, లిఫ్ట్ విత్ పవర్ జనరేటర్, 24 గంటల నీటిసరఫరా సౌకర్యాలతో అపార్టుమెంట్ కట్టి అమ్మబడును. కారు పార్కింగ్ మరియు లిఫ్ట్‌నకు ఛార్జీలు అదనం. బుకింగ్‌లు ప్రారంభం. ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇన్‌కంటాక్స్ దాఖలాలు లేనివారికి కూడా బ్యాంకు రుణసదుపాయం కలదు. లార్వెన్ డెవలపర్స్, చంద్రగిరి. ✆ 93936 26376.

FLAT FOR SALE

తిరుపతి, కె.టి.రోడ్డు, లక్ష్మీ అపార్ట్‌మెంట్స్‌నందు అన్ని వసతులు గల 2 BHK ఫ్లాటు కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సంప్రదించండి ✆ 95151 25854, 98856 34077.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

PLOT FOR SALE

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి గుడికి 3KM సమీపంలో కొత్తూరు-గంగనగుంట వద్ద లక్ష్మీనారాయణ టెంపుల్ సిటి నందు Tuda ప్లాట్లు కలవు. ✆ 98490 99268.

MK GARDENS: ఏర్పేడు IIT, IISER, IT HUB లకు అతి చేరువలో హైవే మెయిన్ రోడ్డు వెంచర్‌లో స్పాట్ రిజిస్ట్రేషన్‌కు ప్లాట్లు కలవు. RKN Homes & Developers. ✆ 88015 01376, 90006 37999.

శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థలకు దగ్గరగా లారాగార్డెన్స్ TUDA అప్రూవల్ వెంచర్‌నందు Plots సేల్స్‌కు కలవు. Sq.ft. Rs.750/- only. Jan 3 నుండి 15వ తేదీలోపు Plot Book చేసుకున్నవారికి 1/2 Kg. వెండి ఫ్రీ. ✆ 98855 48822, 95055 78443.

నేషనల్ హైవేకి ఆనుకొని ఏర్పేడు-వెంకటగిరి రోడ్డులో 4 కి.మీ.లో అప్రూవ్డ్ ప్లాట్స్ అమరావతి టౌన్‌షిప్‌లో కేవలం చ.గజము 7,250/- మాత్రమే. ✆ 77022 89800.

ఏర్పేడు IISER ఇన్‌స్టిట్యూట్ ఆనుకొని జంగాలపల్లిలో హరికుసుమ గార్డెన్ డీలక్స్ నందు కేవలం 16,000/- లకే డైరక్ట్. ✆ 99662 62221.

తిరుపతికి 6 K.M. దూరంలో వకుళమాత గుడి సమీపాన బెంగుళూరు హైవేకి దగ్గరలో తుడా ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. అంకణం: 20,000/-. ✆ 94943 92069.

AGRIBUSINESS

FOR SALE

Mango Garden for Sale at Railway Koduru (Kadapa - Tirupati Main Road) -5 Kms from Town. Contact- 918610090933

AUTOMOTIVE

VEHICLES FOR SALE

ప్రకాశం జిల్లాలోని ఒక ప్రముఖ స్కూలు నందు 2014 మోడల్ రన్నింగ్ కండీషన్ గల 36 సీట్ల టాటా మార్కోపోలో స్కూలు బస్సు అమ్మబడును. Cont: 9642164119, 9666042243.

EDUCATION

SAP ABAP Free Demo on 6th January, 2018 at 4 PM at MJ Ziontech IT Solutions, Opp. Jagajeevan Park, Tirupati. ✆ 96185 98844.

HEALTH CARE

DIABETIES

డా॥నాగమ్మ హాస్పిటల్, మల్టీ స్పెషాలిటీ సెంటర్, షుగర్, డయాబెటీస్ సంబంధిత సమస్యలు, డయాబెటిక్ ఫుట్‌కేర్, Diabetic Unhealed Wounds, జ్వరం, బి.పి. సం॥ భవానీనగర్, తిరుపతి. ✆ 0877 2226533.

PEOPLE CARE

OLD AGE HOME

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.



JOBS

Wanted Doctors MBBS, DCH & Skin specialist. Ramachandra Hospital, Rajampet. ✆ 9666100254, 9866862008.

WANTED MATHEMATICS Teacher for PCR E.M. High School, P.K.Layout, Tirupati. ✆ 98498 78202.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

WANTED RECEPTIONIST & Student Councillors. Sal: Upto 12,000. Qlf: Any Degree. 2011- 2017 Pass Outs. Balaji Colony, Tirupati. ✆ 99665 57583.

Mars Pharma Pvt Ltd - area Sales Managers with relevant experience for H.Q Tirupati send Resume to email Id hr@marspharma.com

తిరుపతిలోని ప్రముఖ ISO సర్టిఫైడ్ వివాహ సంస్థ నందు పనిచేయుటకు లేడీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి. ✆ 0877-2245461, 98666 98833.

బెంగుళూరు & మీ జిల్లాలో పనిచేయుటకు ప్యాకింగ్ బాయ్స్, రూరల్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్, లేడీ టెలికాలర్స్, హెల్పర్స్, ITI & డిప్లొమా ఆల్ ట్రేడ్స్ M/F కావలెను. రూమ్ + మీల్స్ ఫ్రీ. జీతం: 12-18,000. ✆ 91647 79321, 91646 58147.

హోటల్‌లో తిరుపతినందు పనిచేయుటకు ఆడపనివారు & పురుషులు హెల్పర్స్, అసిస్టెంట్స్ అర్జంటుగా కావలెను. ✆ 97049 06250, 91820 23979.

VAGMI FINANCE, చిత్తూరునందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు 2 వీలర్ కలిగిన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 88951.

సూర్య హాస్పిటల్‌నందు పనిచేయుటకు నర్సులు GNM/ ANM, PRO లు, ఫార్మసిస్ట్‌లు, ఆయమ్మలు మరియు Tally తెలిసిన అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 95021 94848, 92477 99341.

శ్రీవెంకటశివ ఫుట్‌వేర్ షాప్‌నందు పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను. అర్హత: ఇంగ్లీష్ చదవడం, వ్రాయడం. తీర్థకట్టవీధి, తిరుపతి. ✆ 98480 37385, 86889 92019.

శ్రీసాయిరూప ఫైనాన్షియర్స్‌నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టూవీలర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male/ Female) కావలెను. Salary is based on experience. రేణిగుంట రోడ్డు, Opp. మానస హోటల్, తిరుపతి. ✆ 90005 05065, 98664 91239.

గాయత్రి హాస్పిటల్‌నందు పనిచేయుటకు Male Receptionist, ANM, GNM Sisters కావలెను. Qua: Degree. ✆ 0877- 2228082.

TET + DSC బోధించుటకు బోధనానుభవం గల ఫ్యాకల్టీ కావలెను. తెలుగు, సైకాలజి, సైన్సు, సోషియల్ సబ్జెక్టులను బోధించుటకు ఫ్యాకల్టీ కావలెను. ✆ 98498 49924.

MARKETING / SALES

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpopcorn.com) for Vizag Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

TOURS & TRAVELS

గోవా కర్ణాటక 20 క్షేత్రాలు ఈనెల 19న శిరిడి + 21 క్షేత్రాలు ఈనెల 29న, శివరాత్రికి రామేశ్వరం + 30 క్షే॥ ఫిబ్రవరి 7న, ఫిబ్రవరి 27న 5 రో॥ పూరియాత్ర. ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



మరుగుదొడ్ల నిర్మాణంలో
అక్రమాలపై విచారణ

➠ అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు

➠ జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండలం కొటాలూరు పంచాయతీలో మరుగుదొడ్లు నిర్మించకుండానే బిల్లులు మంజూరు చేసిన వైనంపై 'ఈనాడు'లో గురువారం 'సీఎం ఇలాకాలోనూ అక్రమాలు' అనే శీర్షికన వార్తాకథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా పాలనాధికారి పి.ఎస్.ప్రద్యుమ్న స్పందించారు. ఈ సందర్భంగా ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. "జిల్లాలో అవినీతికి పాల్పడిన వారిపై వరుసగా చర్యలు తీసుకుంటున్నాం.. నిన్ననే పులిచెర్ల జూనియర్ ఇంజినీరును సస్పెండ్ చేశాం. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టం.. క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేస్తామని' ' ఆయన హెచ్చరించారు. కుప్పంలో మరుగుదొడ్ల నిర్మాణాల్లో జరిగిన అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

7న తిరుపతిలో
స్వచ్ఛత కోసం 5కె పరుగు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా ఆదివారం (7న) 'స్వచ్ఛత కోసం పరుగెడదాం.. తిరుపతి నగరాన్ని అగ్రస్థానంలో నిలుపుదాం' అన్న నినాదంతో 5కె పరుగు నిర్వహిస్తున్నట్లు నగరపాలిక కమిషనర్ హరికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ప్రజలు ఆదివారం ఉదయం తిరుపతి-చంద్రగిరి మార్గంలోని పశువైద్య విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్దకు చేరుకోవాలని, అక్కడి నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు పరుగు తీసి తిరిగి పశువైద్య విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్దకు చేరుకోవలసి ఉంటుందని ఆయన వివరించారు. నగరపాలక సంస్థ నిర్వహించే ఈ పరుగు పోటీలో విజేతలకు రూ.5 వేలు మొదటి బహుమతి, రూ.3 వేలు రెండో బహుమతి, రూ.2 వేలు మూడో బహుమతి ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. ఈనెల 11న విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని ఆయన తెలిపారు.

చంటిబిడ్డ మృతిపై సీవీఎస్‌వో విచారణ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో చంటిబిడ్డ మృతిపై తితిదే ముఖ్య నిఘా, భద్రతాధికారి ఆకే రవికృష్ణ విచారణకు గురువారం ఆదేశించారు. ఘటనపై విచారణాధికారిగా వీఎస్‌వో సదాలక్ష్మిని నియమించారు. విశాఖపట్నం జిల్లా అనకాపల్లికి చెందిన తోట నూక అప్పారావు, నూకరత్నం దంపతులు కుమార్తె నక్షత్ర(1 సంవత్సరం)తో సహా గత నెల 28న తిరుమలకు వచ్చారు. ఆ రోజు శ్రీవారిని దర్శించుకుని యాత్రిసదన్-4లో బస చేశారు. శ్రీవారి ఆలయంలో తోపులాటలతో ఒత్తిడికి లోనైన చంటిబిడ్డను సేదతీర్చుతూ రాత్రి ఇక్కడే నిద్రించారు. ఉదయం నిద్రలేపి చూడగా స్పృహలేని పరిస్థితిలో బిడ్డ కనిపించింది. వెంటనే అశ్విని ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తేల్చారు. తితిదే అంబులెన్స్‌లోనే అనకాపల్లికి శవాన్ని తరలించారు. ఘటన వెలుగులోకి రాకుండా గోప్యంగా ఉంచారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై విమర్శలు తలెత్తడంతో సీవీఎస్‌వో విచారణకు ఆదేశించారు.

నేడు పారిశ్రామిక విద్యా సంస్థ భాగస్వామ్య కార్యక్రమం

➠ దేశంలోనే తొలిసారిగా పరిశ్రమలతో కలిసి నిర్వహణ ➠ పుత్తూరు సిద్దార్థ విద్యా సంస్థల ఛైర్మన్ అశోకరాజు వెల్లడి

తిరుపతి, ఈనాడు: పారిశ్రామిక విద్యాసంస్థ భాగస్వామ్య (ఇండస్ట్రీ అకడమియా పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమాన్ని పుత్తూరులోని సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రారంభించనున్నట్లు విద్యా సంస్థల ఛైర్మన్ అశోకరాజు పేర్కొన్నారు. కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపకులను పరిశ్రమల నిపుణులతో అనుసంధానం చేసి వాటి అవసరాలను తీర్చేందుకు అనుగుణంగా తీర్చిదిద్దడమే కార్యక్రమం ప్రధానోద్దేశమని తెలిపారు. గురువారం తిరుపతిలో అశోకరాజు మీడియాతో మాట్లాడారు. 'విద్యార్థి దశలోనే పరిశ్రమల అవసరాలకు తగినట్లు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టాం. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆటోమేషన్, రోబోటిక్స్ వినియోగం పెరగడంతో ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయి. ఏడాదికి 6 లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యను చదువుతుంటే కేవలం 10 శాతం మందికి మాత్రమే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. మిగిలిన 90 శాతం మందిలో అతి తక్కువ మంది పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. ఇంజినీరింగ్ పట్టా పొందినా సరైన నైపుణ్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మా కళాశాలలోని విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని వెళ్లే సమయానికల్లా.. ఉపాధి పొందడమో లేక పారిశ్రామికవేత్తగా ఎదగడమో.. అన్న లక్ష్యంగా విద్యార్థులను తయారు చేస్తామ'ని ఆయన వివరించారు. దేశంలోనే తొలిసారిగా సిద్దార్థ విద్యా సంస్థలో పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. 30 పరిశ్రమలతో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఒప్పందం వల్ల విద్యార్థులతో పాటు అధ్యాపకులు సైతం తమ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే తమ సంస్థలో ఇంక్యుబేషన్ కేంద్రం ద్వారా రెండు పరిశ్రమలను స్థాపించామని అశోకరాజు గుర్తు చేశారు. సిద్దార్థ విద్యా సంస్థల ఉపాధ్యక్షుడు పి.కె. ఘోష్ మాట్లాడుతూ విద్యా సంస్థలన్నీ సాంకేతికత విద్యలో వెనుకబడి ఉన్నాయని, ఇంజినీరింగ్ విద్య తరగతి గదుల్లో కూర్చొని నేర్చుకునేది కాదన్నారు. ఈ అంశాన్ని గుర్తించి కొత్త విధానానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పారిశ్రామిక విద్యా సంస్థ భాగస్వామ్య లోగోను ఆవిష్కరించారు.



లోగోను ఆవిష్కరిస్తున్న అశోకరాజు తదితరులు

అరణ్య రోదన


(మొదటి పేజీ తరువాయి) ట్రాక్టర్లు తోడేస్తున్నారు. అరణ్యకండ్రిక, తుమ్మూరు, నారాయణవనం, కొప్పేడు, పాలమంగళం గ్రామాల్లో వందలాది ఎకరాల లోపలకు వచ్చి మరీ ఇసుకను తోడేస్తున్నారు. అడిగిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు. తమ కళ్ల ముందే ఇసుకను తోడేస్తున్నా... ఏమీ చేయలేక గ్రామస్థులు మిన్నకుండిపోతున్నారు. దీంతో వందలాది ఎకరాలు బీడుగా మారుతున్నాయి.

❖ ఇక నదిలో బావులు వేసి... వాటికి మోటార్లు పెట్టి పైపుల ద్వారా సాగునీరు తీసుకెళ్తున్న వారి ఆశలు అడియాశలే అవుతున్నాయి. ఇసుక మొత్తం తోడేయడంతో రాళ్లు తేలి.. నీరు రావడం లేదు. దీంతో రైతులకు సాగునీరు కష్టంగా మారింది.



ఈనాడు కెమెరాలో చిత్రీకరిస్తుండగా అక్కడ నుంచి తరలిపోతున్న ట్రాక్టర్

నాకెవరు దిక్కు



నాకు ఏడు ఎకరాల మేర తల్లిదండ్రుల నుంచి సంక్రమించిన భూమి ఉంది. నదికి దగ్గరగా ఉండటంతో ఇటీవలే మామిడి మొక్కలు వేశాను. నాకు ఐదుగురు పిల్లలు. నా పొలంలోని ఇసుకను ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. అయ్యా... ఇదేమిటి..? అని అడిగితే ఎదురు తిరుగుతున్నారు. పోలీసు కేసులు పెట్టి మమ్మల్ని వేధిస్తున్నారు. ఇలా అయితే మొత్తం నా పొలం ఎందుకు పనికి రాకుండా పోతుంది.

- సులోచనమ్మ, అరణ్యకండ్రిక గ్రామం

నాకు ఇప్పుడు కూలీనే దిక్కు



గతంలో నాకు నదిలో బావి ఉండేది. ఇప్పటికీ మోటారుకు విద్యుత్తు బిల్లులు చెల్లిస్తున్నాను. అయితే ఇసుకను తోడేయడంతో నీరు రావడం లేదు. నా పొలాలన్నీ బీడుగా మారాయి. పంట సాగు చేయడం లేదు. నేను కూలీకి వెళ్తున్నా.

- సుబ్బారావు, పెద్ద పట్టెడ

నాకేమీ మిగల్లేదు

నాకు ఉన్నదే 80 సెంట్ల భూమి. మామిడి మొక్కలు నాటుకొని వ్యవసాయం చేసుకుంటున్నాను. నాకు, నా కుటుంబానికి దీనిపై వచ్చే లాభమే సంవత్సరం అంతా జీవనాధారం. ఇప్పుడు నా పొలంలోని సగం ప్రాంతాన్ని ఇసుక కోసం తవ్వేశారు. పెద్ద పెద్ద గోతులు చేసి... మట్టి కనిపించే వరకు తవ్వేశారు. ఇదేమిటని అడిగితే... దాడికి వస్తున్నారు. అధికారులకు చెప్పినా ఫలితం లేదు.

- నరహరి, అరణ్యకండ్రిక గ్రామం

మా దృష్టికి వస్తే చర్యలు

మా దృష్టికి ఇసుకను అక్రమంగా తోడుతున్నట్లు సమాచారం వస్తే వెంటనే స్పందిస్తున్నాం. మూడు నెలలుగా చాలా కేసులు నమోదు చేసి తహసీల్దారుకు అప్పగించాం. ఈ విషయంలో మేం ఎక్కడా వెనక్కు తగ్గేది లేదు.

- నరేంద్ర, ఎస్సై, నింద్ర

ఒకే ప్రాంతంలోని వారిపని

ఇదో పక్కా వృత్తిగా కొప్పేడుకు చెందిన ఓ వాడలోని వారు ఎంచుకున్నారు. యువ బృందాలుగా ఏర్పడి నాలుగు మండలాల పరిధిలో తమకు దొరికిన చోట దొరికినట్లుగా ఇసుకను తోడేస్తున్నారు. ఆ ప్రాంతానికి చెందిన వారు అరుణ నదిపైనే మొత్తం దృష్టి పెట్టి ఇసుకను తరలిస్తున్నారు. అధికారుల దాడులు ఎక్కువవుతున్న సమయంలో ట్రాక్టర్లకు ప్రభుత్వ కార్యక్రమలకు ఇసుకను తోలుతున్నట్లు బ్యానర్లు కట్టి మరీ అక్రమదందాను సాగిస్తున్నారు. అధికారులు మిన్నకుంటున్న సమయంలో వీరు భూముల యజమానులపై దాడులుచేసి మరీ దందా సాగిస్తున్నారు.

రీచ్ ఉన్నా.. పట్టించుకోరు

కొప్పెడ ప్రాంతంలో ప్రభుత్వ ఇసుక రీచ్ ఉంది. అయితే దానిలోకి ఎవరూ వెళ్లరు. అక్కడ ధరలతో పాటు... నదిలో ఎలాంటి ఇసుక లభించని చోటు. రీచ్ ప్రాంతంలో ఒక ట్రాక్టరు ఇసుక లేదు. ఆ ప్రాంతంలో పిచ్చి మొక్కలు మొలిచి అత్యంత దారుణంగా ఉంది.

తూముల ద్వారా నీటి తరలింపు..!

(మొదటి పేజీ తరువాయి) వ్యాససముద్రం, పెద్దతిప్ప సముద్రం చెరువుల్లోకి నీటిని తరలించాలన్నది ఇప్పటికే ఉన్న ప్రణాళిక. తద్వారా సుమారు 3.25 టీఎంసీల నీటిని నిల్వ ఉంచి పొలాలకు మళ్లించవచ్చని ఇంజినీర్లు తొలుత ప్రతిపాదించారు. ప్రాజెక్టు పనులు ఆఖరి దశకు వచ్చే సరికి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రాజెక్టు ప్రధాన కాలువ కర్నూలు, కడప, అనంతపురం మీదుగా సాగుతూ ఆఖరికి చిత్తూరుకు చేరుకుంటుంది. చిత్తూరుతో పోలిస్తే మిగిలిన జిల్లాలు అత్యంత కరవు ప్రాంతాలుగా అధికారులు చెబుతున్నారు. ఈ తరుణంలో చివరి ఆయకట్టుగా ఉన్న చిత్తూరుకు హంద్రీనీవా నీరు పూర్తిస్థాయిలో చేరుకుంటుందా.. అన్నది అనుమానంగా మారింది. కాలువకు నీటిని విడుదల చేసిన తర్వాత ఎగువన ఉన్న జిల్లాలు తొలుత వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఇదే నిజమైతే మున్ముందు నీటి కోసం జిల్లాల మధ్య చిచ్చు నెలకొనే ప్రమాదం ఉంది. దీన్ని గుర్తించిన అధికారులు ముందుగా వచ్చే నీటిని సద్వినియోగం చేసుకుని వినియోగించుకునేలా తాజాగా.. స్వల్పంగా మార్పులు చేసి ప్రభుత్వానికి నివేదించారు.

తూముల ఏర్పాటు..

కృష్ణా నది వరద నీటిని 120 రోజులపాటు హంద్రీ నీవా ప్రాజెక్టు ద్వారా కరవు ప్రాంతానికి మళ్లించేలా తొలుత నమూనాలు రూపొందించారు. నీటిని కాలువల్లో గ్రావిటీ ద్వారా కొంతదూరం.. ఎత్తిపోతల ద్వారా మరికొంత దూరం తరలించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు చివర్లో ఉన్న చిత్తూరు జిల్లా రైతులకు అన్యాయం జగరకూడదన్న ఉద్దేశంతో అధికారులు ప్రణాళికలు మారుస్తున్నారు. ఒకవేళ 120 రోజులపాటు నీరు రాకుంటే జిల్లా పరిధిలోని 1.81 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించడంతోపాటు తాగునీటి అవసరాలను తీర్చుకోవడం సాధ్యం కాదు. అదీకాకుండా ప్రాథమికంగా మూడు నాలుగేళ్లపాటు ప్రాజెక్టులో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉంటాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని కాలువకు తూములను ఏర్పాటు చేసి ప్రాథమికంగా ఉన్న 154 చెరువులతోపాటు వాటికి అనుసంధానంగా ఉన్న గొలుసుకట్టు చెరువులను నింపేందుకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. అదనపు పనులకు సుమారు రూ.40 కోట్లు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించారు. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే టెండరు ప్రక్రియ పూర్తి చేసి పనులు పూర్తి చేస్తామని జలవనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది ఆగస్టు నాటికి ఈ పనులు పూర్తి చేసి సెప్టెంబరు, అక్టోబరు ప్రాంతాల్లో చెరువులకు నీటిని తరలించేందుకు సిద్ధమవుతున్నారు.

ముఖ్యమంత్రి పర్యటన సాగనుందిలా!

(మొదటి పేజీ తరువాయి) ఖరారు చేశారు.

◆ 9న ఉదయం 11.30 గంటలకు శ్రీసిటీ చేరుకుంటారు. అక్కడ దేశంలోనే అతిపెద్ద అపోలో టైర్ల పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్నారు. పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం అవుతారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో రామకుప్పం మండలం ననియాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 2 గంటలకు ఎకో టూరిజం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. 2.05 గంటలకు రామకుప్పంలోని మోడల్ పాఠశాలను ప్రారంభిస్తారు. 2.10 గంటలకు 'ఓడీఎఫ్ రామకుప్పం'కు పునాది రాయి వేస్తారు. 2.15 గంటలకు భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణానికి, 90 బీటీ రోడ్లకు శంకుస్థాపనలు చేస్తారు. 'వాడవాడకు చంద్రన్న బాట'లో భాగంగా సీసీ రోడ్లను ప్రారంభిస్తారు. మైనారిటీ ప్రహరీ గోడల నిర్మాణానికి, రామకుప్పం తహసీల్దారు కార్యాలయ భవన నిర్మాణానికి, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి, ముసలిమడుగు చెరువు నిర్మాణానికి, రామకుప్పం మినీ మార్కెట్ యార్డులో భవనాలు, ఆర్అండ్‌బీ రహదారులకు శంకుస్థాపనలు చేయనున్నారు. గొర్రెల రుణాలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. 3 గంటలకు ననియాలలో 'జన్మభూమి- మాఊరు' గ్రామసభలో పాల్గొంటారు. 5 గంటలకు ననియాల నుంచి బయలుదేరి కుప్పంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహానికి చేరుకుంటారు. 8 గంటలకు కుప్పం నియోజకవర్గం కోర్ కమిటీ సమావేశంలో పాల్గొంటారు. రాత్రికి ఇక్కడే బస చేస్తారు.

◆10వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. 10 గంటలకు పీఈయస్ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకొని బయలుదేరి వెళతారు. సీఎం పర్యటన అధికారిక షెడ్యూల్ ఇంకా ప్రకటించాల్సి ఉంది.

రూ.152.61 కోట్ల విలువైన అభివృద్ధి పనులు..

ముఖ్యమంత్రి రామకుప్పం మండల పర్యటనలో భారీగా అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. అంతకుముందు శ్రీసిటీలో రూ.1,200 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయనున్న అపోలో టైర్ల పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం నుంచి రామకుప్పం మండల పరిధిలో రూ.152.61 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టనున్నారు. రూ.5కోట్లతో నిర్మించిన రామకుప్పం మోడల్ పాఠశాలను, రూ.35కోట్లలో చంద్రన్న బాట కార్యక్రమంలో భాగంగా నిర్మించిన సిమెంటు రోడ్లను ప్రారంభిస్తారు. రూ.15కోట్ల విలువైన గొర్రెల రుణాల యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. రూ..3కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏకో టూరిజం ప్రాజెక్టు, రూ.2.68 కోట్ల విలువైన ఓడీఎఫ్, రూ.2.78 కోట్ల విలువైన భూగర్భ మురుగునీటి కాలువ నిర్మాణం, రూ.79 కోట్ల విలువైన 90 బీటీ రోడ్లు, రూ.కోటి విలువైన 16 మైనారిటీ కమ్యునిటీ హాళ్లకు ప్రహరీ గోడలు, రూ.90 లక్షల విలువైన రామకుప్పం తహసీల్దారు కార్యాలయం, రూ.7కోట్లతో నిర్మించనున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్, రూ.70లక్షలతో నిర్మించనున్న ముసలిమడుగు చెరువు నిర్మాణం, రూ.75లక్షలతో మినీ మార్కెట్ యార్డులో భవనాలు, ఆర్అండ్‌బీ రహదారులకు సీఎం శంకుస్థాపనలు చేయనున్నారు.



చిత్తూరులో ర్యాలీ నిర్వహిస్తున్న పీవీకేఎన్, కృష్ణవేణి ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు



ప్లకార్డులు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్న కుప్పం పాఠశాల విద్యార్థులు

జన్మభూమిలో విద్యార్థుల భాగస్వామ్యం

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మూడోరోజు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా ఓడీఎఫ్ ప్రచారంలో విద్యార్థులను భాగస్వాములను చేశారు. ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి పీజీ స్థాయి వరకు 3.03 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారని డీఈవో పాండురంగస్వామి తెలిపారు. మరుగుదొడ్లను నిర్మించుకుందాం- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దౌర్జన్యం చేశారంటూ

శ్రీవారి సేవకుల ఫిర్యాదు

వాస్తవం కాదంటున్న తితిదే

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సేవకులపై దౌర్జన్యం జరిగినట్లు గురువారం ఫిర్యాదులు వచ్చాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నలుగురు సేవకుల బృందం శ్రీవారి సన్నిధిలోకి విధులకు వెళ్లగా ఆలయ పర్యవేక్షకులు దౌర్జన్యంగా బయటికి నెట్టేసినట్లు పీఆర్వో పేరిట రాతమూలకంగా ఫిర్యాదు చేశారు. బృందంలో వెంకటరాజు, వెంకటరెడ్డి, వెంకటసుబ్బయ్య, గురుప్రసాదరావు ఉన్నారు. వందలాది రూపాయలు ఛార్జీలు పెట్టుకుని శ్రీవారి సేవ కోసం వస్తే దౌర్జన్యంగా, మనోభావాలు దెబ్బతినేలా గెంటేయడం బాధగా ఉందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించగా ఎలాంటి ఘటన జరగలేదని, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో కోదండరామారావు సమక్షంలో శ్రీవారి సేవకుల ఎదుట పరిశీలించగా ఎలాంటి ఘటన జరిగినట్లు ఆధారాలు లభించలేదని పీఆర్వో రవి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన జారీ చేశారు.



ఫిర్యాదు చేసిన వెంకటరాజు

చిన్నప్పటి నుంచి ఆమెకు ప్రకృతి అంటే ఇష్టం..అందులో మొక్కలు పెంచడం మరీ ఇష్టం..ఆ ఇష్టమే 18 సంవత్సరాల క్రితం వృక్షయజ్ఞ ట్రస్టు ఏర్పాటుకు నాంది వేసింది..తాను సంపాదించిన డబ్బులో చాలా వరకు మొక్కలు పెంచడానికే ఆమె వినియోగిస్తున్నారు..మొక్కలపై ఆమెకున్న ఇష్టాన్ని గుర్తించిన భర్త చేదోడుగా నిలిచారు.. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వృక్షయజ్ఞ ట్రస్టు ద్వారా లక్షల మొక్కలు నాటడం, ఉచితంగా పంపిణీ చేశారు.. మొక్కలు కావాలని ఎవరు కోరినా..వారికి అందజేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ..అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు మదనపల్లెలోని టీచర్స్ కాలనీకి చెందిన విజయ.

మొక్కవోని విజయం

❖ 18 సంవత్సరాలుగా మొక్కలు పంపిణీ ❖ వృక్షయజ్ఞ ట్రస్టు ద్వారా సేవాకార్యక్రమం



విద్యార్థులతో కలసి చెట్లను కాపాడాలని ర్యాలీ చేస్తున్న వృక్ష యజ్ఞ ట్రస్టు వ్యవస్థాపకురాలు విజయ

మదనపల్లె (విద్యావిభాగం),న్యూస్‌టుడే: వృక్షయజ్ఞ ట్రస్టు ద్వారా మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షిస్తున్నారు. పంపిణీ చేసే మొక్కల్లో 30 శాతం పర్యావరణ పరిరక్షణ, 30 శాతం మొక్కలు భూమి పరిరక్షణ, 30 శాతం పండ్ల చెట్లు, పది శాతం పూలమొక్కలు నాటుతున్నారు. రైతులు ఎవరైనా మొక్కలు పెంచుకుంటామని వచ్చి ఆశ్రయిస్తే వారికి నేరేడు, మామిడి, వేప, కానుగ, రాగి మొక్కలను అందిస్తున్నారు. అలాగే సీతాకోక చిలుకలు, తేనెటీగలకు ఆహారం పెంచేందుకు పూలమొక్కలు అందజేస్తున్నారు. చిత్తూరు జిల్లాలోని చాలా మండలాలకు, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలకు ఎక్కువగా మొక్కలు పంపిణీ చేస్తున్నారు. ఇప్పటి వరకు 1600 నేరేడు చెట్లు రైతులకు పొలాల్లో నాటుకునేందుకు ఉచితంగా అందజేశారు.

ఆశ్రమాలు, ఆలయాలు, పాఠశాలలకు మొక్కలు పంపిణీ

సాధారణంగా ప్రజలు తీసుకెళ్లే చెట్లు, రోడ్డు పక్కన నాటే చెట్లు పశువులు తినేయడం, రోడ్లు వేసే సమయంలో కొట్టేస్తున్నారు. ఇది గ్రహించిన వృక్షయజ్ఞ ట్రస్టు ఆశ్రమాలు, ఆలయాలు, పాఠశాలలకు ఎక్కువగా మొక్కలు పంపిణీ చేశారు. సింహాచలం ఆలయం సమీపంలో 18 వేల మొక్కలు పెంచేందుకు ఇటీవలే ఆలయం వారి అనుమతి పొందారు. ఇందులో ఇప్పటికే వెయ్యి పైగా మొక్కలు నాటారు. అలాగే మదనపల్లె పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో, పాఠశాలల్లో మొక్కలు నాటించారు. ఎవరైనా మొక్కలు కావాలని వస్తే వారం రోజుల్లో వారికి అవసరమైన మొక్కలు తెప్పించి ఉచితంగా అందజేస్తున్నారు.



విజయ ఇంట్లో పంపిణీకి సిద్ధంగా ఉన్న పూల మొక్కలు

ట్రీగార్డుల పంపిణీ

వృక్షయజ్ఞ ట్రస్టు ద్వారా మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించేందుకు ట్రీగార్డులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇప్పటి వరకు 984 ట్రీగార్డును ఉచితంగా అందజేశారు. వీటిలో అత్యధికంగా తూర్పు గోదావరి జిల్లాలో 300 పైగా ఏర్పాటు చేశారు. మరో 300 ట్రీగార్డులు తయారవుతున్నాయని, వాటిని త్వరలోనే ప్రజలకు ఉచితంగా అందజేయనున్నామని చెప్పారు. ఇందుకోసం ట్రస్టు నిర్వాహకురాలు విజయ తన పుట్టినరోజులకు భర్త, కుటుంబ సభ్యులు ఇచ్చే బహుమతులకు బదులుగా మొక్కలను, ట్రీగార్డులు ఇప్పించుకుని వాటిని ప్రజలకు పంపిణీ చేస్తున్నారు.

నాడు నవ్వినవారే.. నేడు పొగడుతున్నారు



మొదట్లో రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేవాళ్లం. అప్పట్లో కొంత మంది మాకు వినిపించే విధంగానే.. ఈ ట్రస్టు వారికి ప్రభుత్వం నుంచి డబ్బు వస్తుంది, అందుకే ఎక్కడ పడితే అక్కడ చెట్లు నాటేస్తున్నారు అనేవారు. అప్పట్లో బాధ అనిపించినా..మనసుకు సర్ది చెప్పుకుని మొక్కలు నాటేందుకు పూనుకున్నాం. ఎంసీవీ ప్రసాద్, గుణశేఖర్, శివ, భువనేశ్వరితో పాటు మరో ముగ్గురితో కలసి ట్రస్టు ఏర్పాటు చేసుకున్నాం. కలసి మొక్కల పరిరక్షణకు కృషి చేస్తున్నాం. ప్రజలంతా మొక్కలు పెంచాలన్న సంకల్పం ఏర్పర్చుకుంటే వారం రోజుల్లో మదనపల్లె లాంటి పట్టణాలు హరితవనాలు అవుతాయి. ఎవరైనా మొక్కలు నాటుకోవాలని ఇష్టం ఉంటే..అది మాకు తెలియజేస్తే మేమే వచ్చి వారి ఇంటి ముందు మొక్కలు నాటిస్తాం. రోడ్ల పక్కన ఇళ్లు ఉంటే చెట్లను పరిరక్షించేందుకు ట్రీగార్డ్స్ కూడా ఉచితంగా అందజేస్తాం. ప్రజలు చేయాల్సింది ఒక్కటే మేము నాటిన మొక్కలను పరిరక్షించాలి. **- విజయ, వృక్షయజ్ఞ ట్రస్టు వ్యవస్థాపకురాలు**



పుత్తూరు భవిత కేంద్రంలో పిల్లలకు ఫిజియోథెరఫీ చేస్తున్న వైద్యులు కిషోర్

భావి భవిత పౌరులు

● వైకల్యాన్ని అధిగమిస్తున్న ప్రత్యేక అవసరాల చిన్నారులు ● జిల్లాలో 140 మంది చిన్నారులు పాఠశాలల్లో చేరిక ● తల్లిదండ్రుల మోములో ఆనందం

చిరునవ్వుతో చిన్నారులు అల్లర్లు చేస్తుంటే.. ఆ తల్లిదండ్రులకు చెప్పలేని సంతోషం. అదే చిన్నారులు మానసికంగా, శారీరకంగా వికలాంగులుగా ఉంటే ఆ తల్లిదండ్రుల మనోవేదన చెప్పనలవికానిది. గతంలో ప్రత్యేక అవసరాలుగల పిల్లలను ప్రవేటు వైద్యశాలల్లో చదివించేవారు. ఇది ఎంతో ఖర్చుతో కూడుకున్నది కావడంతో ఉన్న వాళ్లు మాత్రమే ఫిజియోథెరఫీ కేంద్రాలకు వెళ్లేవారు. పేద కుటుంబాల్లోని మానసిక వికలాంగులు, వినికిడిలోపం, మాటలు రాని వారి కోసం ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాల్లో నేడు పలువురు విద్యార్థులు శిక్షణ పొంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారు. దీంతో ఆ తల్లిదండ్రుల కళ్లలో ఆనందం మాటలకందనిది..



ఆనంద్, స్పీచ్ శిక్షకుడు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఒకప్పుడు పెద్ద కుటుంబాలకు మాత్రమే అందుబాటులో ఉన్న ఫిజియోథెరఫీ సేవలు నేడు పేద విద్యార్థులకు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. దీంతో విద్యార్థుల భవితలో పరివర్తన సాధ్యమవుతోంది. మానసిక వికలాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2011లో భవిత కేంద్రాలను ఏర్పాటు చేశాయి. ఈ కేంద్రాలు సర్వశిక్షా అభియాన్ నిధులతో నడుస్తున్నాయి. ఇక్కడకు వచ్చే చిన్నారులకు ఫిజియోథెరపీ చేయడం, సంబంధిత వైద్యుల సలహాలు, సూచనలు ఇవ్వడంతో కొంత మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. చిన్నారుల్లో మార్పులు వచ్చి పాఠశాలలకు వెళ్తుండడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో భవిత కేంద్రాలు మూడు మండలాలకు ఒక్కటి చొప్పున 22 ఏర్పాటు చేశారు. అందులో సుమారు 1500 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి శిక్షకులు అన్ని విధాలా సాయ పడుతున్నారు. వారిలో పరివర్తన తీసుకొస్తున్నారు.

వారానికో రోజు

ప్రత్యేక అవసరాలు, అంగవైకల్యం కలిగిన పిల్లలకు వారంలో ఒక రోజు ఫిజియోథెరఫీ చేయిస్తున్నారు. 6-14 సంవత్సరాలలోపు పిల్లలకు ఈ సేవలు అందిస్తున్నారు. భవిత కేంద్రంలో ఒక్కో చిన్నారికి రెండేళ్లు పాటు శిక్షణ ఉంటుంది. చిన్నారుల కాళ్లు, చేతుల్లో జీవం వచ్చేలా చికిత్సలు అందిస్తారు. వారిలో మార్పు వచ్చే వరకు కృషి చేస్తున్నారు. ప్రత్యేక అవసరాలగల చిన్నారులకు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆట, పాటల ద్వారా శిక్షణ ఇస్తూ వారి మానసికస్థితిని మెరుగు పరచడానికి కృషి చేస్తున్నారు. ఇక్కడకు మస్తిష్క, పక్షవాతం, నరాలు, కండరాల బలహీనతలు కలిగి నడవలేని చిన్నారులు వస్తున్నారు. ఇలాంటి వారందరికీ వ్యాయామం చేయిస్తున్నారు. స్విస్‌బాల్, ప్యారల్ బాల్, బ్యాలెన్స్ బోర్డు, 12 రకాల ఆట వస్తువులు ఆయా కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేసింది. వైద్యులు నిర్వహించే వ్యాయామ చికిత్సలతో ఆరు నెలల వ్యవధిలోపే కొంత మెరుగైన మార్పు కనిపిస్తోంది. ఇదే తరహాలో ఇంటి వద్ద తల్లిదండ్రులు శిక్షణ ఇస్తున్నారు. కేంద్రానికి చిన్నారులను తీసుకురావడానికి రవాణా కింద ప్రతినెలా రూ.250 అందజేస్తున్నారు. అయితే తమ పిల్లలతో ఎవ్వరో ఒక్కరు తోడు రావాల్సిందే. ఈ నేపథ్యంలో పేద కుటుంబాలు వారు కూలికి వెళ్లితే గాని పూట గడవని పరిస్థితిలో ఉండేవారు ఈ సౌకర్యానికి దూరం అవుతున్నారు. ప్రభుత్వం వారి కోసం ప్రత్యేకంగా చర్యలు చేపడితే మరింత మందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుంది.



శిక్షణ పూర్తయి పాఠశాలలో చేరుతున్న విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేస్తున్న దృశ్యం(దాచినచిత్రం)

150 మంది విద్యార్థులు చేరిక

భవిత కేంద్రంలో శిక్షణ పొందిన ప్రత్యేక అవసరాగల పిల్లలు సుమారు ఈ ఏడాది 150 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చే ముందు భవిత కేంద్రాల్లో కార్యక్రమం (ప్రీ మెయిన్‌స్ట్రీమ్ చైల్డ్ అండ్ టీచర్ అక్టివిటీస్ ప్రోగ్రాం) నిర్వహించి విద్యా సామగ్రిని అందిస్తున్నారు. పుత్తూరు భవిత కేంద్రం నుంచి ఈ సంవత్సరం 5గురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. దీంతో ఆ తల్లిదండ్రుల కళ్లలో ఆనందం అనిర్వచనీయం.

ప్రతి వారం తీసుకురావాలి



ప్రత్యేక అవసరాలగల పిల్లలను ప్రతివారం భవిత కేంద్రానికి తీసుకురావాలి. వారికి ఓపికగా చికిత్స చేయాలి. ఆపై కేంద్రంలో నేర్పిన శిక్షణను ఇంటి వద్ద తల్లిదండ్రులు వారితో చేయించాలి. అప్పుడు వారిలో పరివర్తన సాధ్యమవుతుంది. జిల్లాలో ప్రతి మూడు మండలాలకు ఒక భవిత కేంద్రం ఉంది. పుత్తూరులో ప్రతి సోమవారం చికిత్సలు అందిస్తున్నాం. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తే పిల్లల్లో మార్పు త్వరగా తీసుకురావచ్చు.

- కిషోర్, భవిత కేంద్రం ఫిజియోథెరఫిస్టు, పుత్తూరు

శిక్షణతో సాధ్యం



ప్రత్యేక అవసరాలగల పిల్లలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడంవల్ల మంచి ఫలితాలు సాధించవచ్చు. మొదటగా పిల్లలో ఉన్న లోపాలను గుర్తించాలి. ఆ మేరకు శిక్షణ ఇవ్వడంవల్ల వారిలో మార్పు తీసుకురావచ్చు. ఈ అవకాశాన్ని ప్రత్యేక అవసరాలగల పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకోవాలి. ప్రభుత్వం రవాణా చార్జీలు, మధ్యాహ్న భోజనాన్ని సమకూరుస్తుంది.

- హరికృష్ణ, ఆనంద్, ప్రత్యేక శిక్షకులు, భవిత కేంద్రం, పుత్తూరు

చికిత్సతోనే మాట వచ్చింది



నా కొడుకు పేరు జ్ఞానదీప్తి. చిన్నప్పటి నుంచి మాటలు రాలేదు. దీంతో భవిత కేంద్రంలో శిక్షణ ఇప్పించాను. ప్రస్తుతం మాటలు బాగా వస్తున్నాయి. మాటలు సరిగా రాక తమతో ముభావంగా ఉండేవాడు. ప్రస్తుతం మాటలు వస్తుండడంతో తమకెంతో సంతోషంగా ఉంది. కాపువీధిలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాను.

- గజలక్ష్మి, విద్యార్థి తల్లి, పుత్తూరు

చాలా మార్పు ...



నా కొడుకు పేరు గణేష్. మాటలు సరిగా రావు. దీనికి తోడు వినికిడి లోపం. దీంతో చాలా బాధపడ్డాం. భవిత కేంద్రంలో శిక్షణ ఇవ్వడంతో ప్రస్తుతం మాటలు వస్తున్నాయి. వినికిడి యంత్రం ప్రభుత్వం ఉచితంగా అందించారు. గత రెండేళ్లగా శిక్షణ ఇవ్వడంతో చాలా మార్పు వచ్చింది. చాలా సంతోషంగా ఉంది.

- ధనలక్ష్మి, విద్యార్థి తల్లి, పుత్తూరు



హిమాలయాల్లో ఎస్వీయూ సీమాస్‌కు చెందిన గణేష్, చిన్నికృష్ణ నాయక్, ధనుంజయ

'ఎత్తు'కు ఎదిగేందుకు ఎస్వీయూ విద్యార్థులు

● బేస్ క్యాంపులో శిక్షణ పూర్తి ● అనుమతుల కోసం నిరీక్షణ

తిరుపతి (ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ మార్షల్ ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ (సీమాస్)కు చెందిన అయిదుగురు విద్యార్థులు, తిరుపతికి నగరానికి చెందిన మరో ఇద్దరు అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. దేశంలో అత్యంత సాహసోపేతమైన యాత్రల్లో ఒకటైన ఎవరెస్ట్ అధిరోహణకు వీరు శిక్షణ పొంది అనుమతుల కోసం నిరీక్షిస్తున్నారు. ఇందుకు ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకొని నగరానికి తిరిగి వచ్చారు. ఒకట్రెండ్రోజుల్లో ఎవరెస్ట్ అధిరోహణకు అవసరమైన అనుమతులు వస్తాయని, వచ్చిన వెంటనే జమ్మూకశ్మీర్‌లోని లడక్‌కు బయలుదేరి వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. విజయవాడలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఎంపికల్లో సీమాస్‌కు చెందిన ఈ.గణేష్ (ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ), ఆర్.చిన్నికృష్ణ నాయక్ (బీపీఈడీ), ఎ.జశ్వంత్ (డిగ్రీ), శాంభవి (డిగ్రీ), ధనంజయ గౌడ్ (బీపీఈడీ)లతో పాటు తిరుపతికి చెందిన మనోజ్‌కుమార్, ప్రసాద్‌లు ఎవరెస్ట్ అధిరోహణకు అవకాశాన్ని పొందారు. గత నెల తొమ్మిదిన సిక్కిం కొండ ప్రాంతాల నుంచి హిమాలయాల అధిరోహణకు శ్రీకారం చుట్టారు. అయిదు వేల మీటర్ల ఎత్తు వరకు ఎక్కి నలభై రెండు కిలోమీటర్ల సాహస యాత్రను డిసెంబరు 20న పూర్తి చేశారు. ఈ ప్రయాణంలో దాదాపు 30 కొండలను దాటుకుంటూ ప్రయాణించినట్లు సీమాస్ విద్యార్థులు తెలిపారు. హిమాలయ పర్వతాల్లోని కాంచనజంగ ప్రాంతం వరకు తమ ప్రయాణం సాగిందన్నారు. అనంతరం ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడానికి ప్రాథమిక శిక్షణను బేస్ క్యాంప్‌లో పొందినట్లు వివరించారు. ఎవరెస్ట్ బేస్‌లో శిక్షణ పొంది ఎస్వీయూకు తిరిగొచ్చిన విద్యార్థులను ఉపకులపతి ఆచార్య దామోదరం, సీమాస్ డైరెక్టర్ ఆచార్య సుదర్శనం అభినందించారు.



ఎవరెస్ట్ బేస్‌లోని గ్లేసియర్‌పై శిక్షణ పొందుతున్న చిన్నికృష్ణ నాయక్

వాడుకున్న వారికి.. వాడుకున్నంత!

ముందుగా గదులు ఖాళీ చేస్తే నజరానా

తిరుమలలో సరికొత్త సౌలభ్యం

తిరుమల, తిరుపతి దేవస్థానం ఇటీవల సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకుంటూ భక్తులకు సౌకర్యాలను క్రమంగా విస్తరిస్తోంది. వసతి కల్పన విభాగంలోనూ వినూత్న మార్పులు తీసుకువస్తోంది. ఇందుకు కార్యాచరణ రూపకల్పనలో నిమగ్నమైంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) సహకారంతో సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తోంది. తద్వారా వినూత్న మార్పులు రానున్నాయి.

తిరుమల, న్యూస్‌టుడే

తిరుమలలో వివిధ విలువ గల అద్దె గదులు 6,500 వరకు ఉన్నాయి. నిత్యం గదుల కోసం యాత్రికుల నుంచి తీవ్ర పోటీ ఉంటుంది. సిఫార్సు లేఖలు, పైరవీలతో అధికారులపై ఒత్తిళ్లు అధికంగా ఉంటాయి. రద్దీ పెరిగిన సమయంలో గదుల కొరతతో ఆరుబయటే యాత్రికులు సేదతీరుతున్న సందర్భాలు కోకొల్లలు. ఈ నేపథ్యంలో తితిదే పలు చర్యలు తీసుకుంటోంది. అంతర్జాలంలో నిత్యం 1,500 గదుల వరకు తితిదే భక్తులకు కేటాయిస్తోంది. వీటి కేటాయింపులోనూ గదుల నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేసి మార్పులు తీసుకువచ్చి సత్ఫలితాలను సాధించింది. భక్తులు కేటాయించుకున్న గదిని నిర్దేశిత వ్యవధి కంటే ముందుగా ఖాళీ చేసే పక్షంలో కొంత మొత్తాన్ని ప్రోత్సాహంగా తితిదే తిరిగి చెల్లిస్తోంది. ఈ సౌలభ్యం కింద ఆన్‌లైన్ కింద గదులు పొందిన యాత్రికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ వ్యవస్థను కరెంటు బుకింగ్ కింద గదులు పొందే యాత్రికులకు కూడా వర్తింప చేయాలని తాజాగా సంకల్పించింది. అన్నీ సవ్యంగా సాగితే.. జనవరి నెలాఖరు నుంచి ఈ కొత్త విధానాన్ని ఆచరణలో పెట్టాలని తితిదే భావిస్తోంది. తద్వారా గదుల వినియోగ శాతం పెరిగి ఎక్కువ మంది భక్తులకు వసతి కల్పించవచ్చని భావిస్తోంది.



గదులు కేటాయించే పద్మావతి నగర్ విచారణ కార్యాలయం

తిరిగి చెల్లింపు ఇలా..

ప్రస్తుతం భక్తులకు 24 గంటల వ్యవధిలో ఖాళీ చేయాలనే షరతుపై దేవస్థానం గదులు కేటాయిస్తోంది. ఆన్‌లైన్‌లో గదులు పొందిన యాత్రికులు 18 గంటల్లోగా ఖాళీ చేసే పక్షంలో అద్దె మొత్తంలో 25 శాతం, 12 గంటల సమయంలో అయితే 50 శాతం తిరిగి చెల్లిస్తోంది. ఆన్‌లైన్‌లో నగదు చెల్లించిన కారణంగా ప్రోత్సాహక నజరానా తిరిగి సంబంధిత భక్తుడి ఖాతాలో జమవుతుంది. నగదు ప్రోత్సాహకం పట్ల ఆకర్షితులై 20 శాతం మంది యాత్రికులు ఈ సౌలభ్యాన్ని వినియోగించుకున్నారు. తద్వారా ఎక్కువ మందికి గదులు లభించే అవకాశం ఉందని దేవస్థానం గుర్తించింది. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లో మార్పులు తీసుకురావడానికి టీసీఎస్ సహకారంతో ఐటీ విభాగం కృషి చేస్తోంది. గదులను ఆధార్‌కార్డు అనుసంధానంతో కేటాయిస్తుంటారు. ఆధార్‌కార్డు ఉన్నవారికి బ్యాంకు ఖాతాలు అనుసంధానం కారణంగా ఆన్‌లైన్‌లో భక్తుల ఖాతాలకు నగదు చెల్లింపులకు సౌలభ్యంగా ఉంటుంది. అక్రమాలకు ఆస్కారం లేకుండా ఉండటానికి ఆన్‌లైన్ ద్వారా భక్తులకు ప్రోత్సాహక నగదు మొత్తం చెల్లింపునకు చర్యలు జరుగుతున్నాయి. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే అటు భక్తకోటికి ఇటు తితిదేకు ఉభయతారకంగా ఉపయుక్తంగా ఉండనుంది.

కష్టాల కుంపటి.. కిటికీలకు దుప్పటి

రుయా ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా ఎస్వీ మెడికల్ కళాశాల ఆవరణలో పారామెడికల్, పీజీ మెడికల్ విద్యార్థుల వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ సమస్యలతో విద్యార్థులు నిత్యం సహవాసం చేస్తున్నారు. గదుల నిండా చెత్తా చెదారం.. అపరిశుభ్రంగా వరండాలు దర్శనమిస్తున్నాయి. దుర్గంధభరితంగా మారడంతో విద్యార్థులు వ్యాధుల బారిన పడుతున్నారు. శుభ్రం చేయని మరుగుదొడ్లు.. అస్తవ్యస్తంగా థర్మాకోల్ రూఫ్.. చలి, దోమల నుంచి రక్షణగా కిటికీలకు దుప్పట్లు ఏర్పాటుతో విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. వర్షం కురిస్తే పరిస్థితి వర్ణనాతీతంగా మారుతోంది. సంబంధిత అధికారులు పర్యవేక్షించి తగు ఏర్పాట్లు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

- ఈనాడు, తిరుపతి




దుస్థితికి చేరిన థర్మాకోల్ రూఫ్



దుర్గంధభరితంగా మరుగుదొడ్లు



చలి నుంచి రక్షణ కోసం కిటికీలకు దుప్పట్లు ఇలా..



ప్రమాదకరంగా విద్యుత్ బోర్డు

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


honest - ఆనెస్ట్
honor - ఆనర్

బింబూ & బిబ్లూ అండమాన్‌లో సాహసాలు 2





ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనొప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

సబ్జెక్ట్ ల్యాబ్ సోషల్

ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?


కనుక్కోండి!



పూర్తి చేస్తారా?



గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి




స్కూల్ సవాల్

మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎస్‌వీఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్: 1. ఎంఎస్ స్వామినాథన్ 2. స్వామి దయానంద సరస్వతి 3. ఆర్యభట్ట
సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com


ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే, మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

మూడేళ్లలో స్మార్ట్ రైల్వేస్టేషన్

☛ హరిత భవనాలు, సౌరదీపాలు ☛ అత్యాధునిక భద్రత ప్రమాణాలు

తిరుపతి (రైల్వే), న్యూస్‌టుడే: వచ్చే మూడేళ్లలో తిరుపతి 'స్మార్ట్ రైల్వేస్టేషన్'ను అభివృద్ధి చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ ప్రకటించారు. తిరుపతి స్టేషన్‌కు దక్షిణం వైపున 5.5 లక్షల చదరపు అడుగులలో, ఉత్తరం వైపున 60 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. స్మార్ట్ రైల్వేస్టేషన్ ప్రణాళిక రూపకల్పనలో భాగంగా డీఆర్ఎం విజయ్ ప్రతాప్‌సింగ్, సీసీఎం గుణశేఖర్‌లతో కలిసి ఆయన గురువారం ఉదయం నుంచి సమీక్షలు, చర్చలు, పరిశీలనలతో సుడిగాలి పర్యటన చేశారు. రైల్వేస్టేషన్, గోవిందరాజపుష్కరిణి తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేషన్ దక్షిణం వైపున తితిదే సహకారంతో రాయలచెరువు మార్గం, డీఆర్ మహల్ రోడ్డుకు తితిదే సత్రాల మీదుగా అనుబంధ రోడ్డును నిర్మించి బైపాస్‌కు అనుసంధానం చేసే విధంగా ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి తిరుపతి స్టేషన్‌కు ఇరువైపులా ఉన్న ఎల్‌సీ గేట్ల వద్ద రైల్వే, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ.24 కోట్లతో ఆర్‌యూబీలను నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. స్టేషన్ ముందు భాగంలోని రిజర్వేషన్ కార్యాలయాన్ని తొలగించి పార్కింగ్ సౌకర్యాలకు, ఇతర వ్యాపార ప్రయోజనాలకు వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ హరికిరణ్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పథకంలో 800 ఎకరాలలో రూ.600 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రూ.1,000 కోట్లతో మౌలిక వసతులు, రూ.200 కోట్లతో 12 ఎకరాలలో ఆర్టీసీ బస్టాండ్, గోవిందరాజస్వామి పుష్కరిణి సుందరీకరణ, రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న నగరపాలక సంస్థ ఎకరా స్థలంలో మల్టీలెవల్ కార్‌పార్కింగ్, ట్రాఫిక్ పాయింట్స్, డ్రైనేజీ వ్యవస్థ సమూలంగా మార్పు, తదితర పనులు చేస్తున్నట్లు తెలిపారు. రైల్వేస్టేషన్ నుంచి విష్ణునివాసానికి ఉన్న తరహాలో ఆర్టీసీ బస్టాండ్ మీదుగా శ్రీనివాసానికి ప్రత్యేక వంతెనకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు తితిదే ఎస్టేట్ అధికారిణి, డిప్యూటీ కలెక్టర్ గౌతమీ శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు గోవిందరాజస్వామి పుష్కరిణిని తిరుమల తరహాలో ఆహ్లాదకరంగా తయారు చేస్తే భక్తులు ఇక్కడ సేదదీరుతారని నగర కమిషనర్ హరికిరణ్ రైల్వే అధికారులకు తెలిపారు. ఇందుకు రైల్వేస్టేషన్ ముందుభాగంలో ఉన్న రైల్వే రిజర్వేషన్ కార్యాలయాన్ని, పక్కన ఉన్న మరికొన్ని వ్యాపార సముదాయాలను తొలగించి ఖాళీగా ఉంచాలన్నారు. తద్వారా ప్రయాణికులు ఎదురుగా కనిపించే కోనేరు వద్దకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. తమ ప్రణాళికలలో ప్రధానమైన భవనాన్ని తొలగించి అక్కడ పార్కింగ్, కమర్షియల్ కాంప్లెక్స్‌ను నిర్మించామని రైల్వే అధికారులు తెలిపారు. సీసీఎం గుణశేఖర్ మాట్లాడుతూ రోడ్ కమ్ రైల్ టిక్కెట్ల ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు ఎక్కేందుకు ఉత్తర, దక్షిణ మార్గాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలక్ట్రికల్ డీఈఎం అంజయ్య మాట్లాడుతూ ఎల్ఈడీ వెలుగులు నింపాలని కోరగా భవిష్యత్తులో నిర్మించే భవనాలన్నీ హరిత భవనాలని, సౌరశక్తి విధానం తప్పనిసరి అని తెలిపారు. ఆర్పీఎఫ్ ఎస్పీ ఏలియా మాట్లాడుతూ రైల్వేస్టేషన్‌లో అంతర్జాతీయ స్థాయిలో భద్రత కల్పించాలని, అందుకు అనుగుణంగా డైనమిక్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. అడిషనల్ ఎస్పీ మురళి, తూర్పు డీఎస్పీ మునిరామయ్య, ట్రాఫిక్ డీఎస్పీ సుకుమారిలు మాట్లాడుతూ రైల్వేస్టేషన్ అభివృద్ధిలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సీసీ కెమెరాలు, లగేజీ స్కానింగ్, బ్యాగుల తనిఖీ పటిష్ఠంగా ఉండేలా భద్రతా పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. తిరుపతి శాసనసభ్యురాలు సుగుణమ్మ, తుడా ఛైర్మన్ నరసింహాయాదవ్, ఆర్ఎల్‌డీఏ ఉపాధ్యక్షులు రాకేష్ గోయల్, జోనల్ ఇంజినీర్ నీలకంఠారెడ్డి, సీనియర్ డీసీఎం రాకేష్, స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ, స్టేషన్ మేనేజర్ సుబోధ్‌మిత్ర, ఎలక్ట్రికల్ డీఈ చొక్కలింగం, రైల్‌నెట్ అధికారి నాగిరెడ్డి, నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ (ఎన్‌బీసీసీ), రైల్వే ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఆర్ఎల్‌డీఏ), ఇండియన్ రైల్వేస్టేషన్ ల్యాండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐఆర్ఎస్‌డీసీఎల్), ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం వీఐపీ లాంజ్‌లో తిరుపతి శాసనసభ్యురాలు ఎం.సుగుణమ్మ, తుడా ఛైర్మన్ నరసింహాయాదవ్‌లతో జీఎం వినోద్‌కుమార్ యాదవ్ వివిధ ప్రణాళికలపై ప్రత్యేకంగా చర్చించారు.



శాసనసభ్యురాలు సుగుణమ్మ, తుడా ఛైర్మన్‌లతో చర్చిస్తున్న జీఎం వినోద్‌కుమార్ యాదవ్

కాపు, ఓబీసీలకే ముఖ్యమంత్రి స్థానం

✷ ఏపీలో కనిపించని సామాజిక న్యాయం
✷ బలిజ, ఓబీసీ, దళితులు ఐక్యం కావాలి
✷ చింతామోహన్, ముద్రగడ సంయుక్త పిలుపు

తిరుపతి (రెవెన్యూ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక న్యాయం అమలు కావడం లేదని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్, రాష్ట్ర కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కాపు, ఓబీసీలకే ముఖ్యమంత్రి స్థానం దక్కాలని స్పష్టం చేశారు. చింతామోహన్‌తో ముద్రగడ గురువారం ఇక్కడ సమావేశమయ్యారు. ఇరువురు రెండు గంటల పాటు భేటీ అయ్యారు. అనంతరం చింతామోహన్ విలేకరులతో మాట్లాడుతూ దేశంలో 25 రాష్ట్రాల్లో సామాజిక న్యాయం అమలవుతోందన్నారు. తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, జమ్మూ కశ్మీర్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, ఛత్తీస్‌గఢ్, అసోం, పాండిచ్చేరిలలో గడచిన దశాబ్దకాలంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు చెందిన వ్యక్తులు ముఖ్యమంత్రులుగా కొనసాగారని గుర్తు చేశారు. ఏపీలో ఆరు దశాబ్దాలలో 40 ఏళ్లు ఒక వర్గం, 20 ఏళ్లు మరో వర్గం ముఖ్యమంత్రులుగా పాలిస్తున్నారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య, తరిమెల నాగిరెడ్డిలాంటి మహానుభావులు పుట్టిన రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలుకు నోచుకోకపోవడం అత్యంత దారుణంగా అభివర్ణించారు. నలభై ఏళ్లు పాలించిన వర్గానికి చెందిన 35 ఏళ్ల యువకుడు పాదయాత్ర పేరుతో ముఖ్యమంత్రి కావాలని పరితపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇరవై ఏళ్లు పాలించిన వర్గానికి చెందిన ముఖ్యమంత్రి అభ్యర్థి మరో అయిదేళ్లు అధికారం కోసం పోలవరం పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర జనాభాలో ఆరు శాతం ఉన్న ఈ రెండు సామాజిక వర్గాలు 90 శాతానికి పైగా ఉన్న ప్రజలను పాలిస్తూ, ఆకలి, నిరుద్యోగ సమస్యల్లోకి నెడుతున్నారని ఆరోపించారు. విభజన తర్వాత మిగిలిన 13 జిల్లాల్లో అయిదు జిల్లాలు ... పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంల నుంచి గడచిన ఏడు దశాబ్దాల కాలంలో ఏ ఒక్కరు ముఖ్యమంత్రి కాకపోవడం అప్రజాస్వామికమన్నారు. రానున్న ప్రజా యుద్ధంలో 90 శాతానికి పైగా జనాభా ఉన్న ఓబీసీలు, కాపు, బలిజ, దళితులు ఐకమత్యంగా రాజ్యాధికారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంపన్నులు, నిరుపేదలకు మధ్య జరిగే ఎన్నికల రణక్షేత్రంలో అంతిమ విజయం నిరుపేదలేదేనని జోస్యం చెప్పారు. ఈ భేటీలో కాపు ఉద్యమ నాయకులు పోకల ఆశోక్‌కుమార్, ఏసుదాసు, ప్రకాష్, ఆకుల రామకృష్ణ, గుండా రమణ, చంటిబాబు, తుమ్మల రమేష్, రవికుమార్, పూతలపట్టు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



చింతామోహన్‌తో కలిసి అల్పాహారం స్వీకరిస్తున్న ముద్రగడ పద్మనాభం

అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తా

✷ పలకరింపులు ముచ్చట్లతో సాగిన జగన్ పాదయాత్ర ✷ నేడు సదుంలో బహిరంగ సభ

సదుం, న్యూస్‌టుడే: వైకాపా అధికారంలోకి రాగానే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని రాష్ట్ర వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన నిర్వహిస్తున్న ప్రజాసంకల్ప యాత్ర గురువారం పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండలానికి చేరుకుంది. ఉదయం కలికిరి మండలంలో యాత్ర పూర్తి చేసుకుని సదుం మండలం 78-ఏ చింతమాకులపల్లె క్రాస్‌కు చేరుకోవడంతో పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీఎత్తున అభిమానులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అక్కడ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జగన్ మండలంలో పాదయాత్ర మొదలైంది. దారి పొడవునా.. అందరినీ పలకరిస్తూ ముందుకు సాగారు. ఊటుపల్లె క్రాస్, మిట్టపల్లె, పెద్దూరు, చెరువుముందరపల్లె, చెనకవారిపల్లె, కురవపల్లె గ్రామాల్లో వైకాపా జెండాను ఆవిష్కరించారు. ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలంటూ పాలమంద జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తెచ్చారు. పింఛన్లు, పక్కాగృహాలు, తదితర సమస్యలను ఆయనకు విన్నవించారు. కొద్దిరోజులు ఓపిక పట్టాలని దేవుడు కరుణిస్తే వైకాపా ప్రభుత్వం ఏర్పడి సమస్యలు తీరుతాయని ఆయన భరోసా ఇచ్చారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, రైతులు, విద్యార్థులతో ముచ్చటించారు. సెల్ఫీలు దిగారు. అనంతరం యాత్ర ముగించుకుని రాత్రి బస ప్రాంతానికి చేరుకున్నారు. జగన్ వెంట రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, చింతల రామచంద్రారెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి ద్వారకానాథరెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాలమంద గ్రామంలో పాదయాత్రలో పాల్గొన్న జగన్‌మోహన్‌రెడ్డి

నేటియాత్ర

కంభంవారిపల్లె పంచాయతీలో గాండ్లపల్లె, కంభంవారిపల్లె, రెడ్డివారిపల్లెక్రాస్, మఠంమిట్ట మీదుగా యాత్ర శుక్రవారం సదుంకు చేరుకోనుంది. సదుంలో ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన పంచాయతీ బస్‌షెల్టర్‌ను జగన్ ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. భట్టువారిపల్లె, గొడ్లవారిపల్లె, బూరగమంద క్రాస్ వరకు మండలంలో యాత్ర కొనసాగనుంది. పర్యటన విజయవంతానికి వైకాపా నాయకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.

శ్రీసిటీలో సిమ్స్ కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం

సత్యవేడు, న్యూస్‌టుడే: శ్రీసిటీలో ఎస్ఆర్ఎం మెడికల్ సైన్స్ సంస్థకు చెందిన ప్రత్యేక మెడికల్ కేర్ సెంటర్ ఏర్పాటుకు గురువారం జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న ఆధ్వర్యంలో ఎండీ రవీంద్రసన్నారెడ్డి, సిమ్స్ హాస్పిటల్స్ ఉపాధ్యక్షుడు రాజుశివస్వామి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రద్యుమ్న మాట్లాడుతూ జాతీయ రహదారి సమీపంలో ఉండడం, అంతర్జాతీయ పరిశ్రమలు కొలువుదీరిన శ్రీసిటీ పారిశ్రామిక నగరంలో సిమ్స్ మెడికల్ కేర్ సెంటర్ ఏర్పాటు కావడం స్థానికులకు వరమని పేర్కొన్నారు. ప్రధానంగా తూర్పు మండలాల్లో డెంగీ బెడద ఉన్న నేపథ్యంలో వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే ఇక్కడే చికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడాలని ఆయన కోరారు. భారీ పరిశ్రమలకు నెలవైన శ్రీసిటీలో అంతర్జాతీయ స్థాయి వైద్యసేవలు అందించేందుకు కృషిచేస్తామని రాజుశివస్వామి తెలిపారు. ప్రస్తుతం మెడికల్ సెంటర్ ద్వారా ప్రాథమిక వైద్య సేవలతో పాటు, ఎమర్జెన్సీ కేర్, ట్రామా కేర్ వైద్యసేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. రవీంద్రసన్నారెడ్డి మాట్లాడుతూ మౌలిక వసతులు, సామాజిక సదుపాయాలతో పాటు ప్రపంచశ్రేణి వసతులు కల్పించడానికి ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఫ్రాంటియర్ లైఫ్ లైన్ హాస్పిటల్ వారు మెడికల్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 1 నుంచి సిమ్స్ సంస్థ శ్రీసిటీ మెడికల్ సెంటర్‌ను నిర్వహించనుంది.



కలెక్టర్ ఆధ్వర్యంలో ఒప్పంద పత్రాలు మార్చుకున్న ఎండీ, సిమ్స్ వైస్ ప్రెసిడెంట్

కార్పొరేషన్ రుణాల మంజూరులో చొరవ చూపాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: జిల్లాలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిష్టియన్, కాపు కార్పొరేషన్ రుణాల మంజూరులో బ్యాంకర్లు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. గురువారం రాత్రి పుత్తూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి బ్యాంకర్లతో కార్పొరేషన్ రుణాల మంజూరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఎంపిక చేసిన లబ్ధిదారులకు రుణాల మంజూరుకు సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ నిర్దేశం మేరకు అన్ని బ్యాంకులు కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని బ్యాంకుల వారీగా ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు ఎన్ని, ఇప్పటి వరకు ఎన్ని పరిష్కరించారని అడిగితెలుసుకున్నారు. అలాగే అపరిష్కృతంగా ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 చంద్రమౌళి, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ఈడీలు కనకనరసారెడ్డి, మురళీధరమూర్తి, సాంఘిక సంక్షేమశాఖ జేడీ విజయ్‌కుమార్, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

నేడు డయల్ తితిదే ఈవో కార్యక్రమం

తిరుమల, న్యూస్‌టుడే: భక్తుల సందేహాలు, సమస్యలను విన్నవించుకునేందుకు ఉద్దేశించిన 'డయల్ తితిదే ఈవో' కార్యక్రమం శుక్రవారం జరగనుంది. తిరుమల అన్నమయ్య భవన సమావేశ మందిరం నుంచి ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య తితిదే కార్యనిర్వహణాధికారి(ఈవో) అనిల్‌కుమార్ సింఘాల్ ఈ ఫోన్‌ఇన్‌లో పాల్గొననున్నారు. స్థిరవాణి సంఖ్య 0877- 2263261 ద్వారా భక్తులు ఈవోతో మాట్లాడే అవకాశం ఉంటుంది. శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవా టిక్కెట్లు, వసతి తదితర తితిదే సంబంధపరమైన సమస్యలను ప్రస్తావించవచ్చు. దేవస్థానం పరంగా యాత్రికులకు మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడానికి సలహాలు, సూచనలు చేయవచ్చు. భక్తులు ప్రస్తావించే అంశాలకు తితిదే ఈవో సమాధానాలు ఇస్తారు. కార్యక్రమానికి దేవస్థానంలోని వివిధ విభాగాధిపతులు హాజరుకానున్నారు.



మృతి చెందిన సింహం అన్వర్

వృద్ధ సింహం రికార్డు! 30 ఏళ్లకు మృతి

మంగళం (తిరుపతి), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో సింహం అన్వర్ (30 ఏళ్లు) గురువారం మృతి చెందింది. జూ క్యూరేటర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ సింహాన్ని రాజస్థాన్ సమీపంలోని మిత్ర ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న జంబో-2 సర్కస్ నుంచి 2006లో తీసుకువచ్చామని తెలిపారు. అప్పట్లో దాని వయసు 19 సంవత్సరాలని, సర్కస్‌లో ఉన్న కారణంగా బాగా బలహీనంగా ఉండేదని చెప్పారు. ఆ సమయంలో జూలో మంచి ఆహారం, నిరంతర పర్యవేక్షణ, వైద్య సదుపాయం కల్పించిన కారణంగా ఆరోగ్యవంతంగా మారిందన్నారు. సహజంగా సింహాలు అడవిలో ఉంటే 15 నుంచి 19 సంవత్సరాలు జీవిస్తాయన్నారు. జూపార్కులో సంరక్షణలో ఉంటే 20 నుంచి 25 సంవత్సరాలు జీవిస్తాయన్నారు. అన్వర్ మాత్రం ఎస్వీ జూపార్కులో ఆహ్లాదకరమైన శేషాచల అడవుల వాతావరణంలో సుదీర్ఘంగా 30 ఏళ్లు జీవించగలిగిందన్నారు.

ప్రాజెక్టు ఫెలోకు ఆహ్వానం

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వర ఆర్ట్సు కళాశాల(తితిదే) రసాయన శాస్త్ర విభాగంలో ప్రాజెక్టు ఫెలో నియామకానికి ఈనెల 8న ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ కె.శివకుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిశోధన సంస్థ(యూజీసీ) విభాగంలో ఈ ప్రాజెక్టు మంజూరైంది. రసాయన శాస్త్రంలో పీజీలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈనెల 8న మధ్యాహ్నం మూడు గంటలకు ఎస్వీ ఆర్ట్సు కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో సంబంధిత ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావ్', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 క్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 ఢీజే
09:45 స్టే..ఫూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస – (ఉ.6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
- ★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
- ★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్-బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

(ఎస్వీబీసీ) ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లికార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి టీవీ ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

జీ తెలుగు ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

మా ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

జెమిని ఉదయం: 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

హెచ్‌బీఓ ఉదయం: 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌స్పెక్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

నువ్వు సాగులో మెలకువలు

నూనె గింజల పంటల్లో నువ్వు ప్రధాన పంట. రబీ సీజన్లో జలవనరుల ఆధారంగా విస్తారంగా సాగు చేసేందుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. విత్తనం ఎంపిక, సాగులో పాటించాల్సిన మెలకువలను ఊటుకూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఇ.అరుణ, జి.కరుణాసాగర్ సూచించారు.

నేలలు: మురుగు నీరు నిలవని తేలికపాటి నేలలు శ్రేష్ఠం. ఆమ్ల, క్షార గుణాలున్న నేలలు సాగుకు అనువు కాదు.

విత్తనం, విత్తే పద్ధతి: ఎకరాకు 2.5 కిలోల విత్తనం కావాలి. విత్తనానికి మూడింతల ఇసుక కలిపి గొర్రుతో వరుసల్లో విత్తుకోవాలి.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి 3 గ్రాములు థైరమ్ లేదా కాప్టాన్ లేదా మాంకోజెబ్‌తో విత్తనశుద్ధి చేయాలి.

విత్తే దూరం: వరుసల మధ్య 30 సెం.మీ, మొక్కల మధ్య 10 సెం.మీ. ఉంచి విత్తుకోవాలి.

రకాలు: నల్లగింజ రకాలు గౌరి, మాధవి, వైఎల్ఎం-11, వైఎల్ఎం-17, వైఎల్ఎం-66, తెల్ల గింజ రకాలు రాజేశ్వరి, శ్వేతాతిల్, హిమ.

ఎరువులు: ఎకరాకు 24 కిలోలు నత్రజని (54 కిలోలు యూరియా), 8 కిలోలు భాస్వరం, (50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్), 8 కిలోలు పొటాష్ (14 కిలోలు మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. నత్రజని సగ భాగం, పూర్తి భాస్వరం, పొటాష్ ఎరువులను ఆఖరి దుక్కిలో వేసి కలియదున్నాలి. మిగతా సగభాగం నత్రజని ఎరువును విత్తిన నెల రోజులకు కలుపు తీసిన తరువాత వేసుకోవాలి. భాస్వరం ఎరువును సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రూపంలో వాడినప్పుడు అదనంగా కాల్షియం, గంధకం లభించి దిగుబడి పెరుగుతుంది.

నీటి యాజమాన్యం: విత్తిన వెంటనే మొదటి తడిఇవ్వాలి. విత్తిన 35-40రోజుల నుంచి 65-70 రోజుల వరకు నీటి ఎద్దడి లేకుండా చూడాలి.

కలుపు నివారణ, అంతరకృషి: పెండిమిథాలిన్ ఎకరాకు ఒక లీటరు చొప్పున విత్తిన వెంటనే లేదా మరుసటి రోజు పిచికారి చేయాలి. మొక్కలు మొలిచిన 15 రోజులకు అదనపు మొక్కలను తీసివేయాలి. విత్తిన 20-25 రోజులకు గొర్రుతో అంతరకృషి చేయాలి.



పంట కోత: ఆకులు పసుపు రంగులోకి మారి రాలటం ప్రారంభమైన తరువాత 75 శాతం కాయలు లేత పసుపు వర్ణంలోకి వచ్చినప్పుడు పైరు కోయాలి. కోసిన పంటను కట్టలుగా కట్టి తల్లకిందులుగా పెట్టాలి. 5 లేదా 6 రోజులు ఎండిన తరువాత కట్టెలతో కొట్టి నూర్పిడి చేయాలి. గింజల్లో తేమ తగ్గే వరకు ఎండలో ఆరబెట్టాలి. గోనె సంచుల్లో నిల్వ చేయాలి. సంచులపై మలాథియాన్ పొడి చల్లాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీనివల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

- ★ మొక్కజొన్న జల్లు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.
- ★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.
- ★ పొద్దుతిరుగుడులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.
- ★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష



సీఎం కార్యక్రమ ఏర్పాట్లపై చర్చిస్తున్న జిల్లా పాలనాధికారి, జిల్లా ఎస్పీ

చిన్నపాండూరు (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: ఈ నెల 9న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను పురస్కరించుకొని జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న, జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు గురువారం చిన్నపాండూరులో పర్యటించి ఏర్పాట్లను సమీక్షించారు. మండలంలోని చిన్నపాండూరు పంచాయతీ వీకేఆర్‌వైకాలనీ వద్ద అపోలో టైర్ల పరిశ్రమకు సీఎం చేతుల మీదుగా భూమి పూజ చేపటనున్న నేపథ్యంలో సీఎం పర్యటన సాఫీగా జరిగేలా జిల్లా పాలనాధికారి వీకేఆర్‌వైకాలనీకి చేరుకొని పలు అంశాలపై పోలీస్‌అధికారులు, అపోలో పరిశ్రమ నిర్వాహకులతో చర్చించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ నుంచి దిగడానికి ముందుగా తీర్చిదిద్దుతున్న హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలం సమీపంలోనే 132 కేవీ టవర్ల విద్యుత్‌తీగలున్న నేపథ్యంలో హెలిప్యాడ్ స్థలాన్ని మరోచోట పరిశీలించారు. అక్కడ నుంచి సభావేదికకు చేరడానికి మార్గం అనువుగా లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా సభావేదికకు సమీపంలోనే మరో స్థలాన్ని ఎంపిక చేశారు. అనంతరం పరిశ్రమలశాఖ, ఏపీఐఐసీ అధికారులతో చర్చించి సీఎం పర్యటనపై రూపొందించిన రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖులు, ఇతర అధికార, ప్రజాప్రతినిధులు, నాయకుల వాహనాలను నిలిపేలా ఏర్పాటుచేసిన పార్కింగ్ వసతులపై ఆరా తీశారు. సభావేదికలో సీఎంతోపాటు ఆసీనులయ్యే మంత్రులు, పరిశ్రమల ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో వెరసి 40 మందికి వేదిక రూపొందించాలని నిర్వాహకులను ఆదేశించారు. సీఎం ప్రసంగానికి వీలుగా స్థానికులతోపాటు, శ్రీసిటీలోని ట్రిపుల్‌ఐటీ, ఇంజినీరింగ్ విద్యార్థులను అనుమతి ఇచ్చే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భూమిపూజ మహూర్త వేళలపై ఆరా తీశారు. భూమిపూజ కార్యక్రమానికి ఉదయం 11.20 గంటలకు సీఎం ఇక్కడకు చేరుకుంటారు. 11.45గంటలకు భూమిపూజ అనంతరం సభలో ప్రసంగిస్తారు. 12.45-1.00 గంటల సమయంలో కుప్పంనకు బయలుదేరుతారు.

ఆటోమొబైల్ రంగానికి ప్రధానకేంద్రంగా ఏపీ

ఆటోమొబైల్ రంగంలో అతిపెద్దపరిశ్రమ ఐన అపోలో టైర్ల పరిశ్రమ ఏర్పాటుతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచి పారిశ్రామికంగా ముందడుగు వేసిందని జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న అన్నారు. గురువారం ఇక్కడ ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కృషి ఫలితంగా భవిష్యత్‌లో అనేక పరిశ్రమలు తరలిరానున్నట్లు తెలిపారు. రూ.1200 కోట్ల పెట్టుబడులతో, 600 మందికి ప్రత్యక్షంగా, మరో 600 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించేలా అపోలో పరిశ్రమ లక్ష్యంగా ఉందన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం అనిల్‌కుమార్‌రెడ్డి, ఏపీఐఐసీ జీఎం ఐఎల్‌రామ్, డీఎస్పీ భవానీ శ్రీహర్ష, సీఐ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పర్యవేక్షణ అధికారి సస్పెన్షన్



ధనపాల్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో అన్నదానం, ప్రసాదాల తయారీ విభాగాల పర్యవేక్షణ అధికారి ధనపాల్‌పై ముక్కంటి ఆలయ ఈవో భ్రమరాంబ గురువారం సస్పెన్షన్ వేటు వేసింది. పర్యవేక్షణ అధికారి ఆలయ ఆవరణలోని సుపథ మండపంలో ఉన్న అన్నదాన విరాళాల స్వీకరణ కేంద్రం (డొనేషన్ కౌంటర్) ద్వారా ముందస్తు అనుమతి లేకుండా 27,500 రూపాయలు నగదు వాడుకోవడం ఆలస్యంగా వెలుగుచూసింది. ఆలయ ఈవో భ్రమరాంబ గురువారం తనిఖీలు నిర్వహించగా సుపథ మండపం వద్ద డొనేషన్ కౌంటర్‌లో తక్కువగా వచ్చిన మొత్తం గురించి విచారణ చేపట్టగా ఆలయ సూపరింటెండెంట్ ధనపాల్ తీసుకున్నట్లు అక్కడి ఉద్యోగులు తెలిపారు. ఆలయ దర్శనార్థం వచ్చే వీవీఐపీలకు ఆలయం తరపున చీరలు, పంచెలను కానుకగా ఇస్తుంటారు. అక్కడి కేంద్రంలో దేవాదాయ శాఖ మంత్రికి సంబంధించిన వాళ్లు దర్శనార్థం వచ్చారంటూ 16 చీరలు, 20 పంచలు తీసుకున్నట్లు అక్కడి ఉద్యోగులు తెలిపారు. దీంతోపాటు ఆలయంలోని ప్రసాదాల తయారీ కేంద్రం నుంచి అనధికారికంగా రూ.3 వేలు విలువ చేసే లడ్డూలు, వడలు తీసుకున్నట్లు ఈవో విచారణలో తేటతెల్లమైంది. ఇటీవల సంవత్సరాది సందర్భంగా ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న వేడాం సమీపంలోని భైరవకోనలో ఆలయ శాస్త్ర సంప్రదాయాలకు విరుద్ధంగా అర్ధరాత్రి సమయంలో పూజలు నిర్వహించడానికి సంబంధించి వీడియో టేపులు ఈవోకు రావడం జరిగింది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుని ధనపాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలోనూ.. ఇలాగే ముందస్తు అనుమతి లేకుండా డబ్బులు వాడుకున్నందుకు ఇదే ఉద్యోగి సస్పెండ్ అయిన విషయం విదితమే.

17 నుంచి దేవుని కడపలో బ్రహ్మోత్సవాలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదేకి అనుబంధంగా ఉన్న కడప నగరంలోని దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17 నుంచి 27 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. 17న అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, సంగీత కచేరీలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వాహన సేవల వివరాలు

తేదీ	ఉదయం	రాత్రి
18న	ధ్వజారోహణం	చంద్రప్రభ
19న	సూర్యప్రభ	పెద్దశేష
20న	చిన్నశేష	సింహ
21న	కల్పవృక్ష	హనుమంత
22న	ముత్యపుపందిరి	గరుడ
23న	కల్యాణోత్సవం	గజ
24న	రథోత్సవం	ధూళి ఉత్సవం
25న	సర్వభూపాల	అశ్వ
26న	వసంతోత్సవం, చక్రస్నానం	
	హంస వాహనం,	ధ్వజావరోహణం
27న	స్నపన తిరుమంజనం	పుష్పయాగం

గణితం... అత్యంత ప్రధానం

ఆచార్య విజయభాస్కర్ రావు



ప్రసంగిస్తున్న ఆచార్య విజయభాస్కర్ రావు

తిరుపతి (బాలాజీకాలనీ), న్యూస్‌టుడే: గణితశాస్త్రం ప్రతి మనిషి జీవితంలో అత్యంత ముఖ్యమైన భాగమని, లెక్కించడం, నమూనాల రూపకల్పన, సమయ గణన వంటి అనేక అంశాలు వ్యక్తిని తీర్చిదిద్దుతాయని, విద్యార్థులకు గణితం పట్ల చిన్నప్పటి నుంచే ఆసక్తిని పెంపొందింపజేయాలని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం డీన్ ఆచార్య విజయభాస్కర్ రావు పేర్కొన్నారు. స్థానిక ఎస్వీయూ క్యాంపస్ స్కూల్‌లో గురువారం ఆంధ్రప్రదేశ్ శాస్త్ర, సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో 'గణిత పండుగ' ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయభాస్కర్ రావు మాట్లాడుతూ గణితాన్ని నేర్చుకున్నప్పుడే జీవితంలో విజయం సాధించగలరని, శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు, పోటీ పరీక్షలలో విజయం సాధించాలన్నా గణితం అత్యంత అవసరమని గుర్తు చేశారు. వేద విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ విశ్వనాథం మాట్లాడుతూ గణితశాస్త్రంపై విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే అవగాహన అవసరమన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తితిదే ఎస్వీ సంగ్రహాలయం సంచాలకుడు డాక్టర్ పీవీ రంగనాయకులు 'మానవుడు-గణితం' అన్న అంశంపై ప్రసంగించారు. అరుణ్ శివప్రసాద్ నిర్వహించిన గణిత అష్టావధానం ఆకట్టుకుంది. కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు గణిత నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సులోచన, నీలకంఠ, కేవీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సముదాయానికి కొత్త హంగులు

తిరుపతివాసులకు తీపికబురు ● రూ.93 లక్షలతో ఆధునిక వసతులు



శ్రీనివాస క్రీడా సముదాయాన్ని పరిశీలిస్తున్న నగరపాలిక కమిషనర్ హరికిరణ్, ఇంజినీరింగ్ అధికారులు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని శ్రీ శ్రీనివాస క్రీడా సముదాయాన్ని ఆధునికీకరించనున్నారు. ఇందుకు రూ.93 లక్షలతో పనులు చేపట్టనున్నట్లు తిరుపతి నగరపాలిక కమిషనర్ సి.హరికిరణ్ తెలిపారు. జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ఆదేశానుసారం నగరపాలిక ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో కమిషనర్ హరికిరణ్ గురువారం వారితో కలిసి క్రీడా సముదాయాన్ని పరిశీలించారు. కొంతకాలంగా క్రీడా సముదాయ సమస్యలపై అందుతున్న వినతులను పరిగణనలోకి తీసుకుని జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న ఆధునికీకరణకు చర్యలు చేపట్టారు. కమిషనర్ హరికిరణ్ క్రీడా సముదాయ పరిపాలనాధికారి వరలక్ష్మీతో కలిసి క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. టెన్నిస్‌కోర్టులో రూ.8 లక్షలతో సింథటిక్ లేయర్స్ ఏర్పాటు, రూ.5 లక్షలతో ఈత కొలనులో నీటి శుద్ధి యంత్రం, రూ.2 లక్షలతో ఈత కొలను మరమ్మతులు, రూ.50 లక్షలతో ఆదర్శ వ్యాయామశాల, స్టీమ్, సన్‌బాత్‌లకు ఏర్పాట్లు, రూ.8 లక్షలతో బ్యాడ్మింటన్ కోర్టులో మ్యాట్స్ వేయడం, రూ.5 లక్షలతో క్రికెట్ సాధనకు ఓపెన్ నెట్, రూ.15 లక్షలతో జిమ్ భవనం నిర్మాణం లాంటి పనులు చేపట్టేందుకు సాధ్యాసాధ్యాలను ఆయన ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ హరికిరణ్ మాట్లాడుతూ తిరుపతి ప్రజల ఆరోగ్యం కోసం క్రీడల ఆవశ్యకతను గుర్తించి శ్రీనివాస స్పోర్ట్ కాంప్లెక్స్‌లో అవసరమైన చర్యలు చేపట్టేందుకు జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆదర్శవంతమైన వ్యాయామశాల, స్టీమ్‌బాత్, సన్‌బాత్ లాంటి ఆధునిక సౌకర్యాలతో ప్రజారోగ్యం మెరుగుపడే అవకాశం ఉందన్నారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, వేసవి సెలవులలోపు ఆధునికీకరణ పూర్తి చేయాలని నిర్ణయించినట్లు కమిషనర్ వివరించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని నగరపాలిక ఇంజినీర్లను ఆయన ఆదేశించారు. కమిషనర్ వెంట యంఈ చంద్రశేఖర్, డీఈ సంజీవ కుమార్ తదితరులు ఉన్నారు.

సాధికార మిత్రలతో సంక్షేమ పథకాలు



రుణ పత్రాలను అందజేస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న, చిత్రంలో సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్ తదితరులు

గురవరాజుపల్లె, వెదళ్లచెరువు (రేణిగుంట), న్యూస్‌టుడే: రానున్న రోజుల్లో సంక్షేమ కార్యక్రమాలన్నీ సాధికార మిత్రల ద్వారా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న తెలిపారు. రేణిగుంట మండలం వెదళ్లచెరువు, గురవరాజుపల్లె పంచాయతీల్లో గురువారం జన్మభూమి-మా ఊరును నిర్వహించారు. గురవరాజుపల్లెలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ ప్రద్యుమ్న మాట్లాడుతూ అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను అందజేస్తామని చెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు సాధికార మిత్రలు వారధిలా ఉంటారని తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయించి వారికి వాటి ఉపయోగంపై అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని నలుగురు పిల్లలకు ఆయన అన్నప్రసనం చేశారు. గ్రామంలో చంద్రన్న కానులకు పంపిణీ చేశారు. చంద్రన్న బీమా నమోదు చేసుకున్న కుటుంబసభ్యుల పిల్లలకు స్కాలర్‌షిప్ మంజూరు చేశారు. 34 సంఘాలకు రూ.12 లక్షల వడ్డీలేని రుణాల మంజూరు పత్రాలను అందజేశారు. వెదళ్లచెరువులో నిర్వహించిన గ్రామసభలో ఎస్టీ కాలనీ వాసులు ఇళ్లు కావాలని అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, తహసీల్దార్ నరసింహులునాయుడు, ఎంపీడీవో సుధాకర్, సర్పంచులు మంజుల, లక్ష్మమ్మ, ఎంపీపీ స్వాతి, జడ్పీటీసీ సభ్యురాలు లీలావతి, ఉప ఎంపీపీ సుజాతచౌదరి తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారయత్నం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: బాలికపై వృద్ధుడు అత్యాచారయత్నం చేసిన ఘటన గురువారం శ్రీకాళహస్తి పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణ సీఐ సత్యనారాయణ కథనం ప్రకారం...పట్టణానికి సమీపంలోని టి.ఎం.వి.కండ్రిగకు చెందిన మైనర్ బాలిక ఆరో తరగతి చదువుకుంటోంది. పాఠశాలకు సమీపంలో గత ఇరవై సంవత్సరాలుగా సుబ్రహ్మణ్యం (65)అనే వ్యక్తి దుస్తులు ఇస్త్రీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గురువారం పాఠశాలకు వచ్చిన బాలికను చాక్లెట్ ఇస్తానని చెప్పి.. హౌసింగుబోర్డు కాలనీలోని రైల్వే లైన్లకు సమీపంలో గడ్డివామి వద్దకు తీసుకెళ్లి బలత్కారించేందుకు ప్రయత్నించాడు. అక్కడున్న స్థానికులు ఈ విషయాన్ని గుర్తించి అతనికి దేహశుద్ధి చేశారు. ఇంతలో సమాచారం పోలీసుల దృష్టికి రావడంతో అక్కడకు చేరుకుని విచారణ జరిపారు. చుట్టుపక్కల స్థానికులు, బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసునమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సీఐ తెలిపారు. నిందితుని కోసం గాలిస్తున్నామని, త్వరలో అదుపులోకి తీసుకుంటామని వివరించారు.

శ్రీసిటీ డీఎస్పీగా విమలకుమారి

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే : శ్రీసిటీ డీఎస్పీగా విమలకుమారిని నియమిస్తూ రాష్ట్ర డీజీపీ మాలకొండయ్య ఆదేశాలు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న ఆమెను శ్రీసిటీకి కేటాయించారు. త్వరలోనే రిపోర్టు చేయాలని ఆదేశించారు.



One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

ప్రతిభ

What is 'Compressibility factor'?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2}\ nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of $CO_2 = 30.98°C$

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A.\frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

Z = 1. $\qquad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O_2}$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $\underline{O}F_2$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x + 4 (–2) = 0

∴ x = +6

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2\ N_2$

$N_1 = \frac{V_2\ N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of Δ G°?

A: $\Delta G° = -2.303\ RTlog\ K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$


$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

= –778 K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\ (g) + 3\ H_2\ (g) \rightleftharpoons 2\ NH_3\ (g)$



Writer:
ANS Sankara Rao
Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\ (s) \rightleftharpoons CaO\ (s) + CO_2\ (g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H+]

$pH = -\log [5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

$= -[0.6990 - 2] = 1.3010$

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

$pOH = -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

$pOH = -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration pH = –log [H+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log\frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log\frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

BANK EXAMS

REASONING

'yap lap map' would mean...?

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N   II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V   (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V   (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F   2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A   4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤   2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, <   4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, =   2) ≥, >   3) <, ≥
4) ≥, =   5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) #   2) %   3) $ 4) ★   5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap   2) cap lap yap
3) pap map cap   4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD©   2) U★ZRIMDD
3) UKZRIMDD   4) D★ZRIMDU   5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ&   2) @IRDWEQ&
3) &IRDWEQ@   4) &IRDWEQK   5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

తిరుమలకు అత్యుత్తమ భద్రత

తితిదే సీవీఎస్వో రవికృష్ణ

తిరుమల, న్యూస్‌టుడే: అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తిరుమలలో అత్యుత్తమ భద్రతా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని తితిదే సీవీఎస్వో ఆకే రవికృష్ణ తెలిపారు. తిరుమలలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1,400 సీసీ కెమెరాలతో పటిష్ఠమైన భద్రత కల్పించాలని నిర్ణయించినట్లు వివరించారు. ఇందుకోసం జాతీయ చిన్న పరిశ్రమల సంస్థ(ఎన్ఎస్ఐసీ) సహకారం తీసుకున్నట్లు చెప్పారు. మొదటి దశలో శ్రీవారి ఆలయం, పరకామణి, తిరువీధుల్లో 280 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వీటిలో 175 ఫిక్స్‌డ్ కెమెరాలు, 87 పీటీజెడ్ కెమెరాలు, 18 ఫిక్స్‌డ్ బుల్లెట్ కెమెరాలు ఉన్నాయని తెలిపారు. సోమవారం నుంచి ఈ కెమెరాల ఏర్పాటు పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. వీటిలో అగ్నిప్రమాదాలు గుర్తించే స్మోక్ డిటెక్టర్, అసాంఘిక శక్తుల కార్యకలాపాలను గుర్తించేందుకు ఫేస్ రికగ్నిషన్, భక్తుల రద్దీని తెలుసుకునేందుకు క్రౌడ్ కంట్రోలు కెమెరాలను వినియోగిస్తామని వివరించారు. కామన్ కమాండ్ కంట్రోల్ సెంటరు నుంచి సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తామన్నారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం ఎదుట సీసీ కెమెరాల ఏర్పాటు పనులను సీవీఎస్వో తనిఖీ చేశారు. సమావేశంలో తితిదే వీఎస్వోలు రవీంద్రారెడ్డి, సదాలక్ష్మి, ఏవీఎస్వో కూర్మారావు, సీఐ వెంకటరవి ఉన్నారు.


సీసీ కెమెరాల గురించి వివరిస్తున్న తితిదే సీవీఎస్వో రవికృష్ణ

వస్త్రవర్ణ శోభ


శిల్పారామం దశావతార నమూనాల వద్ద ఫ్యాబ్రిక్ క్లాత్ డిజైనింగ్

తిరుపతి నగరం నుంచి తిరుచానూరుకు వెళ్లే మార్గంలో ఉన్న శిల్పారామంలో 'గాంధీ శిల్ప బజార్'ను శనివారం (6న) ప్రారంభించనున్నారు. సంక్రాంతి పర్వదినం వరకు పది రోజులపాటు జరిగే హస్తకళల ప్రదర్శనకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి హస్తకళల కళాకారులు హాజరవుతున్నారు. శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్, కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో వంద స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా శిల్పారామం మెయిన్‌గేటు ముందున్న దశావతార నమూనాల వద్ద 'ఫ్యాబ్రిక్ క్లాత్'తో ఆకర్షణీయంగా డిజైన్ చేస్తున్న దృశ్యమిది.

- ఈనాడు, తిరుపతి

'జన్మభూమి'లో వాగ్వాదం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని 9వ వార్డులో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రతిపక్ష వైకాపా నాయకులకు ఊహించని పరిణామాలు ఎదురయ్యాయి. సమావేశం ఆఖరులో.. ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ఎండగట్టేందుకు వైకాపా ఫ్లోర్ నేత మిద్దెలహరి, గుమ్మడి బాలకృష్ణయ్య పలువురు నేతలు సమావేశానికి వచ్చారు. సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన శ్రీకాళహస్తి పట్టణ ఒలింపిక్ సంఘ అధ్యక్షుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సమావేశం అయ్యాక.. వాళ్ల సమస్యలను తెలియజేసేందుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా వైకాపా నేతలు మాట్లాడుతూ అమృత పథకంగా ఇక్కడి పట్టణం ఎంపికైందని, రూ.వంద కోట్లతో అభివృద్ధి చేస్తామని హామీలు గుప్పించారు తప్ప ఏమీ చేపట్టలేదంటూ దుయ్యబట్టారు. పనులన్నీ అయిన వాళ్లకే పంపిణీ చేసుకున్నారని, నామినేషన్ పనుల అప్పగింత విషయంలో తీవ్ర విమర్శలున్నాయన్నారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలో ఎక్కడా లేని విధంగా ఏకపక్ష పాలన జరుగుతోందని సమావేశంలో విమర్శించారు. ఈ అంశాలపై బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. అమృత్ పథకం కింద ప్రస్తుతం పనులు టెండర్లు కూడా జరిగాయని, ఏదైనా విమర్శలు చేసేటప్పుడు అవగాహనతో.. అన్నీ తెలుసుకుని చేయాలన్నారు. ఇక ఏకపక్ష పాలన విషయమై మాట్లాడుతూ తెదేపా ఎంత ఉదారంగా పాలన చేస్తోందని, అధికారం లేకున్నా ప్రతిపక్ష పార్టీలో ఉంటూ.. రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు చేసే అవకాశం మీకు వచ్చిందంటే.. తెదేపా పనితీరు. అభివృద్ధి అన్నది రాజకీయాలకు అతీతంగా ఉంటుందనేందుకు ఇదే నిదర్శనమన్నారు. ఇలా వైకాపా నేతల విమర్శలపై తెదేపా ఎదురుదాడికి దిగడంతో ఒక్కసారిగా నేతలందరూ మిన్నకుండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆఖరున ట్రాఫిక్ సమస్య, ఆక్రమణల తొలగింపు చేపట్టాలని వైకాపా సభ్యులు డిమాండ్ చేశారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని, ఆక్రమణ తొలగింపు అంటే.. చాలా మంది పేదలు నష్టపోతారని, అలా కాకుండా వాళ్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాక ఆక్రమణలు తొలగిస్తామంటూ సమావేశంలో స్పష్టం చేశారు.


వేదికపై వైకాపా, తెదేపా నేతలు విమర్శలు చేసుకుంటున్న దృశ్యం

హస్తకళలకు ప్రోత్సహించాలి

హస్తకళ, చేనేత వస్త్రాల ప్రదర్శన ప్రారంభించిన వీసీ


ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వీసీ సత్యనారాయణ దంపతులు

కుప్పం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి చేనేత వస్త్రాలు, హస్తకళలకు ప్రోత్సాహం కల్పించాలని ద్రావిడ వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఈడిగ సత్యనారాయణ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం స్థానిక తితిదే కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన హస్తకళ, చేనేత వస్త్రాల ప్రదర్శనను వీసీ దంపతులు ప్రారంభించారు. అనంతరం జ్యోతి వెలిగించి అమ్మకాలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లేపాక్షి పేరుతో వెలసిన హస్తకళలు, చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్త ప్రతిష్ఠ వచ్చేలా కృషి చేయాలని కోరారు. తద్వారా చేతివృత్తుల వారికి ప్రోత్సాహం కల్పిస్తూ, ఆర్థికంగా ఎదిగే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. చేనేత వస్త్రాలు, హస్తకళలపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పించి కొనుగోలు స్థాయిని పెంచడానికి కృషి చేయాలని సూచించారు. లేపాక్షి హస్తకళ, వస్త్ర చేనేత వస్త్రాల ఏర్పాటుకు తితిదే ముందుకు రావడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లేపాక్షి శ్రీనివాసం మేనేజర్ దేవేంద్రకుమార్, విష్ణు నివాసం మేనేజర్ వెంకటేశం, ఇతర సిబ్బంది శ్రీధర్, రవి, స్థానిక నాయకులు కేవీ శ్రీనివాసులు, గోపీనాథ్, క్రిష్ణమూర్తి, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పట్టణంలోకి ప్రవేశించిన పోలీసు శాఖ ప్రత్యేక దళం సైకిల్ యాత్ర

పర్యావరణ పరిరక్షణపై చైతన్యం

పానగల్ (శ్రీకాళహస్తి), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరిని చైతన్యవంతులను చేయాలన్న దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణదళం సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టింది. శ్రీకాళహస్తి పట్టణంలోకి ప్రవేశించిన సైకిల్‌యాత్రకు స్థానిక పోలీసులతో పాటు ఎస్పీఎఫ్ బృందాలు ప్రత్యేకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సైకిల్‌యాత్రను ఉద్దేశించి తిరుమల డీఎస్పీ మనోహర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్య సంరక్షణ అన్న నినాదంతో విజయవాడలో డిసెంబరు 29న ఈ సైకిల్‌యాత్రను జోనల్ కమాండర్ కె.ఎస్.రావు ప్రారంభించినట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు 1168 కిలో మీటర్ల సైకిల్ యాత్రలో భాగంగా ఇక్కడకు రావడం ఆనందంగా ఉందన్నారు. సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, పర్యావరణ పరిరక్షణకు తమవంతు వీలు కల్పించిన వాళ్లవుతారన్న విషయమై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. గురువారం నాయుడుపేట నుంచి రైల్వేకోడూరు వరకు వంద కిలో మీటర్ల పొడవునా ఈ ర్యాలీ జరుగుతోందని, అందులో భాగంగా శ్రీకాళహస్తికి రావడం ఆనందంగా ఉందన్నారు. ర్యాలీగా వచ్చిన ప్రత్యేక దళ సిబ్బందికి పలు పాఠశాలల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.

విభిన్న వర్గాలకు అందుబాటులో మార్గదర్శి చిట్స్

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: మార్గదర్శి చిట్‌ఫండ్ తిరుపతి శాఖలో పలు గ్రూపులను విభిన్న వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉండేట్లు అందుబాటులోకి తెచ్చినట్లు ఆ శాఖ మేనేజరు కేశవులు నాయుడు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని, అందరికి అనువుగా ఉండేటట్లు రూ.లక్ష నుంచి రూ.50 లక్షల విలువగల చిట్ గ్రూపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రూపులలో చేరడానికి ఆసక్తి ఉన్న ఖాతాదారులు కేటీ రోడ్డులోని మార్గదర్శి చిట్ కార్యాలయంలో సంప్రదించవచ్చని కోరారు. కార్యాలయం ఫోన్ నెం.2224700, 2227400, 2227100లలో వివరాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఖాతాదారులు ఆయా ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి ఆసక్తి కనబరిస్తే చాలని, సంస్థ అభివృద్ధి అధికారులను ఖాతాదారుల ఇళ్లకు, కార్యాలయాలకు పంపించి పూర్తి సమాచారాన్ని, సేవలను అందిస్తామని తెలిపారు. చరవాణి నెం.80080 01815కు ఫోన్ చేసి తనను కూడా సంప్రదించవచ్చని కేశవులు నాయుడు తెలిపారు.

చిట్ గ్రూపు	నెలలు	నెల వాయిదా	చిట్ విలువ
ఎఫ్‌టీ బీ	40	5,000	2,00,000
ఎల్‌టీ ఎం	50	2,000	1,00,000
ఎల్‌టీ టీ	50	10,000	5,00,000
ఎల్‌టీ ఎక్స్	50	20,000	10,00,000
ఎల్‌టీ వీ	50	1,00,000	50,00,000
ఎల్‌టీ డీ	50	50,000	25,00,000

చంద్రగిరి

పుట్టగొడుగుల తయారీతో ఆర్థికాభివృద్ధి

దుర్గసముద్రం (తిరుపతి గ్రామీణ), న్యూస్‌టుడే: పుట్టగొడుగుల తయారీతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని నాబార్డు సహాయ మేనేజర్ ప్రశాంత్ బాబు అన్నారు. తిరుపతి గ్రామీణ మండలం దుర్గసముద్రంలో శుక్రవారం మహిళా రైతులకు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఏబీ శ్రీలత మాట్లాడుతూ మహిళా రైతులు పుట్టగొడుగుల పెంపకంలో శిక్షణ తీసుకుంటే ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి చిన్న, రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. శ్రీనివాసులు, ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామీణంలో జన్మభూమి-మా ఊరు

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ మండలంలోని పలు పంచాయతీల్లో శుక్రవారం 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తిరుపతి గ్రామీణ మండలం ఎంపీడీవో వి. రవికుమార్‌నాయుడు వివరించారు. పద్మావతీపురం పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 8 గంటలకు, సాయినగర్ పంచాయతీలోని మండల పరిషత్తు పాఠశాల ఆవరణంలో 11 గంటలకు, అవిలాలలోని కొత్త పంచాయతీ కార్యాలయం వద్ద మధ్యాహ్నం 2గంటలకు, గ్రామసభలు జరుగుతాయని తెలిపారు. మండలంలోని ప్రజలు జన్మభూమి మా ఊరు గ్రామసభలకు హాజరై, వారి సమస్యలను వినతుల రూపంలో సమర్పించాలని కోరారు.



నందమూరికాలనీలో పరిసరాలు శుభ్రం చేస్తున్న పలు మండలాల ఈవోపీఆర్డీలు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

పుదిపట్ల (తిరుపతి గ్రామీణ), న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని పంచాయతీరాజ్ జిల్లా రిసోర్స్ పర్సన్ షణ్ముగరాం అన్నారు. స్వచ్ఛపంచాయతీలో భాగంగా తిరుపతి గ్రామీణ మండలం పుదిపట్ల పంచాయతీలో (జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్) చెత్త నుంచి సంపద సేకరణ నిమిత్తం నందమూరి కాలనీలో గురువారం పరిసరాలను పరిశుభ్రం చేశారు. గ్రామస్థులు అందరూ స్వచ్ఛపంచాయతీకి సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి రామకృష్ణయ్య, ఎంపీటీసీ సభ్యులు బడి సుధాయాదవ్, ఈవోపీఆర్డీ రూపేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

వ్యవసాయ పరికరాలు సద్వినియోగం చేసుకోవాలి

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: రైతులు వెలుగు ఆధ్వర్యంలో వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం యడంవారిపల్లి పంచాయతీలో వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించే వ్యవసాయ పనిముట్ల కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సమాఖ్య ద్వారా వ్యవసాయ పనిముట్లు అద్దెకు ఇస్తారన్నారు. కావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రాక్టరు, విత్తనగొర్రులు, స్ప్రేయర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు అధికారులు, మునిరత్నం, ధనుంజయ రెడ్డి, ఏపీవో రాధమ్మ, ఏవో సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ఈనాడు

తిరుచానూరు, ఉదయం:3.30-4.00: సుప్రభాతం;4.00-4.30: ధనుర్మాసం గంట;4.30-5.00: సహస్రనామార్చన, నిత్యార్చన;5.00-7.00: అభిషేకం;7.00-9.00: అలంకరణ, మొదటి గంట, నైవేద్యం;9.00-10.00: లక్ష్మీపూజ;10.30-12.00: కల్యాణోత్సవం;3.00-4.30: స్నపన తిరుమంజనం;4.30-6.00: అలంకరణ;6.00-7.30: ఊంజల్‌సేవ;7.30-8.30: వేదపారాయణం;7.00-8.45: సర్వదర్శనం;9.00: ఏకాంత సేవ. **-న్యూస్‌టుడే, తిరుచానూరు**

భౌభౌ భూతం.. ప్రజలపై ప్రతాపం!

● బెంబేలెత్తిస్తున్న కుక్కలు ● రోజురోజుకు పెరుగుతున్న సంతతి



కుక్కలు గుంపులుగా తిరుగుతున్న దృశ్యం

భాకరాపేట, న్యూస్‌టుడే: మండలంలోని భాకరాపేట, చిన్నగొట్టిగల్లులో కుక్కలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రజలపై దాడులకు దిగి గాయపరచడమే కారణం. వాహనాలకు అడ్డుపడి రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. గతంలో పిచ్చి కుక్కల స్వైరవిహారం వల్ల ప్రజలు వాటి కాటుకు గురైన సంఘటనలూ ఉన్నాయి. రోజురోజుకూ వాటి సంతతి పెరుగుతున్నా... నివారణ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వాటి గురించి అసలు పట్టించుకోవడంలేదు. కుక్కల సంతతి అంతకంతకు ఎక్కువై సరిపడా ఆహారం దొరక్క కోళ్లు, గొర్రెలు, మేకలు, పశువులపై దాడి చేస్తున్నాయి.

భాకరాపేటలో....

భాకరాపేట చుట్టుపక్కల ప్రాంతాలకు కూడలి. ఇక్కడి నుంచి కొన్ని వందల మంది నిత్యం ప్రయాణం చేస్తుంటారు. ఇక్కడ బస్టాండు ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇవి భాకరాపేటలో ఉన్న మాంసాహార దుకాణాల వద్ద, బజారు ప్రాంతంలో, బీసీ కాలనీలో ఎక్కువగా ఉన్నాయి. బీసీ కాలనీలో కొన్ని రోజుల కిందట గొర్రె పిల్లపై దాడి చేసి చంపేశాయి. బజారు ప్రాంతంలో వచ్చిపోయే వాహనాల వెంటపడి వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

చిన్నగొట్టిగల్లులో...

చిన్నగొట్టిగల్లులో ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు కుక్కలకు నిలయాలుగా మారాయి. స్థానికంగా ఉండే ప్రభుత్వ కార్యాలయాలకు నిత్యం వందలాది మంది ప్రజలు తమ సమస్యలను విన్నవించుకునేందుకు వస్తుంటారు. కానీ ఎపుడూ ఇక్కడ కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కలు తమ సంతతిని ఇక్కడే వృద్ధి చేసుకుంటూ... ప్రభుత్వ కార్యాలయాలను తమ ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి!



బీసీ కాలనీలో ఇళ్లమధ్యే కుక్కపిల్లలు

అధికారుల నిర్లక్ష్యం.. అగ్నికి ఆజ్యం


కుక్కల సంతతి రోజు రోజుకు వృద్ధి చెందుతోంది. కానీ వాటికి సరిపడా ఆహారం దొరకడం లేదు. స్థానికంగా ఉన్న కుక్కలకు పిల్లలు పుట్టకుండా కు.ని. చికిత్సలు చేయించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

బాబోయ్.. కాపాడండి..



మేము బీసీకాలనీలో ఉంటాం. ఇక్కడ చాలా ఎక్కువగా కుక్కలు తిరుగుతూ ఉంటాయి. ఎన్నోసార్లు కోళ్లను చంపి తినేశాయి. బయట తిరగాలంటే భయపడాల్సి వస్తోంది. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. వీటి సంతతిని తగ్గించాలని కోరుకుంటున్నాం. **-ప్రతాప్, బీసీ కాలనీ**

దాడులకు దిగుతున్నాయి



వీధుల్లో తిరుగుతుంటే దాడులకు దిగుతున్నాయి. ఏదైనా ఆహారం తీసుకువెళుతుంటే వెంటపడి గాయపరిచి వాటిని లాక్కెళుతున్నాయి. మా ఇంట్లో ఉండే కోడిపిల్లలను కూడా తినేశాయి. కుక్కల బారి నుంచి రక్షణ కావాలని కోరుతున్నాం.

-దొరస్వామి, స్థానికుడు

చర్యలు తీసుకుంటాం...

గ్రామ ప్రజలు సర్పంచి, కార్యదర్శికి అర్జీ అందించాలి. అది ఆమోదం పొందిన తరువాత వాటిని పట్టి ఊరికి దూరంగా వదులుతాం. కు.ని. శస్త్రచికిత్సలు నిర్వహించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకుంటాం.

-ఈవోపీఆర్డీ, సహదేవయ్య

సేంద్రియ ఎరువులతో నాణ్యమైన దిగుబడులు

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతిలో మామిడి సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానశాఖ సీనియర్ శాస్త్రవేత్త సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లు స్త్రీ శక్తి భవన్‌లో వెలుగు వ్యవసాయ అనుబంధ ఉత్పత్తి దారులు పరస్పర సహాయ సహకార సంఘ సభ్యులకు మామిడిలో అధిక దిగుబడులు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పచ్చిరొట్ట ఎరువులు, వేపపిండి వేయడం వల్ల చెట్టుకు పోషకాలు అంది మంచి దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు డీపీఎం మునిరత్నం, ఏసీ వనజాక్షి, ఏపీఎం రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి కొత్తపేట ద్వారకానగర్‌లో గురువారం విద్యుత్తు సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఫలితంగా విద్యుత్తు వినియోగదారులు, విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ద్వారకానగర్‌లోని విద్యుత్తు నియంత్రిక చెడిపోవడంతో దానిస్థానంలో మరోటి ఏర్పాటు చేశారు. దీంతో ఉదయం 10.30 సాయంత్రం7 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

ఘనంగా ఆరాధన మహోత్సవం

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలోని శ్రీకోదండరామస్వామి దేవాలయ ప్రాంగణంలో గురువారం రాత్రి తితిదే సౌజన్యంతో శ్రీసద్గురుత్యాగరాజస్వామి వారి ఆరాధన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెదేపా మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు పూజలు చేసి ప్రారంభించారు. నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సుమారు 50 మంది సంగీతకళాకారులు వాద్య కచేరి నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు గౌస్ బాషా, సీఎం కేశవులు, వైకాపా మండల అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారావారిపల్లిలో ఏర్పాట్ల పరిశీలన

నారావారిపల్లి(చంద్రగిరి), న్యూస్‌టుడే: నారావారిపల్లిలో నిర్మితమవుతున్న తితిదే అదనపు కల్యాణమండపం, విశ్రాంతి భవన సముదాయాలను తితిదే జేఈవో పోలభాస్కర్ గురువారం పరిశీలించారు. సంక్రాంతి సంబరాల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన కుటుంబసభ్యులతో గ్రామానికి రానున్నారు. ఈ క్రమంలో నారావారిపల్లిలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యక్తిగత కార్యదర్శి యోగమనాయుడు, ముఖ్యమంత్రి సమీప బంధువు అబ్బూరి కోదండరామానాయుడు గురువారం ఉదయమే గ్రామానికి చేరుకుని అభివృద్ధి పనులు పరిశీలించారు. సాయంత్రం జేఈవో పోలభాస్కర్ తితిదే ఇంజినీరింగ్ విభాగం అధికారులు పెళ్లిమండపం, విశ్రాంతి భవన సముదాయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పాశం చంద్రకుమార్‌నాయుడు, టీఎస్ఎన్వీ మండల అధ్యక్షుడు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానశాస్త్ర రంగాల్లో ఉపాధి అవకాశాలు

శ్రీవిద్యానికేతన్‌ప్రాంగణం (చంద్రగిరి), న్యూస్‌టుడే: శ్రీవిద్యానికేతన్ ఇంజినీరింగ్ కళాశాలలో భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని శాస్త్రసాంకేతిక విభాగం (డీఎస్‌టీ) ఆర్థికప్రోత్సాహంతో 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కాగ్నిటివ్ సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఐసిసిఎస్ఏఐ-2018)' సదస్సును గురువారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన యూనివర్శిటీ ఆఫ్ అలహాబాదు ఆచార్య డాక్టర్ ఎస్. చంద్రశేఖర్‌పమ్మి మాట్లాడారు. కృత్రిమ మేధస్సు, విజ్ఞాన శాస్త్ర రంగాల్లో ఉపాధి అవకాశాలకు కొదవలేదన్నారు. భవిష్యత్తులో మానవదైనందిన జీవితంలో కృత్రిమ మేధస్సు ఒక భాగం కానుందని వివరించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ మంచు మోహన్‌బాబు, సీఈవో మంచువిష్ణు, విద్యాసంస్థల ప్రత్యేక అధికారి ఆచార్య టి.గోపాలరావు చరవాణి ద్వారా సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 150 మంది అధ్యాపకులు హాజరయ్యారు. ఈ సదస్సులో కళాశాల డైరెక్టర్ డాక్టర్ డీవీఎస్ భగవానులు, ప్రిన్సిపల్ డాక్టరు పీసీ కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఆచార్య డాక్టర్ చంద్రశేఖర్‌పమ్మి

హాకీ ఆంధ్రప్రదేశ్ బాలికలజట్టు ఎంపిక

చంద్రగిరి, న్యూస్‌టుడే: జాతీయ సబ్-జూనియర్ హాకీ టోర్నీ హరియాణాలో ఈ నెల 10 నుంచి 18 వరకు జరుగనుంది. ఈ పోటీలకు రాష్ట్రబాలికల జట్టును ఎంపిక చేశారు. చంద్రగిరి ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల మైదానంలో డిసెంబరు 19 నుంచి జనవరి 4 వరకు హాకీ క్రీడలో బాలికలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి హాజరైన వారినుంచి ప్రతిభ చాటిన వారిని తుది జట్టుకు ఎంపిక చేశారు.



హాకీ పోటీలకు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు

మంచిమాట



కార్యాచరణ మంచిదే, కానీ దానికి మూలం ఆలోచన.. కాబట్టి బుద్ధిని ఉన్నత విషయాలతో, అద్వితీయమైన ఆదర్శాలతో నింపుకోండి. రేయింబవళ్లు వాటినే స్మరించండి. అప్పుడే అద్భుతాల్ని సాధించగలరు.

– స్వామి వివేకానంద

చంద్రగిరి



జన్మభూమి-మాఊరుతో సమస్యల పరిష్కారం



పాకాల: ఇరంగారిపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో కృష్ణకిషోర్

పాకాల, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో గురువారం అర్జీలు వెల్లువెత్తాయి. ఇరంగారిపల్లి పంచాయతీలో ప్రజల నుంచి అత్యధికంగా 194 అర్జీలు వచ్చాయి. పంటపల్లి, సామిరెడ్డిపల్లి, చెన్నుగారిపల్లి పంచాయతీలతో కలిపి మొత్తం 416 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో కృష్ణకిశోర్ తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న కోనపురెడ్డిపల్లి దళితవాడ వాసులకు పునరావాసం కల్పించాలని కేవీపీఎస్ ప్రతినిధి మధుసూదన్‌రావు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ చాముండేశ్వరి, జెడ్పీటీసీ సభ్యులు సురేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు మునికృష్ణ, సర్పంచులు ఆదిలక్ష్మమ్మ, భారతి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో...

రామచంద్రాపురం, న్యూస్‌టుడే : మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పి.ఎన్.కండ్రిగ నోడల్ ఆఫీసర్ శ్రీలేఖ ప్రజలకు సూచించారు. గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా 'చెంబుకు శవ యాత్ర'ను నిర్వహించారు. వెంకట్రామాపురంలో పంచాయతీ కార్యదర్శి బాలాజినాయుడు, సొరకాయల పాళ్యంలో ఐసీడీఎస్ సీడీపీవో పద్మారెడ్డి ర్యాలీ జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన ఆరోగ్యానికి హానికరమని అన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రమీలమ్మ, సుబ్రహ్మణ్యం, ఇరగం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెన్నూరు(రామచంద్రాపురం), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి జన్మభూమి - మన ఊరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గణేశ్వరపురం, నెన్నూరు, నడవలూరు పంచాయతీలో జన్మభూమి-మన ఊరు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపకారవేతనాలు, మహిళా సంఘాలకు పావలా వడ్డీలు, రుణమాఫీ ధ్రువీకరణ హామీ పత్రాలు, ఉపాధి హామీ పథక నూతన జాబ్ కార్డులు, చంద్రన్న కానుకలు అర్హులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బిందుమాధవి, వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేశవులనాయుడు, తహసీల్దార్ లోకేశ్వరి, ఎంపీడీవో వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

ఐతేపల్లి(చంద్రగిరి), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా మండల అధ్యక్షులు, ఐతేపల్లి సింగిల్ విండో అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యంనాయుడు అన్నారు. చంద్రగిరి మండలంలోని ఐతేపల్లి, అగరాల, ఏజీ పల్లి, పుల్లిత్తివారిపల్లి గ్రామాల్లో గురువారం సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. అగరాల గ్రామంలో వైకాపాకు చెందిన ఎంపీటీసీ సభ్యుడు మురగయ్య, సర్పంచి రమీజాబి మళ్లీ అర్జీలు ఇవ్వాలంటూ గ్రామసభలు నిర్వహించడం సమంజసంగా లేదని అధికారులు, తెదేపా నాయకులను ప్రశ్నించారు. దీంతో కొంతసమయం వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి. ఏజీపల్లిలో రైతు వీరపల్లి రాధాపతినాయుడుకు తెలుగురథం పథకం ద్వారా ట్రాక్టర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శంకరనారాయణ, తహసీల్దారు వెంకట్రాయులు, ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు గౌస్‌బాష, శరత్‌కుమార్, సర్పంచులు ఏసీ శేఖర్, మాదాల రేవతి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

తిరుచానూరులో....

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు గ్రామ పంచాయతీ వద్ద జరిగిన జన్మభూమి కార్యక్రమం గురువారం రసాభాసగా మారింది. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు తరలివచ్చారు. సీపీఎం నాయకుడు జయచంద్ర, ఎంపీటీసీ సభ్యుడు సుమన్, వార్డు సభ్యుడు మునీంద్ర మాట్లాడుతూ రేషన్‌కార్డు, పింఛన్లు, ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయం జరగడంలేదని నిలదీశారు. మండల తహసీల్దార్ లేకుండా జన్మభూమి సభ ఎలా నిర్వహిస్తారని అధికారులు, తెదేపా నాయకులను ప్రశ్నించారు. దీనిపై తెదేపా నాయకులు, ఎంపీటీసీ, వార్డు సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది. కొంత సేపు సభ అరుపులు, కేకలతో ఆ ప్రాంతం గందరగోళంగా మారింది. తిరుచానూరు పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో వివాదానికి తెరపడింది. అనంతరం జరిగిన సభలో తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి వర్తింప జేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మండలానికి మంజూరయ్యే పింఛన్లు జనాభా ఆధారంగా కేటాయింపు జరుగుతోందన్నారు. దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరి వెంటనే ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. దశలవారీగా తెల్లరేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని ఓపిక పట్టాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సి. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు చెప్పారు.



గణేశ్వర పురంలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఎంపీడీవో రవికుమార్‌నాయుడు మాట్లాడుతూ గ్రామసభలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు సుభాషిణి, ఎంపీటీసీ సభ్యులు జమున, అరుణాచలం, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భాకరాపేటలో...

దిగవూరు(భాకరాపేట), న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారమే జన్మభూమి-మాఊరు కార్యక్రమం లక్ష్యం అని జడ్పీటీసీ సభ్యురాలు శోభ అన్నారు. గురువారం దిగవూరు, ఎగవూరులో సర్పంచి దేవప్రసాద్ ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. దిగవూరులో జరిగిన గ్రామసభలో వైకాపా నాయకులు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రోటోకాల్ పాటించడం లేదని, జన్మభూమి సభ్యులు ఎలా చెబితే అలా వింటున్నారని ఆరోపించారు. పింఛన్లు, ఎన్‌టీఆర్ గృహాలు అధికారులు ప్రకటించగా తమకు అన్యాయం జరిగిందంటూ పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు, అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీశారు.



రామచంద్రాపురం: లబ్ధిదారులకు రుణమాఫీ ధ్రువీకరణ హామీ పత్రాలు అందిస్తున్న దృశ్యం



మహిళా సంఘాలకు రుణాలకు సంబంధించిన ధ్రువపత్రాలను అందిస్తున్న అధికారులు




తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, సీపీఎం నాయకుడు జయచంద్ర మధ్య వాగ్వివాదం జరుగుతున్న దృశ్యం



మహిళా సంఘాలకు వడ్డీ రుణ బాండ్లను అందిస్తున్న తహసీల్దార్ భాగ్యలక్ష్మీ

పరిసరాల పరిశుభ్రత.. ప్రపంచానికి మేలుకొలుపు

చంద్రగిరి, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత ప్రపంచానికి మేలుకొలుపులాంటిదని మండల విద్యాశాఖ అధికారిణి లలితకుమారి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంట వ్యక్తిగత మరుగుదొడ్లు తప్పని సరిగా నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. పరిసరాల పరిశుభ్రత-వ్యక్తిగత భద్రత, చేయి..చేయి కలుపుదాం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదామంటూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఇప్పటి వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారు ఎవరైనా ఉంటే మండల పరిషత్తు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పించాల్సి ఉందని ఎంఈవో లలితకుమారి అన్నారు. ప్రభుత్వం ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి ఉచితంగా రూ.15 వేలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రాజు, వెంకటనారాయణచౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తిరుపతి

ప్రతాప్ -	ఒక్కక్షణం
జయశ్యామ్-	2 కంట్రీస్
విఖ్యాత్-	ఇన్సిడెన్స్(తె)
బిగ్‌సినిమా-	ప్రాజెక్టు జెడ్
వేల్‌రామ్స్-	హలో
జగత్- -	ఎమ్‌సీఏ
శ్రీనివాస-	గరుడవేగ
కృష్ణతేజ-	మరణశాసనం
సంధ్య -	ఎమ్‌సీఏ
సీవీఎస్-	సప్తగిరి ఎల్ఎల్‌బీ
మినీప్రతాప్-	ఇన్సిడెన్స్(తె)
శ్రీనివాసతేజ-	అమేజాన్ అడ్వెంచర్
పీజీఆర్-	హలో
తేజ -	సారథి
ఐ.ఎస్.మహల్-	నెక్ట్స్ నువ్వే
పళని-	వేళక్కారన్, సక్కా పోదు పోదు రాజా
సీఎస్ సినిమాస్(దేవేంద్ర)-	జ్యూమాంజి

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: ఎస్టీయూ 2018 డైరీ, క్యాలెండర్‌ను గురువారం స్థానికంగా ఉన్న మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి ఎం.సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ పి.వెంకటేశ్వరరెడ్డి, సురేష్‌బాబు, ఎస్టీయూ మండల అధ్యక్షులు అనిత, ప్రధాన కార్యదర్శులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు



చిత్తపార గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మరుగుదొడ్ల నిర్మాణం అందరి బాధ్యత

చిత్తపార(గుడిపాల), న్యూస్‌టుడే: అందరూ బాధ్యతగా మరుగుదొడ్లను నిర్మించుకోవాలని చిత్తపార జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. జన్మభూమి-మాఊరులో భాగంగా విద్యార్థులు స్థానిక చిత్తపార, ఆది, ఆంధ్రవాడ, ధర్మరాజులపురం గ్రామ పురవీధుల్లో ప్లకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి నిర్మించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిన్నతంబి, ఉపాధ్యాయులు జే.ఆర్.రవి, దూర్వాసులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చంద్రన్న కానుకను అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

చెత్తను సంపదగా మార్చుకోవాలి

189.కొత్తపల్లె(గుడిపాల), న్యూస్‌టుడే: ప్రజలు చెత్తను కూడా సంపదగా మార్చుకోవాలని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఐదో విడత జన్మభూమి-మాఊరులో భాగంగా గురువారం మండలంలోని 189.కొత్తపల్లె, శ్రీరంగపల్లెలో జరిగిన గ్రామసభల్లో ఆమె పాల్గొన్నారు. చెత్తే కదా అని వృథా చేయకుండా వాటిని ఎరువుగా మార్చుకొని తద్వారా పంటలకు ఉపయోగించు కోవచ్చన్నారు. దీని నుంచి విద్యుత్‌ను కూడా తయారు చేసుకోవచ్చని వివరించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకొని ఓడీఎఫ్ రాష్ట్రంగా మార్చేందుకు సహకరించాలన్నారు. శ్రీరంగపల్లె దళితవాడకు చెందిన గురునాథంకు 5 హెచ్‌పీ అధునాతన విద్యుత్ మోటారును ఎమ్మెల్యే అందించారు. లబ్ధిదారులకు పింఛన్లు, చంద్రన్న బీమా, ఎన్టీఆర్ పక్కాగృహాల పత్రాలను పంపిణీ చేశారు. మండల ప్రత్యేక అధికారి సాయినాథ్, ఎంపీడీవో మల్లికార్జున, తహసీల్దార్ బెన్నిరాజ్, రాష్ట్ర మహిళా నాయకురాలు వై.వి.రాజేశ్వరి, జిల్లా తెదేపా కార్యవర్గసభ్యుడు సాంబశివనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు కమలేష్‌బాబు, ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, పార్టీ ప్రధానకార్యదర్శి చంద్రమోహన్ మండల వ్యవసాయాధికారి హిమబిందు, ఏఈలు మహేష్‌బాబు, భవాని, పవన్‌కుమార్, డాక్టర్లు శివరాజన్, లావణ్య, ఎంపీటీసీ రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆరు ప్రాంతాల్లో జన్మభూమి సభలు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగరపాలక పరిధిలోని 17, 18, 19, 20, 21, 22, 23 డివిజన్లలో శుక్రవారం జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించనున్నారు. ఉదయం 9గంటలకు గిరింపేట బ్రాహ్మణవీధి, వరిగపల్లి ధర్మరాజులగుడి, 11గంటలకు గాయత్రినగర్, తేనెబండ భజనగుడివీధి, మధ్యాహ్నం 3గంటలకు ఇరువారం, జానకారపల్లిలో సభలు ప్రారంభమవుతాయి.



పాల్గొన్న జనం



మాపాక్షిలో జరిగిన జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ



15వ డివిజన్‌లో జరిగిన సభలో రేషన్‌కార్డుదారులకు నిత్యావసర వస్తువుల్ని అందజేస్తున్న మేయర్ హేమలత

సమస్యల పరిష్కారానికే జన్మభూమి సభలు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు సభలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, నగర మేయర్ హేమలత అన్నారు. గురువారం నగరపాలక పరిధిలోని 190-రామాపురం, మాపాక్షి, అనుప్పల్లి, ప్రశాంత్‌నగర్, దుర్గానగర్‌కాలనీ తదితర ప్రాంతాల్లో జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని మురికివాడల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేసినట్లు చెప్పారు. వ్యక్తిగత మరుగుదొడ్ల పథకం లబ్ధిదారులకు కింద రూ.15వేలు అందజేసి నగరాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత ప్రాంతంగా తీర్చిదిద్దినట్లు వెల్లడించారు. అమృత్ పథకం కింద మంజూరైన నిధులతో ఇప్పటికే పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించామని చెప్పారు. నగరానికి శాశ్వత నీటిసరఫరా ప్రాజెక్టును తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించామని పేర్కొన్నారు. నగర మేయర్ హేమలత మాట్లాడుతూ ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి ఉత్తమ ర్యాంకు తీసుకురావడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నామని, నగర ప్రజలు ఇందుకు సహకరించాలని.. ఇళ్ల వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు తడి, పొడి చెత్తను విడదీసి అందజేయాలని సూచించారు. కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మురుగునీటి కాలువల్లో చెత్త, వ్యర్థాలను పడవేయరాదని చెప్పారు. ఈ దఫా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి పదిలోపు ర్యాంకును సాధించడానికి అవసరమైన చర్యలు ప్రారంభించామన్నారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. రేషన్ కార్డుదారులకు సరకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర ఉప మేయర్ సుబ్రహ్మణ్యం, టౌన్ బ్యాంకు ఛైర్మన్ షణ్ముగం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మోహన్, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ డైరెక్టర్ వైవీ రాజేశ్వరి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



14వ డివిజన్‌లో జరిగిన సభలో ప్రభుత్వ పథకాల ప్రత్యేక సంచికను విడుదల చేస్తున్న మేయర్ హేమలత, నగరపాలక కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం

ప్రజల చెంతకే తెదేపా పాలన

పాలూరు (చిత్తూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : ప్రజల వద్దకు వెళ్లి, సమస్యల్ని తెలుసుకొని పరిష్కరించడానికే జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యురాలు సత్యప్రభ అన్నారు. ఉదయం పాలూరు, మధ్యాహ్నం ఆనగల్లు గ్రామపంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో ఆమె మాట్లాడారు. రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఎంపీపీ సునీత మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి వేదిక జన్మభూమి గ్రామసభలన్నారు. తెదేపా పాలనలో బడుగుబలహీన వర్గాల వారికి తగిన న్యాయం జరుగుతుందని చెప్పారు. అధికారులు, సర్పంచ్‌లు జన్మభూమి గ్రామసభల లక్ష్యం, ప్రభుత్వ ఆశయాల్ని వివరించి, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. రాష్ట్ర మహిళా సాధికార సంస్థ డైరెక్టరు వై.వీ.రాజేశ్వరి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసన్, తహసీల్దారు చంద్రశేఖర్, ఎస్సై రాంలక్ష్మిరెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వినాయక్, సర్పంచులు మోహన్‌రాజ్, పుష్ప, తెదేపా నాయకులు జయచంద్రనాయుడు, శశికర్ బాబు, కుమార్, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభకు హాజరైన ప్రజలు, అధికారులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ, పక్కన ఎంపీపీ సునీత,

ప్రజారోగ్య రక్షణకు చేయూత అందించండి

బీఎన్‌ఆర్‌పేట (చిత్తూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : సామాజిక ఆరోగ్య పరిరక్షణకు ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం అందించాలని బీఎన్‌ఆర్‌పేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ అన్నారు. బీఎన్‌ఆర్‌పేట పంచాయతీ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు వ్యక్తిగత మరుగుదొడ్లపై ర్యాలీ చేపట్టారు. మురళీకృష్ణ మాట్లాడుతూ పరిసరాల శుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రజలు బహిరంగ మలమూత్ర విసర్జ నిర్మూలనకు చేయూత అందించాలన్నారు. బహిరంగ విసర్జన ద్వారా విషజ్వరాలు, అంటువ్యాధులు ప్రబలుతాయని, దీంతో ప్రజా ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. సామాజిక ఆరోగ్య వ్యవస్థ దెబ్బతింటే కుటుంబ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలు కుంటుపడుతాయని వివరించారు. వ్యక్తిగత మరుగుదొడ్లులేని ప్రతి కుటుంబం ప్రభుత్వం అందిస్తున్న మరుగుదొడ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, రాజశేఖర్, పిల్లలు పాల్గొన్నారు.



ర్యాలీ చేపడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఇంటి వివరాల సేకరణ

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగరపాలక పరిధిలో ఇంటి వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి సర్వే నిర్వహించనున్నట్లు నగరపాలక కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఆర్‌వీ అసోసియేట్స్ బృందంతో ఆయన సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రెవెన్యూ డేటా, ఇతర పూర్తి వివరాలు సేకరించిన తరువాత గూగుల్‌లో నమోదు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని చెప్పారు. నగరంలో ఇళ్లకు సంబంధించిన చిరునామా, ఇతర వివరాలు గందరగోళంగా ఉన్న నేపథ్యంలో ఈ సర్వే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సర్వే అనంతరం ప్రతి భవనం, ఖాళీ స్థలానికి ప్రత్యేక సంఖ్యలు కేటాయించనున్నట్లు తెలిపారు.

నేడు నాలుగు గ్రామాల్లో ‘జన్మభూమి’

తవణంపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నాలుగు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. ఎ.గొల్లపల్లి పంచాయతీలో సాయిబాబా గుడి వద్ద ఉదయం 9.00 గంటలకు, అరగొండ పంచాయతీలో పంచాయతీ భవనం వద్ద 10.45 గంటలకు, దిగువమాఘం పంచాయతీలో ప్రాథమిక పాఠశాల వద్ద 2.30 గంటలకు, కొండ్రాజుకాలువ పంచాయతీలో ప్రాథమిక పాఠశాల వద్ద 4.00 గంటలకు జరుపనున్నట్లు వివరించారు. ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలియజేయాలని కోరారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

పుత్తూరు, న్యూస్‌టుడే: వాహనంతో సహా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పుత్తూరు అటవీక్షేత్రాధికారి సుబ్రమణ్యం తెలిపారు. రహస్య సమాచారం మేరకు పుత్తూరు అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద బుధవారం అర్ధరాత్రి నుంచి తమ సిబ్బంది తనిఖీ నిర్వహించారన్నారు. తిరుపతి వైపు నుంచి పుత్తూరుకు వస్తున్న కారు అతివేగంగా వస్తుండగా ఆపినట్లు తెలిపారు. అయితే వాహన డ్రైవర్ ఆపకుండా వెళ్లడంతో సమాచారం తమకు అందించారన్నారు. దీంతో తాను, సెక్షన్ అధికారి గంగాధరం బైపాస్‌రోడ్డులోని గోవిందపాళెం వద్ద కారును అడ్డుకున్నామన్నారు. దీంతో కారు డ్రైవర్ పరారైనట్లు తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 14 ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు రూ.2లక్షల వరకు ఉంటుందన్నారు. ఈ తనిఖీల్లో బీట్ అధికారి జగన్నాథం, సిబ్బంది పాల్గొన్నారు.



పుత్తూరు అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు

నేడు వైకాపా మండల సమావేశం

గుడిపాల, న్యూస్‌టుడే: మండల వైకాపా సమావేశం శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరుగుతుందని పార్టీ అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 8వ తేదీ పూతలపట్టు నియోజకవర్గానికి రానున్న నేపథ్యంలో ఆయన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికై చర్చించడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

చిత్తూరు

ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

గంగాసాగరం ప్రజల నిరసన

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే : జాతీయ రహదారి పనుల విస్తరణ పనుల నేపథ్యంలో... 15వ డివిజన్‌లోని గంగాసాగరంలో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంపై పాలకులు దృష్టి సారించాలని ఆ ప్రాంత ప్రజలు డిమాండ్ చేశారు. గురువారం గంగాసాగరం వద్ద తమ ప్రాంత సమస్యలపై ప్రజలు నిరసన తెలిపారు. బెంగళూరు-చెన్నై జాతీయ రహదారి (ఎన్‌హెచ్-4) విస్తరణ పనుల్లో భాగంగా గంగాసాగరం వద్ద రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణల్ని తొలగించే పనులు వేగంగా జరుగుతున్నాయి. ముందుగా ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకుండానే విస్తరణ పనులు చేయడంపై ఆ ప్రాంత మహిళలు మండిపడ్డారు. ప్రత్యామ్నాయ చర్యలను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ జరుగుతున్న స్థలంలోని నీటి ట్యాంకరును మార్పు చేయాలన్నారు. తమ తాగునీటి అవసరాలకు ఉపయోగకరంగా ఉన్న ట్యాంకర్‌ను తొలగిస్తే నీళ్లు లేక జనం అల్లాడిపోతారని ఆవేదన చెందారు. ఇప్పటికే రోడ్డుకు అటువైపు ఉన్న కుటుంబాలు నీటి బిందెల్ని తీసుకుని రోడ్డు దాటడంలో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. జాతీయ రహదారిపై అధిక వేగంతో వాహనాలు ప్రయాణిస్తుంటాయని, ఈ సమయంలో రోడ్డు దాటాలంటే భయంగా ఉందని మహిళలు పేర్కొన్నారు. ట్యాంకరు నుంచి రోడ్డుకు అవతలవైపు ఉన్న నివాసాలకు నీటి సరఫరా నిమిత్తం నూతనంగా పైపులైను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. జాతీయ విస్తరణ సూచిక ఇప్పటికే పాఠశాలలోకి వచ్చిందని, ఈ రహదారికి కొన్ని అడుగుల దూరంలోనే పాఠశాల ఉండటంతో పిల్లలకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. నిత్యం రద్దీగా ఉంటూ ప్రమాదాలకు నెలవైన ఈ రహదారి ప్రక్కనే పాఠశాల ఉండటంతో పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారు. రణగొణ ధ్వనుల మధ్య విద్యార్థులు చదువుపై ఏకాగ్రత చూపలేరని, అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు వినతిచేశారు.


ప్రత్యామ్నాయ ట్యాంకర్ ఏర్పాటుచేయాలని కోరుతూ మహిళల నిరసన


పాఠశాలను వేరొక చోటుకు మార్చాలని కోరుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

వ్యక్తి మృతికి కారణమైన కేసులో..

ముగ్గురు నిందితులకు ఏడేళ్లు జైలు

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే : వేటగాళ్ల నిర్లక్ష్యానికి ఓ వ్యక్తి మృతి చెందిన కేసులో ముగ్గురు నిందితులకు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ గురువారం స్థానిక మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీరామచంద్రమూర్తి తీర్పు చెప్పారు. ఏపీపీ జయరాం కథనం మేరకు.. యాదమరి మండలం కీనాటంపల్లె సమీపంలో అటవీ ప్రాంతంలో అడవి పందుల వేట కోసం అదే మండలం కీనాటంపల్లె హరిజనవాడకు చెందిన ధనరాజ్(45), బంగారుపాళ్యం మండలం బొమ్మాయిపల్లెకు చెందిన కుట్టి(35), చిరంజీవి(34)లు 2014 మార్చి 13న రాత్రి అటవీ సరిహద్దులో ప్రత్యేకంగా వైర్లను అమర్చారు. ఈ తీగలకు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చారు. అదే రోజు రాత్రి యాదమరి మండలం గుట్టపై హరిజనవాడకు చెందిన గోపి, అశోక్‌కు విద్యుత్ మోటార్లు, వైర్ల చోరీకి వెళ్లారు. అటవీ సరిహద్దుల్లో అడవిపందుల వేటకోసం ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు గోపికి తగిలి కిందపడి విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. ఈ ప్రమాదంలో గోపి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందడంతో.. అశోక్ అక్కడి నుంచి గుట్టుచప్పుడు కాకుండా వెళ్లిపోయాడు. వేటగాళ్లు మృతి చెందిన గోపిని కిలో మీటరు దూరంలో తీసుకెళ్లి పడేసి పారిపోయారు. ఈ ఘటనపై మృతుడి భార్య పుష్ప యాదమరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు ఛేదించి నిందితులు ధనరాజ్, కుట్టి, చిరంజీవులను అదుపులోకి తీసుకొని విచారించారు. ముగ్గురు నిందితులపై అప్పటి సీఐ రవిమనోహరాచారి, ఎస్ఐ ఉమామహేశ్వరరావులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. పూర్వాపరాలను పరిశీలించిన పిదప నేరం రుజువుకావడంతో ముగ్గురు నిందితులకు ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.3 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.



చిత్తూరు

రాఘువా: ఒక్క క్షణం
విజయలక్ష్మీ: అమెజాన్ అడ్వెంచర్ (ఇ)
గురునాథ: హలో
ఎం.ఎస్.ఆర్: ఎంసీఏ
చాణక్య: మాతంగి
దేవి: ది ఇన్‌క్రెడిబుల్ ఫోర్ (ఇ)
ఆనందా: వెలైకారన్ (త)
వెంకటేశ్వర: సక్కాపోడు పోడు రాజా(త)

9న సీపీఎస్ రద్దు కోరుతూ ధర్నా

చిత్తూరు (జిల్లాపరిషత్), న్యూస్‌టుడే : నూతన పింఛన్ విధానం రద్దుకై ఈ నెల 9న జిల్లాలోని అన్ని పాత తాలుకా కేంద్రాల ఎదుట నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని పింఛన్ సాధన సమితి జిల్లా కన్వీనర్ కృష్ణమనాయుడు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్జీవో హోంలో పింఛన్ సాధన సమితి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఇప్పటికే జాతీయ, రాష్ట్ర స్థాయిలో సీపీఎస్ రద్దుకై ఆందోళన కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. జిల్లా కార్యదర్శి గంటా మోహన్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా అన్ని పక్షాలు మానవతా దృక్పథంతో మద్దతు పలకాలని కోరారు. కోశాధికారి కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛన్‌దారులు ఐక్యంగా ఉద్యమించి సమస్యను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో సాధన సమితి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పింఛన్ సాధన సమితి నాయకులు


సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ, మేయర్ హేమలత తదితరులు

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక 48వ డివిజన్ పరిధిలోని సంతపేట కరుమారియమ్మన్ ఆలయం వీధిలో నూతనంగా రూ.9.90 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, మేయర్ హేమలత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో వంద శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మట్టిరోడ్లు లేని నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నగర ఉప మేయర్ సుబ్రహ్మణ్యం, నగరపాలక కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, తెదేపా నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడి సేవలో 'దివ్యదర్శనం' భక్తులు

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని గురువారం జిల్లాలోని మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లెకు చెందిన సుమారు 200 మంది 'దివ్యదర్శనం' భక్తులు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం ఆలయ ఏసీ హెచ్‌జీ వెంకటేష్, అర్చకులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం 'దివ్యదర్శనం' భక్తులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందించారు. మూషికమండపంలో వేదపండితులు వారిని ఆశీర్వదించారు. ప్రాంగణంలోని వీరాంజనేయస్వామి, నవగ్రహాలయాలు, అనుబంధ ఆలయాలైన మణికంఠేశ్వరస్వామి, వరదరాజస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట ఆలయ సూపరింటెండెంట్లు స్వాములు, శ్రీధర్‌బాబు, ఇన్‌స్పెక్టర్ రమేష్ ఉన్నారు.



భక్తులకు స్వామివారి ప్రసాదాలు అందిస్తున్న ఆలయ ఏసీ హెచ్‌జీ వెంకటేష్

గంగాధర నెల్లూరు

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: స్థానిక సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో బాబాను పుష్పాలు, ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో బాబాను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఘటికాచలం, నాగయ్య, జయచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంచిమాట



సమస్త శక్తి మీలోనే ఉంది. అసమర్థులమని భావించకండి. మీరు ఏమైనా చేయగలరు, అన్నింటినీ సాధించగలరు. – స్వామి వివేకానంద

◆ నిత్యం ప్రజలకు తప్పని అవస్థలు

◆ ఆరుబయట కార్యక్రమాలతో పరిసరాలు కలుషితం

మరుగు లేదు.. పరుగే!





నిత్యం వందలాది ప్రయాణికులతో రద్దీగా ఉండే పచ్చికాపల్లం, వెదురుకుప్పం(చవటగుంట) కూడలి ముఖచిత్రం (అంతరచిత్రం)

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: స్వచ్ఛత సాధించాలన్న ధ్యేయంతో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని అధికారులు ప్రజలపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రధానంగా మరుగుదొడ్లు అవసరమైనచోట్ల ఏర్పాటు చేయాలన్న ధ్యాసను మాత్రం అధికారులు, నాయకులు విస్మరించారు. పాలకుల అశ్రద్ధ కారణంగా కొన్ని ప్రాంతాలు తీవ్రంగా కలుషితానికి గురవుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో సులభ్ కాంప్లెక్సుల పేరిట మరుగుదొడ్లు నిర్మించడానికి చర్యలు చేపడుతున్న పాలకులు గ్రామీణ ప్రాంతాలకు అవి వర్తించవేమో అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల అలసత్వం సామాన్య ప్రజలకు శాపంలా మారిందని చెప్పడం అతిశయోక్తి కాదు.

అవసరానికి దారి లేక

నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో మండల కేంద్రాలు, ప్రధాన కూడళ్లు నిత్యం ప్రజలతో రద్దీగా ఉంటాయి. అవసరాలను తీర్చుకోడానికి ప్రజలు తగిన మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పురుషులైతే కూడలి ప్రాంతాల నుంచి ఆరు బయటకు వెళ్లి అవసరాలు తీర్చుకుంటుంటే మహిళలు నరకయాతన అనుభవిస్తున్నారు. వెదురుకుప్పం మండలంలో పచ్చికాపల్లం, చవటగుంట, దేవళంపేట ప్రధాన కూడలి ప్రాంతాలు. నిత్యం ఈ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఎన్నో పనుల నిమిత్తం కూడలి ప్రాంతాలకు వచ్చి పనులు చేసుకోడానికి గంటల తరబడి వేచి ఉంటారు. ఈ క్రమంలో అవసరాలు తీర్చుకునేందుకు ప్రజలు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావు. విధిలేని పరిస్థితుల్లో ఎక్కడ పడితే అక్కడ మల, మూత్ర విసర్జనలకు పాల్పడుతూ పలువురి నుంచి ఈసడింపులకు గురవుతున్నారు.

● కార్వేటినగరం మండలంలో మండల కేంద్రమే అతి పెద్ద కూడలి ప్రాంతం. మండలం నలు మూలల నుంచి ఎన్నో పనుల నిమిత్తం వచ్చే ప్రజలతో ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీగా ఉంటుంది. పుత్తూరు, పళ్లిపట్టు, చిత్తూరు, పచ్చికాపల్లం వెళ్లే రహదారులు కలిగిన ప్రాంతం, నాలుగు కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడ సరైన మరుగుదొడ్లు లేవు.

● పెనుమూరు మండల కేంద్రం, గుడ్యాణంపల్లె ప్రధాన కూడలి ప్రాంతాలు. పెనుమూరులో పలు కళాశాలు, పాఠశాలలు ఉన్నాయి. ప్రధాన కూడలి ప్రాంతమే కాకుండా ప్రధాన వాణిజ్య కేంద్రం కావడంవల్ల నిత్యం రద్దీగా ఉంటుంది. అవసరాలు తీర్చుకోడానికి సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు, చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్ర అవస్థలు పడుతూ పరిసర ప్రాంతాలను కలుషితం చేస్తున్నారు.

● శ్రీరంగరాజపురం మండలంలోని శ్రీరంగరాజపురం, పల్లూరు క్రాసు, కొత్తపల్లెమిట్ట ప్రధాన కూడలి ప్రాంతాలు. మండలం నలు మూలల నుంచి వచ్చే ప్రజలతో ఈ ప్రాంతాలు నిత్యం రద్దీగా ఉంటాయి. జాతీయ రహదారి వెంబడి ఈ కూడలి ప్రాంతాలు ఉన్నా అవసరాలకు ప్రజా మరుగుదొడ్లు లేవు.

● పాలసముద్రం, గంగాధరనెల్లూరు మండలాల్లోని కూడలి ప్రాంతాల్లో తగిన వసతి సౌకర్యాలు లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గ కేంద్రమైన గంగాధరనెల్లూరుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలతో రద్దీ నెలకొంటుంది. ప్రజలకు తగిన సౌకర్యాల కల్పనలో పాలకులు చూపిస్తున్న సవతి ప్రేమతో సామాన్యులు ఆత్మనూన్యతకు గురవుతూ నిత్యం క్షోభను ఎదుర్కొంటున్నారు.

అవసరమైతే ఆరు బయటే

మండల పరిధిలోని పచ్చికాపల్లం తిరుపతి, పుత్తూరు, చిత్తూరు వైపు వెళ్లడానికి ప్రధాన రహదారులు కలిగిన వాణిజ్య కేంద్రం. ఈ కారణంగా నిత్యం ప్రయాణికులతో, కొనుగోలుదారులతో రద్దీగా ఉంటుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణికుల తాకిడి విపరీతంగా ఉంటుంది. పంచాయతీ కేంద్రమైన పచ్చికాపల్లంలో ప్రజా మరుగుదొడ్లు నిర్మించాలని ప్రజలు గతంలో ఎన్నోసార్లు పాలకులకు అధికారులకు విన్నవించుకున్నారు. అయినా పాలకులు మారుతున్నా ప్రజల ఇబ్బందులు తొలగలేదు. ఇప్పటికీ ఇతర ప్రాంతాలకు చెందిన వాళ్లే కాదు, స్థానిక వ్యాపారులు అవస్థలు పడతున్నారు.

మండల కేంద్రమైనా మరుగులేదు


మండల పరిధిలోని వెదురుకుప్పం(చవటగుంట) ప్రధాన కూడలి ప్రాంతం. ఇక్కడ ఉన్న పలు ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నారు. చవటగుంటలో ప్రతి మంగళవారం జరిగే వారపు సంతకు వచ్చే మహిళలు అవసరాలు తీర్చుకోడానికి పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలు తగిన మరుగుదొడ్లు లేక, అవసరాలు తీర్చుకోలేక అనారోగ్యం బారిన పడుతున్నారు.

పారిశుద్ధ్యం నిధులతో నిర్మించాలి



మండలంలో ప్రధాన కూడలి ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మించడానికి పంచాయతీ నిధులను వెచ్చించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు. ప్రభుత్వం స్వచ్ఛత సాధించాలన్న ధ్యేయంతో కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నా క్షేత్ర స్థాయి పాలకుల వైఖరితో ప్రభుత్వ ఆశయాలు నీరుగారిపోతున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలి. **- జి.రాజేంద్రన్, సామాజిక సేవా కార్యకర్త**

ప్రయాణించలేకున్నాం



వెదురుకుప్పం, పచ్చికాపల్లం ప్రాంతాల్లో ప్రజా మరుగుదొడ్లు లేక పోవడంతో రహదారుల కిరువైపులా వ్యర్థాలను వేస్తున్నారు. దీంతో దారిపై ప్రయాణించాలంటే ఇబ్బందులు తప్పడంలేదు. ఈ విషయమై గతంలో ఎన్నోమార్లు అధికారులకు విన్నవించాం. త్వరలో జరుగబోయే జన్మభూమి-మాఊరులో వినతి పత్రాన్ని సమర్పిస్తాం. అధికారులు స్పందించకుంటే ఆందోళన చేస్తాం. **- శేఖర్, స్థానికుడు, పచ్చికాపల్లం**

ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు

మండల పరిధి పచ్చికాపల్లం, వెదురుకుప్పం కూడలి ప్రాంతాల్లో ప్రజా మరుగుదొడ్ల నిర్మాణాలకు తగిన చర్యలు తీసుకుంటాం. గతంలో పంచాయతీ పాలకులకు ఈవిషయమై ఆదేశాలను జారీ చేశాం. ఉన్నతాధికారులకు సమాచారం తెలిపి సమస్య సత్వరం పరిష్కారమయ్యేలా చూస్తాం.

- ఆదెం రాజశేఖరరెడ్డి, మండలాభివృద్ధి అధికారి, వెదురుకుప్పం



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారిణి కుసుమకుమారి

వికలత్వం మనసుకు కాదు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: వికలత్వం అవయవానికే కాని మనసుకు కాదని తెలుసుకోవాలని సర్వశిక్షఅభియాన్ పథక వైద్యాధికారిణి కుసుమకుమారి అన్నారు. గురువారం ఆమె లూయిస్‌బ్రెయిలీ జయంతి సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లూయిస్‌బ్రెయిలీ అంధుడిగా ఉండి అంధులు చదవడానికి ప్రత్యేకంగా లిపిని కనిపెట్టడాన్ని తెలియజేశారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో జీవించాలని సూచించారు. వికలాంగులైన పిల్లల పట్ల జాలిపడకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ వారిలోని మేధాశక్తిని, కళను వెలికి తీయాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. అనంతరం ఎంఈవో రాజేంద్రప్రసాద్, సర్వశిక్షఅభియాన్‌పథక సమన్వయకర్తలు పుష్పావతి, విజయ్‌కుమార్, పలువురు ప్రధానోపాధ్యాయులతో కలసి దివ్యాంగులైన పిల్లలకు బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేశారు.

గ్యాస్ సమాచారం

చిత్తూరు హిమజ ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీవారు గతనెల 3వతేది వరకు ముందుగా పేర్లు నమోదు చేసుకున్న వినియోగదారులకు శుక్రవారం గ్యాస్ బండలను పంపిణీ చేయనున్నారు. మండలంలోని ఠాణాక్రాస్, వేల్కూరు, జీడీ నెల్లూరు, ఎట్టేరి, నెల్లేపల్లె, వేపంజేరి, ముసలయ్యగారిపల్లె, తూగుండ్రం గ్రామాల వద్ద గ్యాస్‌బండలను తీసుకోవలసిందిగా వినియోగదారులను నిర్వాహకులు కోరారు. ఇతర వివరాలకు స్థిరవాణి సంఖ్య: 08572-230046లో సంప్రదించాలని సూచించారు. **- న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు**

ఐకమత్యానికి మించిన బలంలేదు

క్రిష్ణజిమ్మాపురం(పాలసముద్రం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండేందుకు చేపట్టిన పాలసముద్రం ప్రీమియర్ లీగ్(పీపీఎల్) క్రికెట్ కంటే బలంకలిగిన రంగస్థలం ఏదీలేదని స్థానిక జడ్పీటీసీ సభ్యులు పీపీఎల్ వ్యవస్థాపకులు భీమనేని చిట్టిబాబు నాయుడు పేర్కొన్నారు. మండలంలో నాల్గో సంవత్సరం నిర్వహించనున్న పీపీఎల్ క్రికెట్ పోటీలకు గురువారం మండలంలోని క్రిష్ణజిమ్మాపురం పంచాయతీ కొండం గ్రామంలోని క్రీడా మైదానాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలసముద్రం ప్రీమియర్ లీగ్‌లో తలబడుతున్న 13 పంచాయతీల జట్లు ఐకమత్యంగా ఉండేందుకు ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విజయాల వెనుక రహస్యాలు ఏమీ లేదని, కష్టపడే తత్వంఉంటేనే గెలుపు సాధ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత స్పందిస్తే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ యువకులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యంగా యువత ఈ సంక్రాతి పండుగకు మండలంలో నిర్వహించబోయే పాలసముద్రం ప్రీమియం లీగ్(పీపీఎల్)కు కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధివైపు అడుగులు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బాబునాయుడు, షణ్ముగం, మండల యువకులు, తదితరులు పాల్గొన్నారు.



మైదానాన్ని పరిశీలిస్తున్న జడ్పీటీసీ సభ్యులు భీమనేని చిట్టిబాబునాయుడు

ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కిచెన్‌గార్డెన్

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: ప్రతి అంగన్వాడీ కేంద్రం ఆవరణలో కార్యకర్తలచే కిచెన్‌గార్డెన్(కూరగాయల తోటలు) పెంచుతున్నట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ పీడీ ఉషాఫణికర్ తెలిపారు. గురువారం ఆమె జీడీ నెల్లూరు ఐసీడీఎస్ ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ తాజా ఆకుకూరలకు కేంద్రం ఆవరణలో ఆకుకూరలు, కూరగాయలు, జామ, బొప్పాయి, మునగ చెట్లను పెంచనున్నట్లు తెలిపారు. అంగన్వాడీకేంద్ర ఆవరణలో స్థలం లేకపోతే అంగన్వాడీకేంద్ర సమీపంలోనిగ్రామంలో ఏదేని ప్రభుత్వ స్థలంలో కిచెన్‌గార్డెన్ పెంచనున్నట్లు తెలిపారు. ఈతోటల్లో లభించే కూరగాయలు, పండ్లను కేంద్రానికి వచ్చే పిల్లలకు, కిశోర్‌బాలికలకు, గర్భవతులకు, బాలికలకు తయారుచేసే భోజనానికి వినియోగిస్తామన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. దీంతోపాటు గ్రామసభల్లో గర్భవతులకు ఆస్పత్రి ప్రసవాలు, పిల్లలకు పౌష్టికాహార ఆవశ్యకత, టీకాలు వేయించడంపై, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆమెతో పాటు సీడీపీవో పద్మసునంద, పర్యవేక్షకులు లావణ్య, జీవా ఉన్నారు.

విద్యార్థులు సేవాభావం అలవరచుకోవాలి

పెనుమూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవాభావాన్ని అలవరచుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ కోరారు. గురువారం కళాశాల ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సేవాగుణం ఉండాలన్నారు. అప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. సేవాగుణాన్ని అలవాటు చేయడానికే ప్రతి కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో చేరే విద్యార్థులు తరచూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తచెదారాలను వలంటీర్లు, విద్యార్థులు తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి మురుగన్, అధ్యాపకులు పాల్గొన్నారు.



కళాశాలలో శ్రమదానం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

పుత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని తడుకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రవీణ్‌కుమార్ తృతీయ వర్ధంతిని పురస్కరించుకుని అతని తల్లితండ్రులు శంకర్, వాణి ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు



అభివృద్ధి పనులన్నీ తెదేపా పాలనలోనే


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి


మాట్లాడుతున్న తెదేపా మండల అధ్యక్షుడు నాగరాజారెడ్డి


పెనుమూరులో..

గోపిశెట్టిపల్లి(కార్వేటినగరం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో అభివృద్ధి పనులన్నీ తెదేపా పాలనలోనే అమలవుతన్నాయని జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. మండలంలోని గోపిశెట్టిపల్లి, ఎల్‌ఆర్‌పేట గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు హరికృష్ణ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిచడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ.43కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనార్దన్‌రాజు, జడ్పీటీసీ సభ్యురాలు గీతాయాదవ్, ప్రత్యేక అధికారి ధనంజయులు, తెదేపా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, చిత్తూరు చక్కెర కర్మాగారం ఉపాధ్యక్షుడు నాగేశ్వరరాజు, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, తహసీల్దారు షేక్‌జరీనా, సర్పంచులు రవిరెడ్డి, మురగమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ముత్తమ్మ, తెదేపా మండల మాజీ అధ్యక్షుడు చెంగల్రాయులుయాదవ్, ఎంఈవో విజయకుమార్, వైద్యాధికారి చక్రపాణి, సీడీపీవో వినతిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

జీటీకండ్రిగ(వెదురుకుప్పం), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పని చేస్తుందని తెదేపా మండల అధ్యక్షుడు నాగరాజారెడ్డి అన్నారు. మండలంలో జరుగుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో భాగంగా గురువారం మండల పరిధి ఇనాంకొత్తూరు, గొడుగుచింత, కేయంవీపల్లె పంచాయతీల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. స్థానిక సర్పంచులు గుండెకాయల బాబు, చంద్రమోహన్, పద్మావతి అధ్యక్షతన కార్యక్రమాన్ని చేపట్టారు. గొడుగుచింత ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌మురళి, తహసీల్దారు భారతి, మండలాభివృద్ధి అధికారి రాజశేఖరరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చంద్రమ్మ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరులో..

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. గురువారం ఆమె మండలంలోని అగరమంగళం పంచాయతీలో సర్పంచి భారతి అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా బాధ్యులు హరికృష్ణ, డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి, ఐసీడీఎస్ పీడీ ఉషాఫణికర్, సీడీపీవో పద్మసునంద, ప్రత్యేకాధికారి శ్రీకాంత్, ఎంపీడీవో షైలా, తహసీల్దారు సుశీల, ట్రాన్స్‌కో ఏడీఈ హరి, ఎస్సై రాజశేఖర్, జిల్లా తెలుగురైతు అధ్యక్షులు మనోహర్‌నాయుడు, జిల్లా తెదేపా కార్యదర్శి వెంకటేష్, మండల తెదేపా అధ్యక్షులు దేవసుందరం, ఆత్మ అధ్యక్షులు దేవరాజు, వేపంజేరి మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు జీవా, కోదండరెడ్డి పాల్గొన్నారు. వేపంజేరిలో సర్పంచి వరదరాజులరెడ్డి, చిన్నవేపంజేరిలో సర్పంచి శకుంతలమ్మ అధ్యక్షతన జన్మభూమి గ్రామ సభలు నిర్వహించి అధికారులు ప్రజల వద్ద నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

శ్రీరంగరాజపురంలో..

కొత్తపల్లిమిట్ట(శ్రీరంగరాజపురం), న్యూస్‌టుడే: అర్హులైన లబ్ధిదారుల సంక్షేమానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఉమావాణి అన్నారు. గురువారం మండల పరిధి డీకేమర్రిపల్లి, కటికపల్లి, కొత్తపల్లి పంచాయతీల్లో సర్పంచులు కమలమ్మ, దీపల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దారు వెంకటలక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యుడు రవి పాల్గొన్నారు.

పెనుమూరులో..

సామిరెడ్డిపల్లె(పెనుమూరు), న్యూస్‌టుడే: పేదప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు తెదేపా పాలనలోనే అమలవుతున్నాయని జడ్పీటీసీ సభ్యుడు రుద్రయ్యనాయుడు, ఎంపీపీ హరిబాబునాయుడు అన్నారు. గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా సామిరెడ్డిపల్లె పంచాయతీలో సర్పంచి యోగానందచౌదరి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ప్రసంగించారు. మోపిరెడ్డిపల్లె, కావూరివారిపల్లె పంచాయతీల్లో సర్పంచులు మీనా, వెంకటేశులునాయుడు అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ పర్సన్‌ఇన్‌ఛార్జి మోహన్‌నాయుడు, జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి కె.అరుణ, ప్రత్యేకాధికారి సరస్వతి, ఎంపీడీవో పార్వతమ్మ, తహసీల్దారు రవి, ఎంపీటీసీ సభ్యులు సుబ్రమణ్యం, రెడ్డెప్ప, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

వెంగళరాజుకుప్పం(పాలసముద్రం), న్యూస్‌టుడే: రైతురథం పేద ప్రజలకు వరంలాంటిదని జడ్పీటీసీ చిట్టిబాబు పేర్కొన్నారు. గురువారం మండలంలోని బలిజకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలానికి మంజూరైన రైతురథం ట్రాక్టర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో రుక్మిణమ్మ తహసీల్దారు మోహణవల్లి, ఎంఈవో రాజేంద్రప్రసాద్, సర్పంచులు ఆండాలు, ఎంపీటీసీ సభ్యులు షణ్ముగం, ఏపీయం చిరంజీవి, కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.


రైతురథం ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యులు చిట్టిబాబునాయుడు


అవగాహన ప్రదర్శనకు బయలు దేరిన విద్యార్థులు

బహిరంగ విసర్జనను రూపుమాపుదాం

చవటగుంట(వెదురుకుప్పం), న్యూస్‌టుడే: బహిరంగ మల మూత్ర విసర్జనను రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల పరిధి చవటగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నినదించారు. గురువారం స్థానిక కళాశాలలో యన్‌యస్‌యస్ విభాగం ద్వారా పలువురు విద్యార్థులు జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల ద్వారా ప్రగతి సాధిద్దామంటూ అవగాహనా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ మునెయ్య మాట్లాడుతూ బహిరంగ విసర్జనపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందంతో కలసి విద్యార్థులు పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యన్‌యస్‌యస్ పీవో తులసీరాంరెడ్డి, అధ్యాపకులు సభాపతిరెడ్డి, ఢిల్లీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


పంట సంజీవినిని సద్వినియోగం చేసుకోవాలి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: పంట సంజీవిని పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీడీ శ్రీనివాసప్రసాద్ కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులపై గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటసంజీవి పథకం కింద చేపడుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. ఫారం పాండ్స్ నిర్మాణం ద్వారా రైతులకు సాగునీరు అందడమే కాకుండా భూగర్భ జలాలు పెంపొందుతాయన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీవో దేవరి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచి కృష్ణమూర్తి, విద్యార్థులు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

పెనుమూరు, న్యూస్‌టుడే: ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నపుడే ఆరోగ్యంగా ఉంటారని స్థానిక సర్పంచి పి.కృష్ణమూర్తి అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం పెనుమూరులో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు స్వచ్ఛతను పాటించాలని సూచించారు. ఇళ్లలోని చెత్తను రోడ్డుపై వేయరాదన్నారు. బట్టల్లో ఉంచుకుని పంచాయతీ చెత్త సేకరణ వాహనం వచ్చినపుడు అందులో వేయాలన్నారు. ఈ సందర్భంగా బజారువీధిలో చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ప్రేమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రామకృష్ణాపురం పంచాయతీలో సర్పంచి సులోచన ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



చిత్తూరు

రాఘవా: ఒక్క క్షణం
విజయలక్ష్మీ: అమెజాన్ ఆడ్వెంచర్ (ఇ)
గురునాథ: హలో
ఎం.ఎస్.ఆర్: ఎంసీఏ
చాణక్య: మాతంగి
దేవి:దిఇన్‌క్రెడిబుల్ ఫోర్ (ఇ)
ఆనందా: వెలైకారన్ (త)
వెంకటేశ్వర: సక్కాపోడు పోడు రాజా(త)

పెనుమూరు

రాధాకృష్ణ: హలో

స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే


కార్తికేయపురంలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నారాయణస్వామి, వైకాపా నాయకులు

పెనుమూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర వైకాపా అధినేత చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు పెనుమూరు మండలంలో ఎమ్మెల్యే నారాయణస్వామి గురువారం స్థలాన్ని పరిశీలించారు. ఈనెల 9వ తేదీన జగన్ పెనుమూరు మండలంలో పర్యటించనున్నారు. పలమనేరు సమన్వయకర్త రాకేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, జిల్లా నాయకుడు దయాసాగర్‌రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి, నాయకులు దూదిమోహన్, మనోహర్, మురుగయ్య పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యార్థులు, అధ్యాపకులు మరుగుదొడ్ల నిర్మాణంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఇప్పటికే పలు దఫాలు సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరుణకుమారి, డాక్టర్ సురేష్, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

కుప్పం



రంగేవంక రోడ్డు అభివృద్ధి పనుల ప్రారంభం కార్యక్రమంలో ఎమ్మెల్సీ గౌనివారి, సీడీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామరాజు తదితరులు

గ్రామీణ రహదారుల అభివృద్ధి

నడింపల్లె (శాంతిపురం), న్యూస్‌టుడే: గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సీడీసీఎంఎస్ ఛైర్మన్ ఎన్. శ్యామరాజు పేర్కొన్నారు. గురువారం మండల పరిధి నడింపల్లె నుంచి రంగేవంక గ్రామం వరకు సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రంగేవంక రోడ్డు అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 66 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఉదయ్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు జీసీ గోవిందరాజులు, బసవరాజు, రెస్కో డైరెక్టర్ విశ్వనాథనాయుడు, మాజీ రెస్కో వైస్ ఛైర్మన్ చలపతి, మండల నాయకులు జనార్దన్‌రెడ్డి, ఆర్. ఎస్. మణి, కేశవులు, మునివెంకట, నాగరాజు, క్రిష్ణమూర్తి, రమేష్, సర్పంచి రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన వైకాపా నేతలు

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల వైకాపా నాయకులు ఆపార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సంకల్పయాత్రలో కలిశారు. గురువారం సదుం మండలంలో జరుగుతున్న ప్రజా సంకల్ప యాత్రలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు జగన్‌ను కలిసి మండల పరిస్థితులను తెలియజేశారు. సీనియర్ నాయకుడు ఇ. నారాయణరెడ్డి, రఘురామిరెడ్డి, రమేష్‌రెడ్డి, చెంగప్ప, మురుగేష్ తదితరులతో పాటు 64- పెద్దూరు సర్పంచ్ సోమాపురం మురళి జగన్ పాదయాత్రలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సద్వినియోగంతోనే అభివృద్ధి

'జన్మభూమి'లో ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగంతోనే అభివృద్ధి సాధ్యమని శాసన మండలి సభ్యుడు గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధి అబకలదొడ్డి, తుమ్మిశి, నడింపల్లె పంచాయతీల్లో జరిగిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో ఎమ్మెల్సీ ప్రసంగిస్తూ.. అన్ని వర్గాలు సమాన అభివృద్ధి సాధనకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందని తెలిపారు. అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో ఎన్టీఆర్ గృహాల మంజూరుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని తెదేపా ప్రభుత్వం జవాబుదారీ పాలనను అందిస్తోందని సీడీసీఎంఎస్ ఛైర్మన్ నడింపల్లె శ్యామరాజు పేర్కొన్నారు. గ్రామాల్లో సామాజిక సమస్యల పరిష్కారంలో భాగంగా.. రోడ్లు, భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. కోట్లలో వ్యయం చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని తెలిపారు. మహిళల ఆత్మగౌరవం కోసం ప్రతి కుటుంబం మరుగుదొడ్డి సౌకర్యాన్ని సాకారం చేసుకోవాలని ఎంపీపీ పుష్ప కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపకార వేతనాలు, రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. మండల వైస్ ఎంపీపీ ఉదయ్‌కుమార్, మండల తెదేపా అధ్యక్షుడు ఇ. జనార్దన్‌రెడ్డి, రెస్కో డైరెక్టర్లు విశ్వనాథనాయుడు, కోళ్ల వెంకటేష్, ఏఎంసీ డైరెక్టర్లు బసవరాజు, జీసీ గోవిందరాజులు, మాజీ రెస్కో వైస్ ఛైర్మన్ డి. చలపతి, సర్పంచిలు నారాయణప్ప, మురళి, రత్నమ్మ, ఎంపీటీసీ సభ్యుడు రామచంద్రనాయుడు, నాయకులు నాగరాజు, ఉయ్యాల జయరామిరెడ్డి, ఆర్. ఎస్. మణి, కేశవులు, సురేష్, పాలనాగరాజు, నారాయణ, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, మునివెంకట, బాబు, సుగుణమ్మ తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



అబకలదొడ్డి గ్రామసభలో కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ గౌనివారి, సీడీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామరాజు తదితరులు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు: ఆంజనేయరెడ్డి

చెల్దిగానిపల్లె (రామకుప్పం), న్యూస్‌టుడే: తెదేపా పాలనలో అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మండల తెదేపా అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు మునస్వామి పేర్కొన్నారు. గురువారం మండల పరిధి చెల్దిగానిపల్లె, కొంగనపల్లె పంచాయతీల్లో జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభల్లో వారు ప్రసంగిస్తూ.. రైతులు, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ఆశించిన ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. సంపూర్ణ అక్షరాస్యత సాధన, విద్యాభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చంద్రన్న కానుకలను అందజేశారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల తెదేపా నేతలు చలపతి, సీతాపతి, చిన్నిక్రిష్ణ, బాలాజీనాయక్, రామమూర్తి, నందారెడ్డి, రామక్రిష్ణప్ప, సర్పంచిలు సురేష్, గాయత్రి, రమేష్‌బాబు తదితరులతో పాటు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



రామకుప్పం: చెల్దిగానిపల్లె గ్రామసభలో ప్రసంగిస్తున్న ఆంజనేయరెడ్డి



మహిళా ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పీఎస్ మునిరత్నం, తదితరులు

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

రామకుప్పం, న్యూస్‌టుడే: జాతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలో మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం బుధవారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రెస్కో ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, మండల తెదేపా అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు మునస్వామి తదితరులు ప్రసంగిస్తూ.. విద్యాభివృద్ధిలో మహిళా టీచర్ల కృషి అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో నాయకులు చలపతి, సీతాపతి, చిన్నిక్రిష్ణ, నందారెడ్డి, ఉపాధ్యాయ సంఘం నేతలు సత్యనారాయణ శెట్టి, విజయ్‌కుమార్, ఇంద్రప్రకాష్‌రెడ్డి, బాలక్రిష్ణప్ప, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న మండల తెదేపా అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి

సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

రామకుప్పం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రామకుప్పం మండల పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మండల తెదేపా అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు మునస్వామి, సీఎం వ్యక్తిగత కార్యదర్శి పి. మనోహర్ కోరారు. గురువారం స్థానిక 'దేవాలయ సముదాయం' ప్రాంగణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈనెల 9న ననియాల వద్ద జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. మండల పరిధిలోని 17 పంచాయతీల నుంచి వెలుగు సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల నాయకులు చలపతి, సీతాపతి, రామమూర్తి, శ్రీనివాసులురెడ్డి, బాలాజీనాయక్, చిన్నిక్రిష్ణ, కుద్దూస్, ఉబేదుల్లా, రామక్రిష్ణప్ప, రమేష్‌బాబు, నందారెడ్డి, టి. వి. రవి, గంట్లగౌడు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి

వి.కోట, న్యూస్‌టుడే: ప్రతి ఇంటికి విధిగా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులు గురువారం లాంగ్‌బజార్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే వైఎస్ఆర్ కూడలిలో మానవహారం నిలబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడంతోపాటు, రోగాలను నిర్మూలించడానికి మరుగుదొడ్లు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో స్పెషల్‌బ్రాంచి పోలీసు రామ్మూర్తి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు సహకరించండి

శ్రీరామాపురం(పెద్దపంజాణి), న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు అందరి సహకారం అవసరమని జేసీ-2 చంద్రమౌళి పేర్కొన్నారు. గురువారం మండలంలోని శ్రీరామాపురం ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మరుగుదొడ్ల నిర్మాణాలు, వాడకంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని సూచించారు.

ప్యాలెస్ రోడ్డులో ప్రమాదకర గుంత

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్యాలెస్ రోడ్డు వద్దనున్న గేట్‌వాల్వ్ గుంత ప్రమాదాన్ని సూచిస్తోంది. ప్యాలెస్ రోడ్డు నుంచి కోర్టు రోడ్డుకు వెళ్లే దారి గేట్‌వాల్వ్ గుంత వద్ద ఎలాంటి ప్రమాద నివారణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారి మీదుగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. వాహనాల రాకపోకలు కూడా అధికంగా ఉన్న రహదారిలో చిన్న చిన్న రాళ్లు పెట్టి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పట్టణం ప్యాలెస్ రోడ్డు ప్రమాదకరంగా ఉన్న గేట్‌వాల్వ్ గుంత



తాయప్పకొటాలలో వృథాగా పోతున్న తాగునీరు

వృథాగా పోతున్న మంచినీరు

మల్లానూరు (కుప్పం గ్రామీణ), న్యూస్‌టుడే: మండల పరిధి మల్లానూరు పంచాయతీ తాయప్పకొటాలు గ్రామంలో తాగునీరు వృథాగా పోతుంది. గ్రామంలో మంచినీటి పథకం ట్యాంకులోకి నీరు వెళ్లే పైపులైను దెబ్బతినింది. మంచి నీరు ట్యాంకులోకి చేరడంలేదు. దీని ఫలితంగా.. వ్యవసాయ విద్యుత్తు ఉన్న సమయాల్లో మాత్రమే గ్రామంలో తాగునీరు సరఫరా అవుతోంది. ఈ క్రమంలో బోరుబావి నుంచి నేరుగా కొళాయిలకు నీరు వస్తుండటంతో తాగునీటి వృథాను అరికట్టలేకపోతున్నారు. ఒకప్పుడు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామ ప్రజలు ప్రస్తుతం నీటి వృథాను నిలువరించలేకపోతున్నారు. ఇకనైనా అధికారులు, పాలకులు స్పందించి మంచినీటి పథకం బోరుబావి నుంచి పైపులైన్లకు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాల్సి ఉంది. ఈ విషయమై స్థానిక సర్పంచ్ రామచంద్రన్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. వెంటనే పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి ట్యాంకులోకి నీటిని మళ్లిస్తామన్నారు.



పోడూరు కాలువ వంతెన పనులను పునఃప్రారంభించిన దృశ్యం

'పోడూరు వంతెన' నిర్మాణం పనులు ప్రారంభం

స్పందనకు వందనం

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధి పోడూరు వద్ద కుప్పం- పలమనేరు జాతీయ రహదారిలో వంతెన పునర్నిర్మాణ పనులను ఎట్టకేలకు ప్రారంభించారు. మూడు నెలల కిందట ఈ వంతెన పనులు ప్రారంభించారు. వర్షాలకు వరదనీటి ప్రవాహం పెరగడంతో తాత్కాలిక రోడ్లు కొట్టుకుపోవడంతో వంతెన నిర్మాణం ఆగిపోయింది. ప్రస్తుతం పోడూరు వంకలో వరదనీటి ప్రవాహం తగ్గుముఖం పట్టినా.. పనులు ప్రారంభం కాకపోవడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. అసౌకర్యంపై ఇటీవల 'ఈనాడు'లో "వంతెనల నిర్మాణం అస్తవ్యస్తం" శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించారు. వంతెన పనులను పునఃప్రారంభించారు. దీనిపై ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

వరినాట్లలో మెలకువలు పాటించండి

వి.మిట్టపల్లె (కుప్పం గ్రామీణ), న్యూస్‌టుడే: వరినాట్లు వేసుకొనే రైతులు మెళకువలు పాటించాలని వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా తెలిపారు. కుప్పం మండలం వి. మిట్టపల్లె పంచాయతీ ఆవులనత్తం గ్రామం వద్ద వరినాట్లు వేసుకొనే పనుల్లో నిమగ్నమైన రైతులకు గురువారం వరినాట్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ.. వరినారు కొనల్లో కాండం తొలుచు పురుగు గుడ్లు ఉంటాయని, ఈ గుడ్లు వరినారు నాటిన 45 రోజుల నుంచి 70 రోజుల మధ్య నారు కొనల్లో పురుగులుగా తయారవుతాయన్నారు. ఈ పురుగుల ప్రభావంతో వరిపైరులో రసం పీల్చివేసి పంట నాశిరకంగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.



వరినాట్లపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా

మదనపల్లె

వైద్య శిబిరాలు సద్వినియోగం

రామసముద్రం, న్యూస్‌టుడే: ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి సోనియా కోరారు. ఆర్.నడింపల్లె, కాప్పల్లె గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఉచితవైద్య శిబిరాలు నిర్వహించారు. రోగులకు వైద్యసేవలు అందించారు. మందులను పంపిణీ చేశారు. చెంబకూరు వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, రామసముద్రం, చెంబకూరు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : కోరేగావ్‌లో జరిగిన దాడుల్లో బాధ్యులైన వారిపై కేసు నమోదుచేసి నిందితులను అరెస్టు చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి యమలా సుదర్శన్ డిమాండ్ చేశారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్థానిక ఉపపాలనాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సంఘం నాయకులు మల్లెల మోహన్, చంద్రయ్య, రామచంద్ర పాల్గొన్నారు.

మైనార్టీ మహిళలకు న్యాయం చేయాలి

మదనపల్లె (పట్టణం),న్యూస్‌టుడే : టైలరింగ్ నేర్పిస్తామని చెప్పి మోసం చేసిన వారినుంచి తమకు న్యాయం చేయాలని పట్టణంలోని దేవళంవీధికి చెందిన ముస్లి మైనార్టీ మహిళలు రాష్ట్ర పరిశ్రమలశాఖమంత్రి అమరనాథరెడ్డికి గురువారం వినతిపత్రం ఇచ్చారు. వార్డు కౌన్సిలర్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి షమీంఅస్లాం ఆధ్వర్యంలో బాధిత మహిళలు జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగే ప్రదేశానికి వచ్చి మంత్రికి తమ బాధను విన్నవించుకున్నారు. పురపాలకసంఘం సహకారంతో అపిట్కో ఆధ్వర్యంలో స్థానిక దేవళంవీధిలో టైలరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఇందులో శిక్షణ తీసుకోవడానికి ఒక్కొక్కరు రూ.1500లు చొప్పున 80 మంది ముస్లిం మైనార్టీ మహిళలు రూ.1,60,000 వసూలు చేసుకుని ఎక్కడికో వెళ్లిపోయారని తెలిపారు. దీనిపై మంత్రి స్పందిస్తూ. . విచారణ చేయించి తప్పకుండా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

'ఇల్లు మంజూరుకు డబ్బులు ఇవ్వమంటున్నారు'

మదనపల్లె (పట్టణం),న్యూస్‌టుడే : అర్హులైన పేదలకు ప్రభుత్వం ఇచ్చే ఇళ్లు మంజూరు చేయాలని గృహనిర్మాణశాఖ అధికారులను కోరితే డబ్బులు అడుగుతున్నారని మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి ఫిర్యాదు చేశారు. గురువారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో వేదికపైన కూర్చొన్న ఆమె మాట్లాడుతూ.. గృహనిర్మాణశాఖకు చెందిన అధికారి లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. వేదికపై ఉన్న మంత్రి అమరనాథరెడ్డి స్పందిస్తూ.. దీనిపై విచారణ చేయించిన తర్వాత తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



రెడ్డివారిపల్లె వద్ద నిర్మించిన ఆదర్శ పాఠశాలను ప్రారంభిస్తున్న మంత్రి అమరనాథరెడ్డి

క్రమశిక్షణతో చదివితే బంగారు భవిత

రెడ్డివారిపల్లె(నిమ్మనపల్లె),న్యూస్‌టుడే: క్రమశిక్షణగా చదివితే విద్యార్థులకు బంగారు భవిత లభిస్తుందని రాష్ట్రపరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె వద్ద రూ.3 కోట్లతో నిర్మించిన ఆదర్శపాఠశాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతోపాటు క్రీడల్లోను రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, తెదేపా నాయకులు రాటకొండబాబురెడ్డి, డీఈవో పాండురంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

చదువుల్లో మేటి.. క్రీడల్లో లేరు సాటి..!

- జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్న వైనం
- ప్రభుత్వ కళాశాల బాలికల ప్రతిభ

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నది వారి సంకల్పం.. వారి ఆశయానికి బాసటగా నిలిచించింది ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల..కళాశాలలో ఉన్న సౌకర్యాలతో..ఇటు చదువులోనూ..అటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు కళాశాల విద్యార్థినులు..వసతిగృహం, ఇళ్ల నుంచి వచ్చే విద్యార్థినులు వివిధ క్రీడల్లో పాల్గొని..మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పోటీల్లో పాల్గొంటున్నారు..అధ్యాపకుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల పట్టుదల వారు మంచి క్రీడాకారులుగా ఎదుగేందుకు దోహదపడుతున్నాయి..ఇటీవల నిర్వహించిన పలు పోటీల్లో మదనపల్లె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు 16 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు, ఇద్దరు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

- న్యూస్‌టుడే, మదనపల్లె(విద్యావిభాగం)



విద్యార్థినులతో కళాశాల అధ్యాపకులు

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతో పాటు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. కళాశాలలో హాకీ, బాస్కెట్ బాల్, ఖోఖో, త్రోబాల్, ఫుట్‌బాల్, యోగాల్లో శిక్షణ ఇస్తున్నారు. హాకీలో ముగ్గురు విద్యార్థినులు, బాస్కెట్ బాల్‌లో ఎనిమిది మంది విద్యార్థినులు, ఖోఖోలో ఇద్దరు, త్రోబాల్‌లో ముగ్గురు, ఫుట్‌బాల్‌లో ఐదుగురు, యోగాలో ఇద్దరు రాష్ట్ర స్థాయి పోటీల్లో చిత్తూరు జిల్లా తరపున పాల్గొన్నారు. వీరిలో త్రోబాల్, హాకీలో ఇద్దరు విద్యార్థినులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు జనవరిలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరపున పాల్గొననున్నారు.

చిన్ననాటి ఇష్టం.. క్రీడాకారిణిని చేసింది



చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం. చెంబకూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివేటప్పటి నుంచి త్రోబాల్ నేర్చుకున్నాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో పోటీల్లో పాల్గొన్నాను. అప్పటి ఇష్టం ఇప్పుడు జాతీయ స్థాయి క్రీడాకారిణిని చేసింది. ఇటీవల చంద్రగిరిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొన్నాను. ప్రతిభ చూపడంతో రాష్ట్ర జట్టులో స్థానం లభించింది. జనవరిలో దిల్లీలో జరిగే జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొంటున్నాను. క్రీడల్లో రాణించడం వల్ల చదువుపై ఏకాగ్రత పెరిగింది. అధ్యాపకుల ప్రోత్సాహంతో త్రోబాల్‌లో రాణిస్తున్నాను. క్రీడల కోటాలో ఉద్యోగం సంపాదించి ఎప్పటికైన మంచి వ్యాయామ ఉపాధ్యాయురాలు కావడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. ఇటు చదువులోనూ, అటు క్రీడల్లోనూ రాణిస్తున్నాను. తల్లిదండ్రులు నారాయణస్వామి, అలివేలమ్మ క్రీడల్లో పాల్గొనేందుకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు.

- ఎన్.శోభ, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో.. రాణింపు



మదనపల్లె ఎన్నో చారిత్రక నేపథ్యాలకు నిలయం. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ మదనపల్లెకు వచ్చి జినరాజదాస హాకీ స్టేడియంలో హాకీ ఆడారని విన్నాను. దక్షిణ భారతదేశంలో హాకీకి పుట్టినిల్లు మదనపల్లె. అలాంటి హాకీ మాంత్రికుడు ఆడిన మైదానంలో నేను ఆడాలని నిర్ణయించుకుని హాకీలో శిక్షణ తీసుకుంటున్నాను. ఇప్పటి వరకు నాలుగు సార్లు జిల్లా స్థాయి, రెండు సార్లు రాష్ట్ర స్థాయి, రెండు సార్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. తల్లిదండ్రులు రత్నమ్మ, శ్రీనివాసులు ప్రోత్సాహకంతో కోచ్ నౌషాద్ వద్ద శిక్షణ తీసుకున్నాను. ప్రస్తుత వ్యాయామ ఉపాధ్యాయుడు మురళీధర్‌రెడ్డి ప్రతి రోజు మైదానానికి తీసుకెళ్లి శిక్షణ ఇప్పిస్తున్నారు. ఆయన సహకారంతో రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. త్వరలో జరిగే జాతీయస్థాయి హాకీ పోటీలకు వెళ్లనున్నాను. క్రీడలతో పాటు చదువులో రాణించి వైద్యురాలినై సేవలందిస్తాను.

- ఎం.ప్రసన్నకుమారి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

చదువుతో పాటు.. క్రీడలకు ప్రాధాన్యం



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపల్ కె.ఎస్.బషీర్ అహ్మద్ చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆయన సహకారం, అధ్యాపకుల సహకారంతో చాలా మంది విద్యార్థినులకు అన్ని క్రీడల్లోనూ శిక్షణ ఇస్తున్నాం. సాయంత్రం 4 గంటలకు కళాశాల వదిలేసిన తర్వాత విద్యార్థినులందరినీ మైదానానికి తీసుకెళ్లి శిక్షణ ఇచ్చి తర్వాత వారిని ఇళ్లకు పంపుతున్నాం. చాలా మంది విద్యార్థులు వసతి గృహంలో ఉండి చదువుకుంటుండటం వల్ల చదువుతో పాటు క్రీడలకు సమయం సరిపోతోంది. దీనివల్ల చాలా మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులకు అన్ని క్రీడల్లో మెలకువలు నేర్పడం వల్ల బాగా రాణిస్తున్నారు. మరింత మంది విద్యార్థినులకు శిక్షణ ఇచ్చి జూనియర్ కళాశాలకు పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం.

- మురళీధర్‌రెడ్డి, వ్యాయామ అధ్యాపకుడు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మదనపల్లె

ఆసుపత్రిని అభివృద్ధి చేద్దాం: మంత్రి



ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : అందరం కలసి సమష్టిగా మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలను అభివృద్ధి చేద్దామని మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఆయన మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వార్డుల్లోకి వెళ్లి రోగులకు అందుతున్న సేవలను, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉన్నాయని, వైద్య సేవలు మెరుగు పర్చాలన్నారు. గత సంవత్సరం ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రం మొదటి స్థానంలో నిలవడంతో వారిని అభినందించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెరిగిందని, దానికి అనుగుణంగా సౌకర్యాలు పెంచాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజసింహులు, తెదేపా జిల్లా అధ్యక్షుడు నాని, మదనపల్లె ఉపపాలనాధికారి వెట్రిసెల్వి, మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్, ఆసుపత్రి ఛైర్మన్ పోతుల విజయ్‌కుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ రాంమూర్తినాయక్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలతో సంబంధం లేకుండా పథకాలు

రెడ్డివారిపల్లె(నిమ్మనపల్లె),న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదవారుగా ఉంటేచాలు..పార్టీలతో సంబంధం లేకుండా ప్రభుత్వ పథకాలు పేదలకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి వెల్లడించారు. గురువారం నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లెలో జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇళ్లు లేని ప్రతి కుటుంబానికి 2019లోగా దశలవారీగా మంజూరు చేసి అందరికీ ఇళ్లు ఇస్తామన్నారు. చంద్రన్న పెళ్లికానుక ఉగాది నుంచి ప్రారంభం అవుతుందని, ఎస్సీలకు రూ.40వేలు, బీసీలకు రూ.35వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న చంద్రన్న బీమా అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మదనపల్లె మీదుగా హంద్రీనీవా నీరును త్వరలో తీసుకువస్తామన్నారు. ఈ సందర్భంగా మదనపల్లె ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి మదనపల్లెకు ఆటోనగర్, నిమ్మనపల్లె-మదనపల్లెకు రెండురోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరగా..అందుకు మంత్రి స్పందిస్తూ ఆటోనగర్ నిర్మాణానికి ఇప్పటికే రంగం సిద్ధమైందని సంక్రాంతి తరువాత ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. మదనపల్లె-నిమ్మనపల్లె రెండురోడ్లు నిర్మాణం దశలవారీగా చేపడతామన్నారు.



జన్మభూమి - మా ఊరు గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి అమరనాథరెడ్డి

పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చండి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: స్థానిక ఉర్దూ ప్రాథమిక పాఠశాల వద్ద పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని మండల సీపీఐ కార్యదర్శి మహమ్మద్ ఖాసీం డిమాండు చేశారు. విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల ఆవరణలో చెత్తా, చెదారం నిల్వ ఉండటంతో రోగాలు వస్తున్నాయన్నారు. ఇదే అంశంపై గురువారం పాఠశాలల వద్ద సీపీఐ మండల నాయకులతో కలిసి నిరసనను తెలిపారు.


మదనపల్లెగ్రామీణం: లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేస్తున్న సర్పంచి గంగులమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు దొరస్వామినాయుడు, తదితరులు


రామసముద్రం: అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి అవార్డును స్వీకరిస్తున్న కాప్పల్లె పాఠశాల విద్యార్థినిలు అర్చన, యశస్విని


రామసముద్రం: పోలీసు బందోబస్తు మధ్య సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటసిద్ధయ్య

మౌలిక సదుపాయాలపై అధికారుల నిలదీత

సీటీఎం (మదనపల్లె గ్రామీణ), న్యూస్‌టుడే : మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వైస్ ఎంపీపీ ఆనంద్ పార్థసారథి అధికారులపై ధ్వజమెత్తారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా సీటీఎం గ్రామంలో సర్పంచి గంగులమ్మ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. సభ ప్రారంభించిన కొద్దిసేపటికే వైస్ ఎంపీపీతో పాటు, తెదేపా బీసీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు, గ్రామ ప్రజలతోపాటు పలువురు వైకాపా, తెదేపా నాయకులు అధికారులను నిలదీశారు. గ్రామంలో మురుగునీటి కాలువలు లేవని, రోడ్ల నిర్మాణాలు లేక అవస్థలు పడుతున్నామన్నారు. వీధి దీపాలు వెలగడం లేదన్నారు. కార్యదర్శి అందుబాటులో ఉండటం లేదని ధ్వజమెత్తారు. సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపడం లేదని గ్రామసభను దాదాపు గంటసేపు అడ్డుకున్నారు. గ్రామీణ ఎస్సై సునీల్‌కుమార్ జోక్యం చేసుకుని అధికారులతో సమస్య పరిష్కారానికి గడువు చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. అనంతరం ఎంపీడీవో లక్ష్మీపతి, తెదేపా మండల అధ్యక్షులు దొరస్వామినాయుడు మాట్లాడుతూ.. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం మంజూరైన వడ్డీలేని రుణాలు, పింఛన్లు, ఉపకారవేతనాల పత్రాలను పంపిణీ చేశారు.

జన్మభూమిలో చిన్నారులకు అవార్డు

కాప్పల్లె(రామసముద్రం): జన్మభూమి కార్యక్రమంలో చిన్నారులు మండల ప్రతిభ అవార్డును సొంతం చేసుకున్నారు. మండలంలోని కాప్పల్లెలో గురువారం మధ్యాహ్నం సర్పంచి వెంకటరమణ ఆధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. కాప్పల్లె ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న అర్చన, యశస్విని 'జన్మభూమి-మాఊరు' అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, అందులో ముఖ్యమంత్రి ఆశయంపై ఇచ్చిన ప్రసంగాలు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలను ముగ్ధులను చేశాయి. ఇద్దరు విద్యార్థులకు 'మండల స్థాయి ప్రతిభ అవార్డు'ను మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఎంపీడీవో వెంకటసిద్ధయ్య ప్రకటించారు. విద్యార్థులకు సర్పంచి వెంకటరమణ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

అరుపులు, కేకల మధ్య ఆర్.నడింపల్లె గ్రామసభ

ఆర్.నడింపల్లె(రామసముద్రం): పింఛన్ల మంజూరులో అన్యాయం జరుగుతోందని వైకాపా నాయకులు, తెదేపా నాయకుల మధ్య ఆర్.నడింపల్లె గ్రామసభలో వాగ్వివాదం చోటుచేసుకుంది. ఆర్.నడింపల్లెలో గురువారం ఉదయం గ్రామసర్పంచి వెంకటప్ప అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా సభలో అధికారుల ప్రసంగం సాగుతుండగా పింఛన్ల పంపిణీలో కేవలం తెదేపా మద్దతుదారులకు న్యాయం జరుగుతోందని ఎంపీడీవోపై వైకాపా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్మభూమి కమిటీ సభ్యుల తీర్మానంతోనే పింఛన్లు మంజూరు చేస్తున్నామని ఎంపీడీవో వారికి వివరించారు. పోలీసుల రంగప్రవేశంతో ఇరుపార్టీ నాయకులు మిన్నకుండిపోయారు. త్వరలోనే గ్రామంలో గ్రామసభ నిర్వహించి పింఛన్లలో అర్హుల జాబితాను జన్మభూమి కమిటీ సభ్యుల ఆమోదంతో నిర్ణయిస్తామని ఎంపీడీవో సభలో హామీ ఇచ్చారు. అనంతరం గ్రామసభలో కొత్తరేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకారవేతనాలు, పావలావడ్డీ రుణాలు, రుణమాఫీపత్రాలను లబ్ధిదారులకు అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు.


మదనపల్లె గ్రామీణం: ఆందోళనకారులతో మాట్లాడుతున్న శ్రీరాములు, సీనియర్ నాయకులు రాందాస్, శ్రీనివాస్ తదితరులు

లబ్ధిదారులందరికీ పింఛన్లు

మదనపల్లె (గ్రామీణ): అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని కొత్తవారిపల్లె సర్పంచి రెడ్డెమ్మ డిమాండ్ చేశారు. గురువారం గ్రామీణ మండలం కొత్తవారిపల్లెలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో సర్పంచితోపాటు, మాజీ సర్పంచి వెంకటరమణలు, స్థానిక నాయకులు మల్లికార్జున తదితరులు అధికారులను పింఛన్ల విషయమై నిలదీశారు. గ్రామంలో గత నాలుగేళ్లుగా అర్జీలు సమర్పిస్తున్న చాలా మందికి పింఛన్లు మంజూరు కావడం లేదన్నారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. పోలీసులు జోక్యం చేసుకోని సమస్యను సద్దుమణిగి చేస్తుండటంతో సర్పంచితోపాటు, కొందరు నాయకులు, పలువురు సభనుంచి బయటకు వెళ్లిపోయి ధర్నా చేశారు. అదే సమయంలో తెదేపా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి బొమ్మనచెరువు శ్రీరాములు, నియోజకవర్గ సమన్వయకర్త బోడిపాటి శ్రీనివాసులు, రాందాస్‌చౌదరి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు గంగరపు గౌతంలు అక్కడకు చేరుకుని, పింఛన్‌ల విషయంలో ఎమ్మెల్సీ దొరబాబు సీఎం చంద్రబాబుతో చర్చించారన్నారు. అదనపు పింఛన్‌లు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంజరిగిందని, అందులోన్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో సమస్య సద్దుమణిగింది.

ట్రాక్టర్ల ద్వారా ఆర్థికాభివృద్ధి

రెడ్డివారిపల్లె(నిమ్మనపల్లె): ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్లను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని మదనపల్లె నియోజకవర్గ తెదేపా నాయకుడు రాటకొండ బాబురెడ్డి అన్నారు. గురువారం రెడ్డివారిపల్లె జన్మభూమి కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా తెదేపా మాజీ ఉపాధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, ఎంపీపీ పారిజాత, మండల తెదేపా నాయకులు మల్లికార్జున,శివగంగిరెడ్డి పాల్గొన్నారు.


నిమ్మనపల్లె: ట్రాక్టర్లను పంపిణీచేస్తున్న తెదేపా నాయకుడు రాటకొండ బాబురెడ్డి

పాతకక్షలతో వ్యక్తిపై దాడి

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : వ్యక్తిపై కొంతమంది దాడి చేసి గాయపర్చిన సంఘటన పెద్దతిప్పసముద్రం మండలంలో గురువారం జరిగింది. బాధితుడి కథనం మేరకు..మండలంలోని ఎస్సీ కాలనీకి చెందిన కృష్ణమూర్తి (39) మూడు రోజుల క్రితం తంబళ్ళపల్లెలో జరిగిన జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రకు వెళ్లాడు. తాము వద్దని చెప్పినా కృష్ణమూర్తి పాదయాత్రకు వెళ్లాడని మూడు రోజులుగా ఇదే గ్రామానికి చెందిన కొంతమంది కృష్ణమూర్తిపై గొడవపడుతున్నారు. ఈ నేపథ్యంలో బాధితుడు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా.. పెద్దతిప్పసముద్రం పోలీసులు పట్టించుకోలేదని బాధితుడు తెలిపారు. గురువారం మధ్యాహ్నం మూడు రోజులుగా గొడవ పడుతున్న వ్యక్తులు ఇంటిపై దాడి చేసి తనను కొట్టి గాయపర్చారని బాధితుడు తెలిపారు. దాడిలో గాయపడిన కృష్ణమూర్తిని కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. మదనపల్లె రెండోపట్టణ పోలీసులు సమాచారాన్ని పెద్దతిప్పసముద్రం పోలీసులకు తెలిపారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. పోలీసుల కథనం మేరకు..ములకలచెరువు మండలం దేవుల్‌చెరువుకు చెందిన తులసమ్మ (30) అనారోగ్యం భరించలేక బుధవారం రాత్రి ఇంట్లోనే మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. కుటుంబ కలహాలతో పుంగనూరు మండలం కృష్ణాపురానికి చెందిన జయచంద్రారెడ్డి (34) గురువారం ఉదయం ఇంట్లోనే పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు ఆయన్ను మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. మదనపల్లె గ్రామీణ మండలం వేంపల్లె పంచాయతీ కొనకొంట్లవారిపల్లెకు చెందిన చంద్రకళ (27) కుటుంబ కలహాలతో బుధవారం రాత్రి ఇంట్లోనే పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. రూరల్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం-పుంగనూరు ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం మేరకు.. నరసాపురం గ్రామానికి చెందిన వెంకటరమణ ద్విచక్రవాహనంపై పుంగనూరుకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో మినికి గ్రామసమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురైంది. ప్రమాదంలో బాధితుని తలకు తీవ్రగాయమైంది. బాధితుడిని చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రామసముద్రం సమీపంలోని షాన్సీఫాం వద్ద మరో రోడ్డు ప్రమాదం జరిగింది. ఊలపాడు గ్రామానికి చెందిన శశికుమార్ ద్విచక్రవాహనంపై రామసముద్రంకు వస్తున్నాడు. గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు. రామసముద్రం పోలీసులు కేసులు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నారు.



మదనపల్లె

ఎఎస్ఆర్:	మరణశాసనం
సిద్ధార్థ:	హలో
శ్రీకృష్ణా:	2 కంట్రీస్
సాయిచిత్ర:	ఒక్క క్షణం
సునీల్:	జుమాంజి
మినీసిద్ధార్థ :	అమెజాన్
ఎంఎస్ఆర్:	సారధి
రవి:	ఎంసీఏ

బీటీ కళాశాల ఎదుట విద్యార్థుల ఆందోళన

మదనపల్లె (విద్యావిభాగం),న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి వెళ్లలేదని బీటీ కళాశాలలో కొంత మంది విద్యార్థులను కళాశాలలోకి రానివ్వకుండా గేట్లు వేయడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటన గురువారం ఉదయం జరిగింది. విద్యార్థుల కథనం మేరకు. .మదనపల్లె బీటీ కళాశాల మైదానంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి మంత్రి అమరనాథరెడ్డి వస్తున్నారని కళాశాలలో ఉన్న విద్యార్థులందరినీ మైదానానికి తీసుకెళ్లారని ,అయితే కొంత సమయం మైదానంలో ఉండి తాము తిరిగి కళాశాలకు వస్తే కళాశాలలోకి రానివ్వకుండా బీటీ కళాశాల సెక్యూరిటి సిబ్బంది గేట్లు వేశారని ఆరోపించారు. ఒక కళాశాలలో ఇద్దరు ప్రిన్సిపల్స్‌ను ఏర్పాటు చేసి కళాశాలను రెండుగా చీల్చారని విద్యార్థులు ఆరోపించారు. కళాశాలలో సెక్యూరిటీ సిబ్బంది వ్యవహార్‌శైలి బాగోలేదని, వెంటనే వారి వ్యవహార శైలి మార్చుకోకుంటే పెద్దఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని వారు ఆరోపించారు. సుమారు గంట పాటు కళాశాల ఎదుట ఆందోళన చేయడంతో విషయం తెలుసుకున్న ఒకటోపట్టణ సీఐ నిరంజన్‌కుమార్, ఎస్సై సుమన్ అక్కడికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు యత్నించాడు. సీఐ ఆదేశానుసారం రోడ్డుపై నుంచి కళాశాలలోకి వెళ్లి వారు బైటాయించారు. కరస్పాండెంట్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని ప్రిన్సిపల్ చెప్పడంతో ఆందోళన విరమించారు.


కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నియోజక వర్గ సమన్వయకర్త బోడిపాటి శ్రీనివాస్ అన్నారు. గురువారం గ్రామీణ మండలం కొత్తవారిపల్లెలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెదేపా సీనియర్ నాయకులు గంగారపు రాందాస్‌చౌదరి, రాటకొండ బాబురెడ్డి మాట్లాడుతూ.. తెదేపాలోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, సంక్షేమ పథకాలపై అధికారులు పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య తీసుకురావాలన్నారు.



విద్యార్థులను సమస్యలు అడిగి తెలుకుంటున్న ఏటీడబ్ల్యూఓ నరసింహులు

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలకు కల్పించాలని మదనపల్లె ఏటీడబ్ల్యూఓ నరసింహులు అన్నారు. గురువారం ఆయన ఎస్టీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పిల్లల భోజన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. వసతి గృహంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. చంద్రన్న కానుక కింద ఇచ్చిన వస్తువులన్నీ విద్యార్థులకు వండి పెట్టాలన్నారు. ఏటీడబ్ల్యూఓతో పాటు ప్రిన్సిపల్ రాధాకృష్ణ, గురుకుల పాఠశాల సిబ్బంది ఉన్నారు.

పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

మదనపల్లె (పట్టణం),న్యూస్‌టుడే : నవ్యాంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్రంగా కృషి చేస్తున్నారని పురపాలక సంఘం ఛైర్మన్ కొడవలి శివప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లెలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదరికాన్ని పారదోలడానికి ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలను అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెంది రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని చేరుకునే విధంగా సహకరించాలని కోరారు. అర్హులైన పేదలందరికి ఇళ్లు ఇవ్వడానికి 5 వేల ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. వైస్‌ఛైర్మన్ భవానీప్రసాద్ మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ భవానీప్రసాద్, కౌన్సిలర్లు బాబునాయుడు, రాధ, ఝాన్సీ, సుమంత్ కల్యాణ్, పులిమహాలక్ష్మి, తెదేపా పట్టణ అధ్యక్షుడు పులిమోహన, ఆర్.మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పురపాలక సంఘం ఛైర్మన్ కొడవలి శివప్రసాద్



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న వైద్యాధికారిణి జాహ్నవి, సర్పంచి గంగులమ్మ తదితరులు

గర్భిణులు ఆరోగ్యంగా ఉండాలి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : గర్భిణులు ఆరోగ్య సూత్రాలను పాటించాలని ప్రభుత్వ వైద్యాధికారిణి జాహ్నవి, సర్పంచి గంగులమ్మ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రాంగణంలో ఐసీడీఎస్ అదనపు సీడీపీవో లక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మిపతి, ఎంపీటీసీ సభ్యులు, అంగన్‌వాడి పర్యవేక్షకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ వితరణ.. మరుగుదొడ్ల నిర్మాణం

తంబళ్లపల్లె, న్యూస్‌టుడే: బెంగళూరు, మదనపల్లె రోటరీక్లబ్ నిర్వాహకులు తంబళ్లపల్లె ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం రూ.4.5 లక్షల అంచనాతో మరుగుదొడ్లు, వాష్‌బెషిన్లు నిర్మించారు. నిర్మాణం పూర్తికావడంతో గురువారం బెంగళూరు రోటరీ గవర్నర్ నవీన్ కొలవర, అధ్యక్షుడు జనార్దన్, మదనపల్లె అధ్యక్షురాలు శకుంతల విద్యార్థులతో కలసి ప్రారంభోత్సవం చేశారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని 7 ప్రభుత్వ కళాశాలలు, కర్ణాటక పరిధిలోని 5 ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మించామని వారు పేర్కొన్నారు.



దివ్యదర్శన యాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీపీ పారిజాత, దేవదాయశాఖ అధికారులు

ఆలయాల దర్శనానికే దివ్య దర్శనం

నిమ్మనపల్లె,న్యూస్‌టుడే: పేదలు ఆలయాలు చూడడానికే ప్రభుత్వం దివ్యదర్శనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీపీ పారిజాత, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సుధాకర్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా ప్రవేశపెట్టిన దివ్యదర్శనం బస్సుయాత్రను గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాదాయ సహాయ కమీషనరు కస్తూరి మాట్లాడుతూ.. దివ్యదర్శనయాత్ర నాలుగురోజులపాటు ఉంటుందన్నారు. నిమ్మనపల్లె మండలం నుంచి నాలుగు బస్సుల ద్వారా 170 మందిని బస్సుయాత్ర ద్వారా దేవాలయాలను ఉచితంగా తీసుకెళ్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి రుకియా బేగం, నేలమల్లేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ మేస రామకృష్ణ, తెదేపా నాయకుడు మునిరత్నం, ఆలయ ఇన్స్‌పెక్టర్ శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్‌బ్రెయిలీ జయంతి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : స్థానిక రాజీవ్‌నగర్‌లో గురువార వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మౌలాలి ఆధ్వర్యంలో లూయిస్‌బ్రెయిలీ 209వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్‌బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంఈవో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..చిన్నవయస్సులో కళ్లు పోగొట్టుకున్న లూయిస్‌బ్రెయిలీ ఆత్మవిశ్వాసంతో అంధులకు అనుకూలంగా లిపిని కనుగొన్నారన్నారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు నాగేంద్రప్రసాద్, రవికుమార్, సునీల్, సయ్యద్‌బాషా, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.



లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00	జబర్దస్త్ రిమిక్స్
01:00	నేను..తను రిపీట్
01:15	ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30	పటాస్ రిపీట్
02:00	అల్లరే అల్లరి రిపీట్
02:30	సరదాగా కాసేపు రిపీట్
03:00	తారక్ మామా అయ్యోరామ
03:30	పటాస్ పంచెస్

సాయంత్రం

04:30	ఎక్స్‌ప్రెస్ రాజా
05:00	జిల్ జిల్ జిగా
06:00	అమృతం రిపీట్
06:30	ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30	తారక్ మామా అయ్యోరామ
08:00	క్రిరాక్ కిడ్స్
09:00	పటాస్
09:30	డీజే
09:45	స్టే..పూలిష్
10:00	ఈ-జంక్షన్ రిపీట్
11:30	ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లకూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

ఉదయం: 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

ఉదయం: 06-00 ది నెక్ట్స్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మూర్క్స్: ది గ్రేటర్ గుడ్.

నగరి

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

పుత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని తడుకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రవీణ్‌కుమార్ తృతీయ వర్ధంతిని పురస్కరించుకుని అతని తల్లితండ్రులు శంకర్, వాణి ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచిమాట



మొదట ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోండి. మీరు చిన్న బుడగలాంటివారై ఉండవచ్చు. ఇంకొకరు శిఖరాగ్రమంత ఎత్తయిన కెరటమే కావచ్చు. అయినా అపరిమితమైన సముద్రమే ఆ రెండింటికీ ఆధారం.

-స్వామి వివేకానంద



అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

నగరి, న్యూస్‌టుడే: స్థానిక పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అగ్నిమాపక అధికారి మాబుసుభాన్ విద్యార్థులకు ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, వాటిని వెంటనే ఎలా అదుపుచేయాలనే అంశాలను వివరించారు. విద్యార్థులు గ్రామాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ప్రచారం చేయాలని, నిరక్షరాసులకు అగ్నిప్రమాద కారకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ కుసుమాంబ, అధ్యాపకులు, అగ్నిమాపక సిబ్బంది ఉమాపతి, హేమాద్రి, గణేశ్, అమర్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యాపరికరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మహావీరపురం(నింద్ర), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రస్తుతం నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు మహావీరపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య అన్నారు. బడి రుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా చిన్నమహావీరపురం గ్రామానికి చెందిన రాము సహకారంతో పాఠశాలలోని విద్యార్థులందరికీ విద్యా పరికరాలు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేయాలనే తపనతో ముందుకొచ్చే దాతల సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు వంశీకృష్ణ, మాజీ విద్యాకమిటీ ఛైర్మన్ చంద్రయ్య, వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎస్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో ఆంజనేయులు

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

విజయపురం(నింద్ర), న్యూస్‌టుడే: ఎస్‌టీయూ క్యాలెండర్, డైరీలను ఎంఈవో ఆంజనేయులు గురువారం ఆవిష్కరించారు. ఎమ్మార్సీ కార్యాయావరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆ యూనియన్ మండల అధ్యక్షుడు సుందరకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ యూనియన్ నిత్యం ప్రభుత్వంతో చర్చిస్తూ పరిష్కరించే దిశగా కృషి చేస్తుందన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే విధంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, కోశాధికారి మునిరత్నం, జిల్లా కౌన్సిలర్లు బాబు, విఠల్‌కుమార్, నాయకులు పరుశురాం, భానుప్రియ, సుధ, దివ్య, సోమ్లా, అరుణ్, శంకర్ పాల్గొన్నారు.

⏭ పుత్తూరు మండలం తిరుమలకుప్పం గ్రామానికి చెందిన మహిళా రైతు కన్నెమ్మకు 2 ఎకరాలు మామిడి తోట ఉంది. ఈ తోటలో బోరు వేసింది. ఉన్న నీటితో మామిడి తోట సాగు చేసేది. వరస కరువులతో బోరులో నీరు నిలిచిపోయింది. దీంతో చెట్లు ఎండిపోయేది. వర్షాలు పడినపుడు బోరు రీఛార్జి అయితే తిరిగి చెట్లు పెంచేది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 90 శాతం రాయితీతో డ్రిప్ సిస్టమ్ ఏర్పాటు చేసుకుంది. ప్రస్తుతం కరవు వచ్చినా బోరులో నీరు అవసరాలమేరకు ఉంటుంది. ఉన్న నీటితో మామిడితోట ద్వారా ఆదాయం పొందుతోంది. తద్వారా నీటి సంరక్షణకు తన వంతు బాధ్యత నిర్వర్తిస్తోంది.



⏭ పుత్తూరు మండలం నేషనూరుకు చెందిన మహిళా రైతు లలిత తనకున్న రెండు ఎకరాల్లో మునగసాగు చేస్తోంది. అయితే ఉన్న నీటితో రెండు ఎకరాలు సాగు చేయడానికి అష్టకష్టాలుపడే వారు. ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న డ్రిప్ పద్ధతిన ప్రసుత్తం సాగు చేస్తున్నారు. లాభాలు గడిస్తున్నారు. అలాగే నీటి సంరక్షణకు తన వంతు కృషిచేసి పలువురు మన్ననలు అందుకుంటోంది.



బోట్టు.. ప్రగతికి మెట్టు

- డ్రిప్ ద్వారా పంటలు సాగు చేస్తున్న రైతులు
- జన్మభూమిలో రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

ప్రతి సంవత్సరం భూతాపం పెరిగిపోతోంది. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. 500 అడుగులు బోరు వేసినా నీళ్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అయితే ఇప్పటికే ప్రభుత్వం ఈ చర్యలకు ఉపక్రమించింది. డ్రిప్ ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయడంతో పాటు భూగర్భ జలాలను కాపాడుకునేందుకు రైతుల్లో అవగాహన పెంచుతున్నారు. ఇప్పటికే నగరిలో 5వేల ఎకరాల్లో డ్రిప్ ద్వారా వ్యవసాయం చేస్తున్నారు. మరింత మంది రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి గ్రామ సభల్లో వినతులు స్వీకరిస్తున్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో నీటిని పొదుపు చేసినట్లే...

పుత్తూరు, న్యూస్‌టుడే:

ప్రతి సంవత్సరం ఎండలు మండిపోతున్నాయి. దీంతో వాతావరణం అనుకూలించక సకాలంలో వర్షాలు కురవడం లేదు. ఈ కారణంగా భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో నీటి సంరక్షణకు అందరు నడుంబిగించాలి. లేకుంటే భావితరాలకు చుక్కనీరు దొరకడం గగనమయ్యే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రైతులు ప్రతి ఒక్కరూ నీటిసంరక్షణను బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. నగరి నియోజకవర్గంలో ఇప్పటికే 5వేల ఎకరాల్లో డ్రిప్ పద్ధతిన రైతులు సాగు చేసి జలసంరక్షణలో భాగస్వాములు అవుతున్నారు. ప్రభుత్వం 90శాతం రాయితీతో డ్రిప్ పరికరాలను మంజూరు చేస్తోంది. దీన్ని సద్వినియోగం చేసుకుని తమ వంతు బాధ్యతగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. తూర్పు మండలాల్లో భూగర్భ జలాల పరిస్థితి కొంత మెరుగ్గా కనిపిస్తోంది. పశ్చిమ మండలాల్లో ఆ పరిస్థితి లేదు. 1000 అడుగులు వేసినా నీటి జాడ కనిపించడంలేదు. ఈ పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయంగా అనుసరించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా రైతులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రైతులకు ఇస్తున్న రాయితీలు ఇవే..

- ఎస్సీ, ఎస్టీలకు ఐదు ఎకరాల వరకు రూ.2లక్షల వ్యయంతో పూర్తి స్థాయిలో 100శాతం ఉచితంగా అందిస్తున్నారు.
- చిన్న, సన్నకారు రైతులకు సంబంధించి 10 ఎకరాల వరకు రూ.2లక్షలు, 90శాతం రాయితీతో మంజూరు చేస్తున్నారు.
- 10 ఎకరాలు పైబడిన రైతులకు రూ.4లక్షల వరకు 50 శాతం రాయితీతో అందజేస్తున్నారు.

రైతులు ముందుకు వస్తే

2003 నుంచి డ్రిప్ పద్ధతి అమలు అవుతోంది. ముందుకు వచ్చిన రైతులందరికీ డ్రిప్ పరికరాలను అందిస్తున్నాం. రైతులకు ఇది ఎంతో ప్రయోజనం. నీటి పొదుపుతో పాటు వ్యవసాయ ఖర్చులు తగ్గించుకోవచ్చు. కూలీల కొరతను అధిగమించవచ్చు. పంటల్లో కలుపు తక్కువగానే ఉంటుంది. తద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడంవల్ల భావితరాలకు మంచిది. డ్రిప్ పరికరాలు కావాల్సిన రైతులు జన్మభూమి గ్రామ సభల్లో తమకు దరఖాస్తులు ఇవ్వవచ్చు. వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి మంజూరు చేస్తున్నాం. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

- సుప్రియ, క్షేత్ర సహాయకురాలు, ఏపీఎంఐపీ, పుత్తూరు

ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యార్థులు, అధ్యాపకులు మరుగుదొడ్ల నిర్మాణంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఇప్పటికే పలు దఫాలు సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరుణకుమారి, డాక్టర్ సురేష్, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వడమాలపేట, న్యూస్‌టుడే: అందరూ ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు వెంకమరాజు కోరారు. గురువారం మండలంలోని గంధపుహరిజనవాడ పాథమిక పాఠశాల విద్యార్థులు మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్రవిసర్జన చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నగరి, న్యూస్‌టుడే: ఓడీఎఫ్‌పై అవగాహన కల్పించడానికి నగరిలో గురువారం పుత్తూరు డీప్యూటీ డీఈఓ పంకజాక్షి ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి ర్యాలీ ప్రారంభమైంది. టవర్‌క్లాక్ వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, బాలికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పుత్తూరు: ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు



టవర్‌క్లాక్ వద్ద మానవహారంలో పాల్గొన్న విద్యార్థులు



వడమాలపేట: ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

అక్రమంగా రోడ్డు తవ్వకం

కేవీపీఆర్‌పేట(నగరి), న్యూస్‌టుడే: నగరి పట్టణంలోని కేవీపీఆర్‌పేటలో రసాయనాల రంగుల డైయింగ్ యూనిట్ నిర్వాహకులు అక్రమంగా మున్సిపల్ రోడ్డును జేసీబీతో తవ్వేస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి నుంచి జేసీబీతో సిమెంట్ రోడ్డును ఛిద్రం చేశారు. ఉదయం స్థానికులు నిలదీసి ప్రశ్నించడంతో విషయం వెలుగులో వచ్చింది. గతంలో ఈ సిమెంట్ రోడ్డుని ఎవరి అనుమతి లేకుండా ఇష్టానుసారం డ్రిల్‌చేశారు. ఆసమయంలో పత్రికల్లో కథనాలు రావడంతో అధికారులు స్పందించి నిలిపివేశారు. మరలా గురువారం అక్రమంగా ఏకంగా జేసీబీతో తవ్వడాన్ని స్థానికులు అడ్డుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు చెల్లించాల్సిన డబ్బు చెల్లించి తవ్వుతున్నాం ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకోండని దౌర్జన్యానికి దిగారని స్థానికులు వాపోతున్నారు. ఈ సంఘటనపై నగరి మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు వివరణ ఇస్తూ నేను బాధ్యతలు చేపట్టి వారం రోజులే. రోడ్డు విధ్యంసానికి నేను అనుమతి ఇవ్వలేదు. గతంలో అధికారులు ఏమైనా అనుమతి ఇచ్చారో తెలియదు. పరిశీలించి చర్యలు తీసుకుంటానన్నారు.



రోడ్డును జేసీబీతో తవ్వేస్తున్న డైయింగ్ యూనిట్ నిర్వాహకులు

నగరి

ఎల్ఐసీ అధికారుల వితరణ

పుత్తూరు, న్యూస్‌టుడే: ఎల్ఐసీ అధికారుల అసోసియేషన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పుత్తూరు వైద్య విధాన పరిషత్తు ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసినట్లు స్థానిక బ్రాంచి మేనేజరు యానాదిశెట్టి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1958 జనవరి 4వ తేది ఎల్ఐసీ అధికారులు సంఘం ఏర్పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభావతి, డాక్టర్ నరసింహులు, ఎల్ఐసీ అధికారులు నాథ ముని ఆచారి, భగవాన్, వెంకటముని, హేమభూషణం, రమాదేవి. తదితరులు పాల్గొన్నారు.





రేషన్ సరకులకు ఏడు కిలోమీటర్లు వెళ్లాల్సి ఉందని జేసీకి విన్నవిస్తున్న సదాశివ ఎస్టీ కాలనీ వాసులు



నింద్ర: జన్మభూమి గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు.



నగరి: సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు

పదే.. పదే చెబుతున్నా పట్టదా..?

గొల్లపల్లి(పుత్తూరు), న్యూస్‌టుడే: తమిళనాడుకు సరిహద్దున ఉన్న నగరి నియోజకవర్గం నుంచి గ్రావెల్, కంకర, ఇసుక అక్రమంగా తరలిస్తున్నా జిల్లా కలెక్టర్, జేసీలు పట్టించుకోవడంలేదని ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు అసహనం వ్యక్తం చేశారు. గురువారం పుత్తూరు మండలంలో రామకృష్ణాపురంలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభ సర్పంచి మునస్వామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జేసీ గిరీషా ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. నగరిలో ఆదాయపు పన్ను చెల్లించే వ్యక్తి చేతిలో 15 ఎకరాలు డీకేటీ భూమి ఉందని, వాటిని తీసి పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆరు సంవత్సరాలుగా చెబుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ముద్దుకృష్ణమనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. జేసీ గిరీషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 31లోపు మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. ఆ మేరకు అందరూ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. సదాశివ ఎస్టీకాలనీ వాసులు ప్రతి నెలా తాము 7 కిలోమీటర్లు వచ్చి రేషన్ తీసుకోవాల్సి ఉందని, తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లును ఆదేశించారు. ఎన్టీఆర్ గృహనిర్మాణాన్ని ప్రారంభించారు. శిరుగురాజుపాళెంలో సర్పంచి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవయ్య, ఎంపీడీఓ నిర్మలాదేవి, డాక్టర్ దానవేంద్రారెడ్డి, వ్యవసాయాధికారిణి లక్ష్మీదేవి, మాజీ సర్పంచి నూకల కృష్ణయ్య, మహిళలు పాల్గొన్నారు.

గేటుపుత్తూరు(పుత్తూరు), న్యూస్‌టుడే: పుత్తూరు మున్సిపాలిటీలో గురువారం 7, 8, 9 వార్డుల్లో ఆయా కౌన్సిలర్లు కరుణాకరన్, స్వర్ణ, పోలమ్మ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్తూరు మున్సిపాలిటీలోని 8వ వార్డులో పింఛన్లు కోసం పలువురు మహిళలు అధికారులను నిలదీశారు. మహిళలకు, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబుకు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, పట్టణ తెదేపా అధ్యక్షుడు గణేష్, డీఈ ఎండీ రఫీ, డాక్టర్ నవీన్‌కృష్ణ, కౌన్సిలర్లు ఆనంద్, స్వయం సహాయక సభ్యులు ఉన్నారు.



వడమాలపేట: రుణపత్రాలను పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆలపాకం(నింద్ర), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాల్లో అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరగాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రాజేశ్వరమ్మ తెలిపారు. విజయపురం మండల పరిధిలోని ఆలపాకం, మాధవరం పంచాయతీల్లో గురువారం ఆమె అధ్యతన జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు వసంతమ్మ, మండల ప్రత్యేకాధికారి దామోదరంనాయుడు, ఎంపీడీవో బాలగణేష్, తహసీల్దారు వెంకటరమణ, తెదేపా నాయకులు శివలింగం, రవిచంద్రారెడ్డి, రామచంద్రనాయుడు, ఆనంద్‌నాయుడు, తులసీరామ్‌నాయుడు, పలువురు పార్టీ కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వడమాలపేట, న్యూస్‌టుడే: పార్టీలకు అతీతంగా గ్రామాల్లోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం లబ్ధి చేకూర్చుతుందని తుడా డైరెక్టర్ ధనంజేయులునాయుడు అన్నారు. గురువారం మండలంలోని పూడి, కదిరిమంగళం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఉపాధ్యాక్షుడు కరుణాకర్‌చౌదరి, సర్పంచులు రాధ, నాయకులు శేషాద్రియాదవ్, నాగభూషణంరాజు, హేమాద్రినాయుడు, ధనశేఖర్, పూర్ణ, మునికృష్ణమనాయుడు, మునికృష్ణ పాల్గొన్నారు.

యంఎస్‌వీయంపురం(నింద్ర), న్యూస్‌టుడే: తెదేపా అధికారంలోకి వచ్చాకే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరిగాయని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. ఆయన నింద్ర మండల పరిధిలోని యంఎస్‌వీయంపురంలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభకు హాజరయ్యారు. ఆయన చేతుల మీదగా చంద్రన్నకానుక, రైతు రుణమాఫీ బాండ్లు, విద్యార్థులకు ఉపకారవేతనాలు, బ్యాంకు రుణాలకు హామీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసంతమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి, డీసీసీబీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లునాయుడు, గ్రామ సర్పంచి దీప, మండల ప్రత్యేకాధికారి రమేష్‌రాజు, ఎంపీడీవో మోహన్‌వర్మ, తహసీల్దారు బాబు, మండల తెదేపా అధ్యక్షుడు వాసు, తెదేపా నాయకులు రవిరాజు, రవినాయుడు, వడివేలురెడ్డి, మోహన్‌రెడ్డి, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తడుకుపేట(నగరి), న్యూస్‌టుడే: నగరి గ్రామీణ మండలం తడుకుపేట, వీకేఆర్‌పురంలో గురువారం జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభలో విద్యార్థులు వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవశ్యకతపై సాంస్కృతిక ప్రదర్శనలతో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మీర, జడ్పీటీసీ సభ్యుడు వెంకటరత్నం, ప్రత్యేక అధికారి సాంఘిక సంక్షేమశాఖ జేడీ విజయ్‌కుమార్, ఎంపీడీవో సుశీలాదేవి, తహసీల్దార్ వెంకటరమణ, తెదేపా నాయకులు, ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.



నగరి: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు, అధ్యాపకులు

నగరిలో ర్యాలీల హోరు

నగరి, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రభుత్వఆదేశాలతో అన్ని ప్రభుత్వ శాఖలు ఓడీఎఫ్ సాధనకు గురువారం ర్యాలీలు నిర్వహించారు. నగరి ఓశక్తి దేవాలయం నుంచి టవర్‌క్లాక్, పళ్లిపట్టు రోడ్డు గుండా ర్యాలీలు సాగాయి. ఎంఈఓ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు జన్మభూమి మా ఊరు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కళాశాల ప్రిన్సిపల్ రఘుపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతే సేవలో భాగస్వాములు కావాలి

ఈశలాపురం(పుత్తూరు), న్యూస్‌టుడే: స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ప్రతాప్‌రాజు పేర్కొన్నారు. గురువారం పుత్తూరు మున్సిపాలిటీలోని రాచపాళెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్-18 కార్యక్రమం ప్రారంభమైనట్లు నేపథ్యంలో పాఠశాల విద్యార్థులు తమ వంతు బాధ్యత వహించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారవేలు, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, వెంకటకృష్ణారావు, నాగయ్య, జ్యోతిప్రసాద్, మునికృష్ణన్, పద్మజ, అల్లెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.




కొత్తఇర్లుపాళెం వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ గిరీషా

పునరావాసానికి స్థలాలను గుర్తించాలి

తడుకు(పుత్తూరు), న్యూస్‌టుడే: పుత్తూరు మండలంలో వేణుగోపాల్‌సాగర్ నిర్మాణంలో రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని సదాశివ ఎస్టీ కాలనీ మునకకు గురవుతున్న నేపథ్యంలో వారికి పునరావాసం కల్పించేందుకు ప్రతిపాధిత స్థలాలు ఎంపిక చేసి నివేదిక పంపాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లును జేసీ గిరీషా ఆదేశించారు. గురువారం ఈ మేరకు తడుకు పంచాయతీ పరిధిలోని కొత్త ఇర్లపాళ్లెం వద్ద ఉన్న గుట్ట స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదాశివ ఎస్టీ కాలనీలో ప్రస్తుతం 82 నివాసాలు ఉన్నాయన్నారు. వారికి కనీసం ఐదు ఎకరాలు ఇంటి స్థలాలు, రోడ్లకు కావాలన్నారు. తిరుపతి-చెన్నై జాతీయ రహదారికి అరకిలోమీటరులో చూడాలన్నారు. ప్రతిపాధిత స్థలాల నివేదిక పంపితే జిల్లా కలెక్టర్ వద్ద అనుమతి తీసుకొని వారికి ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇందతా వారం రోజుల్లోనే పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ శంకరయ్య, సర్వేయర్ సురేష్, తదితరులు ఉన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

పుత్తూరు, న్యూస్‌టుడే: వాహనంతో సహా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పుత్తూరు అటవీక్షేత్రాధికారి సుబ్రమణ్యం తెలిపారు. రహస్య సమాచారం మేరకు పుత్తూరు అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద బుధవారం అర్ధరాత్రి నుంచి తమ సిబ్బంది తనిఖీ నిర్వహించారన్నారు. తిరుపతి వైపు నుంచి పుత్తూరుకు వస్తున్న కారు అతివేగంగా వస్తుండగా ఆపినట్లు తెలిపారు. అయితే వాహన డ్రైవర్ ఆపకుండా వెళ్లడంతో సమాచారం తమకు అందించారన్నారు. దీంతో తాను, సెక్షన్ అధికారి గంగాధరం బైపాస్‌రోడ్డులోని గోవిందపాళెం వద్ద కారును అడ్డుకున్నామన్నారు. దీంతో కారు డ్రైవర్ పరారైనట్లు తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 14 ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు రూ. 2లక్షల వరకు ఉంటుందన్నారు. ఈ తనిఖీల్లో బీట్ అధికారి జగన్నాథం, సిబ్బంది పాల్గొన్నారు.



పుత్తూరు

శాంతి: ఎంసీఏ
శ్రీనివాస: టు కంట్రీస్
విష్ణుమహల్: హలో

నగరి

శ్రీనివాస: . ఒక్కక్షణం
ఎన్.ఎం.సి: హలో
రాజేశ్వరి: వేలకారన్(త)

నింద్ర

ఎస్వీటాకీస్: వేలకారన్(త)

సిద్ధార్థలో సంక్రాంతి సంబరాలు

నారాయణవనం, న్యూస్‌టుడే: సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాలల ఛైర్మన్ డాక్టర్ కొండూరు అశోకరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా జరిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సంప్రదాయక దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగువల్లికలు, కోలాటాలు, గొబ్బెమ్మలు, పొంగళ్లు, లాంటి సంప్రదాయక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు ఆయనకు వేద పండితుల ఆశీర్వచనాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కళాశాల ఆడిటోరియంలో ప్రధానఅధ్యాపకులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో ఆయన కేక్ కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. శుక్రవారం జరగనున్న 'ఇండస్ట్రీ-అకడమియా పార్టనర్‌షిప్' కార్యక్రమాన్ని 30 ప్రముఖ కంపెనీలతో లాంఛనంగా పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి చేతులమీదుగా కళాశాలలో ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ఛైర్మన్ ఇందిరావేణి, వైస్‌ప్రెసిడెంట్ ఘోష్, ప్రిన్సిపాళ్లు చంద్రశేఖర్, సంగమేశ్వరరాజు, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొని కళాశాల ఛైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



డాక్టర్ అశోకరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న వైస్‌ప్రెసిడెంట్ ఘోష్, అధ్యాపకులు

పలమనేరు

బస్టాండులో వసతుల కల్పనకు చర్యలు

పలమనేరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండులో వసతులు మెరుగు పరచడానికి చర్యలు చేపడుతున్నట్లు స్థానిక డీఎం మురళీకృష్ణ పేర్కొన్నారు. నెల్లూరు నుంచి బదిలీపై వచ్చిన ఆయన గురువారం డీఎంగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బస్టాండులో బస్సులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. బస్టాండులో ప్రయాణికుల పరిస్థితిని అధ్యయనం చేసి మార్పులు చేర్పులు చేపడతామన్నారు.

సంకల్పయాత్రకు నేతల సంఘీభావ పాదయాత్ర

గంగవరం, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో కొనసాగిస్తున్న ప్రజాసంకల్ప యాత్రకు సంఘీభావం తెలుపుతూ స్థానిక పార్టీ నేతలు గురువారం పాదయాత్ర మొదలుపెట్టారు. గంగవరం నుంచి ఎక్కువ సంఖ్యలో వైకాపా కార్యకర్తలు పాదయాత్రగా వెళ్లారు. కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ కన్వీనరు సీవీ కుమార్, నాయకులు మోహన్‌రెడ్డి, గిరిరాజారెడ్డి, శ్రీరాములరెడ్డి, ప్రహ్లాద, చంద్రప్ప, సుధ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి



నెర్నిపల్లె గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీపీ సులోచన

పారిశుద్ధ్యంతోనే చక్కటి ఆరోగ్యం

వి.కోట, న్యూస్‌టుడే: పారిశుద్ధ్యం మెరుగు పరుచుకోవడం వల్లనే ఆరోగ్యం సాధ్యమని ఎంపీపీ సులోచన తెలిపారు. మండల పరిధిలోని నెర్నిపల్లె, బోడిగుట్లపల్లె పంచాయతీ కేంద్రాల్లో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబం విధిగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. బహిరంగ మల, మూత్ర విసర్జన ద్వారా రోగాలు అధికంగా వ్యాప్తి చెందుతాయని తెలియజేశారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు అధికారులకు విన్నవించాలని పేర్కొన్నారు. ప్రజల వినతులను పరిశీలించి సమస్యలను సత్వరం పరిష్కరిస్తామన్నారు. నెర్నిపల్లె పంచాయతీ పరిధిలో 150, బోడిగుట్లపల్లె పంచాయతీలో ప్రజల నుంచి వివిధ శాఖలకు సంబంధించి 102 వినతులు అందాయని ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు నాగవేణి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామచంద్రనాయుడు, ప్రత్యేకాధికారి సుభానీ, తెదేపా మండల అధ్యక్షుడు రంగనాథ్ తదితరులు ఉన్నారు.

గంగవరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎంపీపీ క్రిష్ణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని పత్తికొండ, మామడుగు పంచాయతీ కేంద్రాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇప్పటికే 4 సార్లు నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం ద్వారా వందలాది మంది ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. ఇప్పటికీ అర్హులైనవారు ఉంటే వారందరికీ పింఛన్లు, రేషన్ సరుకులు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో రంగవల్లులు తీర్చిదిద్దారు. ఆ ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీడీవో విద్యారమ, తహసీల్దారు జయచంద్ర, జెడ్పీటీసీ సభ్యులు సోమశేఖర్, ఎస్సై రాజశేఖర్‌తో పాటు అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతోనే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యురాలు రాధమ్మ తెలిపారు. మండలంలోని చప్పిడిపల్లె, నెల్లిపట్ల పంచాయతీల్లో గురువారం అయిదో విడత జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను, రేషన్‌కార్డు, ఎన్టీఆర్ పక్కా గృహాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పంచాయతీలోని అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. నెల్లిపట్ల పంచాయతీలో చెత్త సేకరణ కోసం ప్రభుత్వం ఎంపీ నిధులతో ట్రాక్టరును మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అక్కడే శుద్ధ జలం ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ శాఖల అధికారులు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నథానియల్, ఎంపీడీఓ రాజగోపాలరావు, ఇన్‌ఛార్జి తహసీల్దార్ కుమారస్వామి, వివిధ శాఖల అధికారులు, స్థానిక సర్పంచులు అశోక్‌రెడ్డి, శశికళ, ఎంపీటీసీ సభ్యులు కస్తూరమ్మ, పార్వతమ్మ తెదేపా మండల అధ్యక్షుడు కిషోర్‌గౌడు, నాయకులు సుబ్రమణ్యం, రాజన్న, విల్వనాథ్, తిప్పారెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు. సమావేశానికి హాజరైన ప్రజలు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తోందని తెదేపా రాష్ట్ర కోశాధికారి సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. గురువారం ఆయన పట్టణంలోని జెండామఠం వీధిలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా.. లేదాని తెలుసుకోవడానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి అధికారులు చొరవ చూపాలని కోరారు. చంద్రన్న బీమా, చంద్రన్న కానుకలు అన్ని వర్గాల వారికి అందుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో పురపాలక అధికారులు, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.



చంద్రన్నకానుక పంపిణీ చేస్తున్న బోస్

జన్మభూమి-మా ఊరు ర్యాలీలు

పలమనేరు, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జన్మభూమికి సంబంధించిన నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్‌మౌల తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ఆయా పాఠశాలల పరిధిలో ర్యాలీలు నిర్వహించారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

పాఠశాల విద్యార్థులు ర్యాలీ

పలమనేరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల ఆవరణలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పరిశుభ్రత పాటించడం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ.. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రామాలలోని వీధులలో స్వచ్ఛత-పరిశుభ్రత, బడిబాట ఫ్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలల్లో స్వచ్ఛత పరిశుభ్రతపై విద్యార్థులతో వ్యాసరచన చేయించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సహకరించండి

పలమనేరు, న్యూస్‌టుడే: పలమనేరు పురపాలక సంఘానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో స్థానం పొందడానికి ప్రజలు సహకరించాలని పురపాలక కమిషనర్ రామచంద్రరావు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 11, 12, 13 వార్డుల్లో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తడిచెత్త.. పొడిచెత్తలుగా వేరుచేసి సిబ్బందికి అందజేయాలని కోరారు. 2018వ సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పలమనేరు పురపాలక సంఘానికి అత్యుత్తమ మార్కులు రావడానికి ప్రజలు కృషి చేయాలని కోరారు. వార్డుల్లో రేషన్ కార్డులు, చంద్రన్నకానుక, చంద్రన్నభీమా పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాన్‌బాషా, కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా పంపిణీ చేస్తున్న నాయకులు

జన్మభూమిలో పట్టని ప్రజా సమస్యలు

పలమనేరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అధికారుల పలుకులు, ప్రసంగాలతోనే సరిపోతుందని.. తమ సమస్యలు ప్రస్తావించేందుకు కనీస అవకాశం కూడా ఇవ్వడంలేదని పలుగ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం మండలంలోని కూర్మాయి గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పలువురు మహిళలు తమ సమస్యలను సభాముఖంగా అధికారులకు తెలియచేసేందుకు ప్రయత్నించగా అధికారులు సభ తరువాత సమస్యలు వింటాం, లేదా సమస్యలను అర్జీల రూపంలో ఇవ్వండంటూ ఆపేశారు. ఈ విధంగా ఒకరిద్దరిని అధికారులు ఆపేయడంతో సమస్యలు వెల్లడించడానికి వచ్చిన మహిళలు నిరాశతో సభ నుంచి లేచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంపూర్ణమ్మ మాట్లాడుతూ అనేక సమస్యలను ఎంతో కాలంగా పరిష్కరించకుండా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జన్మభూమిలోనైనా సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణం గురించి పట్టించుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని ఆధునికీకరించాలన్నారు. ప్రస్తుతం చిన్నపాటి జ్వరం వచ్చినా పలమనేరు ప్రభుత్వాసుపత్రికి వెళ్లాల్సివస్తోందని తెలిపారు. దీనిపై పలమనేరు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బాలాజి నాయుడు స్పందిస్తూ గ్రామంలో నూతన భవనం మంజూరు చేయించేందుకు ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. అలాగే పంచాయతీలో నీటి ట్యాంకులు నిర్మాణం గురించి పట్టించుకోవాలని సర్పంచ్ కోరారు. అనంతరం ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పంచాయతీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. సర్పంచులు, ఇతర అధికారులు వంద శాతం మరుగుదొడ్ల ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. దీనిపై సర్పంచ్ స్పందిస్తూ ఈనెల 26వ తేదీ నాటికి మరుగుదొడ్ల లక్ష్యాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. అనంతరం పలు శాఖల అధికారులు తమ శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శమంతకమణి, ఎంపీపీ గీతా, ఎంపీడీవో హుర్మత్, తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీటీసీలు, తదితర అధికారులు హాజరయ్యారు.



సమస్యలపై మహిళతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి నాగేశ్వర్ రావు

పోలీసు సేవలు సద్వినియోగం చేసుకోండి

జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో గ్రామీణ ఎస్సై రాంభూపాల్ మాట్లాడుతూ.. ప్రజలు పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ-సేవా కేంద్రాలలో పోలీసు సమాచారాలు తీసుకోవచ్చని చెప్పారు. మహిళల రక్షణ కోసం మహిళా పోలీసు స్టేషన్ సైతం అందుబాటులో ఉందన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పక శిరస్త్రాణం ధరించాలని కోరారు. వాహనాలను లైసెన్స్‌లేని వారికి, మైనర్లకు ఇవ్వవద్దని, వీరి వల్లే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.



ముద్రగడను కలిసిన కాపు సంఘం నాయకులు

ముద్రగడను కలిసిన కాపు నేతలు

గంగవరం, న్యూస్‌టుడే: కాపు రిజర్వేషన్ల పెంపు సాధనకు పోరాటం సాగించాలని స్థానిక కాపు సంఘం నేతలు రాష్ట్ర కాపు నేత ముద్రగడ పద్మనాభంను కోరారు. గురువారం తిరుపతి వచ్చిన ముద్రగడను స్థానిక కాపు సంఘం నాయకుడు మనోహర్ ఆధ్వర్యంలో నేతలు కలిసి సమస్యల విన్నతి ప్రతాన్ని అందించారు. కాపు కార్పొరేషన్ రుణాలు 5శాతం నుంచి 15శాతానికి పెంచడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి

వి.కోట, న్యూస్‌టుడే: ప్రతి ఇంటికి విధిగా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులు గురువారం లాంగ్‌బజార్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే వైఎస్ఆర్ కూడలిలో మానవహారం నిలబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడంతోపాటు, రోగాలను నిర్మూలించడానికి మరుగుదొడ్లు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో స్పెషల్‌బ్రాంచి పోలీసు రామ్మూర్తి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

పలమనేరు

మంచిమాట



మీలో దాగి ఉన్న శక్తిలో మీకు తెలిసింది చాలా తక్కువ. అవధుల్లేని సముద్రంలా వ్యాపించిన అనంతమైన శక్తి, దివ్యత్వాలు, మీకు ఆధారంగా ఉన్నాయి.

– స్వామి వివేకానంద

నిద్రించారు... కానీ మేల్కోలే



ప్రహరీ కూలిపోయిన వి.కోట హాస్టలు భవనం

పలమనేరు, న్యూస్‌టుడే: సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారానికి అధికారులు హాస్టళ్లలో నిద్ర చేశారు. గత రెండేళ్లుగా హాస్టల్ నిద్ర పేరిట వివిధ శాఖలకు చెందిన అధికారులు నియోజకవర్గంలోని అన్ని హాస్టళ్లలో ఓ రాత్రి నిద్రించారు. నియోజకవర్గం పరిధిలో 7 సంక్షేమ హాస్టళ్లు, 5 బీసీ హాస్టళ్లు ఉన్నాయి. కొన్నింటి దుస్థితి దారుణంగా ఉండడాన్ని గుర్తించారు. అక్కడి సమస్యలను ప్రభుత్వానికి నివేదించారు. కానీ అధికారులు నిద్రించినా... సమస్యలు మాత్రం మేల్కోలే.

మొక్కుబడిగా హాస్టల్ నిద్ర

దాతల నుంచి హాస్టల్‌కు అవసరమైన వస్తువులు సమకూర్చాలని జిల్లా అధికారులు ఆదేశించారు. కానీ దాతల సహకారం కూడా తీసుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికీ పిల్లలు వసతుల లేమితో ప్రమాదకర హాస్టల్ భవనాల్లోనే కాలం గడుపుతున్నారు. మండల స్థాయిలోని తహసీల్దార్లు, విద్యాశాఖ, అంగన్‌వాడీ అధికారులు హాస్టలు నిద్ర చేశారు. అదికాస్త మొక్కుబడి నిద్రగా మారింది. హాస్టళ్ల ఆధునికీకరణ చేపట్టకపోవడం... కనీస మౌలిక వసతుల కల్పనకు కృషి చేయకపోవడం స్పష్టంగా కన్పిస్తోంది.

నేతల భాగస్వామ్యం లేకపోయింది

హాస్టల్ నిద్ర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసి ఉంటే ప్రయోజనం ఉండేది. ప్రస్తుతం హాస్టల్ వెల్ఫేర్ కమిటీల్లో ఆయా మండలాల ఎంపీపీలు అధ్యక్షులుగా వ్యవహరిస్తుంటారు. వారు మండల పరిషత్ నిధుల మంజూరు చేసి మౌలిక వసతులు కల్పనకు ప్రయత్నించేవారు. ఇంకా మండల జడ్పీటీసీ సభ్యులు కూడా జిల్లా పరిషత్ ద్వారా ఎస్సీ, ఎస్టీ నిధులను తీసుకురావడానికి వీలుంటుంది. అధికారులు నిద్ర చేసినందున ఒనకూరిన ప్రయోజనం ఏమీలేదు.

ఎక్కడెక్కడంటే..

వి.కోట బాలికల సాంఘిక సంక్షేమశాఖ హాస్టలు పట్టణానికి దూరంగా ఉంది. ఇక్కడ ప్రహరీ గోడ కూలిపోయింది. ఆ పక్కనే రెండు మద్యం దుకాణాలు ఉన్నాయి. రోజూ మద్యం ప్రియులు ఇక్కడ అల్లరి చేస్తుంటారు. ఈ ఘటనకు బాలికలు హడలిపోతున్నారు. పైగా ఈ పరిసరాలు పూర్తిగా దుర్గంధం వెదజల్లుతున్నాయి. భవనం పైకప్పు వర్షాకాలంలో ఉరుస్తుంటుంది. హాస్టలు విద్యార్థులను తరచూ నీటి సమస్య పట్టి పీడిస్తుంది. పూర్తిస్థాయి వార్డెన్ లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బంది తప్పడం లేదు. పలమనేరులోని ఎస్సీ బాలుర హాస్టలు పైకప్పు ఉరుస్తుంది. భవనంలోని అన్ని గదులు ఇదే పరిస్థితిలో ఉన్నాయి. వర్షాకాలం పిల్లలు తడిసిముద్దవుతున్నారు. అలాగే బీసీ బాలుర హాస్టలు కూడా ఇదే పరిస్థితి ఉంది. మిగిలిన హాస్టళ్లలో కొంత వరకు వసతులు ఉన్నాయి.



పైకప్పు పెచ్చులు ఊడిన పలమనేరు హాస్టలు

రూ.కోటితో భవనాలు

పలమనేరు పట్టణంలోని బాలుర సాంఘిక సంక్షేమ హాస్టళ్ల భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. కోటితో ప్రతిపాదనలు తయారు చేసింది. నిధులు విడుదల కాగానే ఇక్కడున్న రెండు ఎస్సీ హాస్టళ్లకు భవన నిర్మాణాలు చేపట్టనున్నాం. కొన్ని చోట్ల చిన్న సమస్యలు ఉన్న మాట వాస్తవమే. వాటిని ప్రజాప్రతినిధుల సహకారంతో పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాం.

– శ్రీనివాసులు, సాంఘిక సంక్షేమ శాఖాధికారి.

బ్యాంకు లావాదేవీలపై అవగాహన పెంచుకోండి

వి.కోట, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే బ్యాంకు లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలని ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ రవి సూచించారు. గురువారం బ్యాంకు ఆవరణలో రామకుప్పం ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులకు బ్యాంకు లావాదేవీల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా మంది అక్షరాస్యులు సైతం బ్యాంకు చలనాలు నింపడంలో, ఇతర బ్యాంకు కార్యకలాపాలు నిర్వహించడానికి ఇబ్బంది పడుతుంటారన్నారు. ఇది కేవలం అవగాహన లేకపోవడం వల్ల ఇబ్బందిపడుతుంటారని చెప్పారు. విద్యార్థులు చిన్నతనంలో అవగాహన పొందడం వల్ల నిత్యజీవితంలో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు నూతన ఖాతా ప్రారంభించడం, నగదును ఖాతాలో జమ చేయడం, తీయడం, ఏటీయం యంత్రం గురించి, బ్యాంకు సిబ్బంది విధులు బాధ్యతల గురించి అవగాహన కల్పించారు. దాదాపు 70మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది చంద్రశేఖర్, హరి, అనీల్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ఇస్మాయిల్, సందీప్‌కుమార్ మోడల్ పాఠశాల సిబ్బంది శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు బ్యాంకు చలానాల గురించి అవగాహన కల్పిస్తున్న బ్యాంకు మేనేజర్



శ్రీరామాపురం పాఠశాలలో విద్యార్థుల ర్యాలీని ప్రారంభిస్తున్న జేసీ-2 చంద్రమౌళి

స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు అందరూ సహకరించండి

శ్రీరామాపురం(పెద్దపంజాణి), న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు అందరి సహకారం అవసరమని జేసీ-2 చంద్రమౌళి పేర్కొన్నారు. గురువారం మండలంలోని శ్రీరామాపురం ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మరుగుదొడ్ల నిర్మాణాలు, వాడకంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి హేమలత, ప్రధానోపాధ్యాయుడు మారెళ్లభాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట 'కానుకల' పండుగ

గంగవరం, న్యూస్‌టుడే: రానున్న సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా చేసుకోవాలని సర్పంచ్ మురళి ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏటా హిందువులు, ముస్లిం, క్రైస్తవులన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో కానుకలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ పేద ప్రజల సంతోషం కోసం ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పలమనేరు

మంజునాథ:	2 కంట్రీస్
రంగమహల్:	హలో
పద్మశ్రీ:	ఎంసీఏ
వి.వి.మహల్:	ఒక్క క్షణం

వందశాతం మరుగుదొడ్లు నిర్మించండి

అప్పినపల్లె(పెద్దపంజాణి), న్యూస్‌టుడే: గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతోందని.. వందశాతం పూర్తి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని జిల్లా సంయుక్త పాలనాధికారి-2 చంద్రమౌళి తెలిపారు. గురువారం మండలంలోని అప్పినపల్లె, పెద్దవెలగటూరు గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుంటుంబం మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన అనారోగ్యకరమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జడ్పీటీసీ సభ్యురాలు సులోచన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అప్పినపల్లె పంచాయతీలో రూ. 2. 50కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. గ్రామసభల్లో ఎంపీపీ మురళీకృష్ణ, మండల ప్రత్యేకాధికారి మల్లికార్జునరెడ్డి, సర్పంచులు సురేష్‌బాబు, వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు మధులత, మహేష్, వ్యవసాయశాఖ ఏడీ శివకుమార్, మండల తెదేపా అధ్యక్షుడు శ్రీరాములు, ప్రధానకార్యదర్శి మురహరిరెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధానకార్యదర్శి భానుప్రతాప్‌రెడ్డి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



అప్పినపల్లెలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో మాట్లాడుతున్న జేసీ-2 చంద్రమౌళి

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి

గంగవరం, న్యూస్‌టుడే: గ్రామంలో ప్రతి ఇంటికి ఓ మరుగుదొడ్డి ఉండాలని. . కుటుంబ పెద్దలు చొరవ చేసుకొని నిర్మాణాలు పూర్తిచేయాలని పాఠశాల విద్యార్థులు కోరారు. గురువారం మండల పరిధిలోని చిన్నూరు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ, సదస్సును నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలో నిలిచిపోయిన మరుగుదొడ్ల నిర్మాణాలను తిరిగి పునఃప్రారంభించాలని కోరారు. గ్రామస్థుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయులు పుష్పరాజ్ తెలిపారు.



మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని గ్రామస్థులను కోరుతున్న చిన్నారులు, ఉపాధ్యాయులు

సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోండి

పలమనేరు, న్యూస్‌టుడే: సతీ సహగమనాన్ని వ్యతిరేకించిన మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలేని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని యుటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఆమె 188వ జయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువులేని సావిత్రిబాయి పెళ్లి తర్వాత భర్త సహకారంతో చదువుకొని ఉపాధ్యాయురాలుగా ఎదిగారని తెలిపారు. అందరికీ విద్యనందించడమే లక్ష్యంగా 54 పాఠశాలలను స్థాపించారని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుజాత, నాయకులు జీవీరమణ, వేమచంద్రారెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సోమచంద్రారెడ్డి

పీలేరు

కలికిరికి ఉర్దూ పాఠశాల మంజూరు

కలికిరి, న్యూస్‌టుడే: కలికిరికి సర్వశిక్ష అభియాన్ పథకం కింద ఉర్దూ కేజీబీవీఎస్ పాఠశాల మంజూరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి పంపిన ఉత్తర్వులో పేర్కొన్నారు. స్థల ఎంపిక కోసం ప్రతిపాదనలు పంపాలని ఆ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేజీబీవీఎస్ పాఠశాలల్లో ఉర్దూ మీడియంతో పాటు ఆంగ్ల మాధ్యమంలో కూడా బోధన ఉంటుందని.. ఒక్కొక్క పాఠశాలలో 100 సీట్లు కేటాయించినట్లు అందులో పేర్కొన్నారు.



వాల్మీకిపురం: గ్రామసభలో లబ్ధిదారులకు చందన్న కానుకను అందజేస్తున్న తహసీల్దారు ప్రమీల

ఉపశమనం.. జాప్యం

● బ్యాంకుల చుట్టు రైతుల ప్రదక్షిణ ● మూడో విడత మాఫీ నిధుల తీరిది



రైతుకు ప్రభుత్వపరంగా ఇచ్చిన రుణ ఉపశమనపత్రం

పీలేరు ఆర్‌ఎస్ మెయిన్, న్యూస్‌టుడే: రైతు రుణమాఫీ పథకంలో వాయిదాల మేరకు నిధులు రైతుల ఖాతాలకు జమచేయడంలో ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం ప్రతి రైతుకు రూ.1.50లక్షల వరకు రుణమాఫీని మూడు విడతల్లో చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇప్పటి వరకు మూడు విడతల్లో మాఫీకి ప్రభుత్వం నిధులు మంజూరు చేశారు. మొదటి రెండు విడతల నిధులు రైతుల ఖాతాలకు జమ కాగా.. ఎటొచ్చీ మూడో విడత నిధుల జమలో జాప్యం రైతులను వేదనకు గురిచేస్తోంది.


పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మూడో విడతగా రుణమాఫీకి 14,927 రైతులకు ప్రభుత్వం రూ. 15.64కోట్లు మంజూరు అయ్యాయి. ఇందుకు సంబంధించి రైతు రుణ ఉపశమనపత్రాలు ముఖ్యమంత్రి సంతకం చేసిన ముద్రిత పత్రాలను వ్యవసాయాధికారులు రైతులకు అందచేశారు. ఈతంతు జరిగి రెండునెలలు పూర్తయినా.. ఈ నిధులు రైతుల ఖాతాలో జమ కావాలంటే ఉపశమన పత్రాలు సదరు బ్యాంకులో ఇచ్చి అక్కడి నుంచి రైతు సాధికార సంస్థకు అప్‌లోడు చేయాలి. వారం వ్యవధిలో నిధులు రైతుల ఖాతాలకు జమ అవుతాయని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. రైతులు వ్యవసాయ పనులు కూడ పక్కన పెట్టి అధికారుల నుంచి ఉపశమన పత్రాలు తీసుకుని తమకు ఖాతాలున్న బ్యాంకుల్లో గంటల తరబడి వరుసల్లో నిరీక్షించి అప్‌లోడు చేయించారు. అధికారులు వారం లోగా నిధులు జమ అవుతాయని చెప్పినా రైతులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణ చేయడం మొదలు పెట్టారు. ప్రతి రోజు బ్యాంకు వెళ్లి జమ కాలేదని చెప్పడం అలస్యం వ్యవసాయ కార్యాలయానికి చేరుకుని అధికారులను విచారించి ఒక నిట్టూర్పు విదిల్చి ఇళ్లకు చేరేవారు. విపక్షాలు కూడా రుణమాఫీ రైతుల ఖాతాలకు చేరలేదని మితిమీరిన ఆరోపణలు చేశాయి. మాఫీ పత్రాలు బ్యాంకుల్లో ఇచ్చి రెణ్నెళ్ల తరవాత రోజూ కొంత మంది ఖాతాల్లో నగదు జమ అవుతూ వచ్చింది. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 70శాతం వరకు మాఫీ నిధులు ఖాతాలకు జమ అయినట్లు బ్యాంకు మేనేజర్లు చెబుతున్నారు. ఇంకా నగదు జమకాని రైతులు మాత్రం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు వినతులిచ్చి మాఫీ నిధులు సత్వరం జమ చేయించాలని కోరుతున్నారు.

నియోజవర్గంలో రైతు రుణాలు మొత్తం రూ.13.03కోట్లు, వడ్డీ రూ.2.61కోట్లు కలిపి రూ.15.64కోట్ల మేరకు నిధులు మాఫీకి మంజూరయ్యాయి. మండలాల వారిగా మంజూరు అయిన మూడో విడత నిధులను పరిశీలిస్తే విషయం తేటతెల్లమవుతుంది.

మూడో విడత రుణమాఫీ నిధులు వివరాలు

మండలం	రైతుల ఖాతాలు	మూడో విడత మాఫీ మొత్తం	వడ్డీ	మొత్తం
గుర్రంకొండ	595	రూ. 0.54కోట్లు	రూ. 0.11	రూ. 0.65కోట్లు
కలకడ	2,510	రూ. 2.12కోట్లు	రూ. 0.42కోట్లు	రూ. 2.54కోట్లు
కంభంవారిపల్లె	3,271	రూ. 2.73కోట్లు	రూ. 0.55కోట్లు	రూ. 3.28కోట్లు
పీలేరు	4,675	రూ. 4.38కోట్లు	రూ. 0.88కోట్లు	రూ. 5.26కోట్లు
కలికిరి	1,975	రూ. 1.56కోటు	రూ. 0.31కోట్లు	రూ. 1.87కోట్లు
వాల్మీకిపురం	1,901	రూ. 1.70కోట్లు	రూ. 0.34కోట్లు	రూ. 2.04కోట్లు
మొత్తం	**14927**	**రూ.13.01కోటు**	**రూ.2.61కోట్లు**	**రూ.15.64కోట్లు**

రెండు విడతలు జమ



ఇప్పటి వరకు మాఫీ అయిన మొత్తంలో రెండు విడతల నిధులు ఖాతాలకు జమయ్యింది. మూడో విడత నిధుల కోసం ఉపశమన పత్రం బ్యాంకులో ఇచ్చాం. రోజు బ్యాంకు, వ్యవసాయ కార్యాలయానికి తిరిగేందుకే సమయం సరిపోతోంది. మంజూరైన మాఫీ నిధులు సత్వరం జమ చేస్తే రైతుకు ప్రభుత్వం నుంచి లబ్ధిచేకూరినట్లు అవుతుంది.

- చంద్రశేఖర్, వేపులబైలు గ్రామం, పీలేరు మండలం

వడ్డీ మంజూరు అయింది



రైతులకు రుణమాఫీ నిధులు సత్వరం జమ అయితే వ్యవసాయ పనులకు వెళ్లేందుకు సంతోషంగా ఉంటుంది. గ్రామంలో మాఫీ మూడో విడత నిధులు కొన్ని ఖాతాలకు జమ అయి మరి కొంత మందికి అందక పోవడంలో ఆ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖాతాలకు జమ చేయడంలో జాప్యం చేస్తే రైతులు నిరాశ చెందుతారు. వడ్డీ కూడ మంజూరు చేయడం శుభపరిమాణం.

- కంభం కమలమ్మ, దొడ్డిపల్లె, పీలేరు మండలం.

ఆందోళన వద్దు



రైతులు రుణమాఫీ విషయంలో బ్యాంకు ఖాతాలకు విడతల వారిగా ప్రతి రోజు నగదు జమ అవుతోంది. ఇప్పటి వరకు మొత్తం ఖాతాల్లో 70 శాతం మంది రైతులకు మూడో విడత నిధులు జమయ్యాయి. ఇంకా జమకాని రైతులు ఆందోళన చెంది వ్యవసాయ కార్యాలయంకు పరుగు పెడుతున్నారు. అనవసరంగా రైతులు మాఫీ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొంత అలస్యమయినా ప్రతి ఒక్కరి ఖాతాకు నిధులు జమ చేసేందుకు వ్యవసాయశాఖ కసరత్తు చేస్తోంది.

- శ్రీలత, ఇన్‌ఛార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు, పీలేరు

నిరుపేదలకు సంక్షేమ పథకాలు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : అర్హులైన నిరుపేదల కోసమే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తహసీల్దారు ప్రమీల అన్నారు. గురువారం మండల పరిధి గండబోయనపల్లెలో జన్మభూమి-మనఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి సరుకులను లబ్ధిదారులకు అందజేశారు. మధ్యాహ్నం తాటిగుంటపల్లెలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు యర్రయ్య, అమరనాథ్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, తెదేపా నాయకులు శేషాద్రియాదవ్, వల్లిగట్ల వెంటక్రమణ, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మరుగుదొడ్లపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మరుగుదొడ్లపై విద్యార్థుల ర్యాలీ

కంభంవారిపల్లె, న్యూస్‌టుడే : మండల కేంద్రంలో గురువారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు మరుగుదొడ్లను నిర్మించుకోవాలంటూ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి పోలీసు స్టేషన్ వరకు ప్రదర్శనగా వచ్చారు. మరుగుదొడ్లను ప్రతి ఒక్కరు నిర్మించుకుని ఉపయోగించడం ద్వారా అనారోగ్యం దరి చేరదని, బహిరంగ మల విసర్జన చేయరాదని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సరళ మాట్లాడుతూ విద్యార్థులందరు తమ ఇళ్లల్లో మరుగుదొడ్లు నిర్మిచేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పల్లెల్లోని చాలా మందికి మరుగుదొడ్ల వినియోగం తెలియదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. .

జూదరుల అరెస్ట్

కంభంవారిపల్లె, న్యూస్‌టుడే : మండలంలోని మారెళ్ల కస్పా దళితవాడలో గురువారం జూదం ఆడుతున్న వారిపై దాడి చేసి, 6 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 1216 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మండలంలో జూదం, కోడిపందెం ఆడుతున్న వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు.



ప్రత్యేకాధికారి, ఎంపీడీవోకు వినతి ఇస్తున్న యూటీఎఫ్‌నాయకులు

సీపీఎస్ రద్దు చేయాలని వినతి

కలకడ, న్యూస్‌టుడే : ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని మండలంలోని కె.దొడ్డిపల్లె జన్మభూమి-మాఊరు గ్రామసభలో మండల ప్రత్యేకాధికారి సుభాషిణి, ఎంపీడీవో ధనలక్ష్మికి యూటీఎఫ్ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. పాత పింఛను విధానం పునరుద్ధరించాలని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందితే సీపీఎస్‌తో ఎటువంటి ఆర్థిక ప్రయోజనం ఉండదని తెలిపారు. 13 సంవత్సరాలలో సీపీఎస్ ఉద్యోగులు 280మంది మరణిస్తే ఆ కుటుంబాలకు ఆర్థిక భరోసా సమకూరలేదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, శీనయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తుదారులు డీడీలు ఇవ్వాలి

పీలేరు ఆర్‌ఎస్ మెయిన్, న్యూస్‌టుడే: వెనుకబడిన కులస్తులకు మంజూరు చేస్తున్న రాయితీ పథకంలో లబ్ధిపొందేందుకు ఎంపికైన దరఖాస్తుదారులు రూ. 250 మొత్తంతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బీసీ కార్పొరేషన్, చిత్తూరు పేరిట ఏదేని బ్యాంకు నుంచి డీడీ తీసి మండల పరిషత్ కార్యాలయంలో అందచేయాలని పీలేరు ఎంపీడీవో వసుంధర అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఎంబీసీ పథకంలో యూనిట్ విలువ రూ. 30వేలు ఇందులో కార్పొరేషన్ రాయితీ రూ. 27 వేలు, పదిశాతం నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాస్ ఫైనాన్సు కార్పొరేషన్ (ఎన్‌బిసీఎఫ్‌డీసీ) చెల్లిస్తుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 53 మంది పథకంలో లబ్ధిపొందేందుకు అర్హులుగా నిర్ణయించినందున శనివారం లోపు డీడీలు అందచేస్తే దరఖాస్తులను చిత్తూరు బీసీ కార్యాలయంకు పంపుతామని ఆమె వెల్లడించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ఒంటిల్లు (పీలేరుగ్రామీణ), న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు నిర్వహిస్తున్నట్లు తెదేపా జిల్లా కార్యదర్శి కోటపల్లె బాబురెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని ఒంటిల్లు సర్పంచి గీతాంజలి ఆధ్యక్షతన జరిగిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అర్హులైన అన్ని సామాజిక వర్గాల వారు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, డ్వాక్రా సంఘాల పిల్లలకు ఉపకార వేతనాలు, వడ్డీ రాయితీ మంజూరు పత్రాలను అందజేశారు. ముడుపులవేముల పంచాయతీలో గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కేశవర్ధన్, తెదేపా జిల్లా ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు నంద్యాల మణి, అధికారులు పాల్గొన్నారు.



ముడుపులవేములలో రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న బాబురెడ్డి తదితరులు



స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల విద్యార్థులు, అచార్యులు

స్వచ్ఛభారత్‌పై ర్యాలీ

కలకడ, న్యూస్‌టుడే : ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛభారత్‌పై మండలంలో పలుచోట్ల ర్యాలీలు చేపట్టారు. కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో గురువారం కళాశాల నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మరుగుదొడ్లు నిర్మించి, వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అమరేంద్రకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఇందుశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు. కదిరాయచెర్వులో జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రెడ్డిమోహన్, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

పీలేరు

ఆర్‌వోఆర్ ప్లాంటు వితరణ

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : పీవీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చిత్తూరు స్పందన ఫౌండేషన్ నిర్వాహకులు గురువారం నీటిశుద్ధి యంత్రాన్ని వితరణగా అందించారు. కళాశాల 49వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్, స్పందనా ఫౌండేషన్ సభ్యులతో కలసి ఆర్‌వోఆర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు ఫౌండేషన్ తరపున నీటిశుద్ధి యంత్రాన్ని వితరణగా ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్యామలాదేవి, అధ్యాపకులు రాధాకృష్ణ, జగన్మోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మురళీ పాల్గొన్నారు.



చెంబు శవయాత్ర నిర్వహిస్తున్న అధికారులు, గ్రామస్థులు

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

గర్నిమిట్ట (కంభంవారిపల్లె), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని పీలేరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి గోపీచంద్ పిలుపునిచ్చారు. మండలంలోని గర్నిమిట్ట, మోటుపల్లోళ్లపల్లె గ్రామాల్లో గురువారం జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా గర్నిమిట్ట గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, బహిరంగ మల విసర్జన చేయరాదని సూచించారు. పల్లెల్లో చెత్తను ఇష్టం వచ్చినట్లు వేయరాదని చెత్తకోసం బృందావనం నిర్మించినట్లు తెలిపారు. అనంతరం మోటుపల్లోళ్లపల్లెలో చెంబు శవయాత్ర నిర్వహించారు. గ్రామంలో ఎవ్వరూ చెంబు తీసుకొని మల విసర్జన కోసం బయటికి వెళ్లరాదని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచిలు యశోద, రమేష్, మోటుపల్లోళ్లపల్లె ఎంపీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర, తహసీల్దార్ రాము, వైద్యాధికారిణి శ్వేత, వ్యవసాయాధికారిణి శ్రావణి, పశువైద్యాధికారి ప్రతాప్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గుట్టపాళెం (కలికిరి గ్రామీణ), న్యూస్‌టుడే : తెదేపా ప్రభుత్వంలో అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండల పరిధి గుట్టపాళెంలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లోపు అర్హులైన పేదలందరికి ఇళ్లు, పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఈ ఏడాది మార్చి నెలాఖరులోపు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకునేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. తెదేపా ప్రభుత్వం రూ.24 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేయగా, రూ.50 వేల లోపు ఉన్న రైతులందరికి ఒకే సారి మాఫీ చేసినట్లు తెలిపారు. రైతులకు ఇన్‌పుట్ రాయితీ కింద రూ.168 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. రైతులకు 7 గంటలు నిరంతరాయంగా విద్యుత్, మహిళలకు పసుపు కుంకుమ పథకం కింద రూ.10 వేలు, రూ.15లకే చంద్రన్నబీమా ప్రీమియం తదితర అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. పీలేరు నియోజకవర్గం నల్లారి కుటుంబ హయాంలోనే అన్నివిధాలుగా అభివృద్ధి చెందినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ తెదేపా బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, మదనపల్లె సబ్‌కలెక్టర్ వెట్రి సెల్వి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, తెదేపా నాయకులు నాని, దొరబాబు, ఇక్బాల్‌అహ్మద్, ఎంపీపీ నాగభూషణంరెడ్డి, సర్పంచి రూపారాణి, అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. తొలుత పత్తేగడ పంచాయతీ నగరిపల్లెలో జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించి, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.



గుట్టపాళెం గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి అమరనాథరెడ్డి





బ్రెయిలీ లిపిపై అవగాహన కల్పిస్తున్న రెడ్డిబాషా

దివ్యాంగులకు వరం.. బ్రెయిలీ లిపి

పీలేరు ఆర్‌ఎస్ మెయిన్, న్యూస్‌టుడే: దివ్యాంగుల కోసం లూయిస్ బ్రెయిలీ అనే శాస్త్రవేత్త కనుగొన్న లిపి కంటి చూపులేని వారికి ఒక వరమని పీలేరు ఎంఈవో రెడ్డిబాషా అన్నారు. గురువారం బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగులైన విద్యార్థులకు బ్రెయిలీ లిపిని చూపించి మాట్లాడారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఆత్మస్థైర్యంతో విద్యలో రాణించాలని సూచించారు. దివ్యాంగులకు నిర్వహించిన క్రీడల్లో పీలేరు భవిత పాఠశాలలో చదువుకుని ప్రస్తుతం పీలేరు కోటపల్లె బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని నీరజ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి అందిరి మన్ననలు అందుకుందని చెప్పారు. నీరజను ఆదర్శంగా తీసుకుని మిగిలిన వారు శ్రమించి విద్యలో రాణించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడ పిల్లలపై ప్రత్యేకశ్రద్ధ చూపాలని సూచించారు. సమావేశంలో భవిత ఉపాధ్యాయురాలు ధరణిజ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



దృశ్యశ్రవణ సమీక్షలో పాల్గొన్న మంత్రి అమరనాథరెడ్డి

దృశ్యశ్రవణ సమీక్షలో మంత్రి

పీలేరు ఆర్‌ఎస్ మెయిన్, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్న మంత్రి అమరనాథరెడ్డి సాయంత్రం పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి నివాసానికి వచ్చారు. అక్కడ ఎమ్మెల్సీ దొరబాబు, తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాని, గుర్రంకొండ నాయకులు దద్దాల హరిప్రసాద్‌నాయుడు, రాష్ట్ర హెచ్‌ఆర్‌డీ సభ్యులు మద్దిపట్ల సూర్యప్రకాష్‌తో మాట్లాడారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో మంత్రి అమరనాథరెడ్డి పరిశ్రమలశాఖ కమిషనర్ ఆరోగ్యరాజ్‌తో దృశ్యశ్రవణ సమీక్షలో పాల్గొన్నారు.

రేపు త్యాగరాజ సంగీతోత్సవం

పీలేరుగ్రామీణ, న్యూస్‌టుడే : పట్టణ పరిధిలోని మార్కెట్ కమిటీ ఆవరణంలో శనివారం త్యాగరాజ సంగీతోత్సవ కార్యక్రమం జరుగుతుందని నియోజకవర్గ నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ శనివారం ఉదయం త్యాగరాజస్వామి చిత్రపటాన్ని పట్టణ వీధుల్లో ఊరేగింపు ఉంటుందని చెప్పారు. రాత్రి సంగీత మాస్టారు, ఆంధ్రరత్న అవార్డు గ్రహీత యర్రయ్య ఆధ్వర్యంలో శాక్సోఫోన్, ఉట్లవారిపల్లె మునిరత్నం ఆధ్వరంలో డోలు, నాదస్వర కచ్చేరీలు ఉంటాయని నిర్వహకులు వివరించారు. సంగీత ప్రియులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంజి, ఎర్రయ్య, రెడ్డిచంద్ర, సత్య, రాజన్నలు కోరారు.

మొక్కలతోనే మానవ మనుగడ

కలికిరి, న్యూస్‌టుడే: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ సుకుమార్ తెలిపారు. గురువారం స్వచ్ఛతే సేవలో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. పర్యావరణం, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా పాలిటెక్నిక్ కళాశాల పరిసరాల్లో మొక్కలు పెంపకం చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో నాటిన మొక్కల చుట్టూ శుభ్రపర్చి, పాదులు తీసి నీరు పోశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అదనపు ఎస్సైగా సుమన్

పీలేరుగ్రామీణ, న్యూస్‌టుడే : పీలేరు అదనపు ఎస్సైగా సుమన్ గురువారం బాధ్యతలను స్వీకరించారు.



గతంలో పుత్తూరులో విధులు నిర్వహించేవారు. పీలేరు మండలంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అదనపు ఎస్సై అవసరమని భావించిన జిల్లా పోలీసు అధికారులు ఆమేరకు నియామకం చేపట్టారు. బాధితులు సిఫారస్సులతో కాకుండా నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని నూతన ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతటివారైనా ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు.

పరిసరాల పరిశుభ్రతను పాటిద్దాం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జోసెఫ్ చెప్పారు. గురువారం కళాశాల విద్యార్థులతో కలసి పరిసరాల పరిశుభ్రతపై పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శుభ్రతతో రోగాలను దూరం చేయవచ్చన్నారు. పచ్చదనాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సత్యనారాయణ, వెంకటశివ, సుదర్శన్, మసూద్, నరసింహులు, విజయలక్ష్మి, నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.



పీలేరు

షకూర్:	ఎంసీఏ
అజంతా:	ఒక్క క్షణం
ఎస్వీమహల్:	హలో
ఎస్వీడీలక్స్:	మెంటల్ మదిలో

కలికిరి

విష్ణు:	టూ కంట్రీస్
ప్రసాద్:	ఎంసీఏ

మదనపల్లె

ఎఎస్ఆర్:	మరణశాసనం
సిద్ధార్థ:	హలో
శ్రీకృష్ణా:	2 కంట్రీస్
సాయిచిత్ర:	ఒక్క క్షణం
సునీల్:	జుమాంజి
మినీసిద్ధార్థ:	అమెజాన్
ఎంఎస్ఆర్:	సారధి
రవి:	ఎంసీఏ

రాయితీలు సద్వినియోగం


కలకడ, న్యూస్‌టుడే : ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ తిరుపతినాయుడు, ఎంపీపీ శ్యామల తెలిపారు. మండలంలోని కె.దొడ్డిపల్లె, దేవలపల్లె పంచాయతీలలో జన్మభూమి మాఊరు గ్రామసభలలో వారు పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అర్హులందరికి అందేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎంపీడీవో ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాలను వివరించారు. వివిధ శాఖల అధికారులు ఆరోగ్యం, డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం ఇస్తున్న వడ్డీలేని రుణాలు, బిందు, తుంపర్ల యంత్రాలు, వ్యవసాయంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి సేవలందించారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు. గ్రామసభలలో మండల ప్రత్యేకాధికారి సుభాషిణి, ఎంపీడీవో ధనలక్ష్మి, సింగల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌నాయుడు, సర్పంచులు జానార్ధననాయుడు, సాలమ్మ, డీటీ నిర్మలాదేవి, ఈశా విద్య సమన్వయకర్త శ్రీనివాసరావు, డాక్టర్ హబీబున్నీషా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అమరేంద్రకుమార్, ఎస్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఇందుశేఖర్, హెడ్‌కానిస్టేబుళ్లు రాజేంద్రన్, కోదండరామయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



కలకడ..కె.దొడ్డిపల్లె గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

స్వచ్ఛాంధ్రప్రదేశ్ అందరి ధ్యేయం

పీలేరు ఆర్‌ఎస్ మెయిన్, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్రప్రదేశ్ అందరి ధ్యేయం కావాలని పీలేరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటనాథరెడ్డి అన్నారు. గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వెంకట్రమణ, మధుసూధనరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



పుంగనూరు

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయనేత మిద్దింటి వెంకటస్వామి డిమాండు చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ కూడలిలో రిలేదీక్షలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణకు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు సహకరించాలన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

గూడూరుపల్లె (పుంగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే : ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకుని మరుగుదొడ్లను పూర్తిచేయాలని ఎంఈవో లీలారాణి కోరారు. గురువారం గూడూరుపల్లె గ్రామంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్-మరుగుదొడ్ల వాడకంపై ప్రజలను చైతన్య పరిచారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛఆంధ్రప్రదేశ్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, కో ఆర్డినేటర్ భారతి, వీఆర్వో రెడ్డెప్ప, సీఆర్పీలు, వెలుగు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లపై అవగాహన

ఏటవాకిలి (పుంగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే : మరుగుదొడ్ల వాడకంపై విద్యార్థుల్లో అవగాహన పెంచాలని జన్మభూమి ప్రత్యేక అధికారి బత్తెమ్మ అన్నారు. గురువారం ఏటవాకిలి గ్రామంలో విద్యార్థులకు వివిధ క్రీడాపోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు గీతారాణి, దీపారాణి, అమరావతి, ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



చెంచమరెడ్డిగారిపల్లె గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ చల్లా ప్రేమలత, అధికారుల బృందం

పరిశుభ్రతతోనే ప్రజలకు ఆరోగ్యం

రొంపిచెర్ల, న్యూస్‌టుడే : మండలంలోని ప్రజలు సంపూర్ణ పారిశుద్ధ్యం పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎంపీపీ చల్లా ప్రేమలత అన్నారు. గురువారం మండలంలోని చెంచెమరెడ్డిగారిపల్లెలో జరిగిన జన్మభూమి గ్రామసభలో పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకుంటే గ్రామంలో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రవీంద్రబాబు, ఎంపీడీవో ఉమాలక్ష్మీ, తహసీల్దారు వెంకటకృష్ణుడు, ఏవో సూర్యప్రకాష్‌రెడ్డి, ఎస్సై నాగార్జునరెడ్డి, ఏపీఎం స్వర్ణలత, డా.రాజా, ఆయుర్వేద వైద్యాధికారి సునీత, కమిటీ సభ్యులు రఘునాథ, చంద్ర, మల్లయ్య, కన్వీనర్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో విజయవంతం

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములైతేనే ఆ పథకాలు విజయవంతం అవుతాయని రాయలసీమ చిల్డ్రన్ అకాడమి పాఠశాల డైరెక్టరు చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా విద్యాశాఖ ఆదేశాలతో జన్మభూమి మా ఊరులో భాగంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్లాస్టిక్ కవర్ల వాడరాదని, బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 2018 స్వచ్ఛసర్వేక్షన్ పోటీల్లో పుంగనూరు పురపాలకకు గుర్తింపు తీసుకురావడం.. పట్టణాన్ని సుందరంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మంజులారెడ్డి, జగదీష్, కేశవరెడ్డి, జ్ఞానావతి పాల్గొన్నారు.

డిమాండ్లను పరిష్కరించాలి

ఎస్సీకాలనీ (సోమల), న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఎమ్మార్పీఎస్ డిమాండ్లు పరిష్కరించాలని జిల్లా యువసేన అధ్యక్షుడు మురళి, డివిజన్ కార్యదర్శి రామనాథం కోరారు. తమ డిమాండ్ల సాధనకు గురువారం సోమల బస్టాండులో నిరాహార దీక్ష చేపట్టారు. పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లు పెట్టేందుకు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు చొరవ తీసుకోవాలని, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు వసంతమ్మ, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఈశ్వర, నాయకులు వెంకట్రామయ్య, సుబ్బయ్య, కామేశ్వరరావ్, రాజేంద్ర, నాగరాజ, రాజేంద్రప్రసాద్, పెద్దబ్బ, మోహన పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

చౌడేపల్లె, న్యూస్‌టుడే: బస్టాండులో గురువారం అంధుల లిపి పితామహుడు లూయిస్ బ్రెయిలీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కులవృత్తిరేక పోరాటసమితి నాయకుడు చంద్ర ఆయన గురించి వివరించారు. అంధ ఉపాధ్యాయుడు గౌతమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు వాసు, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

పురపాలక బడిలో స్టార్ సంస్కృతి..!

● నక్షత్ర విధానంతో ప్రత్యేక తరగతులు ● నూతన విద్యా విధానానికి శ్రీకారం



మాదిరి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

పురపాలక బడుల్లో కార్పొరేట్ సంస్కృతి ఊపందుకొంది. పదో తరగతి విద్యార్థులకు ఈ యేడాది నుంచి నక్షత్ర విధానం ప్రవేశపెట్టారు. మూడు నక్షత్రాలు వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులందరినీ సమానంగా చూడాల్సిన ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విధానంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో 25 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 1,871 మంది విద్యార్థులు పదోతరగతి చదువుతున్నారు. వీరిలో మెరికెల్లాంటి వారు 318 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి స్టార్‌వార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రానున్న మార్చిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అన్ని స్కూళ్ల యాజమాన్యాల విద్యార్థులను అందుకు సిద్ధం చేస్తున్నాయి. జిల్లాలోని తిరుపతి, చిత్తూరు కార్పొరేషన్లతో పాటు పుంగనూరు, శ్రీకాళహస్తి, మదనపల్లె మున్సిపాలిటీల్లో పదోతరగతి విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. అంతా బాగున్నా చదువులో వెనుకబడిన వారిని కాదని నక్షత్రాల విధానంలో కొద్దిమందిని ఎంపిక చేసి, వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం విమర్శలకు తావిస్తోంది.

1, 2 నక్షత్రాలు వస్తే సాధారణ తరగతులే..

40మార్కులు లోపు వచ్చే విద్యార్థులకు ఒక నక్షత్రం, 40 నుంచి 80 మార్కులు సాధించే విద్యార్థులకు రెండు నక్షత్రాలు, 80 పైబడి మార్కులు వచ్చే విద్యార్థులకు 3 నక్షత్రాలు కేటాయించారు. ఈ 3 నక్షత్రాల పరిధిలోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. తరగతుల్లో వివిధ అంశాల్లోని అనుమానాలను ప్రత్యేక తరగతుల్లో నివృత్తి చేస్తారు. పరీక్షలు రాసే సమయంలో తలెత్తే సమస్యలను అధిగమించడానికి అవగాహన కల్పిస్తున్నారు. దీనికోసం పురపాలక నిధులు ప్రత్యేకంగా ఖర్చు చేస్తున్నారు. 1, 2 నక్షత్రాల విద్యార్థులకు సాధారణ తరగతులే కొనసాగుతున్నాయి.

మున్సిపాలిటీ కార్పొరేషన్	ఉన్నత పాఠశాలలు	పదోతరగతి విద్యార్థులు	స్టార్‌బ్యాచ్ విద్యార్థులు
పుంగనూరు	3	250	30
మదనపల్లె	4	502	110
శ్రీకాళహస్తి	3	3202	37
చిత్తూరు	6	6361	42
తిరుపతి	9	556	99

10జీపీఏ సాధించడమే లక్ష్యం..

ప్రైవేటు విద్యాసంస్థల్లోని విద్యార్థులు అధికశాతం 10 జీపీఏ సాధిస్తున్నారు. వారికి దీటుగా పురపాలక పాఠశాలల్లోని విద్యార్థులు ఎక్కువ శాతం మార్కులు సాధించేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందని అధికారులు చెబుతున్నారు. ప్రైవేటు బడుల్లో కాస్త బాగా చదివే విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణనిస్తున్నారు. ఇలా ఎక్కువ మంది గ్రేడు పాయింట్లు సాధిస్తే పాఠశాల పేరు ప్రచారం చేసుకుంటున్నారు. ఈ విద్యా విధానంలో విద్యార్థులపై ఒత్తిడి ఎక్కువగా అధికంగా ఉంటుందన్నది అందరికీ తెలిసిందే. ఒత్తిడి తట్టుకోలేని విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్న సంఘటనలు ఉన్నాయి. ఒత్తిడి లేని బోధన సాధ్యం కాదని ఉపాధ్యాయులే చెబుతున్నారు.

బోధనకు ప్రత్యేక గౌరవ వేతనం..

ప్రత్యేక తరగతులు బోధించే నిపుణులకు ప్రభుత్వం గంటకు రూ.250లు చొప్పున చెల్లిస్తోంది. గరిష్ఠంగా ఓ టీచర్ రోజుకు రెండు గంటలు బోధించే అవకాశం ఇచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించారు. ఇప్పట్నుంచి పదో తరగతి పరీక్షల వరకు సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నెలలో రెండో శనివారం, ఆదివారం రోజుల్లో 3 నక్షత్రాల విద్యార్థులకు మినహాయింపులేదు.

వెనుకబడిన విద్యార్థుల సంగతేమిటి?



స్టార్ బ్యాచ్‌లకు మాత్రం ప్రత్యేక కోచింగ్ ఇచ్చి వెనుకబడిన విద్యార్థులను విస్మరించడం సరికాదు. దీంతో వారు మరింత వెనుకబడే ప్రమాదం ఉంది. మానసిక ఒత్తిడిలేని విద్యను అందించాలని కొఠారి కమిషన్ సిఫార్సు చేసినా.. తరగతి గదుల్లో అవి అమలుకాకపోవడం విచారకరం. కార్పొరేట్ రంగం కోసం ఇలా చేయడం అమానుషం.

- నారాయణ, ఎస్టీయూ అధ్యక్షుడు

ఉత్తీర్ణత పెంచేందుకు కృషి..



మున్సిపల్ పాఠశాలల్లో పదోతరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత పెంపుకు ఈ కార్యక్రమం చేపట్టాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. డీఎంఏ ఆదేశాల మేరకే సింగిల్, డబుల్, ట్రిబుల్ స్టార్ కార్యక్రమంలో విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇస్తున్నాం.

- లోకేశ్వరవర్మ, కమిషనర్, పుంగనూరు మున్సిపాలిటీ

మంచి ఫలితాలు తేవాలి

కల్లూరు, న్యూస్‌టుడే : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కల్లూరు సర్పంచి ఎస్.షబానా విద్యార్థులకు చెప్పారు. గురువారం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలోని 134 మంది పదో తరగతి విద్యార్థులకు రూ.12వేలు విలువ చేసే మహాసంకల్పం స్టడీ మెటీరియల్ను స్థానిక 'అమీన్ హుందా సొసైటీ' ఆధ్వర్యంలో ఆమె పంపిణీ చేశారు. మాట్లాడుతూ.. పేద విద్యార్థుల సంక్షేమం కోసం తమ సంస్థ ద్వారా పలు కార్యక్రమాలను చేపట్టుతున్నట్లు చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోకల తాతయ్య మాట్లాడుతూ సర్పంచి ఎస్.షబానా రెండు సంవత్సరాలుగా పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంస్థ కార్యదర్శి అక్బర్‌బాషా, కమిటీ సభ్యులు ఎస్.కరీముల్లా, అల్తాఫ్, బారేషావలి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహా సంకల్పంతో మెరుగైన ఫలితాలు

గూడూరుపల్లె (పుంగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే : 2017-18 విద్యాసంవత్సరంలో జరిగే పదోతరగతి పరీక్షలకు ముందుగా విద్యార్థులు మహా సంకల్పం పరీక్షలు రాస్తున్నారు. గురువారం గూడూరుపల్లె ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హిందీ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్‌రాజు మాట్లాడుతూ.. ఈ ఏడాది ఉత్తీర్ణతా శాతం పెంచడానికి పది విద్యార్థులకు మహాసంకల్పం పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఇప్పటికే పదోతరగతి సిలబస్ పూర్తి చేశామని, ఈ ఏడాది మండలంలో వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. 10జీపీఏ కూడా అధిక శాతం ఉత్తీర్ణత పెంచడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, వెనుకబడిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులపై శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



వృద్ధురాలిని పలుకరిస్తున్న వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి

జగన్ పాదయాత్రకు స్పందన

పాలమంద (సదుం), న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రకు సదుం మండలంలో ప్రజల నుంచి స్పందన లభించింది. గురువారం ఉదయం నుంచే జగన్మోహన్‌రెడ్డి పర్యటించే 79-ఏపిలింతమాకులపల్లె గ్రామ సరిహద్దుకు ప్రజలు పెద్దఎత్తున చేరుకున్నారు. సదుం, సోమల, పులిచెర్ల, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాల నుంచి వైకాపా నాయకులు, అభిమానులు, వచ్చారు. చెక్కభజనలు, కోలాటాలు, కళాజాతలో ఆలపించిన జానపదగీతాలు ప్రజలను అలరించాయి. జగన్ నడిచే దారుల్లో ప్రజలు, అభిమానులు పూలు చల్లుతూ తామ అభిమానాన్ని చాటుకున్నారు. భారీ ఎత్తున ప్రజలు తరలిరావడంతో వైకాపా జెండాలు ఆవిష్కరణకు జగన్ కొద్దిపాటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జగన్‌తో ఫోటోలు దిగేందుకు పలువురు ఉత్సాహం చూపారు. వారందరితో ఓపిగ్గా ఆయన ఫోటోలు దిగారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, జడ్పీమాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, రెడ్డిప్రకాష్, ముప్పల నరసింహులుశెట్టి, సర్పంచులు మల్లికార్జుననాయుడు, రెడ్డెమ్మ, రాజమ్మ, రాయల్‌మోహన్, కొండవీటి నాగభూషణం, సుబ్రమణ్యంరెడ్డి, శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మమత, వెంకటరెడ్డి, రమేష్‌రెడ్డి, శివారెడ్డి, రెడ్డప్ప రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, బావాజీ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలో పాల్గొన్న కమిషనరు లోకేశ్వరవర్మ

చెత్తను ఆదాయ వనరుగా గుర్తించాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: చెత్తను పురపాలకకు ఒక ఆదాయ వనరుగా పట్టణ ప్రజలు గుర్తించాలని కమిషనరు లోకేశ్వరవర్మ చెప్పారు. గురువారం బినార్డ్ పురపాలక ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ప్రతిరోజూ ఇళ్లు దుకాణాల్లో వెలువడే వ్యర్థాలను తడి, పొడిచెత్తగా వేరు చేసి పారిశుద్ధ్య కార్మికుడికి అందించాలన్నారు. పూర్తి సాంకేతికతతో పట్టణంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనుల్లో ప్రజలు భాగస్వాములైతే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఇంటింటికి, కార్మికుడికి కార్డులు అందించామని, చెత్త సేకరణ ఆన్‌లైన్‌లో నమోదు అవుతుందని వెల్లడించారు. చెత్త నుంచి సంపదను తయారుచేసే దిశగా పురపాలక చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. పట్టణంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు పారిశుద్ధ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు మాధురి, శానిటరీ ఇన్స్‌పెక్టరు సురేంద్రబాబు, వారి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సులభరీతిలో బోధించాలి

కల్లూరు, న్యూస్‌టుడే : సులభ రీతిలో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని జిల్లా సర్వశిక్ష అభియాన్ అకడమిక్ మానిటరింగ్ అధికారి మోహన్ తెలిపారు. గురువారం ఆయన మండలంలోని పులిచెర్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉక్త లేఖనం చెప్పి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. మోడల్ పాఠశాల కావడంతో విద్యాసామర్థ్యాలను పెంచాలని పాఠశాల ఉపాధ్యాయులకు ఆయన సూచించారు.

పుంగనూరు


పుంగనూరు: జన్మభూమి వార్డుసభలో మాట్లాడుతున్న తెదేపా సమన్వయకర్త శ్రీనాథరెడ్డి


పుంగనూరు గ్రామీణ: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


కల్లూరు: చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ తిప్పేస్వామి, వెంకటరమణరాజు, రామనాథంనాయుడు


సదుం: లబ్ధిదారులకు రేషన్‌కార్డును అందిస్తున్న ఎమ్మెల్సీ తిప్పేస్వామి, వెంకట్రమణరాజు తదితరులు

కుటుంబ వికాసం సీఎం ధ్యేయం

పుంగనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రతి కుటుంబ వికాసమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ఎన్.శ్రీనాథరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 3వ వార్డులో నిర్వహించిన జన్మభూమి మా ఊరు వార్డుసభలో ఆయన మాట్లాడుతూ కుటుంబ వికాసం కోసం 15సూత్రాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. త్వరితగతిన ఫలాలు ప్రజలకు అందాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. తాగు, సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ప్రాజెక్టుల నిర్మాణం, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడంపై సీఎం దృష్టి సారించినట్లు వెల్లడించారు. ప్రతిపక్షానికి చెందిన ప్రజాప్రతినిధులు జన్మభూమి సభలను బహిష్కరించడం సమంజసం కాదని హితవు పలికారు. ప్రజలు ఓట్లువేసి గెలిపిస్తే వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో వారు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుక, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు, రేషన్‌కార్డుల పంపిణీ చేశారు. వార్డు సభలో కమిషనరు లోకేశ్వరవర్మ, అధికారులు, నేతలు రామకృష్ణంరాజు, దేశాది ప్రకాష్, ఖలీల్‌అహ్మద్, బాబు, అరుణ్‌కుమార్‌రెడ్డి, కృష్ణారావు, రెడ్డెప్ప, రమాదేవి, సుబ్బరాయప్ప, మధుసూదనగుప్త, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేశానికే తలమానికంగా 'స్వచ్ఛాంధ్రప్రదేశ్'

నెక్కుంది (పుంగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే : దేశానికే తలమానికంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్టీయూ మండల కార్యదర్శి మోహన్ తెలిపారు. గురువారం నెక్కుంది పంచాయతీ కేంద్రంలో ప్రత్యేకాధికారి రెడ్డెప్పరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్ ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశుభ్రతను పాటించి ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బసవరాజు, ఉపాధ్యాయులు కృష్ణకుమార్, రమేష్, నసీమ్‌బాషా, ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆషా కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

సమస్యలను గుర్తించేందుకే జన్మభూమి

అయ్యావాండ్లపల్లె (కల్లూరు), న్యూస్‌టుడే: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని సమస్యలను గుర్తించి శాశ్వతంగా పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ తిప్పేస్వామి, తెదేపా భాధ్యుడు వెంకటరమణరాజు, జిల్లా నాయకులు రామనాథంనాయుడు పేర్కొన్నారు. గురువారం అయ్యావాండ్లపల్లె, రాజులపల్లె, వెంకటదాసరిపల్లె గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి కోసం పని చేస్తున్నారని కొనియాడారు. అనంతరం డ్వాక్రా మహిళా సంఘాలకు మంజూరైన బ్యాంకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీపీవో ప్రభాకర్‌రావు, తహసీల్దారు లక్ష్మీనరసయ్య, ఎంపీడీవో సౌభాగ్యం, మండల నాయకులు కృష్ణమూర్తినాయుడు, వెంకటరమణ, ఆనందనాయుడు, శ్రీనివాసులురెడ్డి, లోకేష్, గోవిందయ్య, వెంకటరెడ్డప్ప, మహేష్, రమేష్, సర్పంచి చంద్రాయులు, అధికారులు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమపథకాలు

గొంగివారిపల్లె (సదుం), న్యూస్‌టుడే: రాజకీయలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని నియోజకవర్గ పరిశీలకులు, ఎమ్మెల్సీ తిప్పేస్వామి, తెదేపా బాధ్యుడు వెంకట్రమణరాజు పేర్కొన్నారు. గురువారం మండలంలోని గొంగివారిపల్లెలో జన్మభూమి-మాఊరు గ్రామసభలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రూ.140 కోట్లతో నియోజకవర్గంలో నీరు-చెట్టుపనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా.. రుణమాఫీ కాలేదని రైతు రెడ్డప్ప సభ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన సాంకేతిక సమస్యలను పరిష్కరించి బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడాలని ఏవో మాధవికి సూచించారు. అనంతరం ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేంద్రబాబు, తహసీల్దార్ హనుమాన్‌నాయక్, తెదేపా నాయకులు శ్రీనివాసులురెడ్డి, రమణారెడ్డి, కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


అధికారుల బాధ్యతగా పనిచేయాలి

పందిళ్లపల్లె (చౌడేపల్లె), న్యూస్‌టుడే : సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్సీ తిప్పేస్వామి వెలుగు అధికారులపై మండిపడ్డారు. మండలంలోని పందిళ్లపల్లె పంచాయతీ బాలసముద్రంలో సర్పంచి రామలక్ష్మమ్మ అధ్యక్షతన గురువారం జన్మభూమి మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను గురించి శాఖలవారీ వివరించారు. వెంకటలక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు రావాల్సిన చంద్రన్న బీమా పట్ల వెలుగు ఏపీఎం వ్యవహరించిన తీరుపై గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఏపీఎం, సంబంధిత సీసీ ఇద్దరు గ్రామసభకు హాజరు కాకపోవడంతో ఆయన తీవ్ర స్థాయిలో స్పందించారు. విషయాన్ని అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌తో చరవాణిలో మాట్లాడి అతనిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు. ప్రజా సంక్షేమం కోసం బీమా పథకం ప్రవేశ పెట్టారని, అధికారులు అపహాస్యం చేయరాదని హెచ్చరించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయకుండా అధికారులు గ్రామాల్లోకే వచ్చే విధంగా ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని రూపొందించందన్నారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులను పంపిణీచేశారు. కార్యక్రమంలో తెదేపా బాధ్యులు వెంకట్రమణరాజు, మండల పార్టీ అధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, యువనేత ప్రదీప్‌రాజు, ఎంపీడీవో శంకరయ్య, తహసీల్దారు భాగ్యలత, వైద్యాధికారి నిరంజన్, వ్యవసాయాధికారి మోహన్‌కుమార్, ఎంఈవో కేశవరెడ్డి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం

ఎస్.నడింపల్లె (సోమల), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారంతో పాటు సంక్షేమ పథకాలు అర్హులైనవారికి అందజేసేందుకే జన్మభూమి- మాఊరు ముఖ్య ఉద్దేశమని మండల నోడల్ అధికారి నరసింహా ఆచారి, ఎంపీడీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని ఎస్.నడింపల్లెలో గురువారం సర్పంచి మునిచంద్రయ్య అధ్యక్షత గ్రామసభ నిర్వహించారు. నోడల్ అధికారి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీపీ కళావతమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు విమల, మండల జన్మభూమి కమిటీ సభ్యులు శ్రీనివాసులునాయుడు, రమేష్‌నాయుడు మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు ప్రజల వద్దకు వచ్చారని సమస్యలు విన్నవించుకొని పరిష్కరించుకోవాలన్నారు. గ్రామసభలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. రేషన్‌కార్డులను ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నెల్లిమందలో ఎంఈవో బాలాజీనాయక్, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ లక్ష్మీప్రసూన, ఇతర అధికారులు, నాయకులు సుబ్రమణ్యంనాయుడు, సోమల సురేష్, సర్పంచి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


సోమల: ఎస్.నడింపల్లెలో మాట్లాడుతున్న నోడల్‌అధికారి నరసింహా ఆచారి



పుంగనూరు

గోకుల్: హలో
ఎఎస్ఆర్: మరణశాసనం
తాజ్‌మహల్: ఎంసీఏ
వెంకటేశ్వర: 2 కంట్రీస్

మదనపల్లె

ఎఎస్ఆర్: మరణశాసనం
సిద్దార్థ: హలో
శ్రీకృష్ణా: 2 కంట్రీస్
సాయిచిత్ర: ఒక్క క్షణం
సునీల్: జుమాంజి
మినీసిద్దార్థ : అమెజాన్
ఎంఎస్ఆర్: సారథి
రవి: ఎంసీఏ

బహిరంగ మలవిసర్జనతో అనారోగ్యం

పుంగనూరు, న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జనతోనే వ్యాధులు ప్రబలుతున్నాయని పురపాలక కమిషనరు లోకేశ్వరవర్మ అన్నారు. గురువారం ఎన్ఎస్‌పేట పురపాలక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పారిశుద్ధ్య సిబ్బంది చేపట్టిన చెంబు శవయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై పలు ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. ఫలితంగా బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పురపాలకగా ప్రకటించినట్లు వెల్లడించారు. ప్రజల్లో మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుందామన్న పట్టుదల ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. ఈ సందర్భంగా పురవీధుల్లో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టరు సురేంద్రబాబు, నేతలు కేశవమూర్తి, చంద్ర, శ్రీశ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.


పుంగనూరు: చెంబు శవయాత్ర చేపట్టిన విద్యార్థులు, పురపాలక అధికారులు

స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధిద్దాం

మోదుగులపల్లె (పుంగనూరు), న్యూస్‌టుడే: శాస్త్ర, సాంకేతిక దిశగా స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు కోరారు. గురువారం మండలంలోని మోదుగులపల్లెలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు గ్రామసభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను సద్వినియోగంపై ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, మాతాశిశు మరణాలను నివారించాలని, బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని సూచించారు. ఉపకారవేతనాలు, రేషన్‌కార్డులు అందించారు. ఎంసీపల్లె, భీమగానిపల్లెలో గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దారు మాధవరాజు, డీఈఈ అబ్దుల్‌ఖాదర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్ధగిరిలో ఈనాడు

తవణంపల్లి; ఉదయం: 5.00-5.30 - సుప్రభాతసేవ, అలంకారం;5.30-7.00 - దర్శనం;7.00-7.30 - నైవేద్యం;7.30-9.00 - దర్శనం;9.00-10.00 - అభిషేకం;10.00-11.30 - దర్శనం;11.30-12.00 - ఆకుపూజ;**మధ్యాహ్నం:**12.00-12.30 - వడమాలసేవ, నైవేద్యం;12.30-1.15 - దర్శనం;1.15-1.45 - విరామం;1.45-3.30 - దర్శనం;3.30-4.00 - సహస్ర నామార్చన; **సాయంత్రం:**4.00-5.00 - దర్శనం; 5.00-5.30 - ఆకుపూజ; 5.30-7.00 - దర్శనం; **రాత్రి:** 7.00-7.30 - నైవేద్యం; 7.30-9.00 - దర్శనం.

-న్యూస్‌టుడే, తవణంపల్లె

పూతలపట్టు

మంచిమాట



బలాన్ని స్మరించడమే బలహీనతల నుండి బయటపడే మార్గం. కానీ బలహీనులమని బాధపడటం కాదు. – స్వామి వివేకానంద

ఎలాగో అలాగా.. సర్దుకుని...

తరగతి గదులు సరిపడా లేకపోవడంతో... అధ్యాపకులు ఒకేషనల్ కోర్సులు చదువుతున్న రెండు తరగతుల విద్యార్థులను ఒకే గదిలో ఉంచి బోధన నిర్వహిస్తున్నారు. ఒకే గదిలో రెండు తరగతులు ఉండటంతో అధ్యాపకులు చెప్పే పాఠాలు గ్రహించడానికి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రభుత్వం ఉన్నత పాఠశాలకు భవనాల్లో రెండు తరగతులకు విద్యాబోధన జరుగుతోంది. దశాబ్దకాలంగా విద్యార్థులు తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ఎన్నికల సమయాల్లో కళాశాలలోని సమస్యలు పరిష్కరిస్తామని నేతలు చెబుతున్న మాటలు నీటి మూటలు అవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు పెదవి విరుస్తున్నారు.

శిథిలమైన తరగతి భవనం

బంగారుపాళ్యం ప్రభుత్వ కళాశాలకు చెందిన 7 గదులు భవనం శిథిలమైపోయాయి. తలుపులు కిటికీలు పాడైపోయాయి. గోడలు బీటలు వారాయి. భవనం పైకప్పుగా ఉన్న సిమెంట్‌రేకులు పగిలిపోయాయి. దీంతో విద్యార్థులు ఆ గదుల్లోకి వెళ్లడం లేదు. పాడైన కళాశాల భవనాలను మరమ్మతులు చేసి విద్యార్థుల తరగతి గదుల సమస్యను పరిష్కరించాలని కళాశాలలో ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన వారు కొన్నేళ్లుగా ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నారు. అయినప్పటికీ ఫలితం లేకపోతోంది. ఈ క్రమంలో కళాశాలలో శిథిలమైన భవనాలు మరమ్మతులు చేయాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు కళాశాల ప్రిన్సిపల్ కన్నయ్యశెట్టి చెప్పారు. కానీ అధికారులు పట్టించుకున్న పాపానపోలేదని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని విద్యార్థుల తరగతి గదుల సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సరస్వతీ నమస్తుభ్యం...

సమస్యలే సదాసిద్ధం!

వెతల వలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల



శిథిలమైన కళాశాల తరగతి గదుల భవనాలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: కార్పొరేట్ స్థాయిలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు, మెరుగైన వసతులు ఉన్నాయంటూ ఊరూరా ప్రచారం చేసి ప్రభుత్వం జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులను చేర్పించారు. కానీ కళాశాలలో చేరిన విద్యార్థులు వసతుల లేమితో అవస్థలు పడుతున్నారు. వారికి మౌలిక వసతులు కల్పించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇందుకు తార్కాణమే బంగారుపాళ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాల.

తప్పని తిప్పలు

బంగారుపాళ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాలను స్థాపించి దశాబ్దాలు గడుస్తోంది. వసతులు మాత్రం ఏటేటా తీసికట్టుగా మారుతున్నాయి. కళాశాలలోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారయ్యాయి. కళాశాల ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ పాఠ్యాంశాలతో పాటు ఒకేషనల్ కోర్సుల్లో 300 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి 14 తరగతి గదులు కావాల్సి ఉండగా... ప్రస్తుతం 7 తరగతి గదులు మాత్రమే ఉన్నాయి.

తరగతి గదుల్లో బెంచీలు లేవు



బంగారుపాళ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కూర్చోవడానికి బెంచీలు లేవు. దీంతో వారు నేలపై కూర్చొని చదువుకొంటున్నారు. తరగతిగదుల్లో గంటల తరబడి నేలపై కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు, దాతలు చేయూతనిచ్చి విద్యార్థులకు బెంచీలను ఏర్పాటు చేసి చదువులకు చేయూతనివ్వాలి.

-స్వర్ణ, బైపీసీ విద్యార్థిని

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి



ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంపునకు కృషి చేస్తున్నాం. గత ఏడాది 78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ నేపథ్యంలో నూతనంగా 150 మంది కళాశాలలో చేరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం.

-కన్నయశెట్టి, కళాశాల ప్రిన్సిపల్

వ్యాయామ అధ్యాపకులను నియమించాలి



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి ఉంది. వాలీబాల్, క్రికెట్, టెన్నిస్, ఫుట్‌బాల్‌లో రాణించే విద్యార్థులు ఉన్నారు. వీరికి శిక్షణ ఇచ్చే వ్యాయామ అధ్యాపకులు లేకపోవడంతో ఆశించిన స్థాయిలో విద్యార్థులు క్రీడల్లో రాణించలేకపోతున్నారు. కళాశాలలో గ్రంథాలయం వసతి లేదు. దీంతో పాఠ్యాంశాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీగా ఉన్న గ్రంథాలయ అధికారి పోస్టును భర్తీ చేయాలి. కళాశాలలోని సమస్యలను పరిష్కరించడానికి దాతలు చేయూతనివ్వాలి.

-మురళీకృష్ణ, జంతుశాస్త్ర అధ్యాపకులు

నేడు ఆరు ప్రాంతాల్లో జన్మభూమి సభలు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగరపాలక పరిధిలోని 17, 18, 19, 20, 21, 22, 23 డివిజన్లలో శుక్రవారం జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించనున్నారు. ఉదయం 9గంటలకు గిరింపేట బ్రాహ్మణవీధి, వరిగపల్లి ధర్మరాజుల గుడి, 11గంటలకు గాయత్రినగర్, తేనెబండ భజనగుడివీధి, మధ్యాహ్నం 3గంటలకు ఇరువారం, జానకారపల్లిలో సభలు ప్రారంభమవుతాయి.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు వనజ

పేదల కోసమే సంక్రాంతి కానుకలు

పి.కొత్తకోట (పూతలపట్టు), న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రజలు సంతోషంగా పండుగలు జరుపుకొంటున్నారు. ఈ ఏడాది సైతం చంద్రన్న కానుకలతో ప్రజలు సంక్రాంతి సంబరాలను ఎటువంటి కష్టాలు లేకుండా జరుపుకొంటారని జడ్పీటీసీ సభ్యురాలు వనజ వివరించారు. గురువారం పి.కొత్తకోటలో ఆమె చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

న్యూస్‌టుడే, యాదమరి: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా యాదమరి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం బాల, బాలికలకు గ్రామపంచాయతీల వారిగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలుర విభాగంలో యాదమరి జట్టు విజేతగా నిలవగా.. బాలిక జట్టులో పెరియంబాడి జట్టు విజయం సాధించింది. విజేతలకు ఈనెల 11న బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు ఋషేంద్రబాబు తెలిపారు. కార్యక్రమంలో పీడీ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీల్లో తలపడుతున్న యాదమరి, పెరియంబాడి బాలికల జట్లు

విద్యార్థులకు పాదరక్షల వితరణ

ముదిగోళం(ఐరాల), న్యూస్‌టుడే: మండలంలోని ముదిగోళం రెవెన్యూ గ్రామ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాదరక్షలు వితరణగా ఇచ్చారు. ముదిగోళం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు ఎం.రాజారెడ్డి, కుటుంబ సభ్యులు సుమారు 250 మంది విద్యార్థులకు పాదరక్షలు అందించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు ముల్లగూరి లత మాట్లాడుతూ... విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న ఔదార్యాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. విద్యాసామగ్రితో పాటు విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో పాదరక్షలు ఇవ్వడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దాత సురేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీపీ శాంతమ్మ, తహసీల్దార్ ప్రసాద్‌బాబు, ఎంపీడీవో సతీష్‌కుమార్, ఎంఈవో ముత్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సై రఘుపతికి సన్మానం

జోడిచింతల(యాదమరి), న్యూస్‌టుడే: యాదమరి ఎస్సైగా పనిచేస్తూ చిత్తూరు స్పెషల్‌బ్రాంచికి బదిలీపై వెళ్లిన రఘుపతిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. బుధవారం రాత్రి స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్తూరు డీఎస్పీ సుబ్బారావు, పశ్చిమ సీఐ ఆదినారాయణ, పలువురు ఎస్సైలు, సహోద్యోగులు ఎస్సైను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యాదమరి ఎస్సై మనోహర్, ఐరాల ఎస్సై శివశంకర్, గుడిపాల ఎస్సై విక్రమ్, యాదమరి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై రఘుపతిని సన్మానిస్తున్న డీఎస్పీ సుబ్బారావు, సీఐ ఆదినారాయణ



బహుమతులు పొందిన విద్యార్థులతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు

జోనల్స్ క్రీడల్లో ఐరాల విద్యార్థుల ప్రతిభ

ఐరాల, న్యూస్‌టుడే: పూతలపట్టు జోనల్స్ క్రీడల్లో ఐరాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి పలు బహుమతులు అందుకున్నట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తులసీబాబు తెలిపారు. జోనల్స్ క్రీడల్లో సీనియర్ బాలురు, బాలికలు, జూనియర్ బాలురు, బాలికలు ప్రథమ బహుమతి అందుకున్నారు. స్పోర్ట్స్‌లో పాఠశాలకు చెందిన రోజా వ్యక్తిగత ఛాంపియన్ సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. విద్యార్థులు పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించినట్లు వివరించారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

గణనాథుడి సేవలో 'దివ్యదర్శనం' భక్తులు

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని గురువారం జిల్లాలోని మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లెకు చెందిన సుమారు 200 మంది 'దివ్యదర్శనం' భక్తులు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం ఆలయ ఏసీ హెచ్‌జీ వెంకటేష్, అర్చకులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం 'దివ్యదర్శనం' భక్తులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందించారు. మూషికమండపంలో వేదపండితులు వారిని ఆశీర్వదించారు. ప్రాంగణంలోని వీరాంజనేయ స్వామి, నవగ్రహాలయాలు, అనుబంధ ఆలయాలైన మణికంఠేశ్వరస్వామి, వరదరాజస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట ఆలయ సూపరింటెండెంట్లు స్వాములు, శ్రీధర్‌బాబు, ఇన్‌స్పెక్టర్ రమేష్ ఉన్నారు.



కాణిపాకం: భక్తులకు స్వామివారి ప్రసాదాలు అందిస్తున్న ఆలయ ఏసీ హెచ్‌జీ వెంకటేష్

పూతలపట్టు



నేడు నాలుగు గ్రామాల్లో 'జన్మభూమి'

తవణంపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నాలుగు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. ఎ.గొల్లపల్లి పంచాయతీలో సాయిబాబా గుడి వద్ద ఉదయం 9.00 గంటలకు, అరగొండ పంచాయతీలో పంచాయతీ భవనం వద్ద 10.45 గంటలకు, దిగువ మాఘం పంచాయతీలో ప్రాథమిక పాఠశాల వద్ద 2.30 గంటలకు, కొండ్రాజుకాలువ పంచాయతీలో ప్రాథమిక పాఠశాల వద్ద 4.00 గంటలకు జరుపనున్నట్లు వివరించారు. ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలియజేయాలని కోరారు.


పూతలపట్టు: పాడిపశువులకు పిడుదుల నివారణ మందు పిచికారీ చేస్తున్న ఎంపీపీ వీణ


సిద్ధారెడ్డిపల్లెలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత, నియోజకవర్గ ఇన్‌ఛార్జి లలితకుమారి తదితరులు


గురుకువారిపల్లె: గర్భవతులకు శ్రీమంతం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


బంగారుపాళ్యం: లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందిస్తున్న ఎంపీపీ సుచిత్ర, చిత్రంలో జడ్పీటీసీ సభ్యురాలు కళావతి

గ్రామీణాభివృద్ధే తెదేపా ధ్యేయం

పూతలపట్టు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితే దేశం పురోగతి సాధించనట్లే అని మహాత్మాగాంధీ అన్నారు. ఈ దిశగా ప్రస్తుతం మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని ఎంపీపీ వీణ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందాయి. గురువారం మండలంలోని తిమ్మిరెడ్డిపల్లె, తేనేపల్లె, పేటఅగ్రహారం పంచాయతీల్లో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకం ప్రజలకు ఒక వరంలాంటిదన్నారు. అనంతరం జడ్పీటీసీ సభ్యురాలు వనజ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. తిమ్మిరెడ్డిపల్లెలో ఏర్పాటు చేసిన పశువైద్యశిబిరాన్ని ఎంపీపీ వీణ పరిశీలించి పశువులకు పిడుదుల నివారణ మందు పిచికారీ చేశారు. కార్యక్రమంలో సహకారసంఘం అధ్యక్షుడు కాంతారావు, జిల్లా నాయకులు మురళీమోహన్‌నాయుడు, ఎంపీడీవో శ్రీదేవి, తహసీల్దారు కులశేఖర్‌నాయుడు, సీఐ రామలింగమయ్య, ఎస్సై మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు.

యాదమరిలో...

పత్రపల్లె (యాదమరి), న్యూస్‌టుడే: మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసమే ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఉద్యమస్థాయిలో చేపడుతోందని ఎమ్మెల్సీ పోతుల సునీత చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.15వేలు ఇస్తోందని.. ప్రతి గ్రామంలో.. ప్రతి కుటుంబం తప్పనిసరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా సిద్ధారెడ్డిపల్లెలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి లలితకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గురువారం మండలంలోని పత్రపల్లె, సిద్ధారెడ్డిపల్లె, భూమిరెడ్డిపల్లెలో గ్రామసభలు జరిగాయి. లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామానికి ఆర్టీసీ బస్సు సక్రమంగా రావడం లేదని, పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని పత్రపల్లె గ్రామసభలో గ్రామస్థులు విన్నవించారు. ఎంపీడీవో పారిజాతం, తహసీల్దారు రెడ్డప్ప, స్థానిక సర్పంచి మురుగేష్, రాజశేఖర్‌నాయుడు, సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గురుకువారిపల్లె (తవణంపల్లె), న్యూస్‌టుడే: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా తెదేపా పనిచేస్తోందని జన్మభూమి-మా ఊరు నియోజకవర్గ పరిశీలకులు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. మండల పరిధిలోని తొడతర, చెర్లోపల్లి, గురుకువారిపల్లె, సరకల్లు పంచాయతీలో గురువారం జన్మభూమి-మాఊరు నిర్వహించారు. గురుకువారిపల్లె జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెదేపా అధికారంలో ఉన్నప్పుడే పేదలందరూ ఆర్థికంగా ఎదిగేలా సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. పల్లె నుంచి పట్టణం వరకు అభివృద్ధి పనులు జరుగుతాయని చెప్పారు. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరచౌదరి మాట్లాడుతూ మండలంలో మరుగుదొడ్ల నిర్మాణంలో గురుకువారిపల్లె పంచాయతీ వెనుకబడి ఉందన్నారు. చంద్రన్న బీమా బాండ్లు, విద్యార్థులకు ఉపకారవేతనాలు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ బాధ్యురాలు లలితకుమారి, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ సప్తగిరి ప్రసాద్, ఎంపీపీ సరళకుమారి, వైస్ ఎంపీపీ భాస్కర్ నాయుడు, స్త్రీమాతా శిశు సంక్షేమశాఖ ఏపీడీ అరుణాదేవి, సీడీపీవో నిర్మల, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో రవికుమార్, సర్పంచి పద్మనాభనాయుడు, అర్ధగిరి ఆలయ ఛైర్మన్ జెట్టిపల్లి శ్రీనివాసులు, తెదేపా మండలాధ్యక్షుడు వేణుగోపాలనాయుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక శ్రీమంతాలు

గురుకువారిపల్లె పంచాయతీ అంగన్‌వాడీ కేంద్ర పరిధిలోని సుమారు 16మంది గర్భవతులకు జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరచౌదరి సొంత నిధులు వెచ్చించి చీర, సారె పెట్టారు. వారికి మిఠాయిలు, పండ్లను అందించారు. గర్భవతులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరా చేస్తున్న పోషకాహారం గురించి ఏపీడీ అరుణాదేవి వివరించారు.

బంగారుపాళ్యంలో...

బొమ్మాయిపల్లె (బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారానికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'జన్మభూమి..మాఊరు' కార్యక్రమం చేపట్టారని ఎంపీపీ సుచిత్ర చెప్పారు. మండలంలోని బొమ్మాయిపల్లె, సదకుప్పం, శెట్టేరి, తుపాయనపల్లెలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆమె మాట్లాడారు. ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన అందరికీ అయిదో విడత జన్మభూమిలో రేషన్‌కార్డులు, పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసిందని జడ్పీటీసీ సభ్యురాలు కళావతి చెప్పారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు, పింఛన్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దయానంద్, తహసీల్దారు మురళి, పలు శాఖలు అధికారులు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు థామస్, తెదేపా మండల కార్యదర్శి జనార్దన్, సింగిల్‌విండో డైరెక్టరు చిన్న, ఆయా గ్రామాల సర్పంచులు నీరజాక్షులుగౌడ్, రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

రంగంపేట(పూతలపట్టు), న్యూస్‌టుడే: విద్యార్థులు అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ వీణ అన్నారు. గురువారం మండలంలోని రంగంపేట ప్రాథమికోన్నత పాఠశాలను ఆమెతో పాటు జడ్పీటీసీ సభ్యురాలు వనజ, ఎంపీడీవో శ్రీదేవి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. స్వయంగా వారే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి కాసేపు సరదాగా గడిపారు.




విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఎంపీపీ వీణ

మరుగుదొడ్డి తప్పనిసరి

పూతలపట్టు, న్యూస్‌టుడే: 'సెల్‌ఫోన్‌కు ఎందుకు తొందర.. మరుగుదొడ్డి కట్టు ముందర' అన్న నినాదాలతో పూతలపట్టు పురవీధులు మారుమోగాయి. గురువారం స్థానిక మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామోదరంనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు వారి వారి ఇళ్ల వద్ద మరుగుదొడ్లు నిర్మించుకొనే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు.

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్వచ్ఛభారత్‌పై ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. స్థానిక సెయింట్‌మేరీ పాఠశాల విద్యార్థులు పాఠశాల నుంచి బంగారుపాళ్యం మీదుగా వెళుతున్న బెంగళూరు, చెన్నై జాతీయరహదారిపై స్థానిక ప్రభుత్వ విధాన పరిషత్తు ఆస్పత్రి వరకు ప్లకార్డులు, బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిత, లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

యాదమరి, న్యూస్‌టుడే: మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలియజేస్తూ మండలంలోని గ్రామాల్లో పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, వినియోగించాలని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ర్యాలీలు చేపట్టారు. మాధవరంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఎంఈవో జయప్రకాష్ పాల్గొన్నారు. చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మరుగుదొడ్డి నిర్మించుకున్న మహిళను అభినందించి సన్మానించారు. బోదగుట్టపల్లె పంచాయతీ పెరగండ్లపల్లె, యాదమరి, కాశిరాళ్ల, మాదిరెడ్డిపల్లె, పెరుమాళ్లపెంట, వరిగపల్లె, పుల్లయ్యగారిపల్లె, 184గొల్లపల్లె గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు.


పెరగండ్లపల్లెలో మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ముగ్గురు నిందితులకు ఏడేళ్లు జైలు

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే : వేటగాళ్ల నిర్లక్ష్యానికి ఓ వ్యక్తి మృతి చెందిన కేసులో ముగ్గురు నిందితులకు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ గురువారం స్థానిక మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీరామచంద్రమూర్తి తీర్పు చెప్పారు. ఏపీపీ జయరాం కథనం మేరకు.. యాదమరి మండలం కీనాటంపల్లె సమీపంలో అటవీ ప్రాంతంలో అడవి పందుల వేట కోసం అదే మండలం కీనాటంపల్లె హరిజనవాడకు చెందిన ధనరాజ్(45), బంగారుపాళ్యం మండలం బొమ్మాయిపల్లెకు చెందిన కుట్టి(35), చిరంజీవి(34)లు 2014 మార్చి 13న రాత్రి అటవీ సరిహద్దులో ప్రత్యేకంగా వైర్లను అమర్చారు. ఈ తీగలకు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చారు. అదే రోజు రాత్రి యాదమరి మండలం గుట్టపై హరిజనవాడకు చెందిన గోపి, అశోక్‌కు విద్యుత్ మోటార్లు, వైర్ల చోరీకి వెళ్లారు. అటవీ సరిహద్దుల్లో అడవిపందుల వేటకోసం ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు గోపికి తగిలి కిందపడి విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. ఈ ప్రమాదంలో గోపి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందడంతో.. అశోక్ అక్కడి నుంచి గుట్టుచప్పుడు కాకుండా వెళ్లిపోయాడు. వేటగాళ్లు మృతి చెందిన గోపిని కిలో మీటరు దూరంలో తీసుకెళ్లి పడేసి పారిపోయారు. ఈ ఘటనపై మృతుడి భార్య పుష్ప యాదమరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు ఛేదించి నిందితులు ధనరాజ్, కుట్టి, చిరంజీవులను అదుపులోకి తీసుకొని విచారించారు. ముగ్గురు నిందితులపై అప్పటి సీఐ రవిమనోహరాచారి, ఎస్ఐ ఉమామహేశ్వరరావులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. పూర్వాపరాలను పరిశీలించిన పిదప నేరం రుజువుకావడంతో ముగ్గురు నిందితులకు ఏడేళ్లు జైలు శిక్షతో పాటు రూ.3 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

ప్రజాసంకల్పయాత్ర విజయవంతం చేయండి

పూతలపట్టు, న్యూస్‌టుడే: పూతలపట్టు మండలంలో ఈనెల 8న సోమవారం జరగనున్న ప్రజాసంకల్పయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని సంజీవనాయునిపల్లెలో నియోజకవర్గ స్థాయిలో జరిగిన వైకాపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం ఉదయం మండలంలోని పాటూరు నుంచి ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర మొదలవుతుందని అన్నారు. పూతలపట్టు మండల కేంద్రంలో బహిరంగ సభ జరగనున్నట్లు చెప్పారు. రాత్రి బస కూడా పూతలపట్టు మండల కేంద్ర సమీపంలో ఉంటుందన్నారు.

రేపు నాగలాపురంలో ఉచిత దంత వైద్యశిబిరం

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలోని సీఎస్ఐ సీయోన్ చర్చి ఆవరణలో శనివారం చెన్నైలోని ఠాగూర్ దంత వైద్యశాల అధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు సీఎస్ఐ పాస్టర్ రెవరెండ్ పాల్ లారెన్స్, కేర్ వైద్యశాల నిర్వాహకులు శ్యామ్యూల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దంత సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులు శిబిర సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

సత్యవేదు



పౌష్టికాహారం ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదిత్య

దత్తత మండలం రుణం తీర్చుకుంటా: ఎమ్మెల్యే



కాంబాక్కం: జన్మభూమిలో మాట్లాడుతున్న ఎంపీపీ పన్నెం జీవమ్మ

కేవీబీపురం, న్యూస్‌టుడే: దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి చేపట్టి మాకు మేమేసాటిగా నిలిచిపోతామని ఎమ్మెల్యే తలారి ఆదిత్య పేర్కొన్నారు. మండలంలోని రాయపేడు, సదాశివపురం, ఎస్ఎన్‌కండ్రిగ పంచాయతీల్లో గురువారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీబీపురాన్ని దత్తత మండలంగా ఎంచుకున్న నేను తప్పకుండా ఇక్కడి వాసుల రుణం తీర్చుకుంటానని తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లోనూ సీసీరోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డుల పంపిణీ వంటివి పూర్తిస్థాయిలో పరిష్కరించామని తెలిపారు. తమ ముందు తెలుగుగంగ నుంచి ఎత్తిపోతల ద్వారా మండలంలోని ప్రతి చెరువుకు సాగునీరు అందించే కార్యక్రమం ప్రధానంగా ఉందని పేర్కొన్నారు. దీనికి కూడా త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. జన్మభూమి కార్యక్రమం ముగిసిన తరవాత తమ వ్యక్తులతో పంచాయతీ స్థాయిలో పర్యటించి అక్కడి నేతల తప్పిదాలు, చేయాల్సిన పనుల వివరాలను తెలుసుకుని సమస్యను స్వయంగా పరిష్కరించేలా చేస్తానని చెప్పారు. అనంతరం స్థానిక రైతు సుబ్రహ్మణ్యంకు రైతురథం కింద మంజూరైన ట్రాక్టర్‌ను పంపిణీ చేశారు. రాయపేడులో రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అంగన్‌వాడీల్లో లభించే పౌష్టికాహారాన్ని ప్రజలకు తెలిసేలా నిర్వహించిన పౌష్టికాహారం ప్రదర్శనను పరిశీలించారు. కార్యక్రమంలో ద్వామా పీడీ కూర్మానాథ్, వ్యవసాయశాఖ ఏడీ జ్యోతిర్మయి, తెదేపా మండల అధ్యక్షుడు మునస్వామియాదవ్, జడ్పీటీసీ సభ్యురాలు వాణి, వైస్ఎంపీపీ కిరణ్‌యాదవ్, ఏఎంసీ ఛైర్మన్ రామాంజులనాయుడు, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఎంపీడీవో సీతారామయ్య, మండల అధికారులు, సర్పంచి సురేష్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కాంబాక్కం (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించాలన్నదే జన్మభూమి-మా ఊరు ప్రధాన ధ్యేయమని ఎంపీపీ పన్నెం జీవమ్మ తెలిపారు. మండలంలోని అయ్యవారిపాళెం, కాంబాక్కం, కురుంజలం గ్రామాల్లో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యవారిపాళెంలో స్థానికులు పక్కాఇళ్లపై అధికారులను ప్రశ్నించారు. కొందరికే పక్కాఇళ్లు మంజూరు చేసి, మిగిలిన వారిని విస్మరించారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి శ్రీరామచంద్రమూర్తి, ఎంపీడీవో సుబ్రమణ్యం, ఎంపీటీసీ సభ్యులు వేణు, సర్పంచులు జయచంద్రారెడ్డి, రమణమ్మ, మాజీ ఎంపీపీ భారతి, జన్మభూమికమిటీ సభ్యులు మునిభూషణమ్మ, రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురం మండలంలో..

నాగలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని రాజులకండ్రిగ, ఎస్ఎస్‌పురంలలో గురువారం నిర్వహించిన జన్మభూమి సభల్లో లబ్ధిదారులకు చంద్రన్నబీమా పత్రాలు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను జడ్పీటీసీ సభ్యురాలు సుజాత పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి భాస్కర్, ఎంపీడీవో ఖలీల్‌సాహెబ్, తహసీల్దారు శ్రీనివాసులు, వైద్యాధికారి శేఖర్‌బాబు, ప్రధానోపాధ్యాయులు



ఎస్ఎస్‌పురం: చంద్రన్నబీమా పత్రాలను అందిస్తున్న జడ్పీటీసీ



చిన్నఈటిపాకంలో తాగునీటి సమస్యను విన్నవించుకుంటున్న మహిళలు

వాసు, మునిరత్నం, బొబ్బిలి, శిరీషకుమారి, సర్పంచులు బుజ్జమ్మ, సుబ్రమణ్యం, ఎంపీటీసీ సభ్యురాలు వళ్లియమ్మ, తెదేపా స్థానిక నేతలు ప్రసాదరాజు, మణి, గుర్రప్ప, మాతయ్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయిలోని తెదేపా నేతలు గైర్హాజరవడంపై రాజులకండ్రిగ తెదేపా సీనియర్ నేత నరసరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాగునీటి కష్టాలు తీర్చండి

సత్యవేడు,న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక అని జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు సుందరరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దఈటిపాకం, చిన్నఈటిపాకం, కొత్తమారికుప్పం గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి విజయభాస్కర్ ఆధ్వర్యంలో జన్మభూమి సభలను నిర్వహించారు. గ్రామాల్లో అధికంగా రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కానివాసగృహాలు మంజూరుకు వినతులు అందించారు.

- పెద్దఈటిపాకం నుంచి దళితవాడకు, దళితవాడ నుంచి మాదనపాళెం వరకు బీటీరోడ్డు నిర్మాణం చేపట్టాలని సర్పంచి జయశంకర్ కోరారు.
- గ్రామంలో మట్టిరోడ్ల నిర్మాణానికి గ్రావెల్ ఉన్నా తవ్వకానికి శ్రీసిటీ అధికారులు ఇబ్బందుల పెడుతున్న పెద్దఈటిపాకం సర్పంచి పేర్కొన్నారు.
- చిన్నఈటిపాకంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ లేనందున తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. జన్మభూమి తరవాత ప్రతిపాదనలు పంపి మంజూరు చేయిస్తామని ప్రత్యేక అధికారి విజయభాస్కర్ తెలిపారు.
- ఇసుక కొరత వల్ల సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టలేక పోతున్నట్లు సర్పంచులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞానేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాసులు, వ్యవసాయశాఖ అధికారిణి గౌరి, ఏపీఎం లలిత, విద్యుత్‌శాఖ సబ్‌ఇంజినీర్ పృథ్వీరాజ్, దాసుకుప్పం వైద్యాధికారిణి శాంతవనజకుమారి, పశువైద్యాధికారి నారయ్య, ఎంపీటీసీ సభ్యులు కామేశ్వరి, అమాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సంస్కారం

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలు విలువైన విద్యాభ్యాసాన్ని అందుకుంటేనే మంచి సంస్కారం.. ఆర్థిక పుష్టి.. అభివృద్ధి సాధ్యమవుతుందని తహసీల్దారు కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని అడవికండ్రిగ, పురం, అడవికొడియంబేడు, గోవర్ధనగిరి గ్రామాల్లో 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలు నిర్వహించారు. ఓబులురాజుకండ్రిగ గ్రామానికి చెందిన దళితులు తమకు మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు అధికారులు మంజూరు చేయడం లేదని వాపోయారు. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు మధుబాల, జడ్పీటీసీ సభ్యురాలు సుమాంజలి, ఎంపీడీవో ఉషాసుందరి, వైద్యాధికారిణి దీప్తివదన, ఆయుష్ వైద్యాధికారి మురళీబాబు, మండలస్థాయి అధికారులు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



గోవర్ధనగిరి: మాట్లాడుతున్న తహసీల్దారు కిరణ్‌కుమార్

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

బుచ్చినాయుడుకండ్రిగ, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూసి పేదరికాన్ని నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కన్నయ్యనాయుడు పేర్కొన్నారు. మండలంలోని వీఎస్ పురం, కాటూరు గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు సభను ఎంపీడీవో నరసింహమూర్తి నిర్వహించారు. వీఎస్‌పురం గ్రామంలో తడ-శ్రీకాళహస్తి రహదారి నుంచి గ్రామానికి బీటీ రహదారి ఏర్పాటు చేయాలని, గ్రామంలో నీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు. వైకాపా మండల కన్వీనర్ గోపీయాదవ్ మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహసీల్దారు విజయసింహారెడ్డి, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, నాయకులు సముద్రాల సుధాకర్‌నాయుడు, రమేష్‌యాదవ్, మధునాయుడు, వీరరాఘవులు, పురందర్‌నాయుడు, సుధాకర్‌రెడ్డి, భూపయ్య, సర్పంచులు సుబ్రమణ్యం, నాగేశ్వరరావు, ఎస్సై రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.



వీఎస్‌పురం: రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అర్హులకే సంక్షేమ ఫలాలు

నారాయణవనం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులకే అందించడానికే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని సర్పంచి సర్రావుల ఉమ అన్నారు. మండలంలోని అరణ్యంకండ్రిగ, వెత్తలతడుకులో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. జన్మభూమి కమిటీ అధ్యక్షుడు గిరిబాబు మాట్లాడారు. వెత్తలతడుకులో జరిగిన గ్రామసభకు దళితులు తాము సాగుచేసుకుంటున్న భూమిలో పట్టాలు ఇవ్వాలని ఫ్లకార్డులతో సీపీఐయం జిల్లా కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామసభకు హాజరయ్యారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, తహసీల్దారు ఇంద్రసేన, ఎంపీడీవో గంగాభవాని, ఎంపీపీ భక్తవత్సలం, సభ్యులు కందస్వామి, షణ్ముగం, వైస్‌సర్పంచి విజయ్‌కుమార్, పుత్తూరు సీఐ కొండయ్య, ఎస్సైలు హనుమంతప్ప, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకను అందిస్తున్న జన్మభూమి కమిటీ అధ్యక్షుడు గిరిబాబు, సర్పంచి ఉమ

ఎస్సీ వర్గీకరణకు రెండోరోజు దీక్ష

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహార దీక్ష రెండోరోజు గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోపిమాదిగ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాతయ్యమాదిగ, మండల కార్యదర్శి దేవేంద్రమాదిగ, వెంకటేష్, మునెయ్యమాదిగ, సాలమ్మ, శివ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో హేమమాలిని

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులే కీలకం

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులే కీలకమని.. ఉపాధ్యాయులు అందరూ సమష్టిగా ఉంటూ మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎంఈవో హేమమాలిని అన్నారు. గురువారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో 'ఎస్టీయూ నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ల' ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్టీయూ మండలాధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అనంతరం క్యాలెండర్లు, డైరీలు ఎంఈవో చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మునిరత్నం, జిల్లా కార్యదర్శి పోలిపాక రమేష్, జిల్లా కౌన్సిలర్లు పోలిశెట్టి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు పురంధర్, ఇషా సమన్వయకర్త సుధాకర్, మునస్వామి, డిలీలా, సుభాషిణి, బాలాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంచిమాట



బాధలన్నింటినీ సహిస్తూ, అనుక్షణం క్షమిస్తూ, నిస్వార్థానికి మారుపేరైన మాతృత్వమే భారతీయ నారీమణులకు ఆదర్శం.

–స్వామి వివేకానంద

సత్యవేడు

స్వచ్ఛాంధ్ర సాధనకు పునరంకితమవుదాం

నాగలాపురం, న్యూస్‌టుడే: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో రాష్ట్రవాసులందరూ పునరంకితులవ్వాలని ఎంఈవో బాబయ్య పిలుపునిచ్చారు. స్థానిక జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛత అమలుపై కఠిన నిర్ణయం తీసుకుందన్నారు. అలాంటి పరిస్థితి మనరాష్ట్రంలో తలెత్తకమునుపే పారిశుద్ధ్యం, స్వచ్ఛతలపై గ్రామీణులకు విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ లక్ష్మీపతి, ప్రిన్సిపల్ శ్రీధర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నాగలాపురంలో విద్యార్థులు, అధికారుల ర్యాలీ

రాచర్ల (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: ప్రతి ఇంటా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం వివిధ అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు యత్నిస్తోంది. ఇందులోభాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం ద్వారా ప్రజల్లో మరింత విస్తృతప్రచారం కల్పించేందుకు ప్రభుత్వయంత్రాంగం నిర్ణయించింది. ఇందులోభాగంగా గురువారం మండలంలోని రాచర్ల, గోవర్ధనపురం, యానాదివెట్టు, చిన్నపాండూరు, కాంబాక్కం, కురుంజలం, అయ్యావారిపాళెం తదితర గ్రామాల్లో విద్యార్థులచే మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలి, పరిశుభ్రత, ఆరోగ్యపరిరక్షణ కోసం మరుగుదొడ్లు నిర్మించుకోవాలంటూ నినాదాలు చేస్తూ వీధుల్లో ప్రదర్శన చేపట్టారు.

సత్యవేడు, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ లక్ష్యం మేరకు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టి చేత చెంబు పట్టుకుని పోయే రోజులు కనుమరుగవుతున్న సందర్భంగా చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో గురువారం సాయంత్రం ఈ కార్యక్రమం చేపట్టారు. కొత్తమారికుప్పంలో ఎంపీపీ మస్తాన్ ఆద్వర్యంలో అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయభాస్కర్, తహసీల్దార్ శ్రీనివాసులు, మండలపరిషత్ అభివృద్ధి అధికారి జ్ఞానేశ్వర్, గ్రామ ప్రత్యేక అధికారి నటరాజ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ, న్యూస్‌టుడే: ఓడీఎఫ్ పథకంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని బీఎన్‌కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయకుమారి చెప్పారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం బీఎన్‌కండ్రిగలో ఉన్నతపాఠశాల విద్యార్థులు, వికాస్ విద్యాసంస్థల విద్యార్థులతో వేర్వేరుగా ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, కిషోర్, కార్యదర్శి సుబ్బారావు, వికాస్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు, న్యూస్‌టుడే: వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్ కళాశాల, బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు వారి పాఠశాలల నుంచి స్వచ్ఛభారత్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మరుగదొడ్లు లేని కుటుంబం రోగాలకు చిరునామా అని వారు పేర్కొన్నారు. ఈక ార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యం, అధ్యాపకులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుమిత్రాదేవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జనార్దన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధుసుధన్ తదితరులు పాల్గొన్నారు.



రాచర్లలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు



చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న ఎంపీపీ మస్తాన్ తదితరులు



బీఎన్‌కండ్రిగ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



తాగునీటి శుద్ధికేంద్రాన్ని ప్రారంభిస్తున్న ట్రస్టు నిర్వాహకులు లోకేష్‌దాసాజీ, ఎంపీపీ

ప్రతి గ్రామానికి తాగునీటిని అందించాలన్నదే ఆశయం

అయ్యవారిపాళెం (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: మండలంలోని ప్రతి గ్రామానికి పరిశుద్ధతాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా, కలుషిత నీటి సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలన్నదే అమ్మా భగవాన్ సేవాట్రస్టు ఆశయమని ట్రస్టు నిర్వాహకులు లోకేష్‌దాసాజీ తెలిపారు. మండలంలోని అయ్యవారిపాళెంలో ప్రజల సౌకర్యార్థం ట్రస్టుచే నూతనంగా ఏర్పాటుచేసిన తాగునీటిశుద్ధికేంద్రాన్ని గురువారం లోకేష్‌దాసాజీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ పన్నెం జీవమ్మ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ప్రధానపీట వేస్తూ, లక్షలాది రూపాయల వ్యయంతో గ్రామగ్రామాన తాగునీటిశుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం.. ట్రస్టు సేవా దృక్పథానికి నిదర్శనమన్నారు. అనంతరం సర్పంచి మునిక్రిష్ణయ్య ఆధ్వర్యంలో స్థానికులు తమ అభ్యర్థన మేరకు స్పందించి, తాగునీటిశుద్ధికేంద్రాన్ని ఏర్పాటుచేసిన ట్రస్టు నిర్వాహకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రమణ్యం, ఎంఈవో సరస్వతి, ట్రస్టు ప్రతినిధి వెంకటశ్రీనివాస దాసాజీ, తెదేపా నాయకులు బాలసుందరం, మునిభూషణమ్మ, వన్‌హ్యూమనిటీకేర్ సేవావిభాగ ప్రతినిధులు ఖాదర్‌బాషా, భువనేశ్వర్, ట్రస్టు సమన్వయకర్తలు జయక్రిష్ణ, ప్రతాప్, రమణ పాల్గొన్నారు.



చరవాణులకే పరిమితమైన ఎంపీడీవో, ప్రత్యేకాధికారి

నిర్లక్ష్యానికి నిదర్శనంగా రహదారి

నాగలాపురం, న్యూస్‌టుడే: పుత్తూరు-ఊత్తుకోట రహదారి లక్షకు పైబడ్డ గుంతలతో అధ్వానంగా తయారైందని పీసీసీ కార్యదర్శి డాక్టర్ ఏడీ శేషాద్రి పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన ఎమ్మెల్యే ఆదిత్య నిర్లక్ష్యం ధాటికి రహదారికి కనీస మరమ్మతులు సైతం కరవవుతున్నాయని గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆరోపించారు. జిల్లాలోని జాతీయ రహదారులన్నీ సుందరంగా ఉన్నా.. సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని రహదారి మాత్రం దారుణంగా తయారైందన్నారు. ఈ రహదారిని పునరుద్ధరించేందుకు రూ.66 కోట్లు నిధులు విడుదలయ్యాయని ఒకసారి.. రూ.12 కోట్లు విడుదలయ్యాయని మరోసారి ర.భ. అధికారులు ప్రకటిస్తున్నా ఫలితం లేకపోయిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మణినాయుడు, రవినాయుడు, జ్ఞానకణ్ణు, దొరైరాజ్, శ్యామ్యూల్, అలగేశన్ పాల్గొన్నారు.

పనికిరాని బెల్లం

బుచ్చినాయుడుకండ్రిగ, న్యూస్‌టుడే: మండలంలోని నీర్పాకోట, కంచనపుత్తూరు గ్రామాల్లో చౌకదుకాణాలలో గురువారం పాడైపోయిన బెల్లం పంపిణీ చేశారని కార్డుదారులు వాపోయారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ..చంద్రన్న కానుకలలో భాగంగా పంపిణీ చేసిన బెల్లం నాసిరకంగా ఉందని, డబ్బాను తెరచి చూడగా బూజుపట్టి నల్లగా ఉందని వెల్లడించారు. నాణ్యమైన సరకులు పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరారు.



బూజుపట్టిన చంద్రన్న కానుకల్లోని బెల్లం



ఫిర్యాదు చేసేందుకు వచ్చిన పుత్తేరి గ్రామస్థులు

అక్రమంగా సాగునీరు తరలింపు

బుచ్చినాయుడుకండ్రిగ, న్యూస్‌టుడే: సాగునీటి అవసరాలకు చెరువులో నిల్వచేసుకున్న నీటిని రాత్రికి రాత్రి అక్రమంగా తరలించిన ఘటన మండలంలోని పుత్తేరిలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పుత్తేరి గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామంలోని పెద్దచెరువు ఆయుకట్టు కింద 1,000 ఎకరాల పంట సాగు చేస్తున్నారు. పంటలు పండేందుకు రైతులు నానా తంటాలు పడి గంగనీటితో చెరువును నింపుకున్నారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి కొందరు చెరువు కలుజుకు వేసిన ఇసుక బస్తాలను తొలగించి కలుజుగుండా నీటిని వదిలి వేశారు. కొన్ని గంటల తరవాత కలుజుగుండా నీరు ప్రవహిస్తుండడం గమనించిన ఓ రైతు గ్రామస్థులకు సమాచారం అందించారు. దీంతో అందరూ చెరువు వద్దకు చేరుకుని నీరు వదిలిన వారి కోసం వెతకగా ఇద్దరు వారి కంట పడ్డారు. వారిని పట్టుకుని విచారించగా నెల్లూరు జిల్లా దొరవారిసత్రం మండలం మోదుగులపాళేనికి చెందిన నాగార్జున, చెంగయ్యలుగా గుర్తించారు. వీరిని బీఎన్‌కండ్రిగ రక్షణ నిలయంలో అప్పగించారు. పంటలు పండించుకునేందుకు అష్టకష్టాలు పడి నీరు తెచ్చుకుంటే అక్రమంగా నీరు తరలించారని, తమకు న్యాయం చేయాలని వారు ఎస్సై రామమోహన్‌కు ఫిర్యాదు చేశారు.

సెల్ హడావుడి

నాగలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్ఎస్‌పురంలో గురువారం జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరుగుతున్నంతసేపు ఎంపీడీవో ఖలీల్‌సాహెబ్, ప్రత్యేకాధికారి భాస్కర్ తమ సెల్‌ఫోన్‌ల వాడకానికే పరిమితమయ్యారు. తమ వంతు ప్రసంగం సమయంలో మినహా.. మిగిలిన అధికారుల ప్రసంగాలు, గ్రామస్థుల విన్నపాలు సాగుతున్నా సెల్‌ఫోన్‌లో తమ పనులు చేసుకోసాగారు.



శ్రీకాళహస్తి

సాయిరామ్: 2 కంట్రీస్
బలరాం: ఒక్క క్షణం
విజయలక్ష్మి: గరుడ వేగ
శ్రీనివాస: జ్యూమాంజి
రామచంద్ర: హలో
ఆర్ఆర్: ఎం.సి.ఎ.

వరదయ్యపాళెం

గౌరీశంకర్- ఎంసీఏ

సిద్ధార్థలో సంక్రాంతి సంబరాలు

నారాయణవనం, న్యూస్‌టుడే: సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాలల ఛైర్మన్ డాక్టర్ కొండూరు అశోకరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా జరిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సంప్రదాయక దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగువల్లికలు, కోలాటాలు, గొబ్బెమ్మలు, పొంగళ్లు, లాంటి సంప్రదాయక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు ఆయనకు వేదపండితుల ఆశీర్వచనాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కళాశాల ఆడిటోరియంలో ప్రధాన అధ్యాపకులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో ఆయన కేక్ కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. శుక్రవారం జరగనున్న 'ఇండస్ట్రీ-అకడమియా పార్టనర్‌షిప్' కార్యక్రమాన్ని 30 ప్రముఖ కంపెనీలతో లాంఛనంగా పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి చేతులమీదుగా కళాశాలలో ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ఛైర్మన్ ఇందిరావేణి, వైస్‌ప్రెసిడెంట్ ఘోష్, ప్రిన్సిపాళ్లు చంద్రశేఖర్, సంగమేశ్వరరాజు, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొని కళాశాల ఛైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



డాక్టర్ అశోకరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న వైస్‌ప్రెసిడెంట్ ఘోష్, అధ్యాపకులు

శ్రీకాళహస్తి

అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

భాస్కరపేట (శ్రీకాళహస్తి), న్యూస్‌టుడే: అభివృద్ధి అన్నది తెదేపాతోనే సాధ్యమని తెదేపా నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో గురువారం నామినేషన్ కింద కేటాయించిన సిమెంటు రోడ్డు పనులకు ఆయన భూమిపూజ చేశారు. ప్రజా సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తెదేపా నేతలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి, వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

స్వచ్ఛతపై ర్యాలీ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్.. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్.. స్వచ్ఛ శ్రీకాళహస్తి అన్న నినాదాలతో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంపై పట్టణంలోని పలు విద్యాసంస్థలు గురువారం ప్రదర్శన కార్యక్రమాలు జరిపాయి. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వీధుల్లో ర్యాలీలు జరిపారు. పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు చేతిలో ప్లకార్డులు పట్టుకుని అవగాహన కల్పించారు. ఎంజీఎం పాఠశాల విద్యార్థులు ఏరియా ఆస్పత్రి రోడ్డు నుంచి పట్టణ వీధుల్లో ర్యాలీ జరిపారు. స్థానికంగా ఉన్న రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు.



పార్టీ శ్రేణులతో సమావేశమైన వైకాపా నాయకుడు మధుసూదన్‌రెడ్డి

'ప్రజా సంకల్ప యాత్ర'పై చర్చ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పార్టీ అధినేత చేపట్టనున్న ప్రజా సంకల్ప యాత్ర విజయానికి ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలంటూ వైసీపీ నియోజక వర్గ సమన్వయ కర్త బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం పట్టణ వైకాపా నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రను ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా గుర్తించి విజయవంతం చేయాలని, ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో వ్యూహరచన చేయాలంటూ కోరారు. కార్యక్రమంలో పట్టణ నేతలు అంజూరు శ్రీనివాసులు, మిద్దెలహరి, బాలకృష్ణయ్య, మధుశేఖర్, బాలాజీరెడ్డి, పురుషోత్తంగౌడ్, చంద్రరాజు, గోపి, కృష్ణయ్య, ఎతిరాజు పాల్గొన్నారు.

'ముద్రగడ'కు సన్మానం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని బలిజ సంఘం నేతలు గురువారం తిరుపతికి వచ్చిన కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను మర్యాద పూర్వకంగా కలిశారు. కాపు ఉద్యమానికి సంబంధించి శ్రీకాళహస్తిలో చేపట్టిన కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ నెల 27న శ్రీకాళహస్తికి రానున్నట్లు ఆయన హామీ ఇచ్చారన్నారు. రాజకీయాలకు అతీతంగా కాపు ఉద్యమాన్ని మరింతగా బలోపేతం చేయాలన్నది ప్రధాన ఉద్దేశమని, ఈ పోరాటంలో కాపులు ఐక్యం కావాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను కలసి ఘనంగా సత్కరించినట్లు వివరించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు గోపి, శేఖర్, జయశ్యాం, మున్నా, మహీధర్, కళ్యాణ్, శ్రీకాంత్, భాస్కర్, రమేష్, భాను పాల్గొన్నారు.



ముద్రగడ పద్మనాభంను కలిసిన స్థానిక బలిజ సంఘం నేతలు

ఆటో, ద్విచక్ర వాహనం ఢీ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని పానగల్ వద్ద గురువారం ఆటో, ద్విచక్ర వాహనాలు వేగంగా వచ్చి ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందగానే 108 అత్యవసర సేవకులు హుటాహుటిన క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పట్టణ సీఐ సత్యనారాయణ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



శ్రీకాళహస్తి జన్మభూమి సభకు హాజరైన జనం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: బిడ్డ పుట్టక ముందు నుంచి.. బిడ్డ పెరిగి పెద్దవాడై.. చివరకు వృద్ధాప్యంలో మృతిచెందేంత వరకు పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమల్లోకి తీసుకువచ్చిందని ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే తనయుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో గురువారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆయన హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎంతో శ్రమించారన్నారు. మాజీ ఎమ్మెల్యే బొజ్జల గంగిసుబ్బరామరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని సభలో సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ప్రజా సేవ ముఖ్యమని, ప్రతిపక్ష పార్టీలు కూడా అభివృద్ధికి వాళ్ల వంతుగా సహకారం అందించాలని కోరారు. అనంతరం 10, 11, 12 వార్డుల్లో గురువారం



టిఎంవీకండ్రిగ: జన్మభూమి సభలో బీకేసింగ్

జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి, కమిషనర్ రమేష్‌బాబు, తెదేపా నేతలు గు)వయ్యానాయుడు, శ్రీరామ్మూర్తి, మునిరాజానాయుడు, చెంచయ్యానాయుడు,ఆయా వార్డు కౌన్సిలర్లు సుప్రజ, లీలావతి, లత, జయ పాల్గొన్నారు.

అంజిమేడు (ఏర్పేడు), న్యూస్‌టుడే: తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని పాతవీరాపురం, అంజిమేడు, ఇసుకతాగేలి, మాధవమాల పంచాయతీల్లో గురువారం జన్మభూమి, మాఊరు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాతవీరాపురం ప్రాదేశిక సభ్యుడు మునిరత్నంరెడ్డి మాట్లాడుతూ పాతవీరాపురం పంచాయతీకి రోడ్డు, మరుగుకాల్వలు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో చిన్నరెడ్డప్ప, తెదేపా మండల అధ్యక్షుడు పొన్నారావు, ఎంపీపీ నాగరాణి, వైస్ ఎంపీపీ మురగన్, ఏపీసీడ్స్ అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి, గురవారెడ్డి పాల్గొన్నారు.



అంజిమేడు: మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం

ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయికి చేరాలి

టిఎంవీకండ్రిగ (శ్రీకాళహస్తిగ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయికి చేరాలని జన్మభూమి రాష్ట్ర పరిశీలకులు, ఆటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ బీకేసింగ్ అన్నారు. జన్మభూమి మాఊరు సభలు గురువారం ఎంపీడీవో మహ్మద్‌రఫీ బృందం అమ్మపాళెం, పుల్లారెడ్డికండ్రిగల్లో, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో టీఎంవీకండ్రిగ, మద్దిలేడు, గుంటక్రిందపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎంవీకండ్రిగ, అమ్మపాళెంలోని గ్రామసభల నిర్వహణ తీరును బీకేసింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారుకుల అందుతున్న తీరును అధికారులు పరిశీలించాలన్నారు. పంచాయతీ స్థాయిలో సమస్యను ఎప్పటికప్పుడు గ్రామసభల ద్వారా గుర్తించి పరిష్కారమార్గాలను అన్వేషించాలన్నారు. గ్రామసభలో చంద్రన్న కానుకలు పంపిణీచేశారు. ఏవో రమేష్‌రెడ్డి, ఎంఈవో భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని 11వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ భాజపా నేతలు రమేష్‌బాబు, ఢిల్లీకుమార్ సంయుక్తంగా పురపాలక సంఘ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై పట్టణంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం సందర్భంగా అధికారులకు విన్నవించారు. ప్రధానంగా జంతువధ శాల నిరుపయోగంగా ఉందని, నీటిపారుదల శాఖ కార్యాలయ భవనాల్లో రాత్రి సమయాల్లో భద్రత లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయంటూ విన్నవించారు. ఈ విషయమై త్వరలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రమేష్‌బాబు హామీ ఇచ్చారు.

❖ పట్టణంలోని సంతమైదానంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ సీపీఎం నేత కుప్పమ్మ కోరారు. కాల్వల్లో పూడిక తీత ఎక్కువగా పేరుకపోయిందని, రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలు అవస్థలు పడుతున్నారంటూ సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ విషయమై సీపీఎం ప్రతినిధులతో కలసి ఆమె అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.



కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న భాజపా నేత రమేష్‌బాబు

అందరి అభివృద్దే ధ్యేయం

పూడి (తొట్టంబేడు), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెదేపా నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. తొట్టంబేడు మండలంలో గురువారం శేషమనాయుడుకండ్రిగ, పూడి, ఇలగనూరు పంచాయతీల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా తెదేపా కార్యకర్తలు సైనికులాగా పనిచేయాలని కోరారు. ఎస్టీకాలనీలో ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన కూలీకి చంద్రన్న బీమా ద్వారా రూ.ఐదువేలు అందించి మిగిలిన రూ.4.95 లక్షలు బ్యాంకు అకౌంటుకు వస్తుందని తెలిపారు. శేషమనాయుడుకండ్రిగలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గ్రామీణ సాంస్కృత కార్యక్రమాలను నిర్వహించారు.



పూడి: చంద్రన్న బీమా నగదును లబ్దిదారులకు అందజేస్తున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

ఫించన్లు, రేషన్‌కార్డులకు అర్జీలను స్వీకరించి చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులను పంపిణీచేశారు. వ్యవసాయాధికారి మణి ఆధ్వర్యంలో వరి పంటలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోలమ్మ, సర్పంచి సుగుణశీల, శ్రీకాళహస్తీశ్వరాయల ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు పోతుగుంట గురవయ్యనాయుడు, పాలసొసైటీ అధ్యక్షుడు మునిరాజనాయుడు, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చెంచయ్యనాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు మురళినాయుడు, నేతలు చలపతినాయుడు, చెత్తమనాయుడు, చక్రి, విజయ్‌నాయుడు, భాస్కర్ నాయుడు, చిరంజీవులనాయుడు పాల్గొన్నారు.

అదనపు భారం సరికాదు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు ప్రస్తుతం ఉన్న భారం కంటే అదనంగా జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొనాలంటూ అదనపు భారం మోపడం సరికాదంటూ ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమేష్ అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సంఘం సభ్యులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ఉపాధ్యాయులకు తలకుమించిన భారాలున్నాయని, ఈ క్రమంలో జన్మభూమి, పురపాలక సంఘ పాఠశాలల్లో రాత్రి 8 వరకు పాఠ్యాంశాల బోధన తదితర వాటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇలాంటి వాటిల్లో ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో తిరుపతిలో నిర్వహించే ఎస్టీయూ రాష్ట్రస్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. సీపీఎస్ విధానానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డివిజనల్ కన్వీనర్‌గా దేవేంద్రను నియమించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నేతలు యువశ్రీమురళి, హరికృష్ణ, సుధాకర్, మనోహర్, వెంకటసుబ్బయ్య, జయచంద్ర, నాగూర్, వెంకటముని, మురళి, అబ్బులు, శ్రీను, మునిశేఖర్, రామకృష్ణయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రమేష్

విజ్ఞాన మేళా సందర్శన

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని విద్యాజ్యోతి స్కూలు ఆవరణలో ఏర్పాటు చేసిన విజ్ఞాన మేళాలో అక్కడి విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను గురువారం మండల విద్యాశాఖాధికారి భువనేశ్వరి సందర్శించారు. విద్యార్థులు సృజనాత్మకతతో చేపట్టిన ప్రదర్శనలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సంయుక్తారెడ్డి, ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

రామచంద్రాపరం(తొట్టంబేడు), న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని విక్రమ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాభి అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రామచంద్రాపురంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో రెండో రోజు గురువారం ప్రాథమిక పాఠశాల ఆవరణ సమీపంలోని పిచ్చిమొక్కలు, మట్టి దిబ్బలను తొలగించి విద్యార్థులు ఆడుకోవాడానికి ఆట స్థలాన్ని శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి, విద్యార్థులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న పురపాలక సంఘ అధికారులు, ప్రజాప్రతినిధులు

వాళ్ల శ్రమతోనే పరిసరాలు పరిశుభ్రం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మనం ఉంటున్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయంటే వాటి వెనుక అక్కడ పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల శ్రమ ఎంతో ఉంటుందని ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు బొజ్జల సుధీర్‌రెడ్డి, పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి సంయుక్తంగా అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో గురువారం పారిశుద్ధ్య కార్మికులను అక్కడి కౌన్సిలర్ సుప్రజ, వేలు సంయుక్త పర్యవేక్షణలో పలువురికి సత్కరించారు. ప్రతి ఒక్కరూ వీళ్లు పడే శ్రమను.. గుర్తించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు తమవంతుగా వాళ్లకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ రమేష్‌బాబుతో పాటు పారిశుద్ధ్య విభాగం అధికారులు పలువురు పాల్గొన్నారు.

మాజీ సర్పంచి సుబ్రహ్మణ్యంరాజు మృతి

చుక్కలనిడిగల్లు (శ్రీకాళహస్తిగ్రామీణం), న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న విశ్రాంత వీఆర్వో, చుక్కలనిడిగల్లు మాజీ సర్పంచి సుబ్రహ్మణ్యంరాజు (64) బుధవారం అర్ధ రాత్రి మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.






కార్యాలయంలో మద్యం బాటిళ్లు

మండలంలోని బీవీపురం పంచాయతీ కార్యాలయ ఆవరణంలో మద్యం బాటిళ్లు దర్శనమిస్తున్నాయి. జన్మభూమి మాఊరును నిర్వహించేందుకు పంచాయతీ అధికారులు కార్యాలయాన్ని శుభ్రపరిచేందుకు వెళ్లగా మద్యం ఖాళీ సీసాల గుట్టలు కనిపించాయి. కార్యాలయాన్ని జన్మభూమి సమయంలో వినియోగించడం.. మిగిలిన రోజుల్లో అధికారులు అటువైపు చూడకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారిందని గ్రామస్థులు పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, బీవీపురం (శ్రీకాళహస్తిగ్రామీణం)



తిరుపతి

ప్రతాప్ - ఒక్కక్షణం
జయశ్యామ్- 2 కంట్రీస్
విఖ్యాత్-ఇన్సిడెన్స్ (తె)
బిగ్‌సినిమా- ప్రాజెక్టు జెడ్
వేల్‌రామ్స్- హలో
జగత్- ఎమ్‌సీఏ
శ్రీనివాస- గరుడ వేగ
కృష్ణతేజ- మరణ శాసనం
సంధ్య - సప్తగిరి ఎల్ఎల్‌బీ
సీవీఎస్- సప్తగిరి ఎల్ఎల్‌బీ
మినీప్రతాప్-ఇన్సిడెన్స్ (తె)
శ్రీనివాసతేజ- అమేజాన్ అడ్వెంచర్
పీజీఆర్- హలో
తేజ - సారథి
ఐ.ఎస్.మహల్- నెక్ట్స్ నువ్వే
పళణి- వేళక్కారన్, సక్కాపోదు పోదు రాజా
సీఎస్ సినిమాస్-జ్యూమాంజి

శ్రీకాళహస్తి

సాయిరామ్: 2 కంట్రీస్
బలరాం: ఒక్క క్షణం
శ్రీనివాస: జ్యూమాంజి
రామచంద్ర: హలో
ఆర్ఆర్: ఎం.సి.ఏ

రేణిగుంట

పద్మ 2 కంట్రీస్



వంతెనపై ఉన్న సిమెంటు గట్లు దెబ్బతినడంతో ప్రమాదకర పరిస్థితి



వంతెనను ఆనుకుని ప్రమాదకరంగా ఏర్పడిన భారీ గుంత

రామ 'సేతు'వు.. ప్రమాదాల హేతువు

సువర్ణముఖి నదిని దాటేందుకు వీలుగా.. జమిందార్ల కాలంలో నిర్మించిన వంతెన రామసేతు. ఈ పురాతన వంతెన ఆలన, పాలన చూసేవాళ్లు లేకుండాపోయారు. ప్రస్తుతం ఇక్కడ వంతెనపై ఇరువైపులా ఏర్పాటు చేసిన సిమెంటు గట్లు చాలా వరకు దెబ్బతిన్నాయి. కొంత ప్రదేశంలో ఉన్న ఇనుప రేకులు లేచిపోయి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. దీనిపై భారీ వాహనాల రాకపోకలకు వీలులేకపోవడంతో ఎక్కువ మంది పాదచారులు ఈ వంతెన గుండానే పట్టణంలోకి ప్రవేశిస్తుంటారు. పొరబాటు నడిచి వెళ్లే సమయంలో కాస్తంత ఏమరపాటుగా ఉంటే.. సిమెంటు గట్లు లేచిపోయిన ప్రదేశంలో కాళ్లు ఇరుక్కుని ప్రమాదాలు జరిగే అవకాశముంది. దీంతో పాటు.. వంతెన ఆద్యంతం అడుగడుగునా గుంతలతో అధ్వానంగా ఉంటోంది. ప్రమాదం జరిగినప్పుడు స్పందించడం కంటే ముందస్తుగా నియంత్రణ చర్యలు చేపట్టే విధంగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ప్రభుత్వ పథకాలపై చైతన్యం

తంగేళ్లపాళెం (తొట్టంబేడు), న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరులో భాగంగా తంగేళ్లపాళెం సర్పంచి చంద్రశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు ప్రదర్శనను నిర్వహించారు. పట్టణంలోని ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగరాజునాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో మండలంలోని బసవయ్యపాళెం గ్రామంలో ర్యాలీ నిర్వహించి మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త నాగయ్య, బాబూరావు, వీరయ్య, చంద్రశేఖర్, శ్యాంసన్‌రాజు, నరసింహ్మ, శారద, ఇందిరాప్రియదర్శిని, విజయభాస్కర్, విజయ్‌సింహా, వెంకటేశ్వర్లు, రవిశంకర్ పాల్గొన్నారు.



ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రదర్శన

పల్లం (ఏర్పేడు), న్యూస్‌టుడే: మరుగుదొడ్ల వినియోగంతో వంద శాతం సులభతరంగా స్వచ్ఛతను సాధించవచ్చునని పల్లం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ అన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులతో గురువారం గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. పల్లం పాఠశాల విద్యార్థులు 3 కి.మీటర్ల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాపానాయుడుపేట, ఏర్పేడు, పంగూరు, బండారుపల్లి, మునగలపాళెం ఉన్నత పాఠశాలలు విద్యార్థులూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

తప్పనున్న.. 'చెత్త' తిప్పలు

రోడ్డు ఏర్పాటుతో వ్యర్థాలు దూరం

తడ-శ్రీకాళహస్తి ప్రధాన రహదారిని ఆనుకుని పురపాలక సంఘ డంపింగ్‌యార్డు దుస్థితి ఇది. డంపింగ్‌యార్డుకు స్థలాన్ని కేటాయించారు. అంతా రాళ్ల మయంగాను, డంపింగ్‌యార్డు స్థలంలోనికి వెళ్లేందుకు అవసరమైన రీతిలో మార్గం లేకపోవడంతో.. సేకరించిన చెత్తనంతా ఇలా రోడ్డును పక్కనే పడేయాల్సిన పరిస్థితి. అటువైపుగా వెళ్లే వాహన చోదకులకు దుర్గంధంతో పాటు.. ఈ చెత్త నిల్వలన్నీ రోడ్డుపైకి చేరడంతో అక్కడ పరిస్థితి అధ్వానంగా ఉండటంతో అక్కడి సమీప ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలు ఇదే విషయమై పురపాలక సంఘ అధికారులకు విన్నవించడం జరిగింది. ప్రస్తుతం సేకరించిన చెత్త నిల్వలు రోడ్డును ఆనుకుని పడేసేందుకు వీలులేకుండా.. వాహనాలు లోనికి వెళ్లి పడేసే విధంగా రోడ్డు ఏర్పాటు పనులు పూర్తవుతున్నాయి. ఈ పనులు పూర్తయితే.. రోడ్డును ఆనుకుని చెత్త నిల్వలు ఇక కన్పించవు మరి. దీంతో అక్కడి ప్రాంతం మరింత సుందరంగా మారే అవకాశముంది.



తడ-శ్రీకాళహస్తి రోడ్డు ప్రక్కన ఆనుకుని పేరుకుపోయిన చెత్త నిల్వలు

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి



ఇసుకతాగేలిలో వరి పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారిణి సుహార్‌లత

తెగుళ్లతో అప్రమత్తం

ఇసుకతాగేలి (ఏర్పేడు), న్యూస్‌టుడే: వాతావరణం ప్రభావంతో వరి పంటలో ఏర్పడే తెగుళ్లతో రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఏవో సుహార్‌లత కోరారు. మండలంలోని ఇసుకతాగేలి పరిసర ప్రాంతాల్లో రైతులు సాగుచేసిన వరి పంటను గురువారం ఆమె పరిశీలించారు. అధికంగా ఉల్లికోడి తెగులు వ్యాప్తిచెంది ఉండటం గుర్తించి ఎకరాకు 10 కేజీ కార్బోఫిరాన్ 3జీ గుళికలు, పాస్పోమిడాన్ 200 ఎంఎల్ పిచికారి చేయాలని చూచించారు. ఉల్లికోడి తెగులు ప్రభావంతో పంట మొత్తం నాశనం కావడంతో దిగుబడులు గణనీయంగా తగ్గనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీడ్స్ ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి, గురవారెడ్డి, ఏఈవో నాయక్ పాల్గొన్నారు.



సైకిల్‌యాత్రను ప్రారంభిస్తున్న రవికృష్ణ, చిత్రంలో రామిరెడ్డి

సైక్లింగ్‌తో ఆరోగ్యం, కాలుష్యం నివారణ

రేణిగుంట, న్యూస్‌టుడే: సైకిల్ వాడకంతో శారీరకంగా దృఢంగా ఉంటామని, అటు కాలుష్యనివారణ కూడా చేయవచ్చని తితిదే సీవీఎస్‌వో ఆకే రవికృష్ణ తెలిపారు. రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్‌యాత్ర గురువారం ఉదయం రేణిగుంట చెక్‌పోస్టు సమీపంలోని ఆర్సీఎం పాఠశాలకు చేరుకుంది. నాయుడుపేట నుంచి రాయలసీమ బెటాలియన్ సభ్యులు ఈ యాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాలయసీమ జోన్ ఎస్పీఎఫ్ కమాండెంట్ బీవీ రామిరెడ్డి, తితిదే ఎస్పీఎఫ్ డీఎస్పీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల సాధన పోరాటానికి కరపత్రాల ఆవిష్కరణ

రేణిగుంట, న్యూస్‌టుడే: ఇళ్ల సాధన పోరాట సంఘం ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 8 వరకు రేణిగుంట పంచాయతీలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సంఘం కమిటీ కన్వీనర్ నరసింహరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి గురువారం సీపీఎం కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లకు అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల సాధించుకోవడమే సంఘం లక్ష్యమని, అందుకు పేదలను చైతన్యపరిచి, ఐక్యం చేయడం కోసం పాదయాత్ర చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, వార్డు సభ్యురాలు ఈశ్వరి, సీపీఎం మండల కార్యదర్శి హరినాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న ఇళ్లసాధన పోరాట సంఘం నాయకులు

పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చండి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: స్థానిక ఉర్దూ ప్రాథమిక పాఠశాల వద్ద పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని మండల సీపీఐ కార్యదర్శి మహమ్మద్ ఖాసీం డిమాండు చేశారు. విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల ఆవరణలో చెత్తా, చెదారం నిల్వ ఉండటంతో రోగాలు వస్తున్నాయని తెలిపారు. ఇదే అంశంపై గురువారం పాఠశాలల వద్ద సీపీఐ మండల నాయకులతో కలసి నిరసనను తెలిపారు.

చిన్నేరు జలాశయం వద్ద మునిగిన రహదారికి అడ్డుగా వేసిన మట్టిని తొలగించిన వాహనాల యజమానులు →



ప్రమాదమని హెచ్చరించినా.. ప్రయోజనం లేకపోయింది

తంబళ్ళపల్లె, న్యూస్‌టుడే: తంబళ్ళపల్లె-ములకలచెరువు మార్గంలో చిన్నేరు జలాశయం వద్ద వంతెన రోడ్డు మునిగిపోయింది. ఈ మార్గంలో వాహనాలు వెళ్లకుండా ర.భ.శాఖ అధికారులు హెచ్చరిక బోర్డు పెట్టి, రోడ్డుకు అడ్డుగా మట్టి, పెద్దబండరాళ్లు వేశారు. అడ్డు లేకుంటే రాత్రిపూట మద్యం మత్తులో వాహనాలు నడిపేవారు, ఈ ప్రాంత రహదారుల పట్ల అనుభవంలేని కొత్తవారు ఏమాత్రం ఏమారినా వాహనాలు చిన్నేరు జలాశయంలోకి వెళ్లిపోతాయి. అయితే అడ్డుగోడను వాహనాలు శుభ్రం చేసే చోదకులు, యజమానులు తొలగించారు. పెనుప్రమాదాలు చోటుచేసుకోక మునుపే రక్షకభటులు, ర.భ.శాఖ అధికారులు సహాయకార్యక్రమాలు చేపట్టి, ఇక్కడ వాహనాలు శుభ్రం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనాల చోదకులు కోరుతున్నారు.

చదువుల్లో మేటి.. క్రీడల్లో లేరు సాటి..!

- జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్న వైనం
- ప్రభుత్వ కళాశాల బాలికల ప్రతిభ

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నది వారి సంకల్పం.. వారి ఆశయానికి బాసటగా నిలిచించింది ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల..కళాశాలలో ఉన్న సౌకర్యాలతో..ఇటు చదువులోనూ..అటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు కళాశాల విద్యార్థినులు..వసతిగృహం, ఇళ్ల నుంచి వచ్చే విద్యార్థినులు వివిధ క్రీడల్లో పాల్గొని..మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పోటీల్లో పాల్గొంటున్నారు..అధ్యాపకుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల పట్టుదల వారు మంచి క్రీడాకారులుగా ఎదుగేందుకు దోహదపడుతున్నాయి..ఇటీవల నిర్వహించిన పలు పోటీల్లో మదనపల్లె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు 16 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు, ఇద్దరు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

- న్యూస్‌టుడే, మదనపల్లె(విద్యావిభాగం)



విద్యార్థినులతో కళాశాల అధ్యాపకులు

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతో పాటు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. కళాశాలలో హాకీ, బాస్కెట్ బాల్, ఖోఖో, త్రోబాల్, ఫుట్‌బాల్, యోగాల్లో శిక్షణ ఇస్తున్నారు. హాకీలో ముగ్గురు విద్యార్థినులు, బాస్కెట్ బాల్‌లో ఎనిమిది మంది విద్యార్థినులు, ఖోఖోలో ఇద్దరు, త్రోబాల్‌లో ముగ్గురు, ఫుట్‌బాల్‌లో ఐదుగురు, యోగాలో ఇద్దరు రాష్ట్ర స్థాయి పోటీల్లో చిత్తూరు జిల్లా తరఫున పాల్గొన్నారు. వీరిలో త్రోబాల్, హాకీలో ఇద్దరు విద్యార్థినులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు జనవరిలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరఫున పాల్గొననున్నారు.

చిన్ననాటి ఇష్టం.. క్రీడాకారిణిని చేసింది



చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం. చెంబకూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివేటప్పటి నుంచి త్రోబాల్ నేర్చుకున్నాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో పోటీల్లో పాల్గొన్నాను. అప్పటి ఇష్టం ఇప్పుడు జాతీయ స్థాయి క్రీడాకారిణిని చేసింది. ఇటీవల చంద్రగిరిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొన్నాను. ప్రతిభ చూపడంతో రాష్ట్ర జట్టులో స్థానం లభించింది. జనవరిలో దిల్లీలో జరిగే జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున పాల్గొంటున్నాను. క్రీడల్లో రాణించడం వల్ల చదువుపై ఏకాగ్రత పెరిగింది. అధ్యాపకుల ప్రోత్సాహంతో త్రోబాల్‌లో రాణిస్తున్నాను. క్రీడల కోటాలో ఉద్యోగం సంపాదించి ఎప్పటికైన మంచి వ్యాయామ ఉపాధ్యాయురాలు కావడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. ఇటు చదువులోనూ, అటు క్రీడల్లోనూ రాణిస్తున్నాను. తల్లిదండ్రులు నారాయణస్వామి, అలివేలమ్మ క్రీడల్లో పాల్గొనేందుకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు.

- ఎన్.శోభ, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో.. రాణింపు



మదనపల్లె ఎన్నో చారిత్రక నేపథ్యాలకు నిలయం. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ మదనపల్లెకు వచ్చి జినరాజదాస హాకీ స్టేడియంలో హాకీ ఆడారని విన్నాను. దక్షిణ భారతదేశంలో హాకీకి పుట్టినిల్లు మదనపల్లె. అలాంటి హాకీ మాంత్రికుడు ఆడిన మైదానంలో నేను ఆడాలని నిర్ణయించుకుని హాకీలో శిక్షణ తీసుకుంటున్నాను. ఇప్పటి వరకు నాలుగు సార్లు జిల్లా స్థాయి, రెండు సార్లు రాష్ట్ర స్థాయి, రెండు సార్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. తల్లిదండ్రులు రత్నమ్మ, శ్రీనివాసులు ప్రోత్సాహకంతో కోచ్ నౌషాద్ వద్ద శిక్షణ తీసుకున్నాను. ప్రస్తుత వ్యాయామ ఉపాధ్యాయుడు మురళీధర్‌రెడ్డి ప్రతి రోజు మైదానానికి తీసుకెళ్లి శిక్షణ ఇప్పిస్తున్నారు. ఆయన సహకారంతో రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. త్వరలో జరిగే జాతీయస్థాయి హాకీ పోటీలకు వెళ్లనున్నాను. క్రీడలతో పాటు చదువులో రాణించి వైద్యురాలినై సేవలందిస్తాను.

- ఎం.ప్రసన్నకుమారి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

చదువుతో పాటు.. క్రీడలకు ప్రాధాన్యం



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపల్ కె.ఎస్.బషీర్ అహ్మద్ చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆయన సహకారం, అధ్యాపకుల సహకారంతో చాలా మంది విద్యార్థినులకు అన్ని క్రీడల్లోనూ శిక్షణ ఇస్తున్నాం. సాయంత్రం 4 గంటలకు కళాశాల వదిలేసిన తర్వాత విద్యార్థినులందరినీ మైదానానికి తీసుకెళ్లి శిక్షణ ఇచ్చి తర్వాత వారిని ఇళ్లకు పంపుతున్నాం. చాలా మంది విద్యార్థులు వసతి గృహంలో ఉండి చదువుకుంటుండటం వల్ల చదువుతో పాటు క్రీడలకు సమయం సరిపోతోంది. దీనివల్ల చాలా మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులకు అన్ని క్రీడల్లో మెలకువలు నేర్పడం వల్ల బాగా రాణిస్తున్నారు. మరింత మంది విద్యార్థినులకు శిక్షణ ఇచ్చి జూనియర్ కళాశాలకు పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం.

- మురళీధర్‌రెడ్డి, వ్యాయామ అధ్యాపకుడు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మదనపల్లె



జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం దక్కించుకున్న త్రికోణమితి నమూనా

త్రికోణమితి నమూనాకు ద్వితీయ స్థానం

సోంపల్లె(ములకలచెరువు), న్యూస్‌టుడే : సోంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, నరహరిశాస్త్రి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులు భార్గవి, ప్రసన్న త్రికోణమితి నమూనాను తయారుచేశారు. త్రికోణమితితో అన్ని నిష్పత్తులను 0 డిగ్రీల నుంచి 90 డిగ్రీల విలువలను సులభంగా తెలుసుకోవచ్చు. 540 డిగ్రీలకు సంబంధించిన విలువలను సులభరీతిలో గణన చేయకుండా నేరుగా తెలుసుకోవచ్చు. మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో డిసెంబరు 28వ తేదీ జరిగిన జిల్లా విజ్ఞానమేళాలో గణిత అధ్యాపకులందరినీ త్రికోణమితి నమూనా ఆకట్టుకుంది. జిల్లాస్థాయిలో నమూనాకు రెండో స్థానం దక్కింది. గురువారం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రమణ్యంశర్మ, ఉపాధ్యాయులు వెంకటేష్, వేమనారాయణ, నాగరాజు, మల్లయ్య, శ్రీరాములనాయక్, వెంకట్రమణ తదితరులు విద్యార్థులను అభినందించారు.



మరుగుదొడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బెంగళూరు, మదనపల్లె రోటరీక్లబ్ సభ్యులు

రోటరీ క్లబ్ వితరణ..మరుగుదొడ్ల నిర్మాణం

తంబళ్ళపల్లె, న్యూస్‌టుడే: బెంగళూరు, మదనపల్లె రోటరీక్లబ్ నిర్వాహకులు తంబళ్ళపల్లె ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం రూ.4.5 లక్షల అంచనాతో మరుగుదొడ్లు, వాష్‌బెషిన్లు నిర్మించారు. నిర్మాణం పూర్తికావడంతో గురువారం బెంగళూరు రోటరీ గవర్నర్ నవీన్ కొలవర, అధ్యక్షుడు జనార్దన్, మదనపల్లె అధ్యక్షురాలు శకుంతల విద్యార్థులతో కలసి ప్రారంభోత్సవం చేశారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని 7 ప్రభుత్వ కళాశాలలు, కర్ణాటక పరిధిలోని 5 ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మించామని వారు పేర్కొన్నారు. విద్యార్థులు శుభ్రంగా ఉంచుకొని, కళాశాలకు రాబోవు భావి విద్యార్థులకు కూడా ఉపయోగపడేలా ఉంచాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మెహబూబ్‌బాషా, అధ్యాపకులు, రోటరీ సభ్యులు విజయకుమార్, ప్రభుదేవా ఆరాధ్య, సుందరఅయ్యర్, అశోక్‌కుమార్, వెంకటరమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంకర్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర కోసం కలసికట్టుగా ముందుకు సాగుదాం



కొత్తకోట పంచాయతీ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

బి.కొత్తకోటలో విద్యార్థుల ర్యాలీ

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధన కోసం విద్యార్థులు నడుంబిగించాలని బి.కొత్తకోట ఎంఈఓ ఆర్.రెడ్డిశేఖర్ పిలుపునిచ్చారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం బి.కొత్తకోటలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి పట్టణ వీధుల మీదుగా విద్యార్థులు వెళ్లారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ ప్లకార్డును ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం బహిరంగ మలవిసర్జన చేయకూడదన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి చెంబును ఊరేగించి భూమిలో పాతిపెట్టారు. అంతకు ముందు పంచాయతీ కార్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలను నిర్వహించారు. స్వచ్ఛ భారత్ కోసం కృషి చేస్తామంటూ విద్యార్థులు, అధికారులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బి.కొత్తకోట గ్రామకార్యదర్శి పవన్‌కుమార్,మాజీ సర్పంచి నాగరాజు, హెచ్‌ఎంలు అంజాద్‌అలీఖాన్, మదన్‌మోహన్‌రెడ్డి, జయచంద్ర, గంగరాజు,ఫర్హాతుల్లా,ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు శేషాద్రిబాబు,వీఆర్‌ఓ చంద్రశేఖర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. గట్టులో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పారిశుద్ధ్యం మెరుగుపర్చడానికి ప్రజలు సహకరించాలని నినాదాలు చేశారు. దీపం కనెక్షన్ల కోసం తాము దరఖాస్తు చేసుకున్నా..ఇప్పటివరకు మంజూరు చేయలేదని పలువురు ఫిర్యాదు చేశారు. దీనిపై తగు చర్యలు తీసుకుంటానని మండల ఆర్ఐ లక్ష్మీ హామీ ఇచ్చారు.



బి.కొత్తకోటలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : కోరేగావ్‌లో జరిగిన దాడుల్లో బాధ్యులైన వారిపై కేసు నమోదుచేసి నిందితులను అరెస్టు చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి యమలా సుదర్శన్ డిమాండ్ చేశారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్థానిక ఉపపాలనాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సంఘం నాయకులు మల్లెల మోహన్, చంద్రయ్య, రామచంద్ర పాల్గొన్నారు.

తంబళ్లపల్లె


ములకలచెరువు: సోంపల్లెలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే జి.శంకర్, అధికారులు


కురబలకోట: చంద్రన్న సంక్రాంతి కానుక అందజేస్తున్న దృశ్యం


తంబళ్లపల్లె: గుండ్లపల్లె గ్రామసభలో తీర్చని సమస్యలను విన్నవిస్తున్న రైతులు

ఆరోగ్యం..స్వచ్ఛభారత్‌కు పెద్దపీట

సోంపల్లె(ములకలచెరువు), న్యూస్‌టుడే : ప్రభుత్వం ఆరోగ్యం, స్వచ్ఛభారత్‌కు పెద్దపీట వేస్తోందని తంబళ్లపల్లె ఎమ్మెల్యే జి.శంకర్ అన్నారు. గురువారం సోంపల్లెలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. జన్మభూమి గ్రామసభలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను ఎమ్మెల్యే తిలకించారు. కబడ్డీ పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం తప్పనిసరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కోరారు. బహిరంగ మలవిసర్జనలేని గ్రామాల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రజలందరికీ అందించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా చంద్రన్నబీమా ఉపకార వేతనాలు 244 మంది విద్యార్థులకు రూ.2.92 లక్షలు, 123 స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణం రూ.8.77 లక్షలు అందించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న పెళ్లికానుక, వైద్యశిబిరాల గురించి ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక పరిశీలకులు సంగారావు, ఎంపీపీ ఆశాబీ, జడ్పీటీసీ సభ్యులు శంకర్, సర్పంచి సురేష్, ఎంపీటీసీ సభ్యులు రమణారెడ్డి, వెంకటసిద్ధయ్య, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరి సంక్షేమమే లక్ష్యం

మట్లివారిపల్లె (కురబలకోట): ప్రజలందరి సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని కురబలకోట జడ్పీటీసీ సభ్యురాలు ధనలక్ష్మి స్పష్టం చేశారు. మండలంలోని మట్లివారిపల్లెలో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని చంద్రన్న కానుకలు (రంజాన్, క్రిస్మస్, సంక్రాంతి పండుగలకు) అందజేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం చంద్రన్న కానుకలు, ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూమిరెడ్డి, వైస్ ఎంపీపీ రజియాసుల్తానా, సర్పంచి ఆర్.సరస్వతి, ఎంపీటీసీ సభ్యులు కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తీర్చరేం..?

గుండ్లపల్లె(తంబళ్లపల్లె): 'జన్మభూమి' పేరుతో అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాలకు రావడం తప్పా, పలు జన్మభూముల్లో విన్నవించిన సమస్యలను మాత్రం తీర్చలేదని గుండ్లపల్లె గ్రామ రైతులు గ్రామసభలో అధికారులను ప్రశ్నించారు. గత జన్మభూముల్లో చిన్నేరు జలాశయం కాలువల భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వలేదని విన్నవించామనీ,కానీ ఇప్పటి వరకు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. జిల్లా స్థాయిలో అధికారులను కలసినా ప్రయోజనం లేదన్నారు. పోలీసులు జోక్యం చేసుకొని సర్ది చెప్పడంతో గ్రామసభ కొనసాగింది. పింఛన్లు, పక్కాగృహాలు, రేషన్‌కార్డుల కోసం విరివిగా వినతిపత్రాలు అందజేశారు. సర్పంచి లక్ష్మీనారాయణనాయుడు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సూచనలివ్వండి

రంగసముద్రం (పెద్దతిప్పసముద్రం): రంగసముద్రం, రాపూరివాండ్లపల్లె గ్రామాల్లో సామాజికపరంగానూ, వ్యక్తిగతంగానూ అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలని మండల ప్రత్యేక ఆహ్వానితుడు సిద్దార్థ పిలుపునిచ్చారు. గురువారం రెండు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రంగసముద్రం పంచాయతీలో గత మూడేళ్ల కాలంలో గ్రామానికి సంబంధించి రోడ్లకు రూ.3.30 కోట్లు మంజూరు కాగా ఇప్పటి వరకు రూ.2.81 కోట్ల పనులు పూర్తయ్యాయన్నారు. రూ.85 లక్షలతో వీధుల్లో సిమెంటు రోడ్లు వేశారన్నారు. దీంతో పాటు 250 మంది జనాభా ఉన్న ప్రతిపల్లెకూ తారురోడ్లు వేయించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. సర్పంచి రవిశంకర్ మాట్లాడుతూ.. తాగునీటి బోరు విషయంలో రెండు గ్రామాలమధ్య తలెత్తిన వివాదం పరిష్కరించి తాగునీటి సరఫరా మెరుగుపర్చడానికి మండల అధికారులు, నాయకులు కృషి చేయాలని డిమాండు చేశారు. కాసేవాండ్లపల్లెకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, రుణమాఫీ పత్రాలు, చంద్రన్నబీమా అందజేశారు. జన్మభూమి సందర్భంగా గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. 200 మంది రైతులు ఆవులతో శిబిరానికి వచ్చారు. వచ్చిన ఆవులను పశువైద్యాధికారి విక్రంరెడ్డి పరీక్షించి తగు మందులను అందజేశారు.


పీటీఎం:సభలో మాట్లాడుతున్న ప్రత్యేక ఆహ్వానితుడు సిద్దార్థ





రంగసముద్రంలో సీమంతం నిర్వహిస్తున్న నాయకులు

తల్లి ఆరోగ్యమే బిడ్డకు శక్తి

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: తల్లి ఆరోగ్యంగా ఉంటే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని మండల ప్రత్యేక ఆహ్వానితుడు సిద్దార్థ అన్నారు. గురువారం రంగసముద్రం, రాపూరివాండ్లపల్లెలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షకులు గౌరీదేవి, కవిత ఆధ్వర్యంలో ఎంపీపీ చేతుల మీదుగా సామూహిక సీమంతాలు నిర్వహించి పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పౌష్టికాహారంతో గర్భిణులు ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు. గర్భిణులు, తల్లులు ఆకుకూరలు తినాలన్నారు. అన్ని పోషకాలు కలిగిన సమతుల్య ఆహారం తీసుకుంటేనే తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పర్యవేక్షకురాలు కవిత మాట్లాడుతూ..గర్భిణులు ఆరోగ్య నియమాలు పాటిస్తేనే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. సకాలంలో వైద్యుల సూచనల మేరకు టీకాలు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మంజుల, వనజమ్మ, దుర్గమ్మ, పద్మజ పలువురు తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితే బంగారు భవిత

రెడ్డివారిపల్లె(నిమ్మనపల్లె),న్యూస్‌టుడే: క్రమశిక్షణగా చదివితే విద్యార్థులకు బంగారు భవిత లభిస్తుందని రాష్ట్రపరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె వద్ద రూ.3 కోట్లతో నిర్మించిన ఆదర్శపాఠశాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, తెదేపా నాయకులు రాటకొండబాబురెడ్డి, డీఈవో పాండురంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



మదనపల్లె
ఎస్ఆర్: మరణశాసనం
సిద్దార్థ: హలో
శ్రీకృష్ణా: 2 కంట్రీస్
సాయిచిత్ర: ఒక్క క్షణం
సునీల్: జుమాంజి
మినీసిద్దార్థ : అమెజాన్
ఎంఎస్ఆర్: సారధి
రవి: ఎంసీఏ

తంబళ్లపల్లె
విజయ: హలో..

బి.కొత్తకోట
వెంకటేశ్వర: 2 కంట్రీస్
ద్వారకనాథ: హలో..

ములకలచెరువు
మాలిక్: 2 కంట్రీస్


కార్యక్రమంలో మాట్లాడుతున్న విశ్రాంత ఆచార్యులు శేషయ్య

అవకాశాలు అందిపుచ్చుకోండి

కురబలకోట, న్యూస్‌టుడే: విద్యార్థులు తమకున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎస్వీయూ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ శేషయ్య పేర్కొన్నారు. మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఎంటర్ ప్రెన్యూయర్‌షిప్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఎంటర్ ప్రెన్యూయర్ షిప్ అవేర్‌నెస్ క్యాంప్' అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. మూడురోజుల ఈ సదస్సును ఎస్వీయూ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ శేషయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ..ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ పూర్తయిన తర్వాత విద్యార్థులు ఎక్కువగా ఉద్యోగాల వైపే వెళ్లాలని కోరుకుంటున్నారని అన్నారు. చదివిన ప్రతి వ్యక్తికీ ఉద్యోగం రావడం కష్టమన్నారు. ప్రతిభావంతులకు అవకాశాలు పుష్కలంగా ఉన్నప్పటికీ ఉద్యోగాల కోసమే ఎదురు చూడకుండా వ్యాపార రంగాలపై దృష్టి సారించాలన్నారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో రాణించేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు. తద్వారా మరి కొందరికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు వీలైనంత ఎక్కువగా సొంత పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్వీయూ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ నిరంజన్‌రెడ్డి, మిట్స్ ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, అధ్యాపకులు పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు


ఓడీఎఫ్‌పై ప్రదర్శన నిర్వహిస్తున్న ఆదర్శ పాఠశాల విద్యార్థినులు

వ్యాధులు లేని సమాజం కోసం..!

ములకలచెరువు, న్యూస్‌టుడే : వ్యాధులు లేని సమాజం కోసం ప్రతి కుటుంబం మరుగుదొడ్డి కట్టి ఉండాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీవిద్య అన్నారు. గురువారం జన్మభూమి స్వచ్ఛభారత్ ఓడీఎఫ్ కార్యక్రమంలో భాగంగా ఉమాశంకర్‌కాలనీ, ఇందిరాకాలనీ, రాజీవ్‌కాలనీ, పీటీఎం రోడ్డులో ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం మరుగుదొడ్డ నిర్మాణం కోసం రాయితీగా ఇస్తున్న రూ.15 వేలు వినియోగించుకుని మరుగుదొడ్డి నిర్మించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓడీఎఫ్ గురించి నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు.

తిరుపతి

ఇగ్నో కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

మహిళా విశ్వవిద్యాలయం (తిరుపతి), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇగ్నో అధ్యయన కేంద్రంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇగ్నో అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఆచార్య సావిత్రి తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్‌డబ్ల్యూ, బీటీఎస్, బీఎస్సీ నర్సింగ్, బీసీఏ, బీఈడీ, ఎంఫిల్, పీహెచ్‌డీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఇగ్నో వెబ్‌సైట్‌లో కానీ చరవాణి సంఖ్య 0877 2284593లో కానీ సంప్రదించాలని కోరారు.



కేక్ కోస్తున్న తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుధారాణి

అంధుల పాలిట దేవుడు లూయిస్ బ్రెయిలీ

తిరుపతి (సాంస్కృతికం), న్యూస్‌టుడే: లూయిస్ బ్రెయిలీ అంధుల పాలిట దేవుడని తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ పేర్కొన్నారు. బ్రెయిలీ జయంతి వేడుకలు తిరుపతి అన్నమయ్య కళామందిరంలో నక్షత్ర వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నరసింహ యాదవ్ మాట్లాడుతూ అంధులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని అంధులకు ప్రభుత్వం అందించే పక్కా ఇళ్లను కేటాయించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సంప్రదించి తగిన చర్యలు చేపడతామన్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి మాట్లాడుతూ అంధుల్లో ఆత్మస్థైర్యం నింపే తొలి వెలుగును అందించిన ఘనత లూయిస్ బ్రెయిలీకి దక్కుతుందన్నారు. అంధుల్లో అక్షరజ్యోతిని వెలిగించి, వారి జీవితాల్లో నూతనోత్సాహాన్ని నింపి వారి అభివృద్ధికి మార్గం సుగమం చేశారన్నారు. కార్యక్రమంలో ఆకాశవాణి డైరెక్టర్ నాగసూర్య వేణుగోపాల్, మహిళా మండలి అధ్యక్షురాలు సుభద్ర పాల్గొన్నారు.

సైక్లింగ్‌తో ఆరోగ్యం, కాలుష్య నివారణ

రేణిగుంట, న్యూస్‌టుడే: సైకిల్ వాడకంతో శారీరకంగా దృఢంగా ఉంటామని, అటు కాలుష్యనివారణ కూడా చేయవచ్చని తితిదే సీవీఎస్‌వో ఆకే రవికృష్ణ తెలిపారు. రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్‌యాత్ర గురువారం ఉదయం రేణిగుంట చెక్‌పోస్టు సమీపంలోని ఆర్సీఎం పాఠశాలకు చేరుకుంది. నాయుడుపేట నుంచి రాయలసీమ బెటాలియన్ సభ్యులు ఈ యాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాలయసీమ జోన్ ఎస్పీఎఫ్ కమాండెంట్ బీవీ రామిరెడ్డి, తితిదే ఎస్పీఎఫ్ డీఎస్పీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


డాక్టరేట్ల ప్రదానం

తిరుపతి (బాలాజీకాలనీ), న్యూస్‌టుడే: రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ఆగమ విభాగం పరిశోధక విద్యార్థి హరిలాల్‌కు వర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. 'శాండిల్య సంహితాన్తర్గతస్య భక్తి ఖండస్య సమీక్షాత్మకం అధ్యయనం' అనే అంశంపై డాక్టర్ వేదాన్తం విష్ణుభట్టాచార్యులు మార్గదర్శకత్వంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.



హరిలాల్

✷ ఎస్వీయూ భూగోళశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఉదయబాబుకు వర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. 'ప్యాటర్న్ ఆఫ్ అర్బనైజేషన్ ఇన్ రాయలసీమ రీజియన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్: ఏ స్పటియో-టెంపోరల్ పర్‌స్పెక్టివ్' అనే అంశంపై ఆచార్య కె. కృష్ణయ్య మార్గదర్శకత్వంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు సీఈ సుధాకర్ పేర్కొన్నారు.



ఉదయబాబు

మహిళా విశ్వవిద్యాలయం (తిరుపతి): శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గృహ విజ్ఞానశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎ.చక్రకు వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆ విభాగం ఆచార్యులు ఎం.అరుణ పర్యవేక్షణలో 'ఎ స్టడీ ఆన్ లైఫ్ స్కిల్స్, న్యూట్రిషనల్ స్టేటస్ అండ్ అకడమిక్ పర్ఫార్మెన్స్ ఆఫ్ యూత్ ఇన్ కర్నూల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' అంశంపై పరిశోధన పత్రం సమర్పించినందుకు ఆమెకు డాక్టరేట్ లభించిందని డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య డి.భారతి తెలిపారు.



ఎ.చక్ర

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని విక్రమ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాభి అన్నారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రామచంద్రాపురంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో రెండో రోజు గురువారం ప్రాథమిక పాఠశాల ఆవరణ సమీపంలోని పిచ్చిమొక్కలు, మట్టి దిబ్బలను తొలగించి విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలాన్ని శుభ్రపరిచారు.

చెత్తతో రోత... మురుగుతో కంపు

ఈనాడు-వాట్సాప్‌నకు నగరవాసుల ఫిర్యాదులు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి నగరవాసులు సమస్యలతో సతమతమవుతున్నారు. నగర ప్రజలను నగరపాలిక అనుబంధ సమస్యలు వేధిస్తున్నాయి. సమస్యల పరిష్కారానికి అధికారులు చేస్తున్న కృషి క్షేత్రస్థాయిలో ఫలితాలనివ్వడం లేదు. దీంతో నగరవాసులు నగరపాలికపై ఫిర్యాదుల పరంపర కొనసాగిస్తున్నారు. ప్రజల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఈనాడు-వాట్సాప్ కృషి చేస్తోంది. నగరం నలుమూలల నుంచి ప్రజల సమస్యలను వాట్సాప్ ద్వారా సేకరించి వాటిని నగరపాలిక ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తూండటంతో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అందులో భాగంగా అందిన ఫిర్యాదులు, వాటికి అధికారుల సమాధానాలు ఇలా ఉన్నాయి.

సమస్య: బైరాగపట్టెడలో మురుగునీటి కాలువల నిర్వహణ చాలా దారుణంగా ఉంది. నెల రోజులకొకమారు కూడా శుభ్రం చేయడం లేదు. ఇంటి నెంబరు 483 వద్ద మురుగునీటి కాలువ నిండిపోయి మురుగు కదలడం లేదు. దోమలు పెరిగి అనారోగ్య వాతావరణం నెలకొంది. కాలువకు ఆనుకుని ఉన్న ఇళ్లలోకి భరించలేని దుర్వాసన వస్తోంది. కాలువల్లో మురుగు నిలిచిపోకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి.

- అన్నపూర్ణ, బైరాగపట్టెడ

సమాధానం: బైరాగపట్టెడలోని కాలువలను పరిశీలించి క్రమం తప్పకుండా శుభ్రం చేయించి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాం.

- డాక్టర్ ఉషాకుమారి, నగరపాలిక వైద్యాధికారిణి



సమస్య: లీలామహల్ కూడలి సమీపంలో మధురా నగర్ శ్రీలక్ష్మీ నివాసం అపార్ట్‌మెంట్‌లో 13 కుటుంబాలు ఉన్నాయి. పక్కనే రెండు ఖాళీ స్థలాలు ఉన్నాయి. పరిసర ప్రాంతాల ప్రజలు వారి ఇళ్లలోని చెత్తను తీసుకుని వచ్చి ఆ ఖాళీ స్థలంలో పోస్తున్నారు. నగరపాలిక కార్మికులు రోజు వచ్చి ఇంటింటి నుంచి చెత్త సేకరిస్తున్నారు. అయినా ఖాళీ స్థలంలోనే వేస్తున్నారు. కొందరు నగరపాలిక కార్మికులు రోడ్లను శుభ్రం చేసి చెత్తను ఇక్కడ వదిలేస్తున్నారు. ఈ చెత్త కొన్ని రోజులుగా కుళ్లిన వాసన వస్తోంది. ఈ సమస్యను పరిష్కరించాలి.

- శ్రీలక్ష్మీ నివాసం అపార్ట్‌మెంట్ వాసులు, మధురానగర్

సమాధానం: సంబంధిత స్థల యజమానిని గుర్తించి స్థలాన్ని శుభ్రంగా ఉంచుకునేలా హెచ్చరించి సమస్యను పరిష్కరిస్తాం.

- డాక్టర్ ఉషాకుమారి, నగరపాలిక వైద్యాధికారిణి




సమస్య: కొర్లగుంటలోని వివేకానంద వీధిలో మురుగునీటి కాలువలు శిథిలావస్థలో ఉన్నాయి. పూడికతో నిండిపోయాయి. మురుగునీరు స్తంభించి పోయి ముందుకు సాగడం లేదు. కాలువ రూపురేఖలు కోల్పోయి అధ్వానంగా తయారై చాలా రకాల ఇబ్బందులను తెచ్చి పెడుతోంది. దోమలు, దుర్వాసనతో ఇళ్లలో ఉండలేకపోతున్నాం. కాలువలను శుభ్రం చేసి చాలా కాలమైంది. అధికారులు స్పందించకపోతే అనారోగ్యాల బారిన పడటం ఖాయమనిపిస్తోంది.

- వివేకానంద వీధివాసులు

సమాధానం: సమస్యను వెంటనే పరిష్కరించేలా సంబంధిత ప్రాంత శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశిస్తాం.

- డాక్టర్ ఉషాకుమారి, నగరపాలిక వైద్యాధికారిణి



సమస్య: లీలామహల్ సమీపంలోని స్టేట్ బ్యాంకు ఎదుట ఉన్న సంజయ్‌గాంధీ కాలనీ సందులో చెత్త నిల్వలు రోడ్డుపైనే పేరుకుపోతున్నాయి. స్థానికులు చెత్తను రోడ్డుపైనే వేస్తున్నారు. శుభ్రం చేయాల్సిన నగరపాలిక సిబ్బంది సైతం చెత్తను సేకరించి అక్కడే వదిలేసి వెళ్లిపోతున్నారు. దీంతో కుక్కలు, పశువులు చేరి దారిన వెళ్లే వారిని ఇబ్బంది పెడుతున్నాయి. చాలా సార్లు సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరినా ప్రయోజనం లేకపోవడంతో 'ఈనాడు' దృష్టికి తెస్తున్నాం.

- స్థానికులు, సంజయ్‌గాంధీ కాలనీ

సమాధానం: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా తగు చర్యలు తీసుకుంటాం. చెత్తను అక్కడి నుంచి తరలిస్తాం.

- డాక్టర్ ఉషాకుమారి, నగరపాలిక వైద్యాధికారిణి



మీరూ స్పందించండి

మీ డివిజన్‌లో సమస్యలా? రహదారులు దెబ్బతిన్నాయా? కాలువల్లో మురుగు నిండిందా? రహదారుల వెంట చెత్త దర్శనమిస్తోందా?.. ఇలాంటి సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి 'ఈనాడు' మీకో అవకాశం కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా డివిజన్‌లో సమస్యపై ఫొటో తీసి, పేరు, చిరునామాతో ఈ కింద ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపించండి. సమస్యలను స్వయంగా పరిశీలించి ప్రచురిస్తాం..

వాట్సాప్ నంబరు: 8008020003


నేడు నేత్ర.. నిజపాదదర్శనం

తిరుపతి (వాణిజ్యం), న్యూస్‌టుడే: తితిదే దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో ఉన్న శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం భక్తులకు స్వామి వారి నిజపాద, నేత్ర దర్శనాలను కల్పించనున్నారు. ఉదయం ధనుర్మాస దర్శనాన్ని 5.30 నుంచి 8 గంటల వరకు కల్పించనున్నారు. అనంతరం తోమాల, సహస్ర నామార్చన నిర్వహించి భక్తులకు శ్రీ సీతాలక్ష్మణ శ్రీకోదండరామస్వామి వారి నిజపాద దర్శనం కల్పిస్తారు. రాత్రి 8.45 గంటలకు ఏకాంత సేవ నిర్వహిస్తారు.

రేపు అభిషేకం: శ్రీకోదండరామాలయంలో శనివారం ఉదయం మూడు నుంచి నాలుగున్నర గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. భక్తులకు ఉదయం అయిదు నుంచి ఆరు గంటల వరకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. అనంతరం ఆలయం శుద్ధి చేసి, మూలవర్లకు అభిషేకం నిర్వహించనున్నారు. భక్తులు రూ.20 చెల్లించి సంప్రదాయ దుస్తుల్లో అభిషేకంలో పాల్గొనవచ్చు. సాయంత్రం ఆరు గంటలకు బంగారు తిరుచ్చిలో నాలుగు మాడవీధుల్లో ఊరేగింపు, ఆలయంలో ఊంజల్‌సేవ నిర్వహిస్తారు.

అదనపు భారం సరికాదు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు ప్రస్తుతం ఉన్న భారం కంటే అదనంగా జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొనాలంటూ అదనపు భారం మోపడం సరికాదంటూ ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమేష్ అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సంఘం సభ్యులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ఉపాధ్యాయులకు తలకుమించిన భారాలున్నాయని, ఈ క్రమంలో జన్మభూమి, పురపాలక సంఘ పాఠశాలల్లో రాత్రి 8 వరకు పాఠ్యాంశాల బోధన తదితర వాటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇలాంటి వాటిల్లో ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో తిరుపతిలో నిర్వహించే ఎస్టీయూ రాష్ట్రస్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. సీపీఎస్ విధానానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డివిజనల్ కన్వీనర్‌గా దేవేంద్రను నియమించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నేతలు యువశ్రీమురళి, హరికృష్ణ, సుధాకర్, మనోహర్, వెంకటసుబ్బయ్య, జయచంద్ర, నాగూర్, వెంకటముని, మురళి, అబ్బులు, శ్రీను, మునిశేఖర్, రామకృష్ణయ్య పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రమేష్

రైతు బజారులో కూరగాయల ధరలు

తిరుపతి (తాతయ్యగుంట), న్యూస్‌టుడే: తిరుపతిలోని రైతు బజారులో కూరగాయల ధర(కిలో రూ.లలో)ల వివరాలను ఎస్టేట్ అధికారి అక్తర్ షరీఫ్ తెలిపారు. గురువారం నాటి ధరలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం 8 గంటల వరకు అమలులో ఉంటాయి. టమోటా- 06, వంకాయలు- 20, 34, బెండకాయలు- 26, మిరపకాయలు- 20, కాకరకాయలు- 20, 30, బీరకాయలు- 24, కాలిఫ్లవర్ (1)- 25, అల్లం- 36, క్యారెట్- 50, క్యాబేజి- 18, దొండకాయలు- 34, సొరకాయలు- 12, ఉర్లగడ్డలు- 16, తెల్లగడ్డలు- 40, ఎర్రగడ్డలు- 45, చామగడ్డలు- 30, కందగడ్డలు- 30, పందిరి చిక్కుడు- 18, 34, గోరుచిక్కుడు- 20, దోస కాయలు- 16, అరటికాయ(1)- 08, మునక్కాయలు- 110, బీట్‌రూట్- 20, ముల్లంగి- 10, బీన్స్- 18, ఆకుకూరలు (కట్ట)- 05.

57 వేల మందికి దర్శనం


తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారిని బుధవారం తెల్లవారు జామున మూడు గంటల నుంచి అర్ధరాత్రి వరకు 57 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. గురువారం తెల్లవారుజామున మూడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు 42,761 మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ సమయానికి సర్వదర్శనానికి 18 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. స్వామి సన్నిధిలో మహాలఘు దర్శనం అమలు చేశారు. బుధవారం తలనీలాలను 20,270 మంది సమర్పించుకున్నారు.



తితిదే టోల్ ఫ్రీ నెంబరు:

ఫిర్యాదులు, సూచనలు చేయడానికి, ఇతర సమాచారం కోసం సుంకంలేని దూరవాణి సంఖ్య **1800-425-4141** ద్వారా తెలియచేయవచ్చు.

శ్రీవారి సేవలో నేడు




తెల్లవారుజామున: 3.00-3.30: తిరుప్పావై పఠనం, 4.00-5.00: అభిషేకం, 5.00- 6.00: నిజపాదదర్శనం, 6.00- 7.00- విశేష సమర్పణ, ఉదయం: 7.30: మొదటి గంట, 7.45: వీఐపీ దర్శనం, 9.30- రాత్రి 7.30: సర్వదర్శనం, 10.00- రాత్రి 9.00: ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు గల భక్తులను ఆలయానికి అనుమతి, మధ్యాహ్నం 12.00-1.00: కల్యాణోత్సవం, 1.00-1.30: డోలోత్సవం, 1.30-2.00: వైభవోత్సవ మండపంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, 2.00-2.30: వైభవోత్సవ మండపంలో వసంతోత్సవం, సాయంత్రం 5.00-6.00: సహస్రదీపాలంకరణ సేవ, 6.00: ఉత్సవమూర్తుల ఊరేగింపు, రాత్రి 7.00- 7.30: శుద్ధి, రాత్రి కైంకర్యాలు(ఏకాంతం), 7.30-7.45: నైవేద్యం గంట, 7.45:1.00: సర్వదర్శనం, 1.00: ఏకాంత సేవ ఏర్పాట్లు, 1.30: ఏకాంతసేవ.

తిరుమల సమాచారం




శుక్రవారం భక్తుల రద్దీ అధికంగా ఉండనుంది. మందిరంలోని స్వామి సన్నిధిలో మహాలఘు దర్శనం అమలు చేయనున్నారు. శనివారానికి సంబంధించి కల్యాణోత్సవం టిక్కెట్లు 80 అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లతో వచ్చిన భక్తులను ఉదయం తొమ్మిది గంటల నుంచి ఆలయంలోకి నిర్దేశించిన సమయం మేరకు అనుమతించనున్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులను మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేకంగా అనుమతించనున్నారు. ఏడాది వయస్సున్న చంటిబిడ్డలతో పాటు తల్లిదండ్రులను ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు సుపథం నుంచి ఆలయానికి అనుమతిస్తారు.

తిరుమలలో నేడు



తిరుమల శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటలకు శ్రీవారి తిరుప్పావై పఠనం, 4 గంటలకు అభిషేకం సేవ, 5.30 గంటలకు నిజపాద దర్శనం మొదలవుతుంది. వీఐపీ ప్రారంభ దర్శనం ఉదయం 9 గంటల నుంచి మొదలవుతుంది. కేంద్రీయ విచారణ కార్యాలయ(సీఆర్వో) ప్రాంగణంలోని ఆర్జితం కౌంటరు ద్వారా ఉదయం 11 గంటల నుంచి ఆర్జిత సేవలకు సంబంధించిన టిక్కెట్ల కోసం నమోదును ప్రారంభించి సాయంత్రం ఐదింటి వరకు తితిదే కొనసాగిస్తుంది. కల్యాణోత్సవం టిక్కెట్లు భక్తులకు లభిస్తాయి. నాదనీరాజనం వేదికపై సాయంత్రం ఆరు గంటల నుంచి నౌక చరితం నృత్య ప్రదర్శనను విజయవాడకు చెందిన కళా వెంకట సుబ్రమణ్యం బృందం ప్రదర్శించనుంది. శ్రీవారి సహస్రదీపాలంకరణ సేవలో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు కచేరి నిర్వహిస్తారు.

ఆలయ దర్శిని



ముక్కంటి సమాచారం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం ఉదయం 5.00 గంటల మంగళవాయిద్యాలు, గోమాతపూజ పూర్తయ్యాక 6.00 గంటలకు సర్వదర్శనానికి అనుమతించనున్నారు. ద్వితీయ కాల అభిషేకానంతరం నిత్యోత్సవం, నిత్యకల్యాణం, చండీ, రుద్రహోమాలు చేస్తారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 6.00, 7.00, 9.30, సాయంత్రం 4.30 గంటలకు స్వామి, అమ్మవార్లకు ఆర్జిత అభిషేకసేవలు జరగనున్నాయి. ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీజ్ఞానప్రసూనాంబిక అమ్మవారికి ప్రదోష కాల అభిషేకానంతరం అష్టోత్తర శతస్వర్ణకమల పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ బసవసతి, ఆర్జిత సేవా టిక్కెట్ల విషయమై 08578-222240, 08578-221336 నంబర్లకు డయల్‌చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

ముక్కంటి ఆలయంలోని ఆర్జిత సేవలు.. వాటి ధరలు

సుప్రభాతసేవ రూ.50, గోమాత పూజ రూ.50, అర్చన రూ.25, సహస్రనామార్చన రూ.200, త్రిశతి అర్చన రూ.125, శ్రీజ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామికి నిర్వహించే రోజువారి ఆర్జిత అభిషేకసేవల్లో భాగంగా సాయంత్రం 4.30 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం రూ.1500, సాధారణ రుద్రాభిషేకం రూ.1000 (క్షీరాభిషేకం, పచ్చకర్పూరం, పంచామృత అభిషేకాలు), నిత్యదిట్ట అభిషేకం రూ.100, శనేశ్వర అభిషేకం రూ.150, అఖండ దీపారాధన రూ.200, ప్రత్యేక ప్రవేశం రూ.50, వీఐపీ బ్రేక్ దర్శనం రూ.200, నిత్యోత్సవం రూ.58, నిత్య కల్యాణోత్సవం రూ.501, రుద్రహోమం రూ.1116, చండీ హోమం రూ.1116, అష్టోత్తర శత స్వర్ణ కమలార్చన (శుక్రవారం మాత్రమే) రూ.1000, ప్రత్యేక ఆశీర్వచనం రూ.500, సాధారణ సర్పదోష పూజలురూ.300, ప్రత్యేక సర్పదోష నివారణ రూ.750, ఆశీర్వచన, సర్పదోష నివారణ రూ.1500 (అద్దాల మండపానికి పక్కన), ప్రత్యేక ఆశీర్వచన సర్పదోష నివారణ పూజలు రూ.2500 (చెంగల్వరాయ స్వామి ఆలయం ఎదురుగా), రూ.5 వేలు వీవీఐపీ పూజ (ఆలయంలోని సహస్రలింగేశ్వరస్వామి వద్ద), ఏకాంతసేవ రూ.200 వాహనపూజలు (పెద్దవి) రూ.25,(చిన్నవి) రూ.20.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

కాణిపాకం ఆలయదర్శిని




కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో శుక్రవారం వేకువజామున 4.00 గంటలకు సుప్రభాతసేవ, గోపూజ. 4.30 బిందుతీర్థ అభిషేకం. 5.30 గంటలకు ప్రథమకాల పంచామృతాభిషేకం. అనంతరం సర్వదర్శనానికి అనుమతించనున్నారు. ఉదయం 7.30, సాయంత్రం 5.45 గంటలకు క్షీరాభిషేకం. 9.00, 11.00 గంటలకు ద్వితీయ, తృతీయకాల పంచామృతాభిషేకం. ప్రత్యేక మండపంలో 11.30 నిత్యకల్యాణం. 10.00, 12.00 గంటలకు గణపతి హోమం నిర్వహించనున్నారు. ఉదయం 7.00, 8.30, 10.30, సాయంత్రం 4.30 గంటలకు స్వామివారి నిజరూప దర్శనం. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు సర్వదర్శనం. ఆలయం వద్ద బస వసతి కోసం 08573-281560, 08573-281222 ఆర్జితసేవా టిక్కెట్లు, ఇతర పూజల విషయమై 08573-281540, కార్యాలయ సమాచారం కోసం 08573-281747 నెంబర్లకు డయల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

-న్యూస్‌టుడే, కాణిపాకం

భక్తులందరికీ 'శీఘ్రదర్శనం'

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో యాత్రికుల రద్దీ గురువారం తగ్గింది. శ్రీవేంకటేశ్వర స్వామివారి ధర్మదర్శనానికి 5 నుంచి 6 గంటల సమయం తీసుకుంది. సంక్రాంతి వరకు పరిస్థితి ఇలాగే ఉండనుంది. బుధవారం 57 వేల మంది వరకు స్వామివారి సేవలో పాల్గొన్నారు. గురువారం సాయంత్రం ఆరు గంటల వరకు 43 వేల మంది దర్శించుకున్నారు. ఈ సమయానికి ధర్మదర్శనానికి 18 కంపార్ట్‌మెంట్లలో యాత్రికులు వేచి ఉన్నారు. అర్ధరాత్రి సమయానికి వేచి ఉన్న భక్తులందరికీ స్వామి దర్శనం పూర్తి అయింది. దీంతో భక్తుల సంఖ్య 65 వేలకు చేరవచ్చని అంచనా. ముందస్తుగా కొనుగోలు చేసిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లపై స్వామి దర్శనానికి రెండు గంటల సమయం తీసుకుంది. అద్దె గదులు ఓ మోస్తరుగా లభించాయి. పద్మావతినగర్ విచారణ కార్యాలయ పరిధిలో మాత్రం కొరతగా కనిపించాయి. సీఆర్వో విచారణ కార్యాలయం వద్ద భక్తులు ఎక్కువ సంఖ్యలో కనిపించారు. తలనీలాల సమర్పణకు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా పోయింది. భక్తుల రద్దీ శుక్రవారం ఓ మోస్తరుగా ఉండే అవకాశం ఉంది. ధర్మదర్శనానికి 7, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2, దివ్యదర్శనానికి 3 గంటల సమయం తీసుకునే అవకాశాలున్నాయి. తితిదే నుంచి సౌకర్యాలు పొందడానికి భక్తులు కొంత సమయం వేచి ఉండాల్సి వచ్చింది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను శుక్రవారం ఉదయం 5 గంటలకు అంతర్జాలంలో పరిమిత సంఖ్యలో తితిదే జారీ చేయనుంది. వీఐపీ దర్శనానికి పరిమిత సంఖ్యలో టిక్కెట్లను జారీ చేసింది. సిఫార్సు లేఖలతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. చాలా మంది నుంచి సిఫార్సు లేఖలను తితిదే స్వీకరించలేదు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు మాత్రమే వయోవృద్ధులు, దివ్యాంగులను దర్శనానికి ప్రత్యేకంగా అనుమతించనుంది. తిరుమలలో చలితీవ్రత అధికంగా ఉంది. చలి రక్షణ కల్పించే దుస్తులను తిరుమలకు వెంట తెచ్చుకోవడం ఉత్తమంగా ఉంటుంది.

- అలిపిరి, శ్రీవారిమెట్టు నుంచి కాలినడకన తిరుమలకు 20 వేల మంది యాత్రికులు దివ్యదర్శనం టోకెన్లు తీసుకుని తరలివచ్చారు.
- పద్మావతి, ఎంబీసీ-34, కేంద్రీయ విచారణ కార్యాలయం(సీఆర్వో), కౌస్తుభం విచారణ కార్యాలయాల ఎదుట యాత్రికుల సందడి ఎక్కువగా కనిపించింది.
- ఉదయం వీఐపీ ప్రారంభ దర్శనానికి తక్కువ సంఖ్యలో టిక్కెట్లను కేటాయించి గంట వ్యవధి దర్శనానికి కేటాయించారు. వీఐపీ దర్శన సమయంలో కులశేఖరపడి వరకు అనుమతించగా ధర్మదర్శన సమయంలో మహాలఘు దర్శనం ప్రవేశపెట్టారు. అదనపు లడ్డూ ప్రసాద టోకెన్లను కంపార్ట్‌మెంట్లలో లక్షన్నర వరకు జారీ చేశారు.
- శుక్రవారం ఉదయం ప్రత్యేక ప్రవేశ దర్శనానికి తొమ్మిది గంటల నుంచి తితిదే అనుమతించనుంది. ఉదయం పూట మాత్రమే వీఐపీ దర్శనం ఉంటుంది.



లడ్డూ ప్రసాద వితరణశాలకు వెళ్లే మార్గంలో కిటకిటలాడుతున్న యాత్రికులు

హుండీ ఆదాయం రూ.2.24 కోట్లు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం గురువారం సాధారణ మొత్తంలో వచ్చింది. శ్రీవారికి భక్తులు బుధవారం సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.2.24 కోట్లు మేర వచ్చినట్లు వెల్లడయింది. యాత్రికుల రద్దీ సాధారణంగా ఉండడంతో హుండీ కానుకల మొత్తం కూడా ఆమేరకు వచ్చింది.

శ్రీనివాసుడి సేవలో ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని ముగ్గురు ప్రముఖులు గురువారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో స్వామివారి సేవలో దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్, నెల్లూరు ఎస్పీ రామకృష్ణ, తెరాస ఎమ్మెల్యే, మిషన్ భగీరథ ఛైర్మన్ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో పాల్గొన్న ప్రముఖులకు తితిదే అధికారులు స్వాగతం పలికి స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందచేసి సత్కరించారు.







నెల్లూరు ఎస్పీ రామకృష్ణ, తెరాస ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జీఎం యాదవ్ తదితరులు

అలరించిన గాత్రకచేరి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల నాదనీరాజనం వేదికపై గాత్రకచేరి భక్తులను అలరించింది. న్యూదిల్లీకి చెందిన పద్మశ్రీ అరుణా సాయిరాం బృందం గురువారం సాయంత్రం నిర్వహించిన కచేరీలో నారాయణతీర్థ తరంగం, ముత్తుస్వామి దీక్షితార్, అన్నమాచార్య, త్యాగరాజస్వామి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, మైసూరు వాసుదేవాచార్య, భద్రాచల రామదాసు, పురందరదాసు రచించిన సంకీర్తనలను ఆలపించారు. గంటన్నర పాటు ఆహూతులను అలరించారు. వయోలిన్‌పై రాఘవేంద్రరావు, మృదంగంపై వైద్యనాథన్ వాయిద్య సహకారం అందించారు. తితిదే వీరిని సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందచేసింది. స్వామివారి దర్శనభాగ్యాన్ని కల్పించింది. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ కార్యక్రమాన్ని నిర్వహించింది.



నాదనీరాజనం వేదికపై గాత్రకచేరి చేస్తున్న అరుణాసాయిరాం